అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 06-09-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 249 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 18 పేజీలు | వెల : 6.50

తెలంగాణ నుంచి ముగ్గురికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

- ఏపీ నుంచి ఇద్దరికి
- రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా ప్రదానం 10లో..
- దేశ వ్యాప్తంగా 82 మంది గురువులకు అవార్డులు





గ్లోబల్ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

భవిష్యత్‌కు దిక్సూచి ఏఐ

కొత్త ఆవిష్కరణలతో ప్రజల జీవితాల్లో మార్పు

విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ కేంద్రం : గ్లోబల్ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

రాష్ట్రాన్ని ట్రిలియన్ దాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

సాంకేతికత పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు : మంత్రి శ్రీధర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"భవిష్యత్ ప్రపంచానికి దిక్సూచి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ). సాంకేతిక ఆవిష్కరణలు లేకుండా సమాజంలో ఏ మార్పు జరగదు. మొదటి రైలింజన్ ఆవిష్కరణ తర్వాత ప్రపంచ గమనం మారింది. విమానం ఆవిష్కరణతో దాని స్వరూపమే మారిపోయింది. కరెంటు, బల్బు, టీవీ, కెమెరా, కంప్యూటర్.... ఇవన్నీ ప్రపంచ గతిని మార్చడంలో కీలక పాత్ర పోషించాయి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రెండ్రోజుల పాటు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరిగే అంతర్జాతీయ ఏఐ గ్లోబల్ సమ్మిట్‌ను గురువారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలివిజన్, కంప్యూటర్లు, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ చూడటం మన తరం చేసుకున్న అదృష్టమని అన్నారు. "కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా ప్రజల్లో ఉద్యోగాలు పోతాయనే భయం ఉండటం సహజం. దేశ చరిత్రను పరిశీలిస్తే గతంలో వచ్చిన పారిశ్రామిక విప్లవాన్ని సరిగ్గా అనుసరించలేకపోయాం. ఫలితంగా కొన్ని రంగాల్లో వెనకపడి పోయాం. అయితే నేడు మానవ మేధస్సును కృత్రిమంగా ఆవిష్కరించే నూతన సాంకేతికతగా కొనియాడుతున్న ఏఐని అందిపుచ్చుకునేందుకు హైదరాబాద్ తప్ప మరే సిటీ సిద్ధంగా లేదు. ఈ రంగంలో రాష్ట్ర భవిష్యత్ కు బలమైన పునాది వేయాలనుకుంటున్నాం. తెలంగాణ మిషన్, ఏఐ ఫ్రేమ్‌వర్క్‌కు నాస్కామ్ భాగస్వామ్యం సహకరిస్తుంది. పరిశ్రమల నిపుణులతో కలిసి ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడడంలో దోహదపడుతుంది. హైదరాబాద్‌ను ఏఐ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నామనేందుకు ఈ సదస్సే నిదర్శనం. ఫ్యూచర్ సిటీని గొప్ప ఏఐ హబ్‌గా తీర్చిదిద్దే సంకల్పంలో మీరంతా భాగస్వాములు కావాలి" అని సీఎం పిలుపునిచ్చారు.

200 ఎకరాల్లో ఏఐ సిటీ ఏర్పాటు : మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్‌లో నిర్మించబోయే ఫ్యూచర్ సిటీలో 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేయబోతున్నట్టు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రతి ఒక్కరికి కృత్రిమ మేధస్సును అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ఈ రంగానికి ప్రభుత్వం అంత్యంత ప్రాధాన్యత నిస్తోందని స్పష్టం చేశారు. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా ఏఐని ...10లో

తెలంగాణ గ్రోత్ పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం

వరల్డ్ ట్రేడ్ సెంటర్ ప్రచురించిన తెలంగాణ గ్రోత్ పుస్తకాన్ని ఏఐ గ్లోబల్ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ ఆర్థిక ముఖ చిత్రాన్ని ఈ పుస్తకం కళ్లకు కట్టింది. వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను అంది పుచ్చుకొని రాష్ట్రం ఆర్థికంగా వృద్ధి రేటును నమోదు చేసుకుంటున్న తీరును వెల్లడించింది. ముఖ్యంగా ఐటీ, ఐటీ ఆధారిత సేవలు, ఫార్మా, లైఫ్ సైన్స్, వ్యవసాయ, ఆహార శుద్ధి, తదితర రంగాల్లో తెలంగాణ తనదైన శైలిలో దూసుకు పోతున్నది. ఫలితంగా ఆయా రంగాల్లో కొత్త ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున పెరుగుతున్నట్టు పేర్కొంది.

ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్

త్వరలో ఆరు వేల పోస్టులతో మరో డీఎస్సీ



విద్యతోపాటు ఉత్తమ సంస్కారం నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే : ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క

రవీంద్రభారతిలో గురుపూజోత్సవం

అవార్డు పొందిన ఉత్తమ టీచర్లకు సన్మానం 6లో..

రోడ్డెక్కిన గురుకుల విద్యార్థులు

పాత ఫ్యాకల్టీని కొనసాగించాలని డిమాండ్

నీట్, ఐఐటీ కోచింగ్‌ను రద్దు చేసే కుట్ర

గురుకులాల రాష్ట్ర కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

అనుభవం లేని ఉపాధ్యాయులు వద్దే వద్దు..

గౌలిదొడ్డి గురుకులం ఎదుట విద్యార్థుల ఆందోళన 17లో..

గోసంరక్షణ పేరుతో చంపేస్తారా ?

ఆర్యన్ హత్య బీజేపీ ప్రభుత్వ విధానాల ఫలితమే

- ఆ కుటుంబానికి భద్రత కల్పించాలి
- నష్ట పరిహారం అందించాలి
- సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి : సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

హర్యానాలో బీజేపీ ప్రభుత్వ విధానాలే 19 ఏండ్ల ఆర్యన్ మిశ్రా హత్యకు దారితీశాయని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ అన్నారు. గురువారం ఫరీదాబాద్‌లోని ఆర్యన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ప్రతినిధులెవరూ బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు రాకపోతే, బీజేపీ ప్రభుత్వం మూల్యం చెల్లించేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. బీజేపీ ప్రభుత్వం చాలా క్రూరమైన వైఖరితో ఉందని, గోసంరక్షణ పేరుతో గోసంరక్షకులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అధికారం కల్పించిందని విమర్శించారు. ఈ హత్యకు ప్రభుత్వం, పోలీసులు ఇద్దరిదీ సమాన బాధ్యతని పేర్కొన్నారు. ఆవు పేరుతో జరుగుతున్న అన్ని హింసల్లో పోలీసులు పాల్గొంటున్నారని, అక్రమంగా తుపాకులు కలిగి ఉన్న దుండగులు ఆర్యన్‌ను 30 కిలోమీటర్లు వెంబడించి హత్య చేయడం ఊహించలేని విషయమని అన్నారు. దేశ రాజధానికి సమీపంలోని ఫరీదాబాద్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుందని, ముస్లిం అయితే హత్య చేసే పరిస్థితిలో దేశం ఉందని విమర్శించారు. ముస్లిం అనుకొని ఆర్యన్‌ను హత్య చేశారని, ఆయన బ్రాహ్మణుడైనందున మాత్రమే ప్రశ్నలు లేవనెత్తారని తెలిపారు. గోవు పేరుతో జరుగుతున్న హత్యలపై ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మౌనంగా ఉన్నారని, న్యాయవ్యవస్థ పతనమైందన డానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. బుల్డోజర్ రాజ్‌పై సుప్రీం ఇటీవలే తీవ్ర వ్యాఖ్యలు చేసిందని, గోవు పేరుతో ఇంత అన్యాయం జరుగుతోందని తెలిపారు. ఆర్యన్ కుటుంబానికి తగిన భద్రత కల్పించి నష్ట పరిహారం అందించాలని, ఆయన సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బృందాకరత్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయ సహాయం కూడా అందజేస్తానని ఆమె ...17లో

మరో రెండ్రోజులు వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రాగల రెండు రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ తీరం, పశ్చిమ మధ్య పరిసర బంగాళాఖాతం వద్ద కొనసాగుతున్న ఆవర్తన ప్రభావం వల్ల ఉత్తర ఏపీ, దక్షిణ ఒడిశా తీరం వద్ద పశ్చిమ వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ...17లో

సెబీ చీఫ్‌పై ధిక్కార స్వరం

మాధబి రాజీనామా చేయాల్సిందే : ప్రధాన కార్యాలయం ముందు ఉద్యోగుల తీవ్ర నిరసన



వివరాలు 17లో

జనవరి 6న ఓటర్ల తుది జాబితా

అక్టోబర్ 29న ముసాయిదా

అర్హతున్నవారంతా ఓటర్లుగా నమోదు చేయించుకోవాలి

క్షేత్రస్థాయిలో బీఎల్ఓల పరిశీలన : రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈఓ) సుదర్శన్‌రెడ్డి

వివరాలు 17లో..

కేజ్రీవాల్ బెయిల్ పై తీర్పు రిజర్వ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం స్కాంకు సంబంధించిన సీబీఐ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం గురువారం సుదీర్ఘంగా ...17లో

మిగిలింది కట్టుబట్టలే

ఆకేరు ఉగ్రరూపంతో నిండా మునిగిన గ్రామాలు

- 1750 ఎకరాల పంట నష్టం, వరదలో కొట్టుకుపోయిన మూగ జీవాలు
- బురదమయంగా ఉల్లేపల్లి గ్రామం
- ఇదీ ముంపు బాధితుల గోస



నవతెలంగాణ-మరిపెడ

ఓ పక్క హోరు వాన.. మరో పక్క మోకాళ్లలోతు నీరు.. ఇండ్లలోకి చేరింది. ఏం జరుగుతుందోనని తెలుసుకునే లోపే అంతకంతకు వరద ఉధృతి.. అందరూ ఇండ్లు.. సామాన్లు.. వదిలిపెట్టి కట్టు బట్టలతో ఎత్తయిన ప్రాంతాలకు, భవనాలపైకి పరుగులు తీశారు. కాసేపట్లో ఆకేరు వాగు గ్రామంలోకి ప్రవహించడం ప్రారంభమైంది. యువత, పెద్దలు అందరినీ అప్రమత్తం చేసి వృద్ధులు, మహిళలు, పిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గాఢ అంధకారంలో ఏరు ఉధృతి పెరుగుతుండటంతో బిక్కుబిక్కుమంటూ తెల్లవారేవరకు గడిపారు. తెల్లవారినా వరుణుడు కరుణించకపోవడంతో ఉల్లేపల్లి గ్రామంలోని సుమారు 90 ఇండ్లు, బాల్ని ధర్మారం గ్రామంలో 21 ఇండ్లు, సీతారాం తండాలో 46 ఇండ్లు పూర్తిగా నీటమునిగాయి. 1989 తర్వాత ఇంతటి ఉపద్రవం తమ గ్రామంలో ఎప్పుడూ చూడలేదని, అప్పటికంటే ఇప్పుడు మరింత అధికంగా ప్రవాహం ఉన్నట్టు గ్రామస్తులు తెలిపారు. ఇది.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఆకేరువాగు ఉగ్ర రూపానికి ఆకేరు పరివాహక ప్రాంతంలో తల్లడిల్లిన గ్రామాల దుస్థితి.

ఉల్లేపల్లి గ్రామానికి ఎగువన ఉన్న ఊర చెరువు, వీరారం చెరువు, జమ్మి చెరువు, తుమ్మల చెరువు కట్టలు తెగి ఆకేరులో కలవడంతో వరద ఇరుపక్కలా కిలోమీటర్ల మేర విస్తరించింది. వరద ఉధృతికి బయట తలదాచుకున్న గ్రామస్తులు మరుసటి రోజు వచ్చి చూసేసరికి ఎటు చూసినా బురదే దర్శనమిచ్చింది. అంతా రైతు కుటుంబాలే.. గత వేసవిలో అందరూ వడ్లు పండించి బియ్యాన్ని ఇండ్లల్లో వేసుకున్నారు. వరద తాకిడికి సుమారు 500 క్వింటాళ్లపైనే బియ్యం వరదల్లో పనికి రాకుండా పోయింది. దాంతో ఏ ఇంట్లోనూ బియ్యం లేని పరిస్థితి. నిత్యావసరాలు, విలువైన పత్రాలు కూడా తడిచి పనికి రాకుండా పోయాయి. సుమారు 70 ఇండ్లల్లో వంట సామాన్లు కూడా కొట్టుకుపోయి, గృహోపకరణాలు పాడై సర్వస్వం కోల్పోయారు. ఇండ్లల్లో బురద పేరుకుపోవడంతో రెండ్రోజుల నుంచి శుభ్రం చేస్తున్నా ...6లో

అంధకారంలో పల్లెలు

ఖమ్మం జిల్లాలో విద్యుత్ శాఖకు రూ.7.6 కోట్ల నష్టం

మహబూబాబాద్ జిల్లాలో రూ.5.80 కోట్ల నష్టం

యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్న పనులు

వివరాలు 10లో

ఇంధన ధరలు దిగి వస్తాయా?



జనవరి నుంచి తగ్గుతున్న ముడి చమురు ధరలు

మార్చిలో తగ్గించిన మార్కెటింగ్ కంపెనీలు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మరోసారి తగ్గవచ్చునని అంచనాలు

న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు ఈ ఏడాది జనవరి నుండి తగ్గుముఖం పట్టాయి. ఫలితంగా దేశంలో ఇంధన మార్కెటింగ్ కంపెనీల లాభాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశాలు కన్పిస్తున్నాయి. వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు దిగిరావచ్చునని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముడి చమురు ధర గురువారం 73.10 డాలర్లు పలికింది. డిమాండ్ పడిపోతుండడంతో ధరలు రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. చమురు ధరలు తగ్గడానికి మార్కెట్ విశ్లేషకులు అనేక కారణాలు చెబుతున్నారు. లిబియా నుండి మార్కెట్‌కు తిరిగి సరఫరాలు మొదలయ్యాయి. గత అక్టోబర్ నుండే ఒపెక్ దేశాలు ఉత్పత్తిలో స్వచ్ఛందంగా కోత విధించుకున్నాయి. మరోవైపు ఒపెక్ వెలుపల ఉన్న దేశాల్లో ఉత్పత్తి పెరగడంతో ఒత్తిడి తగ్గిపోయింది. ఇవన్నీ ధరల తగ్గుదలకు దోహదపడ్డాయని విశ్లేషకులు తెలిపారు.

సార్వత్రిక ఎన్నికలకు ముందు...

భారత ఆర్థిక వ్యవస్థను చమురు ధరలు ప్రభావితం చేస్తుంటాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితిని పరిశ్రమకు చెందిన విశ్లేషకులు, ప్రభుత్వం, ప్రజలు సునిశితంగా పరిశీలిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ...6లో

యుద్ధప్రాతిపదికన పనులు చేయాలి

చెరువు కట్టలు,కాల్వల మరమ్మతులకు వారంలోగా టెండర్లు :మంత్రి ఉత్తమ్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

భారీ వర్షాలకు తెగిపోయిన చెరువు కట్టలు, కాల్వల మరమ్మతులకు వారం రోజుల్లో టెండర్లు పిలవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాలతో తలెత్తిన పరిస్థితులు, తీసుకోవాల్సిన చర్యలు, వర్ష సూచన నేపథ్యం లో ముందు జాగ్రత్తలపై మంత్రి వీడియో ...6లో



కామ్రేడ్ ఆర్ఎస్ కన్నుమూత

నివాళులర్పించిన ప్రముఖులు, నేతలు

నేడు చించినాడలో అంత్యక్రియలు



(ఫైల్)

భీమవరం : సీపీఐ(ఎం) సీనియర్ నేత, మాజీ ఎంఎల్ఏ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) (97) వయోభారంతో గురువారం మధ్యాహ్నం కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయన భీమవరం ఎఎస్ఆర్ నగర్‌లోని నివాసంలో తుది శ్వాస విడిచారు. జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, నేతలకు, కార్యకర్తలకు ఆర్ఎస్‌గా సుపరిచితులైన ఆయన కన్నుమూశారనే వార్త వినగానే శోకసముద్రంలో మునిగిపోయారు. ఆర్ఎస్ భౌతికకాయాన్ని సాయంత్రం 6 గంటల వరకూ భీమవరంలోనే ఉంచారు. ఈ వార్త వినగానే ఆర్ఎస్ భౌతికకాయంపై సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి బలరాం.... సీపీఐ(ఎం) జెండాను ఉంచి నివాళు లర్పించారు. ఈ వార్త తెలిసి జిల్లా, భీమవరం పరిసరాలకు చెందిన పలువురు ప్రముఖులు.... ఆర్ఎస్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం ప్రదర్శనగా ప్రత్యేక వాహనంపై పట్టణ పురవీధులగుండా మెంటేవారితోటలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయానికి తరలించి ప్రజల సందర్శన నిమిత్తం కొద్ది సేపు ఉంచారు. అనంతరం పాలకొల్లుకు, ఆ తర్వాత చించినాడకు తరలించారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి వి రాఘవులు, పార్టీ ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పూర్వ రాష్ట్ర కార్యదర్శి పి మధు, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, వి ఉమామహేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్ సంతాపం ప్రకటించి ఆర్ఎస్ ...17లో

ఆర్ఎస్ మరణం తీరని లోటు

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని 17లో..

ఆరుగురు మావోయిస్టుల హతం

పోలీసులు, మావోయిస్టులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్

- భద్రాద్రి జిల్లాలో తూటాల మోత
- మృతుల్లో అగ్రనేత లచ్చన్న





నవతెలంగాణ-కరకగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తూటాల మోత మోగింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందగా, ఇద్దరు గ్రేహౌండ్స్ పోలీసులకు గాయాలయ్యాయి. ఈ ఘటనపై వివరాలను గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ విలేకరులకు వెల్లడించారు. కరకగూడెం మండలం రఘునాథపాలెం అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు కూంబింగ్ చేపట్టారు. ఈ సమయంలో పోలీసులకు మావోయిస్టులు ఎదురుపడగా, కాల్పులు ప్రారంభించారు. కాల్పుల అనంతరం ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించగా ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతుల్లో తెలంగాణకు చెందిన మావోయిస్టు పార్టీ మణుగూరు ఏరియా కమిటీ కార్యదర్శి, అగ్రనేత లచ్చన్న ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు విధ్వంసకరమైన ఘటనల్లో లచ్చన్న కీలక పాత్ర పోషించారని తెలిపారు. మృతుల్లో కుంజా వీరయ్య అలియాస్ లచ్చన్న, పూణేం లక్మా (బీజాపూర్), కోవసి రాము (ఎటపాక ఆంధ్ర ప్రదేశ్), పోడియం కోసయ్య కొంటావా (చర్ల మండలం), కోసినీల్వాయు దుర్గేష్‌గా గుర్తించారు. మావోయిస్టులు ఉపయోగించిన 2 ఏకే-47లు, ఒక 303 రైఫిల్, ఎస్ఎల్ఆర్-1, వాకీ టాకీలు, బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు.

ఏపీ ఎంఎల్‌ఏ ఆదిమూలం లైంగిక వేధింపులు

- టీడీపీ నుంచి సస్పెన్షన్



తిరుపతి : లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో చిత్తూరు జిల్లా సత్యవేడు ఎంఎల్‌ఏ కోనేటి ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు పడింది. టీడీపీ మహిళా నాయకురాలు హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో తన భర్తతో కలిసి ఆయనపై ఆరోపణలు చేయడం, అకృత్యాలకు సంబంధించిన కొన్ని వీడియోలను విడుదల చేయడం, ఇవి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆ పార్టీ అధిష్టానం స్పందించి ఈ నిర్ణయం తీసుకుంది. ఆదిమూలంను టీడీపీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

డయాబెటీస్‌పై సామాజిక కార్యక్రమాలు

- ఆర్‌ఎస్ఎస్డీఐ, సనోఫి ఇండియా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మధుమేహ రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో టైప్ 1 డయాబెటీస్‌పై పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్టు రీసెర్చ్ సొసైటీ ఫర్ ది స్టడీ (ఆర్‌ఎస్ఎస్డీఐ), సనోఫి ఇండియా ప్రకటించాయి. హైదరాబాద్ నిర్వహించిన మీడియా సమావేశంలో ఆర్‌ఎస్ఎస్డీఐ ప్రెసిడెంట్ డాక్టర్ రాకేశ్ సహాయ్, ప్రముఖ డయాబెటాలజిస్ట్ డాక్టర్ సంజయ్ అగర్వాల్ మాట్లాడారు. 1,400 మంది నిరుపేద పిల్లలకు ఉచిత ఇన్సులిన్, సిరంజీలు, లాన్ సెట్స్, గ్లూకోజ్ స్ట్రిప్స్ కోసం నిధులు అందిస్తున్నట్టు తెలిపారు.

ఉపాధ్యాయ సంఘాల హర్షం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ అమలుకు సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేయడం పట్ల ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు హర్షం ప్రకటించాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎస్ శాంతికుమారి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంతోపాటు ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపాయి. టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కటకం రమేష్, ఎం అంజిరెడ్డి, పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం చెన్నయ్య, ఎండీ అబ్దుల్లా, టీజీజేఎల్ఏ-475 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి శ్రీనివాస్, కొప్పిశెట్టి సురేష్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

ఏపీ సీఎం సహాయనిధికి శ్రీగోసలైట్స్ రూ.25 లక్షల విరాళం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరద బాధితుల సహాయార్థం ఏపీ ముఖ్యమంత్రి సహాయనిధికి శ్రీగోసలైట్స్ మెడికల్ అకాడమి రూ.25 లక్షల విరాళాన్ని ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఏపీ సీఎం చంద్రబాబునాయుడును గురువారం ఆ సంస్థ చైర్మెన్ నరేంద్రబాబు కలిసి రూ.25 లక్షలతోపాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది రూ.10 లక్షల చెక్కును అందజేశారు. విపత్తు సమయంలో ప్రజలకు అండగా నిలుస్తూ నిత్యం పనిచేస్తున్న చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

కాంట్రాక్టు ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

- కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్ వెస్లీ, టి స్కైలాబ్ బాబు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంట్రాక్టు లెక్చరర్లు, టీచర్లు ఇతర సిబ్బందిని సుమారు 2000 మందిని అర్ధాంతరంగా తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. వారికి ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న గురుకులాల కార్యదర్శి ఆలోచన తక్షణమేవిరమించుకోవాలని సూచించారు. 2,260 మందిని పర్మినెంట్ ఉద్యోగులను నియమించామని చెబుతున్నప్పటికీ 2000 మంది ఇప్పటికే విధులు నిర్వహిస్తున్న వారిని ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. కాంట్రాక్టు ఉద్యోగులు గత మూడు నెల్ల పెండింగ్ జీతాలు అడిగారని ఆక్రోషంతో కార్యదర్శి నిరంకుశ నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు.

న్యాయం దక్కలేదు

యువతకు నిరుద్యోగ కష్టాలు

భావ ప్రకటనా స్వేచ్ఛకు సంకెళ్లు

పోలీసులు, భద్రతా దళాల బెదిరింపులు

ఆర్టికల్ 370 రద్దు తర్వాత దిగజారిన పరిస్థితులు

బీజేపీపై ఆగ్రహంగా కాశ్మీరీ యువత

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిబింబించనున్న వారి గొంతు

జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కలిగించే ఆర్టికల్ 370ని కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం 2019లో రద్దు చేసింది. రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడగొట్టింది. ఆర్టికల్ 370 రద్దు అనంతరం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయనీ, వారు తమ గొంతు వినిపించొచ్చని ఆ సమయంలో కేంద్రం 'న్యాయ కాశ్మీర్'కు హామీ ఇచ్చింది. దాదాపు పదేండ్ల తర్వాత ప్రస్తుతం జమ్మూకాశ్మీర్‌లో ఎన్నిక నగారా మోగింది. అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మరి కాశ్మీర్‌కు నిజంగానే న్యాయం జరిగిందా? బీజేపీ 'న్యాయ కాశ్మీర్' వాగ్దానాన్ని నిలబెట్టుకున్నదా? యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయా? యువత, ప్రజలు తమ గొంతును స్వేచ్ఛగా వినిపించగలుగుతున్నారా? అంటే.. వారి నుంచి లేదనే సమాధానమే వినిపిస్తున్నది.

న్యూఢిల్లీ: దశాబ్దం విరామం తర్వాత జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికల పండుగ జరగబోతున్నది. ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకోనున్నారు. ఇక్కడ ఎన్నికలు జరగబోతుం డటంపై స్థానికంగా ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నప్పటికీ.. వారిలో ఎక్కడో, ఏదో మూల ఒక భయం మాత్రం అలాగే కనిపిస్తున్నది. అదేంటంటే.. లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ)కు ఎక్కువ అధికారాలు కట్టబెడుతూ కేంద్రం సవరణలు తీసుకు రావటం. ఎందుకంటే.. రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీలో ఏదైనా పార్టీ మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా.. అధికారాలన్నీ ఎల్జీ చేతిలోనే ఉంటాయనీ, అప్పుడు ప్రజాస్వామ్యయుత ప్రభుత్వం నామమాత్రంగానే ఉండాల్సి ఉంటుందని కాశ్మీరీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్టికల్ 370 రద్దు అనంతరం జమ్మూకాశ్మీర్ ప్రజలు బీజేపీపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. ముఖ్యంగా, కాశ్మీరీలలో ఇది స్పష్టంగా కనిపిస్తున్నది. దీంతో ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాషాయపార్టీ అక్కడ తన అభ్యర్థులను కూడా నిలబెట్టే సాహసం చేయలేకపోయింది. ఆర్టికల్ 370 రద్దుపై బీజేపీకే నమ్మకం లేదనీ, ఆ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదనటానికి ఈ ఒక్క ఉదాహరణ చాలని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. ఇలాంటి తరుణంలో జమ్మూకాశ్మీర్‌పై తమ పట్టు కోల్పోకుండా ఉండేందుకు కేంద్రం పావులు కదిపిందనీ, అందులో భాగంగానే ఎల్జీకి మరిన్ని అధికారాలు కట్టబెట్టిందని వారు అంటున్నారు. పోస్టింగ్‌లు, పోలీసు వ్యవహారాలు, ఆలిండియా సర్వీసు అధికారుల బదిలీలు, ప్రాసిక్యూషన్ కోసం అనుమతి మంజూరు, తిరస్కరణ సంబంధిత నిర్ణయాలు ఎల్జీకి కట్టబెట్టిన అధికారాల్లో ఉన్నాయి.

అయితే, ఇక్కడ ఎల్జీకి ఎన్ని అధికారాలు కట్టబెట్టినా.. నియంతృత్వం కంటే తమ మద్దతు మాత్రం స్థానిక రాజకీయ పార్టీలు, నాయకులకే ఉంటుందని కాశ్మీరీలు అంటున్నారు. ఒకప్పుడు రాష్ట్రంగా ఉన్న జమ్మూకాశ్మీర్ యూటీగా మారిన తర్వాత తన గుర్తింపును కోల్పోయిందనీ, ప్రజానుకూల ప్రభుత్వం ఇక్కడ లేకుండా పోయిందనీ, మొత్తానికి అనేక సవాళ్లను జమ్మూకాశ్మీర్ ఎదుర్కొన్నదని చెప్తున్నారు. ఆర్టికల్ 370 రద్దు అనంతరం జమ్మూకాశ్మీర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను మూడు దశలో నిర్వహించనున్నారు. ఈనెల 18, 25, అక్టోబర్ 1వ తేదీలలో పోలింగ్ జరగనున్నది. తుది ఫలితాలు అక్టోబర్ 8న వెలువడనున్నాయి. చివరగా ఇక్కడ 2014లో ఎన్నికలు జరిగాయి. జమ్మూకాశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ



నియోజకవర్గాలున్నాయి. ఇందులో కాశ్మీర్‌లో 47, జమ్మూలో 43 ఉన్నాయి.

ఆర్టికల్ 370 రద్దు జమ్మూకాశ్మీర్‌ను తీవ్రంగా బలహీనపర్చిందని ఇక్కడి కాశ్మీర్ ప్రజలు భావిస్తున్నారు. ఆర్టికల్ రద్దు అనంతరం మోడీ ప్రభుత్వం జమ్మూకాశ్మీర్‌లోని అనేక మంది రాజకీయ నాయకులు, కార్యకర్తలను నిర్బంధించింది. వేర్పాటువాదుల పేరుతో అనేక ఇబ్బందులు పెట్టింది. ఇంటర్నెట్ షట్‌డౌన్‌లకు తెరలేపింది. ఉగ్రవాద వ్యతిరేక చట్టాలను ఉపయోగించి జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను అరెస్టు చేస్తూ మీడియాను మోడీ సర్కారు అణచివేసింది. ఇక్కడి యువత బీజేపీ పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్రహోదాను తిరస్కరించటం అతిపెద్ద అంశమనీ, అది బీజేపీకి వ్యతిరేకంగా మారుతుందని యూనివర్సిటీ విద్యార్థి వికార్ అమిన్ తెలిపాడు. బీజేపీని యువత తిరస్కరిస్తుందని అన్నాడు. గతంతో పోలిస్తే కొత్త రాజకీయ పార్టీలు, నాయకులు తెర మీదకు రావటంతో ఈ సారి ఎన్నికలు ఇక్కడికి భిన్నంగా ఉండనున్నాయని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి, బీజేపీ మద్దతిచ్చే పార్టీలు, అభ్యర్థులు, జమాతే ఇస్లామీతో సంబంధాలున్న స్వతంత్రులు ఈ సారి ఎన్నికల్లో బరిలో ఉండనున్నారు.

'బెదిరింపులకు వ్యతిరేకంగా ఓటు'

కాశ్మీర్‌లోని చాలా మంది యువత ఇక్కడ భావ ప్రకటనా స్వేచ్ఛపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, భద్రతా దళాల వేధింపుల పట్ల వారు భయాన్ని తెలియజేస్తున్నారు. అయితే, రాబోయే ఎన్నికల్లో ఈ బెదిరింపులకు వ్యతిరేకంగా తమ ఓటు హక్కును వినియో గించుకొని, కాశ్మీర్‌లో భావ ప్రకటనా స్వేచ్ఛను నిలబెడతామని వారు అంటున్నారు. విద్యార్థుల మీద చట్ట వ్యతిరేక కార్యకలాపాల చట్టం (ఉపా) ప్రయోగం విరివిగా పెరిగిపోతున్నదని ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతేడాది కాశ్మీర్ యూనివర్సిటీలో జరిగిన నిరసనల వద్ద ఉన్నందుకే తనను పోలీసులు, భద్రతా బలగాలు బెదిరింపులకు గురి చేశాయని ఒక విద్యార్థి వాపోయాడు.



తమ్మినేని, వీఎస్‌ఆర్‌తో ఆర్‌ఎస్‌...



బీవీఆర్‌తో ఆర్‌ఎస్‌...



పాటూరి రామయ్యతో ఆర్‌ఎస్‌...

ఆర్‌ఎస్ జీవితం అరుణారుణం

యలమంచిలి : వయోభారంతో కన్నుమూసిన సీపీఐ(ఎం) సీనియర్ నేత రుద్రరాజు సత్యనారాయణరాజు చాలా మందికి ఆర్‌ఎస్‌గా సుపరిచితులు. 1928లో పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడలో రుద్రరాజు గోపాలరాజు, సూరమ్మ దంపతులకు మూడో సంతానంగా జన్మించారు. ఆర్‌ఎస్‌కు ముగ్గురు సోదరులు, ఇద్దరు చెల్లెళ్ల. తల్లి... ఆర్‌ఎస్..చిన్న వయస్సులోనే మృతి చెందగా, తండ్రి 20 ఏండ్ల వయస్సులో మరణించారు. ప్రాథమిక విద్యాభ్యాసం నాలుగో తరగతి వరకూ చించినాడలోనే సాగింది. అనంతరం నరసాపురం టేలర్ హైస్కూల్లో టెన్త్ వరకూ చదివారు. భీమవరంలో ఉన్నత విద్య అభ్యసించారు. క్విట్ ఇండియా ఉద్యమం నడుస్తున్న ఆ తరుణంలో 'బ్రిటీష్ వాళ్లు పోవాలి... దేశానికి స్వాతంత్ర్యం కావాలి' అంటూ నినాదాలు రాసి స్వాతంత్ర్యోద్యమంతో మమేకమ య్యారు. 1947 జూన్ 6న కలగంపూడికి చెందిన సూర్యాకాంతంతో వివాహమైంది. సత్యనారాయణరాజు-సూర్యాకాంతం దంపతులకు ముగ్గురు కుమార్తెలు. భారతి, సుశీల, స్వరాజ్యమాత. ముగ్గురు అల్లుళ్లు...బ్యాంక్ మేనేజర్లుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. 2015 జులై 30న సూర్యాకాంతం ఆకస్మికంగా మృతి చెందారు. అంతకుముందు పదిరోజుల క్రితమే పెద్దకుమార్తె భారతి అనారోగ్యంతో మృతి చెందారు.



ఆర్‌ఎస్.. కమ్యూనిస్టు నేతగా ఎదగడానికి, నిర్బంధ కాలంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా భార్య సూర్యకాంతం చేదోడువాదోడుగా నిలిచారు. ఆమె ఐద్వా నేతగా, సీపీఐ(ఎం) సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థి ఉద్యమంలో ఉన్నప్పుడే నిర్బంధాలకు ఎదురొడ్డి నిలబడడం ఆర్‌ఎస్‌కు అలవాటైంది. 1951లో పూర్తి కాలం కార్యకర్తగా, 1952 నుంచి 1960 వరకూ దొడ్డిపట్ల ఫిర్కా ఆర్గనైజర్‌గా, జిల్లా కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. 1964లో సిద్ధాంత విభేదాల నేపథ్యంలో ఆయన సీపీఐ(ఎం) వైపు ఉన్నారు. 1970లో వరంగల్‌లో జరిగిన రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు.

1950 తర్వాత చించినాడలో భూస్వాముల హత్యాకాండ పెద్ద ఎత్తున సాగింది. ఈ నిర్బంధ కాలంలో ఆర్‌ఎస్...చించినాడలోనే ఉంటూ...ఉద్యమం నడిపారు. భూస్వాములు కుట్ర చేసి అల్లూరి రామరాజు, బూసి ముసలయ్య, బూసి వెంకట్రావులను, తర్వాత కొద్ది రోజులకే రుద్రరాజు అయ్యపరాజు, తాళ్ల బసవమల్లయ్యలను కాల్చి చంపారు. దీంతో, చించినాడలో యువకులను ఆర్‌ఎస్ సమీకరించి రక్షణ దళాన్ని ఏర్పాటు చేసి భూస్వాములు లక్ష్యంగా చేసుకున్న రుద్రరాజు గోపాలరాజును కాపాడుకునేందుకు గట్టి ప్రయత్నం చేశారు. 1969లో సీపీఐ(ఎం) నరసాపురం తాలుకా కమిటీ కార్యదర్శిగా ఆర్‌ఎస్ ఎన్నికయ్యారు. కూలిరేట్ల పెంపు కోసం సాగించిన పోరుతో భూస్వాములు తట్టుకోలేకపోయారు. తర్వాత క్రమంలో పలువురిని హత్యగావించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. 1979లో చించినాడ మునసబు రుద్రరాజు రవీంద్రరాజు హత్య అనంతరం నిర్బంధం మరింతగా పెరిగింది. తర్వాత భీమవరం-నరసాపురం డివిజన్ కార్యదర్శిగా ఆర్‌ఎస్ బాధ్యతలు నిర్వర్తించారు. 1994-2004 మధ్య సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా కొనసాగారు. విద్యార్థి, యువజన, రైతు రంగాలతోపాటు సీఐటీయూ జిల్లా కార్యదర్శిగా పని చేశారు. ఏజెన్సీ భూపోరాటంలోనూ. కొల్లేరు రైతుల పోరాటంలోనూ ప్రధాన పాత్ర నిర్వహించారు.

కమ్యూనిస్టు పార్టీపై నిర్బంధం విధించినప్పుడు పుచ్చలపల్లి సుందరయ్య, ఉద్దరాజు రామం వంటి నేతలతో కలిసి జైలు జీవితాన్ని గడిపారు. అలాగే 1974 మే 1న రైల్వే కార్మికుల చారిత్రాత్మక సమ్మె సందర్భంలో సమ్మెను బలపరిచినందుకు నరసాపురంలో అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు పంపారు. 1977-80 మధ్యలో చించినాడ భూ పోరాట సమయంలోనూ అరెస్టు చేసి జైలుకు పంపారు.

1953లో 25 ఏండ్ల వయస్సులోనే చించినాడ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై 1965 వరకూ కొనసాగారు. 1967 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ కాలంలో సీపీఐ(ఎం) శాసనసభాపక్ష ఉపనాయకునిగా వ్యవహరించారు. 1970-72 మధ్యకాలంలో సీపీఐ(ఎం) శాసనసభాపక్ష నేతగా పని చేశారు. ఆర్‌ఎస్...ఎంఎల్‌ఏగా పని చేసిన కాలంలో ఇండ్ల స్థలాలు, వద్ధాప్య పింఛన్లు, డ్రెయినేజీ సెస్ బిల్లు, తుపాను బాధితులు, చెరకు, బెల్లం రైతులు, మత్స్యకారులు, చేనేత కార్మికులు సమస్యలు, మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలు, నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తారు.

సీఐటీయూ నివాళి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఐటీయూ సీనియర్ నాయకులు రుద్రరాజు సత్యనారాయణ రాజు(ఆర్‌ఎస్) మృతి కార్మిక లోకానికి తీరని లోటు అని సీఐటీయూ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఆయన మృతికి నివాళి అర్పించింది. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపింది. ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి గానూ, రాష్ట్ర కమిటీ సభ్యులుగానూ పనిచేశారని గుర్తుచేశారు. పాలకొల్లు షుగర్ ఫ్యాక్టరీ, రైస్‌మిల్లులు, డెల్టా పేపర్ మిల్లు యూనియన్ల గౌరవాధ్యక్షులుగా పనిచేసి కార్మికుల సమస్యల పరిష్కారంలో కృషి చేశారని కొనియాడారు. పశ్చిమ గోదావరి వ్యవసాయ పరపతి సంఘాల ఉద్యోగుల యూనియన్‌కు ప్రథమ గౌరవాధ్యక్షులుగా పనిచేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆయన మృతి రెండు తెలుగు రాష్ట్రాల కార్మికోద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

ఆర్‌ఎస్ మృతికి వ్యకాస ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ సంతాపం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పీడిత వర్గ పోరాట యోధుడు, నిస్వార్థ ప్రజా నాయకుడు కామ్రేడ్ రుద్రరాజు సత్యనారాయణ మరణ వార్త అత్యంత ఆవేదన కలిగించిందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. ఆయన మృతితో పీడిత ప్రజలు అత్యంత ఆత్మీయుడిని, శ్రామిక వర్గ పక్షపాతిని కోల్పోయారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మరణానికి సంతాపం తెలిపారు. కామ్రేడ్ ఆర్‌ఎస్ విద్యార్థి ఉద్యమాలతో రాజకీయాల్లో ప్రవేశించి భూస్వామ్య, పెత్తందారీ వ్యతిరేక పోరాటాలను నిర్మించి పేదలకు, శ్రామిక వర్గాలకు ఆత్మబంధువుడిగా మారారని, ఆయన జీవితం అత్యంత ఆదర్శనీయమని వెంకట్ అన్నారు. వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు, రైతాంగాన్ని ఐక్యం చేసి చించినాడ ప్రాంతంలో పేదలకు, ప్రత్యేకించి దళిత, బలహీన వర్గాలకు భూములు పంచే ఉద్యమంలో ముందు పీఠిన నిలిచారని, చించినాడను పోరాటాల పురిటి గడ్డగా మలిచారని తెలిపారు. ఆ ప్రాంతంలో జరిగిన అనేక భూ పోరాటాలకు ఆర్‌ఎస్ నాయకత్వం వహించడంతో ఆ ప్రాంతంలోని భూస్వాములకు ఆర్‌ఎస్ అంటే అత్యంత భయం వణుకు ఉండేదని, అదే సందర్భంలో ఆయన పోరాటాలకు నాయకత్వం వహిస్తున్నాడు అంటే పేదలకు ఎక్కడలేని విశ్వాసం ధైర్యం కలిగేవని తెలిపారు. ఆయన మృతితో పీడిత ప్రజలు ఒక గొప్ప యోధుడిని కోల్పోయారని వెంకట్ అన్నారు.

మనం ఫ్యూడల్ యుగంలో ఉన్నామా?

సీఎం అయితే ఏమైనా చేయొచ్చా?

- ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి ధామీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. సీనియర్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ రాజాజీ టైగర్ రిజర్వ్ డైరెక్టరుగా ఓ అటవీ శాఖ అధికారిని నియమించడాన్ని తప్పుపట్టింది. 'ముఖ్యమంత్రి ఇలాంటి నిర్ణయం తీసుకోకూడదు. మనం ఫ్యూడల్ యుగంలో లేము. అప్పుడు రాజు ఏం చెబితే విధిగా అదే చేయాల్సి వచ్చేది' అని జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం వ్యాఖ్యానించారు. ఆయన ముఖ్యమంత్రి అయినంత మాత్రాన ఏదైనా చేయవచ్చా అని ప్రశ్నించారు.

గత నెలలో హరిద్వార్ సమీపంలోని రాజాజీ టైగర్ రిజర్వ్ డైరెక్టరుగా రాహుల్ అనే ఐఎఫ్ఎస్ అధికారిని నియమించేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. దీనిపై నమోదైన కేసును సుప్రీంకోర్టు విచారిస్తోంది. రాజాజీ టైగర్ రిజర్వ్ నూతన డైరెక్టరుగా రాహుల్‌ను నియమించేందుకు వీలుగా ప్రతిపాదిత ఐఎఫ్ఎస్ అధికారుల బదిలీల జాబితాను ఉత్తరాఖండ్ అటవీ శాఖ మంత్రి సుబోధ్ ఉనియల్ సవరించారు. అయితే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలన జరపాల్సిందిగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి (అడవులు), ప్రధాన కార్యదర్శి ఫైల్ నోట్స్ పంపారు. రాహుల్‌పై ఇప్పటికే క్రమశిక్షణా చర్యలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కొనసాగుతున్నాయని, టైగర్ రిజర్వ్‌లో జరుగుతున్న పోఖ్రో టైగర్ సఫారీ అక్రమ నిర్మాణ పనులపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తోందని, సీబీఐ కూడా విచారిస్తోందని అధికారులు వివరించారు. రాహుల్ పర్యవేక్షణలో అక్రమ నిర్మాణాలు జరిగాయని, ఆయనను 2022లో సఫారీ డైరెక్టర్ పదవి నుండి తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో అటవీ మంత్రి ఉనియల్ మరో అధికారిని రాజాజీ టైగర్ రిజర్వ్ డైరెక్టరుగా నియమించారు.

కానీ ధామీ మాత్రం రాహుల్ నియామకానికి గత నెల 8న గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీనిపై నమోదైన కేసును జస్టిస్ గవాయ్, జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన త్రిసభ్య బెంచ్ విచారిస్తోంది. ధామీ కేవలం ఒకే ఒక లైనులో తన నిర్ణయాన్ని వివరించారని జస్టిస్ గవాయ్ గుర్తు చేశారు. 'ఒకవేళ ఆయన అంగీకరించకపోతే అందుకు కారణం తెలియజేయాలి. ఆయన అన్నింటినీ విస్మరించారు. ఇది తీర్పు కాదు. కానీ అధికారులు, సంబంధిత మంత్రి చెప్పిన దానికి ఎందుకు అంగీకరించలేదో ఆయన కారణం చెప్పాల్సి ఉంటుంది' అని అన్నారు. రాహుల్‌పై




కేసులేవీ లేవని ఉత్తరాఖండ్ ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ఆత్మారామ్ నాధ్‌కర్ని వాదించారు. అయితే జస్టిస్ గవాయ్ జోక్యం చేసుకుంటూ రాహుల్‌పై ఎలాంటి కేసులు లేనప్పుడు శాఖాపరమైన దర్యాప్తు ఎందుకని ప్రశ్నించారు. అధికారిపై ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉంటేనే దర్యాప్తు చేపడతారని, ఈ కేసులో అందరి సలహాలకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి వ్యవహరించారని తెలిపారు. కాగా రాహుల్ నియామకాన్ని మంగళవారమే ప్రభుత్వం రద్దు చేయడంతో కేసు విచారణను న్యాయస్థానం ముగించింది.

హర్యానా బీజేపీలో తిరుగుబాటు

అభ్యర్థుల ఎంపిక తీరుపై పార్టీకి 20 మంది రాజీనామా

ఛండీగఢ్: హర్యానాలో బీజేపీకి వ్యతిరేకంగా తిరుగుబాటు షురూ అయ్యింది. ఇప్పటికే రెజ్లర్లు, రైతుల్ని ఏ విధంగా ఓట్లుగా మలుచుకోవాలోనని పార్టీ అధిష్టానం తర్జనభర్జనపడుతోంది. మరోవైపు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇవ్వలేదు. దీంతో ఆ రాష్ట్రంలో కీలక పదవుల్లో ఉన్న నేతలంతా పార్టీకి గుడ్‌బై చెప్పటం.. అధినాయకత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. హర్యానాలోని 90 అసెంబ్లీ స్థానాలకు 67 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను బీజేపీ విడుదల చేసింది. అయితే ఈ జాబితా విడుదలైనప్పటి నుంచి హైకమాండ్ నేతల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వచ్చింది. పలువురు నేతలు పార్టీకి రాజీనామా చేశారు. ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామని కొందరు ప్రకటించారు. ఇంధన, జైళ్లశాఖ మంత్రి రంజిత్ సింగ్ చౌతాలా, ఎమ్మెల్యే లక్ష్మణ్ దాస్ నాపా సహా పలువురు నేతలు టికెట్ నిరాకరించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీని వీడుతున్నట్టు ప్రకటించారు.



ఇప్పటి వరకు పార్టీని వీడిన నేతలు

- **లక్ష్మణ్ నాపా:** టికెట్ రాకపోవడంతో బీజేపీకి రాజీనామా చేశారు.
- **కరణ్ దేవ్ కాంబోజ్:** ఇంద్రి అసెంబ్లీ స్థానానికి టికెట్ రాకపోవడంతో హర్యానా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, మాజీమంత్రి పార్టీ పదవులకు రాజీనామా చేశారు.
- **వికాస్ అలియాస్ బల్లె:** దాద్రీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రాజీనామా చేశారు.
- **అమిత్ జైన్:** బీజేపీ యూత్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, సోనిపట్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి పదవికి రాజీనామా చేశారు.
- **షంషేర్ గిల్:** ఉక్లానా స్థానానికి బీజేపీ నాయకుడు. రాజీనామా పంపారు. ఈ స్థానానికి మాజీమంత్రి అనుప్ ధనక్‌ను బీజేపీ ఎంపిక చేసింది.
- **సుఖ్‌విందర్ మండి:** హర్యానా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆ పార్టీకి రాజీనామా చేశారు.
- **దర్శన్ గిరి మహారాజ్:** హిసార్‌కు చెందిన బీజేపీ నాయకుడు. ఈయన కూడా రాజీనామా చేశారు.
- **సీమ గబీపూర్:** బీజేపీ సీనియర్ నేత అన్ని పార్టీ పదవులకు రాజీనామా చేశారు.
- **ఆదిత్య చౌతాలా:** హెచ్ఎస్ఏఎమ్ బోర్డు చైర్మెన్ పదవికి రాజీనామా చేశారు. చౌతాలా 2014 ఎన్నికల్లో బీజేపీ టికెట్‌పై పోటీ చేశారు.
- **అషు షేరా:** పానిపట్‌లోని బీజేపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రాజీనామా చేశారు. టికెట్ రద్దుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.
- **సవితా జిందాల్:** బీజేపీకి రాజీనామా చేసి, హిసార్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు ప్రకటించారు.
- **తరుణ్ జైన్:** హిసార్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయాలనే కోరికను వ్యక్తం చేశారు.
  నవీన్ గోయల్: గుర్గావ్‌లో బీజేపీకి రాజీనామా చేశారు.
- **డాక్టర్ సతీష్ ఖోలా:** రేవారి నుంచి టికెట్ డిమాండ్ చేశారు. సీటు రాకపోవటంతో పార్టీకి రాజీనామా చేశారు.
- **ఇందు వలేచా:** బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సంజీవ్ వలేచా భార్య ఇందు వలేచా కూడా పార్టీని వీడారు, ఆమె భర్త కూడా బీజేపీని వీడారు.
- **బచన్ సింగ్ ఆర్య:** మాజీమంత్రి. బీజేపీని వీడారు.
- **రంజిత్ చౌతాలా:** మంత్రి పదవికి రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు.
- **బిషంబర్ వాల్మీకి:** మాజీమంత్రి. బీజేపీకి రాజీనామా చేశారు.
- **పండిట్ జీఎల్ శర్మ:** బీజేపీకి రాజీనామా చేసి దుష్యంత్ చౌతాలా నివాసానికి వెళ్లారు. రాష్ట్ర ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉన్నదని సంకేతాలు వస్తున్నాయి.
- **ప్రశాంత్ సన్నీ యాదవ్:** లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. రేవారి టిక్కెట్టు డిమాండ్ చేసినా రాకపోవడంతో రాజీనామా చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంది.

హర్యానా అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసిన బీజేపీ 67 మంది పేర్లను ప్రకటించింది. లాడ్వా నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ బరిలో దిగనున్నారు. అలాగే అంబాలా స్థానం నుంచి మంత్రి అనిల్ విజ్ అభ్యర్థిగా ఎంపికయ్యారు. గుహనా స్థానం నుంచి అరవింద్ శర్మకు టికెట్ దక్కింది. అక్టోబరు 5న రాష్ట్రంలో ఒకే దశలో పోలింగ్ నిర్వహించనుండగా అక్టోబర్ 8న ఫలితాలు వెలువడనున్నాయి.

హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు

జేజేపీ తొలి జాబితా విడుదల

19 మంది అభ్యర్థులు ఖరారు

చండీగఢ్ : హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు 19 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాలో 19 మందిని ఖరారు చేస్తూ జననాయక్ జనతా పార్టీ (జేజేపీ) విడుదల చేసింది. దుష్యంత్ చౌతాలా నేతృత్వంలోని జేజేపీ, చంద్రశేఖర్ ఆజాద్



యొక్క ఆజాద్ సమాజ్ పార్టీ (ఎఎస్‌పీ) హర్యానా ఎన్నికలలో కలిసి పోటీ చేస్తామని ప్రకటించాయి. కాన్షీరాం, చౌదరి దేవిలాల్ సాంస్కృతిక, రాజకీయ సిద్ధాంతాల స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధికి బలమైన స్తంభంగా మారడమే ఈ వ్యూహాత్మక కూటమి లక్ష్యం అని రెండు పార్టీలు సంయుక్త ప్రకటనలో తెలిపాయి.

ఎన్ని స్థానాల్లో ఎవరు పోటీ చేస్తారంటే?

జేజేపీ 70 స్థానాల్లో, ఏఎస్పీ 20 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. దుష్యంత్ చౌతాలా తన మద్దతుదారులకు గత తప్పిదాలు పునరావృతం కాకుండా భవిష్యత్తులో బీజేపీతో పొత్తు పెట్టుకోబోమని హామీ ఇచ్చారు. జననాయక్ జనతా పార్టీ, ఆజాద్ సమాజ్ పార్టీల మధ్య పొత్తు హర్యానా రాజకీయాల్లో బలమైన శక్తిగా పరిగణించబడుతుంది. ఈ కూటమి దుష్యంత్ చౌతాలాను హర్యానా తదుపరి ముఖ్యమంత్రిగా చేయాలనే ఆశయంతో ఉంది.

దుష్యంత్ చౌతాలా ముత్తాత చౌదరి దేవి లాల్ డాక్టర్ బి.ఆర్. భారతరత్న అవార్డు రావడంలో కీలక పాత్ర పోషించారు. దేశానికి ఆరో ఉప ప్రధాన మంత్రిగా పనిచేశారు. దుష్యంత్ చౌతాలా మాట్లాడుతూ, ' మేము చాలా కాలంగా ఈ కూటమిపై పని చేశాం. హర్యానాను కలిసి ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం. ఇలాంటి భావజాలం ఉన్న వారిని మా కూటమిలోకి స్వాగతిస్తాం' అని చెప్పారు.

ఈ కూటమి యొక్క ప్రధాన లక్ష్యం హర్యానా రాజకీయాల్లో దళిత-జాట్ ఓటర్లను తనకు అనుకూలంగా ఉండాలని వ్యూహం చేస్తున్నది. ఇప్పటికే ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్ఎల్‌డీ) బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) మధ్య పొత్తు ఉంది. హర్యానాలో, దళిత, జాట్ వర్గాల ఓట్లు చాలా ముఖ్యమైనవి, అందుకే వివిధ పార్టీలు ఈ వర్గాల ఓటు బ్యాంకు గురించి ఆచి తూచి అడుగులేస్తుంటాయి.

సంపాదకీయం

పటిష్టంగా చైనా-ఆఫ్రికా బంధం!

మూడు రోజుల పాటు జరిగే చైనా-ఆఫ్రికా సహకార వేదిక సమావేశాలు బుధవారం నాడు బీజింగ్‌లో అట్ట హాసంగా ప్రారంభమయ్యాయి.వర్తమాన భూభౌతిక రాజకీయాల్లో ఈ వేదిక 8వ సమావేశాలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ఆఫ్రికాలోని 54కు గాను 53దేశాల నుంచి ప్రభుత్వాల నేతలు, ప్రతినిధులు హాజరయ్యారు. తైవాన్‌ను చైనాగా గుర్తించిన ఒక చిన్నదేశం నుంచి రాలేదు. నేటి ఉత్తర, దక్షిణ అమెరికా, ఐరోపా దేశాలు ఒకనాడు చీకటి ఖండగా పిలిచిన ఆఫ్రికాను తమ ఉత్పత్తులకు మార్కెట్‌గా, తమ పరిశ్రమలు, గనులు,భూముల్లో పనిచేసేందుకు అక్కడి జనాలను బానిసలుగా పట్టుకువచ్చేందుకు అనువైన ప్రాంతంగా మాత్రమే చూసినట్లు చరిత్ర చెబుతోంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం 1525 నుంచి 1866 వరకు నూతన ప్రపంచంగా వర్ణితమైన ప్రాంత దేశాలకు 125లక్షల మంది ఆఫ్రికన్లను బానిస లుగా తరలిస్తే ఆయా దేశాలకు చేరినవారు 107లక్షలు మాత్రమే, పద్దెనిమిది లక్షల మంది ప్రయాణాల్లో మరణించారు. చరిత్రలో మరికొన్ని చోట్ల బానిసల గురించి ప్రస్తావన, ఉనికి ఉన్నప్పటికీ ఇంత పెద్దఎత్తున తోటి మానవులను పశువుల కంటే హీనంగా చూసిన దారుణం మరొకటి లేదు. వర్తమానంలో బానిసలుగా చేసుకొనే అవకాశం లేదు గనుక పశ్చిమదేశాలు ఇప్పటికీ ఆఫ్రికాను మార్కెట్‌గానే చూస్తున్నాయి.అందుకే అక్కడ అభివృద్ధి లేదు.



రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రత్యక్ష వలసలు సాధ్యం కాదని గ్రహించిన వారు మార్కెట్లను ఆక్రమించు కొనేందుకు నయావలస విధాన సాధనాలుగా ఐరాస, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు, ప్రపంచ వాణిజ్య సంస్థలను ముం దుకు తెచ్చారు. అవేవీ పేద,వర్ధమానదేశాలను ఉద్ధరించేవి కాదని ఎనిమిది దశాబ్దాల అనుభవం నేర్పింది. వాటి విధా నాల పర్యవసానమే లాటిన్ అమెరికా, ఇతర అనేక దేశాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి, సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల్లో ఇరుక్కోవటం తెలిసిందే.

ఈ శతాబ్ది ప్రారంభంలో చైనా చొరవతో సహకార వేదిక ఉనికిలోకి వచ్చిన తరువాత తమనెక్కడ ఆఫ్రికన్లు పూర్తిగా విస్మరిస్తారో అన్న భయంతో పశ్చిమదేశాలు కొంతమేరకు తమ మూటలు విప్పుతున్నాయి. అయితే చైనాతో వాణిజ్య లావాదేవీలు, పెట్టుబడుల పెరుగుదల చూసిన తరువాత వాటికి " రాజకీయ" భయం పట్టుకుంది.చైనాను అడ్డుకొనేందుకు సామ,దాన,బేధ,దండోపాయాలను ప్రయోగిస్తున్నాయి. 2000 సంవత్సరాలో ఉనికిలోకి వచ్చిన చైనా-ఆఫ్రికా సహకార వేదిక ప్రతి మూడేండ్లకు ఒకసారి శిఖరాగ్ర సమావేశాలు నిర్వహించి భవిష్యత్ కార్యక్ర మాలను నిర్ణయించుకుంటుంది. ఇప్పుడు బీజింగ్‌లో ప్రారంభమైన ఎనిమిదవ సమావేశం కూడా అదే చేయనుంది. ఈ వేదిక సాధనంగా ప్రపంచంలోని పేద దేశాలకు చెందిన 280కోట్ల మంది జీవితాలను నవీకరించవచ్చని సమావేశాలను ప్రారంభించిన చైనా అధినేత షీ జిన్‌పింగ్ చెప్పారు. చైనా-ఆఫ్రికా రెండూ సామ్రాజ్య వాదుల దురాక్రమణ, వలసవాదానికి వ్యతిరేకంగా పోరాడినవే అని గుర్తు చేశారు. చైనాతో పెట్టుకున్న దేశాలన్నీ రుణ ఊబిలో చిక్కుకుపోయి చివరికి దాని చేతిలో బందీలుగా మారిపోవాల్సి ఉంటుందని సామ్రాజ్యవాద దేశాలు, వాటి కనుసన్నలలో పనిచేసే మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నది.

రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రత్యక్ష వలసలు సాధ్యం కాదని గ్రహించిన వారు మార్కెట్లను ఆక్రమించు కొనేందుకు నయావలస విధాన సాధనాలుగా ఐరాస, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు, ప్రపంచ వాణిజ్య సంస్థలను ముం దుకు తెచ్చారు. అవేవీ పేద,వర్ధమానదేశాలను ఉద్ధరించేవి కాదని ఎనిమిది దశాబ్దాల అనుభవం నేర్పింది. వాటి విధా నాల పర్యవసానమే లాటిన్ అమెరికా, ఇతర అనేక దేశాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి, సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల్లో ఇరుక్కోవటం తెలిసిందే. దానికి వ్యతిరేకంగా తలెత్తిన పోరాటాలను అణచేందుకు మిలిటరీ, మితవాద నిరంకుశ శక్తులను రుద్ది ప్రజాస్వామ్యాన్ని కూడా హరించటం దాస్తే దాగేది కాదు. ఇప్పటి వరకు తాను పెట్టుబడులు పెట్టిన లేదా రుణాలిచ్చిన దేశాల్లో అలాంటి శక్తులను చైనా ప్రతిష్టించిన లేదా పనిగట్టుకొని సమర్ధించిన దాఖలాలు లేవు.

చైనా పెట్టుబడులు లేదా వాణిజ్య లావాదేవీలను చూపి వాటికి లంకె పెడుతూ కొందరు కుట్ర సిద్ధాంతాలను ముందుకు తెస్తున్నారు.తాజా సమాచారం ప్రకారం ఆఫ్రికా దిగుమతి చేసుకుంటున్నవాటిలో చైనా వాటా 16శాతం కాగా దానికి చేస్తున్న ఎగుమతులు పాతికశాతం ఉన్నాయి.

ఎవరు లబ్ది పొందుతున్నట్లు? నరేంద్రమోడీ సర్కార్ చైనా నుంచి రుణాలు గానీ పెట్టుబడులు గానీ స్వీకరించకుండానే భారీ ఎత్తున చైనా నుంచి దిగుమతులు ఎందుకు చేసుకుంటున్నట్లు? వంద బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్యం చైనాకు ఎందుకు సమర్పిస్తున్నట్లు ? అమెరికా, ఐరోపాదేశాలన్నీ చేస్తున్నదేమిటి ? చైనా తయారీ వస్తువులు లేకపోతే వాటికి పూడగడవటం లేదు కదా! అమ్మ పెట్టదు-అడుక్కు తిననివ్వదు అన్నట్లుగా దశాబ్దాల తరబడి పెట్టుబడులు లేదా సాంకేతిక పరిజ్ఞాన బదిలీకి పశ్చిమ దేశాలు ముందుకు రాలేదు కనుకనే ఆఫ్రికా నేడు చైనా వైపు చూస్తున్నది.రానున్న పది సంవత్సరాల్లో చైనా-ఆఫ్రికా సహకారం మరింతగా విస్తరించేందుకు బీజింగ్ సభ బాటలు వేస్తున్నది. దాన్ని అడ్డుకోవటం ఎవరితరమూ కాదు !

'హైడ్రా' అడుగులు ఎటువైపు!?

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో సాహసోపేతంగా తీసుకున్న 'హైడ్రా' ఏర్పాటు నిర్ణయాన్ని చాలామంది స్వాగతిస్తున్నారు. హైడ్రా ఏజెన్సీ ఏర్పాటు ద్వారా ఆయన తన స్థాయికి మించిన నిర్ణయంతో పులి మీద స్వారీ చేస్తున్నరన్నది మాత్రం వాస్తవం. ఇప్పటివరకు ఎలాంటి తడబాటు లేకుండా సాగిపోతున్న తొమ్మిది నెలల పాలనలో 'హైడ్రా' అనేది ముమ్ముందు రాజకీయ ప్రకంపనలకు దారితీస్తుందా? లేక సాఫీగా సాగిపోతుందా? అన్నది తేలాల్సివుంది. ఎందుకంటే కూల్చివేతల పర్వం సంపన్నుల నుండి సామాన్యుల వరకు వస్తే రేవంత్ ప్రభుత్వంపై ఒక్కసారిగా రాజకీయ ఎదురుదాడి ప్రారంభం కావచ్చు! విపక్షాల నుండే కాక స్వపక్షం నుండి కూడా అది మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం వున్నది. ప్రస్తుతానికి హైడ్రా చేపట్టిన కూల్చివేతలైతే రేవంత్ సర్కార్‌ను మరోమెట్టు ఎక్కించిందనే చెప్పాలి. అయితే అది ఎక్కువ కాలం ఇలాగే ఉంటుందా? అనే అనుమానం కూడా వస్తోంది. ఎందుకంటే హైడ్రా అడుగులు వెనక్కి పడొద్దనేది ప్రజల అభిప్రాయం. ఇది సుదీర్ఘకాలం ఇలాగే కొనసాగాల్సిన అవసరమైతే కనిపిస్తున్నది.

అడిగేవారు లేకపోవడం, అధికారపక్ష నేతలు అండదండలతో కబ్జాలకు గురైన చెరువులు, ఖాళీ స్థలాలు రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయి. హైడ్రా చర్యలు చేపడితే హైదరాబాదులో ఇరవై శాతం భవనాలు, మామూలు గృహ నిర్మాణాలు కుప్పలు కుప్పలుగా నేలమట్టం కావాల్సిందే. ఎందుకంటే జంట నగరాల పరిధిలో సుమారు ఎనిమిది వందల నుండి వెయ్యి చెరువులను, కుంటలను ఆరు దశాబ్దాలుగా అదేపనిగా కబ్జా చేసిన సంపన్నులు, రియల్టర్లు ఎవరికి తగ్గ స్థాయిలో ఇష్టారీతినా నిర్మాణాలు చేసుకున్నారు. పేదలకు నిలువ నీడ లేని కారణంగా, ప్రభుత్వ స్థలాలున్నా వారికి ఇవ్వపోవడంతో వారి స్తోమతను బట్టి ఇండ్లను నిర్మించుకున్నారు. ప్రస్తుతానికి బడా బాబుల నిర్మాణాలను కూల్చి వేస్తుంటే శభాష్ అంటున్న పలువురు, రేపు సామాన్యుల నిర్మాణాలను సైతం హైడ్రా నిబంధనల మేరకు కూల్చివేతలు చేపట్టాల్సి వస్తే పరిస్థితి ఏంటి? అందుకే దీనిపై రేవంత్ సర్కార్ ఒక స్పష్టతతో ముందుకు సాగాలి. పేదలకు పునరావాసం కల్పించాలి. అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందించాలి. నిబంధనలు సవరించి పేదల ఇండ్లను మినహాయించాలి. చిన్నా,పెద్దా అందరూ సమానమేనని, ముందుకుసాగితే, కూల్చివేతలు సామాన్యుల వద్దకు వస్తే విపక్షాలతో పాటు అధికార పక్షం నుండి కూడా ముఖ్యమంత్రి తీవ్ర ఎదురుదాడిని ఎదుర్కోక తప్పదు. ఒకవేళ ఒత్తిళ్లకు తలొగ్గి హైడ్రాను అప్పటికప్పుడు పక్కన పెడితే సంపన్నులను బ్లాక్ మెయిల్ చేసేందుకు రేవంత్ సర్కారు పనిచేసి పక్కకు జరిగిందన్న అపవాదు వస్తుంది. అలా కాకుండా, ముఖ్యమంత్రి ఏర్పరచుకున్న లక్ష్యం వైపు ముందుకు సాగితే కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యే అవకాశాలూ లేకపోలేదు. కాంగ్రెస్ అధిష్టానానికి ఒకరిద్దరు ఫిర్యాదు చేస్తే, ఇది క్రమంగా పెరిగితే సీఎం వెనక్కి తగ్గుతారా? లేదంటే ముందుకే సాగుతారా అనే అనుమానం కూడా ప్రజల్లో ఉన్నది.

ఇదిలా ఉంటే మొదట్లో హైడ్రా ఏర్పాటుతో హర్షం వ్యక్తం చేసిన అనేకుల్లో ప్రస్తుతం ఎన్నో అనుమానాలు,సందేహాలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి స్థానిక సంస్థలు అనుమతులిస్తేనే నిర్మాణాలు జరిగాయని, ఎలాంటి చట్టబద్ధతలేని హైడ్రా ఏజెన్సీ అనుమతులు ఉన్న నిర్మాణాలను కూల్చేస్తే, అవి స్థానిక సంస్థల అధికారాలకు భంగం వాటిల్లినట్టేనన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం హైడ్రా పుట్టు పూర్వోత్తరాల గురించి పలు ప్రశ్నలు లేవనెత్తింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేయడం, కొంత హైదరాబాద్‌లోని చెరువులు కుంటల ధ్వంసం, అక్రమ నిర్మాణాలను ప్రత్యక్షంగా చూసిన అనుభవం ఉంది. అదే ఆయన అదే ఆయుధంగా మలుచుకుని హైడ్రా ఏర్పాటుకు శ్రీకారం చుట్టారనేది పలువురి అభిప్రాయం. ఇది ప్రజల జీవన శైలిని మారుస్తుందా? ఆక్రమ ణలు దీంతో ఆగుతాయా? ఆలోచించాల్సిన అంశమే. హైదరాబాద్‌లో హైడ్రా సక్సెస్ అయితే జిల్లాల్లో కూడా అమలుచేస్తారనే వార్తలు కూడా వస్తున్నాయి. అయితే పాలనలో పలు జాగ్రత్తలు తీసుకుంటూ, అందరిని కలుపుకుని సూచనలు, సలహాలు స్వీకరిస్తూ హైడ్రాను ముందుకు తీసుకెళ్లడమే ముఖ్యమంత్రి మార్క్ పాలనవుతుంది. అప్పుడే భవిష్యత్తులో పర్యావరణానికి, ప్రకృతికి పెద్దపీట వేసిన సీఎంగా రేవంత్ చరిత్ర సృష్టిస్తారు! లేదంటే సంపన్నుల ఒత్తిళ్లకు తలొగ్గి హైడ్రాను ఆపితే గనుక అభాసుపాలుకాక తప్పదు! ఏం జరగనుందో మరికొద్ది రోజులు వేచిచూడాల్సిందే.

- సట్ల మురళీకృష్ణ, 9441174565



మోడీజీ క్షమాపణలు దేశ ప్రజలకు కదా చెప్పాలీ?



డాక్టర్ దేవరాజు మహారాజు

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రతాప్‌ఘడ్ పోర్టులో 1957నవంబర్ 30న ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. 67 ఏండ్లయినా, అది నేటికీ చెక్కుచెదరలేదు. ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ కూడా శివాజీ విగ్రహం 2023 డిసెంబర్ 4న ఆవిష్కరించారు. కానీ, అది తొమ్మిది నెలలకే కుప్పగూలింది. నీతిమంతమైన ప్రభుత్వం ఎవరిదో ఈ దేశ ప్రజలకు అర్థమైంది. ఊరికే నెహ్రూ మీద అభాండాలు వేస్తూ కాలక్షేపం చేయకపోతే, ఆయన చేసిన పనిలో వెయ్యోవంతు పనికొచ్చే పనిచేసి చూపినా- దేశ ప్రజలు సంతోషించేవారు. 2024 ఆగష్టు 26న పగలు ఒంటిగంట ప్రాంతంలో మాల్వాన్ తహసీల్ సింధు దుర్గలోని రాజ్‌కోట్ కోటలో 35 ఫీట్ల ఛత్రపతి శివాజీ విగ్రహం విరిగిపడింది. ఊరికే విరగడం కాదు, ముక్కలు ముక్కలై చెల్లా చెదురైంది. వర్షానికి విగ్రహం రంగు కూడా పోయింది.అంటే, నాణ్యతా ప్రమాణాలు ఎంతగొప్పగా ఉన్నాయో తెలుస్తూనే ఉంది. ఈ విగ్రహాన్ని తొమ్మిది నెలల క్రితం మహారాష్ట్రలోని బీజేపీ ప్రభుత్వం తయారు చేయించి, దేశ ప్రధాని నరేంద్రమోడీతో ప్రారంభోత్సవం చేయించింది. విగ్రహ నిర్మాణానికి ఆరునెలల సమయం పట్టింది. ఆవిష్కరణ అయిన తొమ్మిది నెలలకు ఎంచక్కా అది కూలిపోయింది. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ అవినీతి బహిర్గతమైంది.


17వ శతాబ్దపు మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజు గురించి ఈదేశ ప్రజలకు తెలుసు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్‌ను ముప్పతిప్పలు పెట్టిన ఘనచరిత్ర ఆయనది. మహారాష్ట్రలో ఆయన పేరు చెబితేనే భావోద్వేగంతో ఊగిపోయేవారు. ఆయన్ని సాక్షాత్తు భగవంతుడిగా భావించేవారు చాలామందే ఉంటారు. అక్కడి ప్రజల మెప్పు పొందడానికి, వారి ఓట్లు రాబట్టుకోవడానికి బీజేపీ ప్రభు త్వాలు శివాజీ విగ్రహాన్ని అక్కడ ఏర్పరిచాయి. బావుంది. కానీ, కమీషన్ల కక్కుర్తి లేకుండా, అవినీతి లేకుండా ఏర్పాటు చేయిస్తే ఈ దుస్థితి వచ్చేది కాదు కదా? మళ్లీ, జరిగిన తప్పు సరిదిద్దుకోవడానికి ఆ తప్పు తన మీద వేసుకుని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ శిథిలమై పోయిన శివాజీ విగ్రహానికి క్షమాపణలు కోరాడు. అది కూడా దేశ ప్రజలను వంచించడమేనన్నది గ్రహించుకోలేదు. పైగా, గత పదేండ్లలో చేస్తూ వచ్చిన అవివేకపు పనులకు, అరాచకాలకు ఆయన ఈ దేశ ప్రజలకు ఎన్నెన్నిసార్లు, ఎంతెంతమందికి క్షమాపణలు చెప్పాలో లెక్కలేసుకోగలడా? అలాంటప్పుడు ఎందుకా నాటకాలు? తన నాటకాల్ని దేశ ప్రజలు, గ్రహిస్తున్నారని తెలుసుకోకుండా నటిస్తూ ఉండటం ఒక తప్పయితే- తెలుసుకున్నా, సరిదిద్దు కోవడం మానేసి అదే పాత పద్ధతిలో తప్పులు చేస్తూ ఉండటం- మరొక తప్పు.

ఈ క్షమాపణల నాటకం ఎందుకంటే, దోషులైన మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వారి అనుచరగణాన్ని రక్షించడానికి! దేశ ప్రజల దృష్టి వారిపై పడకుండా దేశ ప్రధాని తాపత్రయం పడ్డట్టు స్పష్టంగా తెలిసింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే-తన కుమారుడు శ్రీకాంత్ షిండే స్నేహితుడైన జైదీప్ ఆప్టేకు విగ్రహం తయారు చేసే కాంట్రాక్టు ఇచ్చాడు. జైదీప్ ఆప్టేకు విగ్రహాల తయారీలో అనుభవం లేదు. అతని వయసు కేవలం 24 ఏండ్లు మాత్రమే. అంత పెద్ద కాంట్రాక్టు అతనికి ఎలా ఇచ్చారూ? తండ్రి షిండే ముఖ్యమంత్రి. కొడుకు షిండే పార్లమెంటు మెంబరు. మరి వార సత్వ పాలన గురించి మాట్లాడే అర్హత బీజేపీ నాయకులకు ఉందా? ఈ వివరాలన్నీ శివసేన (యుబీటి) ఎంపీ ప్రియాంక చతుర్వేది ప్రకటిస్తూ- మహారాష్ట్ర సీఎం; డిప్యూటీ సీఎం; పిడబ్ల్యూడి మంత్రుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో చేర్చాలని, నిస్పాక్షికంగా విచారణ జరిపించాలనీ ఆమె డిమాండ్ చేశారు.

శివాజీ మహారాజు ఎప్పటివాడు పదిహేడో శతాబ్దం వాడు.. మోడీ ఎప్పటివాడూ? ఇరవై ఒకటో శతాబ్దం వాడు. శతాబ్దాల కింద బతికిన శివాజీకి ఉన్న అవగాహన తనకు లేకపాయెనే అని మోడీ కుళ్లి, కుళ్లి ఏడవాలి కదా? డాబుగా వచ్చి ఆవిష్కరణలు చేయడం కాదు, చారిత్రక పురుషుల నుండి నేర్చు కోవాల్సిన అంశాలు నేర్చుకోవాలి కదా! చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడమే- వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం-నైపుణ్యం. పూర్తి చేయడం-సామర్థ్యం. ఇందులో ఏ ఒక్కటీలేని నేటి దేశ నాయకులు చేసే పనులు ఇలాగే ఉంటాయి. ఇంగ్లీషు మహాకవి విలియం షేక్స్‌పియర్ అంటాడు. "నువ్వు చూపించే దానికన్నా, నీ దగ్గర ఎక్కువగా ఉండాలి. నీకు తెలిసిన దానికన్నా నువ్వు తక్కువగా మాట్లాడాలి"- అని. ఏమీ తెలియకపోయినా ఎక్కువగా మాట్లాడే దేశ ప్రధానికి షేక్స్‌పియర్ పేరు తెలిసి ఉంటుందని అనుకోవడం-మనదే బుద్ధితక్కువ! మనం ఎంత బుద్ధితక్కువ గాళ్లం కాకపోతే, గుజ రాత్ అల్లర్లు జరిపించిన చదువులేని మేధావిని పదేండ్లుగా ప్రధానిగా భరిస్తున్నాం?" నేను తప్పు అని అనడానికి ముందు నువ్వు ఒప్పుగా ఉండటం అవసరం!" అన్నమాట అధికార బీజేపీవారికి తెలియదు. అందుకే కదా వారి తప్పులన్నీ ఒప్పులైనట్లు భావిస్తుంటారు.

ఈ దేశ ప్రధాని విదేశాలలో తిరిగేప్పుడు 'తను యుద్ధభూమి నుండి రాలేదని బుద్ధభూమి నుంచి వచ్చానని' -బీరాలు పలికే నరేంద్రమోడీకి బుద్ధుడి పేరెత్తే అర్హత ఉందా?మణిపూర్ మారణకాండ తన ఆధ్వర్యంలోనే జరిగిందన్న విషయం గుర్తుచేసుకోడా? అంతేకాదు, శతాబ్దాల క్రితం శివాజీ చేపట్టిన సంస్కరణలేమిటీ? తను ప్రచారం చేసిన కుసంస్కారాలేమిటీ? కొంచెమైనా ఆలోచించుకోరా? ముక్క లైన శివాజీ విగ్రహానికి క్షమాపణలు చెప్పడం కాదు. ఆయన జీవించిన కాలంలో ఆయన పరిపాలన ఎలా ఉంది? తన పరిపాలన ఎలా ఉందీ- అనేది ఆత్మవిమర్శ చేసుకోవాలి కదా? ఏదీ మరి? "చక్కటి వ్యవసాయక విధానం ద్వారా రైతుల హృదయాలను గెలుచుకున్న సమ్రాట్ ఛత్రపతి శివాజీ"- అని మహాత్మా జ్యోతిరావుపూలే శివాజీని ప్రశంసించారు. మోడీ ఏం చేశాడు? నల్లచట్టాలు తెచ్చి రైతుల ఉసురుపోసుకున్నాడు. వాళ్లు ఏండ్లకేండ్లు ఢిల్లీ సరిహద్దుల్లో సమ్మెచేస్తుంటే, అస్తమానం విదేశాల్లో పర్య టించే భారత ప్రధానికి ఢిల్లీ సరిహద్దుకు వెళ్లే తీరికలేకుండా పోయింది. వాళ్లడిగిన లీగలైజ్డ్ ఎంఎస్‌పి ఇవ్వలేదు. ఇటీవల ఆ రైతుల ప్రతినిధులు పార్లమెంటుకు వచ్చి ప్రతిపక్ష నేతను కలిసి, ఆయన ఛాంబర్‌లో చర్చలు జరిపారు. అదేమిటో ప్రధాని చేయాల్సిన పనులు ప్రతిపక్ష నేత చేస్తున్నాడని దేశం విస్తుపోయింది.

శివాజీ ముస్లిం వ్యతిరేకి కాదు. ఆయన తన సైన్యంలో 30శాతం మంది ముస్లింలను చేర్చు కున్నాడు.ఉదాహరణకు ముఖ్య సేనాధిపతి దౌలత్‌ఖాన్, ఆయుధాగార అధిపతి ఇబ్రహీంఖాన్. విదేశీ వ్యవహారాల బాధ్యుడు ముల్లా హైదర్. వీరేగాక తన అంగరక్షకులుగా మాదానీ మెహరత్-మెహర్ సిద్దీ లాల్‌లను నియమించుకున్నాడు. మోడీ ఏంచేశాడూ తన ప్రతి (అధిక) ప్రసంగంలో, ముస్లింలపై ద్వేషం వెళ్లగక్కాడు. 'వస్త్రధారణతోనే వారిని గుర్తుపట్టొచ్చు'నని ద్వేషాన్ని వెదజల్లాడు. శివాజీ తన సామ్రాజ్యం లోని కోటలకు దళితులను అధిపతులుగా చేస్తే, మోడీ పాలనలో దళితులు నరకయాతనను అను భవిస్తున్నారు.ఓడిపోయిన రాజ్యంలోని స్త్రీలను ఎత్తుకొచ్చి ఉంపుడుకత్తెలుగా చెసుకునే దుర్మార్గమైన సంప్రదాయాన్ని రద్దుచేసిన స్త్రీల పక్షపాతి ఛత్రపతి. గ్రామాలలో మహిళలపై లైంగికదాడులు చేస్తున్న భూస్వాముల కండ్లు పీకించి, జీవిత



కారాగారం విధించి-మహిళలకు అండగా ఉంటూ భరోసాను, ధైర్యాన్నీ ఇచ్చినవాడు శివాజీ. ఇక మహిళల విషయంలో మోడీ నిర్ణయాలు ఎంత అధ్వాన్నంగా ఉంటూ వచ్చాయో మనం చూస్తూనే ఉన్నాం. మహిళల్ని మణిపూర్‌లో నగ్నంగా ఊరేగించినా, అది తనదేశంలో జరగలేదన్నట్టు-ఉలుకూ పలుకూ లేనివాడు మోడీ.మణిపూర్ సందర్శించకపోవడమనేది ఆయన ఎంత పిరికివాడోనన్నది తెలియజేస్తుంది. లైంగిక వేధింపులకు గురైన మహిళా రెజ్లర్స్ సమ్మెచేస్తే పట్టించుకోని వాడు మోడీ. అందుకు కారకుడైన బీజేపీ నేత బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌ను చట్టానికి అప్పగించలేని దుర్బలుడు, పైగా మహిళా రెజ్లర్ వినేశ్ ఫోగట్‌ను 'ఛాంపియన్లకే ఛాంపియన్'-అని మాటలతో సరిపుచ్చడం ఆయన మోసకారితనానికి పరాకాష్ట.

భయంకరమైన కులవ్యవస్థ కొనసాగుతున్న కాలంలో దళితులకు ఉన్నతపదవులిచ్చి కుల వ్యవస్థను ధిక్కరించిన యోధుడు శివాజీ. కరువు కాటకాల సమయంలో పన్నులు రద్దుచేసిన గొప్ప మానవవాది. రైతులకు వ్యవసాయ పనిముట్లు, వడ్డీలేని రుణాలు అందించిన శివాజీ, తీరికగా నాలుగు సంవత్సరాలలో రుణం తీర్చగలిగే వెసులుబాటు కలిగించిన రైతు బాంధవుడాయన. తన రాజ భవనం ముందే ముస్లింల ప్రార్థనా స్థలం కట్టించిన శివాజీలో పరమత సహనం ఏ స్థాయిలో ఉండేదో ఊహిం చుకోవాల్సిందే! నేటి ఆరెస్సెస్- బీజేపీ ప్రభుత్వం ఇతర మతాలవారిని రెండోశ్రేణి పౌరులుగా భావించి, వారి ఇండ్లమీదికి బుల్డోజర్లు పంపుతున్న ఘటనలు మనం చూస్తున్నాం. వీరికి సుప్రీంకోర్టు ఉత్తర్వులన్నా లెక్కలేదు. దేశ ప్రజల సంపద కొల్లగొట్టి, కార్పోరేట్లకు పంచుతూ వారి ఇండ్లముందు పాలేర్లుగా పడి ఉండే ఇలాంటి నాయకుల్ని భరిస్తూ ఉండటం ఇంకా అవసరమా?

ఈ క్షమాపణల నాటకం ఎందుకంటే, దోషులైన మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వారి అనుచరగణాన్ని రక్షించడానికి! దేశ ప్రజల దృష్టి వారిపై పడకుండా దేశ ప్రధాని తాపత్రయం పడ్డట్టు స్పష్టంగా తెలిసింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే-తన కుమారుడు శ్రీకాంత్ షిండే స్నేహితుడైన జైదీప్ ఆప్టేకు విగ్రహం తయారు చేసే కాంట్రాక్టు ఇచ్చాడు. జైదీప్ ఆప్టేకు విగ్రహాల తయారీలో అనుభవం లేదు. అతని వయసు కేవలం 24 ఏండ్లు మాత్రమే. అంత పెద్ద కాంట్రాక్టు అతనికి ఎలా ఇచ్చారూ? తండ్రి షిండే ముఖ్యమంత్రి. కొడుకు షిండే పార్లమెంటు మెంబరు. మరి వార సత్వ పాలన గురించి మాట్లాడే అర్హత బీజేపీ నాయకులకు ఉందా? ఈ వివరాలన్నీ శివసేన (యుబీటి) ఎంపీ ప్రియాంక చతుర్వేది ప్రకటిస్తూ-మహారాష్ట్ర సీఎం; డిప్యూటీ సీఎం; పిడబ్ల్యూడి మంత్రుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో చేర్చాలని, నిస్పాక్షికంగా విచారణ జరిపించాలనీ ఆమె డిమాండ్ చేశారు.

శివాజీ హిందూమతాన్ని పునర్నిర్మించాడని ప్రచారం చేసే ఈ మనువాదులు ఒక ప్రశ్నకు జవాబు చెప్పాలి - శివాజీ అంతటి హిందూమత ఉద్ధారకుడైతే పట్టాభిషేకం చేసేప్పుడు గాగాభట్టు అనే కాశీ బ్రాహ్మణుడు శివాజీ నుదుటిమీద తనకాలి బొటనవేలుతో తిలకం దిద్ది ఎందుకు అవమానించాడు? అంతేకాదు. శివాజీని హతమార్చడానికి బ్రాహ్మణులే ఎందుకు పూనుకున్నారూ? అంతకుముందు మీర్జా రాజు జైసింగ్ నాయకత్వంలో శివాజీని ఓడించడానికి 400 మంది బ్రాహ్మణ పురోహితులు మూడు నెలలు కోట్లాది రూపాయలు ఖర్చుచేసి చండీయాగం ఎందుకు చేశారు? పైగా శివాజీ ఓడిపోవాలని, అఫ్జల్‌ఖాన్ గెలవాలనీ నాటి ఆ హిందూ మనువాదులు ఎందుకు కోరుకున్నారూ? పైగా కట్టుకథలు దండిగా ప్రచారం చేశారు. ప్రచారం చేసిన కట్టుకథల్లో ముఖ్యమైంది ఏదంటే - కాళీమాత ప్రత్యక్షమై శివాజీకి ఒక ఖడ్గాన్ని బహూకరించిందని! కాళీమాత అబద్ధమని- తెలుస్తూనే ఉంది. శివాజీ కత్తిని పరిశీలించిన పరిశోధకులు తేల్చిన విషయమేమంటే- ఆ కత్తిమీద పోర్చుగీసు లిపి కనిపించింది. కాబట్టి, ఆ కత్తిని ఆ దేశం నావికులెవరో తెచ్చి శివాజీకి ఇచ్చి ఉంటారని నిర్ధారించారు. చివరగా మరొక ముఖ్యమైన విషయం చెప్పుకోవాలి. శివాజీ మరణవార్త వినగానే ఔరంగజేబు తనసభను ముగించి, ఖిన్నుడై, మసీదుకు వెళ్లి నమాజ్ చదివాడు. "ఏఅల్లా శత్రువునిచ్చినా సరే శివాజీవంటి వీరుణ్ణి ఇవ్వమని" ప్రార్థించాడు.నేటి ఈ మనువాదుల్లాగా పండగ చేసుకోలేదు. ముస్లిం అనగానే నీచంగా మాట్లాడే మోడీ భక్తులు తెలుసుకోవాల్సిన అంశం ఇది!

- కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్ర వేత్త (మెల్బోర్న్‌నుంచి)

ఆలస్యంగా జరిగే న్యాయం...న్యాయమే కాదు!



గణపతి చల్లూరి
9989982588

"ఆలస్యంగా జరిగే న్యాయం న్యాయమే కాదు" అని ఆనాడే అన్నారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్. అయేషామీరా, బిల్కిస్‌బానో లాంటి కేసులు చూసిన తర్వాత చట్టం ఎవరికి చుట్టమో అర్థమవుతుంది. ఎందుకంటే ఇటీవల కలకత్తాలోని ఆర్జికర్ హాస్పిటల్‌లో ట్రెయినీ డాక్టర్‌పై సామూహిక లైంగికదాడి, హత్యను చూస్తే మహిళలకు ప్రభుత్వాలు ఎలాంటి భద్రతను కల్పిస్తున్నాయో అర్థమవుతోంది. ఎందుకంటే ఈ హేయమైన ఘటనలో పోస్టు మార్టం రిపోర్ట్ చూస్తుంటే ఎవరికైనా హృదయం ద్రవించిపోతుంది.ఎందుకీ దారుణం? ఏమీ కారణం? హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో 'దిశ'పై రేప్, మర్డర్ జరిగినప్పుడు మహిళలు నిర్మానుష్య ప్రదేశాల్లో ఒంటరిగా సంచరించడమే లైంగిక దాడులకు కారణమని కొంతమంది వాదించారు. మరి, ఈ ఆర్జికర్ ఘటనలో వైద్యురాలు రోగులకు సేవ చేస్తూ ఆసుపత్రి విధుల్లోనే ఉంది కదా? ఎందుకింతటి అఘాయిత్యానికి చోటుచేసుకుంది? ఈ ఘటన నుంచి తేరుకోక ముందే మహారాష్ట్రలో నర్సరీ పిల్లలపై లైంగికదాడి జరిగింది. ఇది ఎవ్వరమూ జీర్ణించుకోలేని ఘోరం. అంతకుముందు ఏపీలోని కర్నూలులో ఒక అరవైయేండ్ల వ్యక్తి తొమ్మిదేళ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అభం శుభం తెలియని ఆపిల్లలకు ఎందుకని ఈ శాపం? కొద్దిరోజుల క్రితం డెహ్రాడూన్‌లో ప్రభుత్వ ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు ఒక టీనేజీ బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టారు. వివాహాలై, పిల్లలకు తండ్రులై, సమాజంలో బాధ్యతగల హోదాలో పని చేస్తున్న వీరుఎందుకని ఇంతటి పాశవికంగా ప్రవర్తించారు? చదువులేని అవివేకులు కొందరైతే, చదువుకున్నవారు, ఉద్యోగులు కూడా ఇలాంటి హింసకు తెగబడటానికి ఏ రకంగా మనం చూడాలి?

శంషాబాద్‌లో జరిగిన దిశ ఘటనలో కఠినంగా వ్యవహరించిన పోలీసులు నిందితులను ఎన్‌కౌంటర్ చేశారు. ఆసిఫాబాద్‌లో జరిగిన లక్ష్మీ విషయంలో ఎందుకని ఉదాసీనంగా వ్యవహరించారు? కారణం, దిశ ఘటన పట్టణంలో జరగడంతో ఎక్కువ ప్రచారమైంది. ప్రజలు నిరసనలు, ర్యాలీలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఏదో ఒక చర్య తీసుకుంటే తప్ప ఆందోళనలు ఆగే స్థితిలో లేవని, ప్రభు త్వం ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేసింది.ఆసిఫాబాద్ ఘటనలో కూడా బాధితురాలు లైంగికదాడికి గురై కిరాతకంగా చంపబడింది. ఇది మారుమూల ప్రాంతంలో గనుక దిశ ఘటనలాగా దీనిపై స్పందించలేదు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయ లేదు? ప్రచారవ్యాప్తిని బట్టి, ప్రజల ఒత్తిడిని బట్టి తీసుకునే చర్య వల్ల జరిగే దాన్ని న్యాయమంటారా? బాధితులకు న్యాయం చేయడానికి అది ప్రాతిపదిక అవుతుందా! చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్న భరోసా ప్రజల్లో ఉంటుందా? దీనికి కారణమెవరు?ప్రపంచ స్థాయి క్రీడల్లో పథకాలు గెలుపొంది దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన క్రీడాకారులు వినేష్ పొగాట్, ఇతర మహిళా క్రీడాకారులపై బీజేపీఎంపీ బ్రిజేష్ కుమార్ లైంగిక వేధింపులకు గురిచేస్తే కేంద్రం ఏ విధంగా స్పందించింది? ఏ స్థాయిలో ఆందోళన చేస్తే అతన్ని అసోసియేషన్ బాధ్యతల నుంచి తప్పించిందో మనకు తెలుసు. ఇలా ఒక్కో వ్యక్తికి ఒక్కోలా స్పందిస్తుంటే చట్టం పట్ల ఎటువంటి భావన కలుగుతుంది? చట్టం అంటే భయభక్తులు ఏర్పడతాయా? లేదా చులకన భావమా?

ఇప్పుడున్న విద్యావ్యవస్థలో అనేక మార్పుల్ని తీసుకొస్తుంది కేంద్రం. ఇది కూడా విద్యార్థులపై ప్రభావం చూపుతుంది. ఎందుకంటే సిలబస్‌లో నైతిక విలువలకు బదులు అశాస్త్రీయ భావాల్ని జొప్పించే పాఠ్యాంశాలను ప్రవేశపెట్టే పాలకుల తీరును ఏమనాలి? ఇది కూడా ఒక హింసను ప్రేరేపించేలా ఉన్న వారి మానసిక ధోరణి కూడా నేరంగానే పరిగణించాలి కదా! దీనికి పాలకులు కూడా బాధ్యులేనన్నది ఎవరు గుర్తించాలి? మహిళల కోసం చేసిన చట్టాల వల్ల ఏ నేరానికి ఎటువంటి రక్షణలు, శిక్షలు ఉంటాయనేది సమాజంలో చాలా మందికి తెలియదు.ఇది తెలియజేసే బాధ్యత ఎవరిది? అధికారంలో ఉన్నవారిది కాదా? నేరం చేయాలనుకున్న వ్యక్తికి తాను ఎటువంటి శిక్షలకు గురవుతాడో తెలిస్తే కొన్ని ఘటనల్ని అయినా అరికట్టొచ్చు కదా. చట్టాలపై అవగాహన కల్పించే విధంగా పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదనే భావన నేడు అన్ని స్థాయిల్లో చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఒక ఘటన జరిగిన వెంటనే నేతలు స్పందించే తీరు, నిర్లక్ష్యపు సమాధానమే అందుకు కారణమవుతోంది.



బాధాకరమైన విషయమేమంటే సవతి తల్లి వేధింపులకు గురవుతున్న ఒక బాలిక గాథని సుమోటోగా తీసుకుని పరిష్కారానికి సూచించిన న్యాయస్థానం లైంగికదాడి ఘటనలను ఎందుకని సుమోటోగా తీసుకోవడం లేదన్నదే ప్రశ్న. కొన్ని విషయాల్లో సత్వరమే స్పందించి న్యాయం చేసే న్యాయ స్థానం, మరి కొన్నింటిలో విచారణను ఎందుకు వేగవంతం చేయడం లేదు. ఘోరం జరిగిపోయిందని ఆయేషా తల్లిదండ్రులు న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తే తీర్పు రావటానికి నాలుగేండ్లు ఎందుకు పట్టాలి? కన్న బిడ్డ ప్రాణం తీసి, ఎంతో వేదనకు గురిచేసిన ఆ నిందితులకు నాలుగేండ్ల తర్వాత శిక్ష పడితే అది సరైన న్యాయమా? ఇంకా తుది తీర్పు వెలువడక నిందితులకు శిక్ష పడని కేసులెన్నో ఉన్నాయి. గోద్రా అల్లర్లలో బిల్కిస్‌బానోకు జరిగిందేమిటి? నిండుగర్భిణిపై జరిగిన సామూహిక లైంగికదాడి ఘటనలో నిందితులకు సకాలంలో శిక్ష పడిందా? చట్టంలోని సెక్షన్లను అడ్డుపెట్టుకుని 'అధికారపక్ష సహకారంతో తప్పించుకునే ప్రయత్నాలు చేయలేదా? 2002లో జరిగిన ఘటన జరిగితే అటు తిప్పి, ఇటు తిప్పి తీర్పు వెలువడటానికి దాదాపు ఇరవైయేండ్లు పట్టింది. ఇది సత్వర న్యాయం కిందకు వస్తుందా? ఈ కేసులో నిందితులకు శిక్ష పడినట్టా, పడనట్టా? అసలు శిక్ష అనుభవించింది మనోవేధనకు గురైన బిల్కిస్‌బానో కుటుంబం కాదా!

బాధాకరమైన విషయమేమంటే సవతి తల్లి వేధింపులకు గురవుతున్న ఒక బాలిక గాథని సుమోటోగా తీసుకుని పరిష్కారానికి సూచించిన న్యాయస్థానం లైంగికదాడి ఘటనలను ఎందుకని సుమోటోగా తీసుకోవడం లేదన్నదే ప్రశ్న, కొన్ని విషయాల్లో సత్వరమే స్పందించి న్యాయం చేసే న్యాయస్థానం, మరికొన్నింటిలో విచారణను ఎందుకు వేగవంతం చేయడం లేదు. ఘోరం జరిగిపోయిందని ఆయేషా తల్లిదండ్రులు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే తీర్పురావటానికి నాలుగేండ్లు ఎందుకు పట్టాలి? కన్న బిడ్డ ప్రాణం తీసి, ఎంతో వేదనకు గురిచేసిన ఆ నిందితులకు నాలుగేండ్ల తర్వాత శిక్ష పడితే అది సరైన న్యాయమా?

ఉన్నత కుటుంబ కలహాలను పరిష్కరించడానికి కుటుంబం న్యాయస్థానాలు ఉన్నప్పుడు దేశవ్యాప్తంగా మహిళల పట్ల ఇన్ని మారణహోమాలు, ఇన్ని దారుణాలు, ఇంత క్రూరంగా జరుగుతున్నప్పుడు వాటిని విచారించి సత్వరమే తీర్పునివ్వడానికి మహిళా న్యాయస్థానాలు ఎందుకుండకూడదు? ఇప్పుడున్న మహిళా బెంచ్ సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి సిఫార్సు చేసిన కేసులని మాత్రమే విచారించగలదు. కానీ, నేరుగా బాధితులకు న్యాయం అందించగలుగుతుందా? రాష్ట్రానికి ఒక మహిళా న్యాయస్థానం ఉండి వెనువెంటనే నిందితులకు శిక్ష అమలు అయినప్పుడే భయం పెరుగుతుంది. శిక్షలు లేకపోతే భయం ఎలా ఉంటుంది? ఒక ఇంటిముందు "కుక్క ఉన్నది జాగ్రత్త" అని బోర్డు కనబడితే ఆ కుక్క చిన్నదో పెద్దదో తెలియకపోయినా గేటు తెరవకముందే అప్రమత్తమవుతాం. అది భయానికి ఉండే ప్రతిస్పందన. దిశ నిందితుల ఎన్‌కౌంటర్ తర్వాత కూడా కొన్ని ఆకృత్యాలు జరిగాయి కదా, వాటి మాటేమిటి? అనే సందేహం ఎవరికైనా వస్తుంది. దానికి ఓ కారణముంది. ఘటన జరిగినప్పుడే ప్రజల నిరసనలు, ఆందోళనలు, ఉద్యమాలు చూస్తాము. మళ్లీ నెలకో, రెండు నెలలకో మరో ఘటన జరిగినప్పుడు అంతే స్పందన ఉంటోంది. కానీ శిక్షలు అలాగే కొనసాగుతుంటే "దెబ్బలకు దేవుడైనా భయపడతాడు" అన్నట్టు తక్కువకాలంలోనే నేరాలను అరికట్టే అవకాశం ఉంది కదా! రాష్ట్రానికి ఒక మహిళా కోర్టు ఏర్పాటై నిందితులకు సత్వరమే శిక్ష విధించగలిగినప్పుడే ప్రజల్లో చట్టం పట్ల నమ్మకం, గౌరవం పెరుగుతుంది.మహిళలు కూడా స్వేచ్ఛగా జీవించగలుగుతారు.

కేరళ ప్రజా పాలనను కేంద్రం అడ్డగిస్తున్నా..

అడుగు ముందుకే..



- మానవ వనరుల అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్
- రాష్ట్రాల అభివృద్ధికి ప్రత్యామ్నాయ విధానాలే కీలకం : కెకె.శైలజ
- 'కేరళ వామపక్ష ప్రభుత్వం - ప్రత్యామ్నాయ పాలన'పై విశాఖలో సెమినార్

విశాఖ :కేరళలో వామపక్ష ప్రత్యామ్నాయ పాలన అనేక రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న తరుణంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడుగడుగునా ఆర్థిక, సామాజిక ఆటంకాలు సృష్టిస్తూ పాలనపై దాడి చేస్తోందని కేరళ పూర్వ ఆరోగ్య శాఖ మంత్రి, డాక్టర్ కెకె శైలజ తెలిపారు. అయినప్పటికీ కేరళ ప్రభుత్వం అడుగు ముందుకే వేస్తోందని ఉద్ఘాటించారు. రాష్ట్రాల అభివృద్ధికి ప్రజా ప్రత్యామ్నాయ విధానాలే కీలకమని తెలిపారు. 'కేరళ వామపక్ష ప్రభుత్వం-ప్రత్యామ్నాయ పాలన' అన్న అంశంపై విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యాన గురువారం సదస్సు జరిగింది. సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు అధ్యక్షత వహించిన సదస్సుకు డాక్టర్ కెకె శైలజ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, మానవ వనరుల అభివృద్ధిలో వామపక్ష ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజానుకూల విధానాలతో అక్షరాస్యతలోనూ, వైద్య సదుపాయాల్లోనూ దేశానికే కేరళ ఆదర్శంగా నిలిచిందన్నారు. కేంద్రం లోని బిజెపి సర్కారు కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలోని కేరళ ప్రభుత్వానికి అన్ని రకాలుగా సహాయ నిరాకరణ చేయడమే కాకుండా ఆర్థిక వనరులను కేరళ నుంచి లాక్కొంటూ పరిపాలనను అడ్డుకునే చర్యలకు పాల్పడుతోందన్నారు. అందరికీ ఉచిత రేషన్, కుటుంబ ఆరోగ్యశ్రీ, పెన్షన్, ఉచిత ఇల్లు, విద్య లక్ష్యాలను సాధించడంలో దేశంలో నెంబర్ వన్‌గా కేరళ నిలిచిందని తెలిపారు. రాష్ట్ర పన్నుల వాటాలో 70 శాతం వాటా రాష్ట్రానికి ఇవ్వాల్సి ఉండగా కేవలం 30 శాతం మాత్రమే ఇచ్చి రాష్ట్ర నిధులను కేంద్రం కొల్లగొడుతోందన్నారు. ఆ 30 శాతం వాటాను కూడా కోర్టు జోక్యం చేసుకున్నాక ఇచ్చినట్టు గుర్తు చేశారు. దేశంలో కొన్ని రాష్ట్రాలను కలుపుకుని హక్కులు, ఆర్థిక సాయం కోసం కేంద్రంతో కేరళ ప్రభుత్వం పోరాడుతోందని, దీన్ని కొనసాగిస్తామని చెప్పారు. భూస్వామ్య, పెట్టుబడిదారీ వర్గాల దోపిడీకి దేశాన్ని వదిలేయకుండా కష్టజీవులు, రైతులు, ప్రజల సంక్షేమం కోసం కేరళ ప్రభుత్వం పాటుపడుతుందనే పాలకవర్గాలకు కంటగింపుగా ఉందన్నారు. కోవిడ్, నిఫా వంటి విపత్కర సందర్భాల్లో కేరళ ప్రజలకు వైద్యపరంగా అండగా నిలిచి ప్రాణాలను కాపాడినందుకుగానూ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) మన్ననలను పొందామన్నారు. స్కూళ్లన్నింటినీ కార్పొరేట్‌కు దీటుగా మార్చామని తెలిపారు. దీంతో ఆరు లక్షల మంది పిల్లలు ప్రయివేట్ నుంచి ప్రభుత్వ స్కూళ్లలో పునర్‌ప్రవేశం చేశారన్నారు. కనీస వేతనం కేరళలో అనేక చోట్ల రోజుకు రూ.1200 ఉండడంతో బీహార్ నుంచి కుటుంబాలతో సహా అక్కడకొచ్చి జీవిస్తున్నారని తెలిపారు. ఇఎంఎస్.నంబూద్రిపాద్ కేరళ తొలి కమ్యూనిస్టు ముఖ్యమంత్రిగా అందించిన సేవలను గుర్తు చేశారు. ఆ స్ఫూర్తి, పోరాటాలతోనే నేడు ప్రభుత్వాన్ని నడిపిస్తూ కమ్యూనిస్టు పార్టీని నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, బి.పద్మ, బొట్టా ఈశ్వరమ్మ, బి.జగన్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి పాల్గొన్నారు. తొలుత పార్టీ సీనియర్ నాయకులు రుద్రరాజు సత్యనారాయణ (ఆర్ఎస్) మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఐసెట్ కౌన్సెలింగ్‌కు 27,231 మంది హాజరు

- ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపునకు గడువు 8

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా గురువారం నాటికి 27,231 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించారు. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఐసెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపునకు తుది గడువు ఈనెల ఎనిమిదో తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. ధ్రువపత్రాల పరిశీలనకు 4,170 మంది హాజరయ్యారని తెలిపారు. ఇప్పటి వరకు 1,390 మంది 15,899 వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని వివరించారు. ఈనెల తొమ్మిది వరకు ధ్రువపత్రాల పరిశీలనకు, 11 వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం https://tgicet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఎంపీ మల్లు రవి నెల వేతనం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి తన ఒక నెల వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇచ్చారు. ఈమేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన అందజేశారు. రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలతో అల్లాడుతున్న రాష్ట్రంలో బాధితులను ఆదుకునేందుకు సీఎం రేవంత్ ఇచ్చిన పిలుపుమేరకు తన వంతు సహాయంగా రూ. 1.90 లక్షలు విరాళంగా ఇచ్చినట్టు ఆయన పేర్కొన్నారు.

గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

- మొబైల్ టాయిలెట్స్, స్టాటిస్టిక్, మొబైల్ క్రేన్లు : అధికారులను ఆదేశించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

గణేష్ నిమజ్జన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లూ ఉండొద్దని, అవసరమైన అన్ని వసతులూ ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. గురువారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డితో కలిసి ఎల్బీనగర్ జోన్‌లో పర్యటించారు. గణేష్ నిమజ్జనానికి చెరువులు, బేబీ పాండ్స్ సంసిద్ధత, ఏర్పాట్లను పరిశీలించారు. కాప్రా చెరువు బేబీ పాండ్, చర్లపల్లి చెరువు బేబీ పాండ్, నల్ల చెరువు బేబీ పాండ్, నాగోల్ చెరువు బేబీ పాండ్, మన్సూరాబాద్ పెద్ద చెరువు బేబీ పాండ్, సరూర్‌నగర్ ట్యాంక్ బండ్‌ను పరిశీలించారు. నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నిమజ్జన ఏర్పాట్లలో అలసత్వం వహించొద్దని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మొబైల్ టాయిలెట్, స్టాటిస్టిక్, మొబైల్ క్రేన్లను ఏర్పాటు చేయాలని, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాగునీటి సరఫరా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. గజ ఈతగాళ్లను రంగంలోకి దించాలన్నారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు, శానిటేషన్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా శాఖల అధికారులకు చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఆయా సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, శానిటేషన్, లేక్స్, ఇంజినీరింగ్, పోలీస్, ఎలక్ట్రిసిటీ, హెల్త్, ఎంటమాలజీ తదితర విభాగాల అధికారులు, కార్పొరేటర్లు ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, బానోతు సుజాత, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

6 నుంచి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్



నవతెలంగాణ-బచ్చన్నపేట

సెప్టెంబర్ 6వ తేదీ నుంచి సెప్టెంబర్ 17 వరకు నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల పోరాట పక్షోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ పిలుపునిచ్చారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో గురువారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులు బెల్లంకొండ రామచంద్రయ్య, మట్టి నర్సయ్య.. స్థూపాల వద్ద వారి కుటుంబ సభ్యులను ఆపార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డితో కలిసి అబ్బాస్ ఘనంగా సన్మానించారు. అలాగే అమరుల స్థూపాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం నాడు నైజాం రాచరికాన్ని, దొరల పెత్తనాన్ని, పేదలపై దోపిడీ విధానానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందన్నారు. ఫలితంగా తెలంగాణ ప్రాంతంలో దొరలు, భూస్వాముల వద్ద అక్రమంగా ఉన్న 10లక్షల ఎకరాల భూములను కమ్యూనిస్టులు పేదలకు పంచారని గుర్తుచేశారు. ఆ పోరాటంలో 4000 మంది అమరులయ్యారని, వారి ఆశయాలను సీపీఐ(ఎం) ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. సెప్టెంబర్ 10న వీరనారి ఐలమ్మ వర్ధంతిని పెద్ద ఎత్తున జరపాలని పిలుపునిచ్చారు. అలాగే అన్ని గ్రామాల్లో ఎర్రజెండాలను ఆవిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజయేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు, తమ్మడపల్లి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన పనులు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వెంటనే పాలనాపరమైన అనుమతులు తీసుకుని శుక్రవారం ఉదయానికి ఆన్‌లైన్‌లో టెండర్లు అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నేను స్వయంగా పర్యటించినప్పుడు రెగ్యులేటర్లు, షట్టర్లు పని చేస్తున్నాయా? లేదా? అని అధికారులు పరిశీలిస్తున్నట్టు కనిపించలేదు. నిరంతర పర్యవేక్షణ లేకపోతే విపత్తులు సంభవించినప్పుడు దుష్పరిణామాలు చోటుచేసుకుంటాయి. ఒక దగ్గర రెగ్యులేటర్ జామ్ అయ్యింది. మరోచోట షట్టర్ ఎత్తుతుంటే తెగిపోయింది. ఈ తరహా ఘటనలు పునరావృతమైతే ఉపేక్షించం. మరోమారు అలాంటి ఘటనలు జరగకుండా చీఫ్ ఇంజినీర్లే బాధ్యత వహించాల్సి ఉంటుం దని' మంత్రి స్పష్టం చేశారు. వరదల్లో అప్రమత్తంగా ఉన్న అధికారులను అభినందించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీలు జి అనిల్‌కుమార్, నాగేందర్‌రావు, హరిరాం, శంకర్ , సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, డిప్యూటీ ఈఎన్సీ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధికి ఏఐజీ, అరబిందో ఫార్మా, ఎస్‌బీఐ విరాళాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.ఒక కోటి రూపాయలను ఏఐజీ ఆస్పత్రి యాజమాన్యం ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఆస్పత్రి చైర్మెన్ డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డి తదితరులు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి చెక్కును అందజేశారు. వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5 కోట్లు విరాళానికి సంబంధించిన చెక్కును అరబిందో ఫార్మా వైస్ ప్రెసిడెంట్, ఎండీ కె.నిత్యానంద రెడ్డి, కంపెనీ డైరెక్టర్ మదన్ మోహన్ రెడ్డి తదితరులు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిసి అందజేశారు. జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డితో ఎస్‌బీఐ సీజీఎం రాజేష్ కుమార్, డీజీఎం జితేందర్ శర్మ, ఏజీఎం దుర్గా ప్రసాద్ తనుజ్ భేటీ అయ్యారు. వరదల నేపథ్యంలో తెలంగాణ ఎస్‌బీఐ ఉద్యోగుల ఒకరోజు వేతనం రూ.5 కోట్లు సీఎం సహాయనిధికి విరాళంగా వారు అందజేశారు.

దయచేసి మతం రంగు పులమొద్దు

జైనూర్ బాధితురాలికి న్యాయం చేస్తాం

- ఆడబిడ్డగా, ఆదివాసీ బిడ్డగా నాదే ఎక్కువ బాధ్యత
- నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం
- తక్షణం ఉరి వేసే చట్టాన్ని కేంద్రం తీసుకొస్తే అమలు చేయడానికి సిద్ధం : బీజేపీ తీరుపై మంత్రి డాక్టర్ సీతక్క ఆగ్రహం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కొమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్‌లో ఆటో డ్రైవర్ దాడిలో తీవ్రంగా గాయపడ్డ ఆదివాసీ మహిళ ఘటనలో మతం రంగు పులమడం దారుణమని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) విమర్శించారు. జైనూర్ బాధితురాలికి న్యాయం చేస్తామనీ, ఈ విషయంలో ఆడబిడ్డగా, ఆదివాసీ బిడ్డగా నాపైనే ఎక్కువ బాధ్యత ఉందని నొక్కిచెప్పారు. గాంధీ ఆస్పత్రిలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) గురువారం పరామర్శించారు. బాధితురాలికి ప్లాస్టిక్ సర్జరీ జరుగుతున్న విషయాన్ని తెలుసుకుని ఆమెకు అందుతున్న చికిత్స వివరాలను డాక్టర్ల నుంచి అడిగి తెలుసుకున్నారు. బాధితురాలి కుటుంబానికి భరోసా కల్పించారు. భాదితురాలి కుటుంబ సభ్యులకు గిరిజన సంక్షేమ శాఖ తరుపున తక్షణ పరిహారంగా లక్ష రూపాయల చెక్కును అందచేశారు. ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటన విషయంలో కొందరు చేస్తున్న విమర్శలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసులను ఆదుకోవడానికి హైదరాబాద్‌లో బంధువులు ఎవరు వుండరని..అందుకే తక్షణ పరిహారంగా లక్ష రూపాయలు ఇస్తే దాన్ని కూడా తప్పు పడతారా? అని కేటీఆర్‌ను నిలదీశారు. దాడి ఘటనను పక్కదారి పట్టించాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదన్నారు. ఆడబిడ్డకు అన్యాయం జరిగిందని తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించిందనీ, 24 గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిచామని తెలిపారు. నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

బీజేపీ నేతలపై సీతక్క ఆగ్రహం

నిందితుడిని తక్షణం ఉరితీయాలని కొంతమంది బీజేపీ నేతలు డిమాండ్ చేయడాన్ని మంత్రి సీతక్క తప్పుపట్టారు. మహిళలపై దాడి, లైంగిక దాడి చేసిన నిందితులను తక్షణం ఉరి తీసేలా కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే...అమలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని నొక్కిచెప్పారు. అలాంటి చట్టాన్ని బీజేపీ నేతలు తీసుక రాగలరా? అని సవాలు చేశారు. అనవసరంగా జనాలను రెచ్చగొట్టడం మానుకోవాలని హితవు పలికారు. జైనూరు ఘటనకు మతం రంగు పూసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారన్న అనుమానాలను వ్యక్తం చేశారు. మత కొట్లాటలు రేపేందుకు కుట్రలు పన్నుతున్న శక్తుల పట్ల తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఇంధన ధరలు దిగి వస్తాయా?

(మొదటిపేజీ తరువాయి)

పెట్టుకొని మోడీ ప్రభుత్వం రాబోయే వారాల్లో ఇంధన ధరలను తగిస్తుందా లేదా అని ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. జనవరి నుండి చమురు ధరలు తగ్గుతుండడంతో పెట్రోలియం కంపెనీలకు లాభాలు వస్తున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ ఆధ్వర్యంలోని చమురు కంపెనీలు బాగా లాభపడుతున్నాయి. ఎందుకంటే మార్కెట్‌ను ఇవి 90 శాతం మేర నియంత్రిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ రంగంలోని ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ కంపెనీలు మార్చి 14న పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రెండు రూపాయల మేర తగ్గించాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు వీటి ధరలు తగ్గడం గమనార్హం.

లాభాల బాటలో కంపెనీలు

ముడి చమురు ధరలు అధికంగా ఉన్నప్పుడు మన చమురు మార్కెటింగ్ కంపెనీలు భారీ నష్టాలను చవిచూశాయి. మార్చిలో ధరలు తగ్గించినప్పటికీ లీటరుపై రెండు రూపాయలకు పైగా స్థూల మార్కెటింగ్ మార్జిన్‌ను పొందాయని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ నివేదిక తెలిపింది. అప్పుడు దేశంలో బ్యారల్ ముడి చమురు ధర సగటున 89.4 డాలర్లు పలికింది. ఈ నెలలో దాని సగటు ధర 76 డాలర్లు ఉంటుందని, అందువల్ల మార్జిన్ మరింత పెరుగుతుందని ఆ నివేదిక వివరించింది. చమురు కంపెనీలు రెండు రకాలుగా లాభాలు ఆర్జిస్తాయి. మొదటిది రిఫైనింగ్. అందులో అవి స్థూల రిఫైనింగ్ మార్జిన్లు సంపాదిస్తాయి. ఇక రెండోది రిటైల్ పంపులు. వాటి ద్వారా రిఫైన్డ్ ఉత్పత్తులపై మార్జిన్లు పొందుతాయి.

ధరలు పెరిగినా ఇబ్బంది లేదు

పెట్రోల్ ధరలపై 2010లో, డీజిల్ ధరలపై 2014లో నియంత్రణలను ప్రభుత్వం తొలగించింది. అంతర్జాతీయ మార్కెట్ ధరలకు వీటిని ముడి పెట్టింది. ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గుతున్నందున ప్రభుత్వం మరోసారి పెట్రోల్ బంకుల్లో ధరలను తగ్గిస్తుందా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది. రాబోయే కాలంలో చమురు మార్కెట్‌లో సరఫరాలు తగ్గుతాయని ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ యూబీఎస్ అంచనా వేసింది. బ్యారల్ చమురు ధర 70-85 డాలర్ల మధ్య ఉండవచ్చునని గోల్డ్‌మాన్ సాచ్స్‌గ్రూప్ సంస్థ అంచనా. ఒకవేళ ప్రస్తుతం ఉన్న ధరలు అలాగే కొనసాగకపోయినప్పటికీ బ్యారల్ ధర 85 డాలర్ల వద్ద స్థిరంగా ఉంటే ప్రభుత్వానికి వచ్చే ఇబ్బంది ఏమీ ఉండదు. అప్పుడు పెట్రోల్ బంకుల వద్ద ధరలను స్థిరంగా ఉంచాలని ప్రభుత్వం చమురు సంస్థలను కోరవచ్చు.

ప్రభుత్వం ఏం చేస్తుంది?

వాస్తవానికి ముడి చమురు ధరలను అనేక అంశాలు ప్రభావితం చేస్తుంటాయి. ఉత్పత్తి తగ్గినా, కొన్ని ప్రాంతాల్లో రాజకీయ అస్థిర పరిస్థితులు ఏర్పడినా, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరిగినా ధరలపై ప్రభావం పడుతుంది. ఇంధన ధరల్లో తరచూ హెచ్చుతగ్గులు చోటుచేసుకుంటే ఇబ్బందులు తలెత్తుతాయి. ఏదేమైనా రాబోయే నెలల్లో ప్రభుత్వం వేచి చూసే ధోరణి అవలంబిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

మిగిలింది కట్టుబట్టలే



(మొదటిపేజీ తరువాయి)

కొలిక్కిరాని పరిస్థితి నెలకొందని పలువురు బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆకేరు వరద నీరు గ్రామంలోకి దూసుకురావటంతో ఇంట్లో ఉన్న ధాన్యం, జొన్నలు, పత్తి, కందులు, పెసలు వంటి పంటలు మొత్తం తడిచి పనికి రాకుండా పోయాయి. మోర వెంకన్న, మోర వీరన్నల 10 క్వింటాల పెసలు, బేతమల్లు శ్రీనుకు చెందిన 10క్వింటాళ్ల పత్తి, కొలిచెలమల శాంతయ్య 120 క్వింటాళ్ల ధాన్యం, కొలిచెలమల వెంకన్న 100 క్వింటాళ్ల ధాన్యం తడిచి ముద్దైంది. వరద ధాటికి ఉల్లేపల్లిలో 350 ఎకరాలు, బాల్ని ధర్మారం లో 450 ఎకరాలు, సీతారాంతండాలో 100 ఎకరాలు, బిచు రాజుపల్లిలో 350 ఎకరాలు, పురుషోత్తమయగూడెంలో 500 ఎకరాలు, ఆకేరు వాగు పరివాక ప్రాంతంలోని సుమారు 1750 ఎకరాల పంటలు ధ్వంసమైనట్టు వ్యవసాయ అధికారులు వెల్లడించారు. అధిక శాతం వ్యవసాయ క్షేత్రాల్లో ఇసుక మేటలు వేసి వచ్చే పంట కూడా సాగు చేయలేని పరిస్థితుల్లో ఉన్నట్టు రైతులు వాపోయారు. ఫర్టిలైజర్స్ కూడా కరిగిపోయాయి. గ్రామానికి చెందిన మోర వెంకన్న, వీరన్న, పురుషోత్త మయగూడెంకు చెందిన రూ.50వేల విలువ చేసే ఫర్టిలైజర్స్ ధ్వంసమవ్వగా, ఉల్లోజు బంగారి ఇంట్లోని రూ.35వేలు, ప్రతాపరెడ్డి ఇంట్లో రూ.50వేలు కొట్టుకుపోయినట్టు బాధితులు తెలిపారు. 70 శాతం ఇండ్లు నీట మునగడంతో ఆరు రోజుల నుంచి గ్యాస్ వెలిగించిన పరిస్థితి లేదు. బియ్యం లేక, నిత్యావసరాలు కూడా పూర్తిగా పాడవటంతో ఆహార తిప్పలు తప్పటం లేదు.

వ్యాపారులకు సైతం తీరని నష్టం..

గ్రామంలోని తవిసి గోవర్ధన్, తవిసి జయమ్మ, ఉప్పల వెంకన్నలు కిరణా షాపులు నిర్వహిస్తుండగా ముగ్గురివి కలిపి సుమారు రూ.2లక్షల మేర సామాన్లు వరదలో కొట్టుకుపోయినట్టు తెలిపారు. గ్రామంలో రెండు ఫర్టిలైజర్ షాపులుండగా మాలోత్ తిరుపతికి చెందిన షాపులో సుమారు రూ.70వేలు, నరేష్‌కు చెందిన షాపులో సుమారు రూ.50వేల విలువ చేసే ఫెస్టిసైడ్స్ కొట్టుకుపోయాయని వాపోయారు. ప్రభుత్వం స్పందించి తమకు ఆర్థిక చేయూత అందించాలని వేడుకున్నారు.

కొనసాగుతున్న పారిశుధ్యం, వైద్య శిబిరం..

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం గ్రామంలో నష్టపోయిన వారి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. స్థానిక కాంగ్రెస్ నేతలు గ్రామంలో పలువురు దాతల సహకారంతో నిత్యావసరాలు అందిస్తున్నారు. అదే సమయంలో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ముంపునకు గురైన ఇండ్ల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు.

అక్కడ మేము ఉండము సారో.. : గుగులోతు ప్రకాష్ (రైతు), సీతారాం తండా

ఈ వరద తాకిడికి మేము ఇక్కడ ఉండలేము సారు. మాకు కాస్త ఎక్కడైన జాగ చూపి ఇల్లు కట్టించండి. గోడలు నానిపోయి ఉన్న ఇండ్లు కూలే ప్రమాదం ఉంది. ఎమ్మెల్యే చొరవ తీసుకొని మాకు ఎక్కడైనా ఇండ్లు కట్టించి ఇవ్వాలి.

గ్యాస్ వెలిగించక ఆరు రోజులైంది : బోడ బుజ్జి, సీతారాం తండా

మా తండాలో ఆరు రోజుల నుంచి ఎవరు కూడా గ్యాస్ ముట్టియ్యలేదు. గ్యాస్ మొద్దులు, పొయ్యిలు కొట్టుకుపోయాయి. ఉన్న గ్యాస్ పనిచేయడం లేదు. బంధువుల సహాయంతో ఆహారం అందుతుంది. బట్టలు ఆరక ముక్క వాసన వస్తున్నాయి. చుట్టుపక్కల దుర్వాసనతో ఇబ్బందులకు గురవుతున్నం. ప్రభుత్వం మాకు ఎక్కడైనా వేరే చోట ఇండ్లు కట్టించివ్వాలి.

వరద పోయింది.. బురద మిగిలింది :శ్రీలత, అంగన్‌వాడీ టీచర్(ఊల్లేపల్లి)

చిమ్మ చీకటి.. ఒక్కసారిగా వరద ఇంటి మీదికొచ్చింది. ఏమి చేయాలో తెలియక దిక్కుతోచని స్థితికి గురయ్యాం. పిల్లలను వెంటబెట్టుకొని గుట్టలవైపు చేరుకున్నాం. ఇంట్లో ఉన్న సామాన్లు కొట్టుకుపోయాయి. సర్టిఫికెట్లు సైతం చేతికి అందకుండా పోయాయి. చివరికి వరద పోయింది.. బురద మిగిలింది. అంగన్‌వాడీ సెంటర్‌కు సంబంధించిన క్వింటాల్ బియ్యం కూడా కొట్టుకుపోయాయి. నాకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి.

ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్

- త్వరలో ఆరు వేల పోస్టులతో మరో డీఎస్సీ
- విద్యతోపాటు ఉత్తమ సంస్కారం నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే : ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క
- రవీంద్రభారతిలో గురుపూజోత్సవం
- అవార్డు పొందిన ఉత్తమ టీచర్లకు సన్మానం



నవతెలంగాణ-కల్చరల్

తెలంగాణలోని మొత్తం 27,862 ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా కల్పించనున్నట్టు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు జీఓ జారీ చేశామన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రధాన వేదికపై రాష్ట్ర విద్యాశాఖ నిర్వహణలో గురువారం గురు పూజోత్సవం నిర్వహించారు. రాష్ట్రంలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని, విద్యా విధానంలో పలు సంస్కరణలు చేపట్టినట్టు తెలిపారు. దీనికి అధ్యాపక బృందం సహకరించాలని కోరారు. విద్యతోపాటు ఉత్తమ సంస్కారం నేర్పాల్సిన బాధ్యత గురువులపై ఉందన్నారు. ఉత్తమ పౌరులను సమాజానికిస్తే పలు రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఇది తెలిసినందునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రులతో కలిసి విద్యా రంగంలో పలు చర్యలు తీసుకున్నారని వివరించారు. దాదాపు 11 వేల 62 మందికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా అవకాశం కల్పించామని, మరో 6 వేలకుపైగా ఉన్న ఖాళీలకు త్వరలో ప్రకటన చేస్తామని తెలిపారు. అలాగే, గత ప్రభుత్వ కాలంలో అపరిష్కృతంగా మిగిలి న అధ్యాపకుల ఉద్యోగోన్నతి, బదిలీలు చేశామని చెప్పారు. పాఠశాలల్లో శానిటైజేషన్ కోసం రూ.136 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. అమ్మ ఆదర్శ విద్యా సంస్థల కోసం రూ.667 కోట్లు కేటాయించామన్నారు. విశ్వ విద్యాలయాలలో మౌలిక సదుపాయాల కోసం రూ.300 కోట్లు మంజూరు చేశామన్నారు. ఆంగ్ల మాధ్యమ బోధనతో విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా తయారు చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. రాష్ట్రంలో ప్రగతిశీల అభ్యుదయ భావాలు గల అధ్యాపకులు ఉన్నారని, అది రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. నేడు విద్యా విధానంలో పరిశ్రమలకు కావాల్సిన మానవ వనరుల నైపుణ్యం లేనందున సిల్క్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. అందరూ మంచి ఉపాధ్యాయులే.. అందులో కొందరికి సత్కారం జరుగుతోందన్నారు. రాబోయే కాలంలో మరికొందరికి సన్మానం ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రశంసనీయంగా ఉన్నాయన్నారు. మోడల్ స్కూళ్లలో బదిలీలు, ఆశ్రమ పాఠశాలల్లో ప్రమోషన్లు, తాత్కాలిక ఉద్యోగుల క్రమబద్ధీకరణ, కనీస వేతనాలు వంటి సమస్యలు పరిష్కారం కావాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో గరిష్ట స్థాయిలో విద్యార్థులు చేరేలా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడుతూ.. సమాజం మార్పునకు చదువే ముఖ్యం అన్నారు. నేడు కొత్త తరం వస్తోందని.. బీసీ, ఎస్సీ, ఎస్టీ తరగతుల పిల్లలు చదువుకునేందుకు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. శాసనమండలి సభ్యులు రఘోత్తమ రెడ్డి, జీవీకే రెడ్డి, కేశవ రావు తదితరులు సత్కార గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యాశాఖ అధికారులు బుర్రా వెంకటేశం, దేవసేన, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

నేడు బాధితుల ఖాతాల్లోకి రూ.10వేలు

- ప్రభుత్వ సాయంతో పాటు నా సాయం
- అధైర్యపడకండి.. ప్రతి కుటుంబాన్నీ ఆదుకుంటాం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-ఖమ్మం రూరల్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు వరద బాధితులకు శుక్రవారం సాయంత్రం కల్లా రూ.10వేలు వారి అకౌంట్లలోకి జమ చేస్తామని, ప్రభుత్వ సాయంతో పాటు పొంగులేటి స్వరాజ్యం-రాఘవరెడ్డి(పీఎస్ఆర్) చారిటబుల్ ట్రస్టు తరుపున తమ వంతు సాయం కూడా అందించనున్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనిసవాస్‌రెడ్డి తెలిపారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాలైన ఖమ్మంరూరల్ మండలంలోని రాజీవ్‌గృహకల్ప, నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ, కరుణగిరి, జలగంనగర్, కేబీఆర్ నగర్, అభయటౌన్‌షిప్, ఖమ్మం నగరంలోని 50వ డివిజన్ దానావాయిగూడెం, 60వ డివిజన్ రామన్నపేట ప్రాంతాలను గురువారం ఆయన పరిశీలించారు. బాధితులకు అందుతున్న వరద సహాయక చర్యలను, పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. నష్టపోయిన ప్రతి ఇంటికీ సాయం అందుతుందన్నారు. ధ్రువపత్రాలు, పుస్తకాలు నష్టపోయిన వారికి తగు న్యాయం చేస్తామని తెలిపారు. తడిసిన బియ్యం బదులు సన్నబియ్యం అందిస్తామన్నారు. పారిశుద్ధ్య పనులు వేగం పెంచాలన్నారు. ముంపు ప్రాంతాల్లో అధికారుల సర్వేను త్వరగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఒకరోజు మూలవేతనం

- సీఎస్‌కు ఉద్యోగ జేఏసీ హామీపత్రం అందజేత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వరద బాధితులకు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఒకరోజు మూలవేతనం రూ.130 కోట్లు విరాళంగా ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారిని గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్‌రావుల నేతృత్వంలో కలిసి విరాళానికి సంబంధించిన హామీపత్రాన్ని అందజేశారు. ఉద్యోగుల పెండింగ్ డిమాండ్లపై చర్చించారు. సీఎస్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ముజీబ్ హుస్సేని, ఎ సత్యనారాయణ, మధుసూదన్‌రెడ్డి, జి సదానందంగౌడ్, పి నాగిరెడ్డి, ఎం పర్వత్‌రెడ్డి, కె కృష్ణుడు, ఎం అంజిరెడ్డి, ఎం చెన్నయ్య, అబ్దుల్లా, కస్తూరి వెంకటేశ్వర్లు, ఎం సత్యనారాయణగౌడ్, లక్ష్మణ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

వరదపై బీఆర్ఎస్ బురద రాజకీయం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, బీఆర్ఎస్ మాత్రం బురద రాజకీయం చేస్తున్నదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని సీఎల్పీ మీడియాహాల్లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడమే బీఆర్ఎస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద కష్టాల్లో కూడా కల్వకుంట్ల కుటుంబానికి రాజకీయాలే కనిపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. అనుకోని విపత్తు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించకుండా విమర్శలు చేస్తారా? అని ప్రశ్నించారు. సహాయక చర్యలపై ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వకుండా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. మాజీ మంత్రి కేటీఆర్ అమెరికాలో ఎంజాయ్ చేస్తూ ట్విట్టర్‌లో విషం చిమ్ముతున్నారని తెలిపారు. బాధ్యతాయుత ప్రతిపక్ష నేతగా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వడానికి కూడా నోరు రావడం లేదా? అని ప్రశ్నించారు. ఖమ్మంలో బాధితులను పరామర్శించకుండా హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని తెలిపారు.దీంతో అక్కడ గందరగోళం ఏర్పడిందన్నారు.

కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధానాలపై ఉద్యమించండి : ఏఐకేఎస్ పిలుపు

- వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెంచాలని డిమాండ్

న్యూఢిల్లీ : వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెరగాలని ఏఐకేఎస్ డిమాండ్ చేసింది. డిజిటలైజేషన్ పేరుతో కార్పొరేట్ల చేతుల్లో వ్యవసాయ రంగాన్నిపెడుతున్నారని, కానీ ఇది రైతాంగం జీవనోపాధికి ముప్పుగా పరిణమించిందని పేర్కొంది. బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధానాలకు వ్యతిరేకంగా సమైక్యంగా ఉద్యమించాల్సిందిగా పిలుపిచ్చింది. భారతదేశంలో అధిక భాగం రైతుల్లో చిన్న, సన్నకారు రైతులు, భూమిలేని, కౌలు రైతులు వున్నారు. బడా వ్యాపారవేత్తల డిజిటలైజేషన్‌లో వీరిని కూడా చేర్చినట్లైతే ఇక మొత్తంగా వ్యవసాయ ఉత్పత్తులపై కార్పొరేషన్ల ఆధిపత్యం చెలాయిస్తాయని, రైతుల జీవనోపాధి దెబ్బ తింటుందని ఎఐకెఎస్ పేర్కొంది. ఈ నెల 2వ తేదీన డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ (డీఎఎం)కు అధిక ప్రాధాన్యతనిస్తూ ఏడు కొత్త పథకాలను కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది. రైతుల ఆదాయాన్ని పెంచేందుకే ఈ ప్రాజెక్టు అని ప్రభుత్వం చెబుతోంది వ్యవసాయం,సంబంధిత రంగాలకు రూ.14వేల కోట్ల కేటాయింపులను ఆమోదించింది. అంతర్జాతీయ ఆర్థిక పెట్టుబడిదారుల డిమాండ్లకు అనుగుణంగా భారత వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయడానికే ఈ ప్రాజెక్టు చేపట్టారని ఏఐకేఎస్ పేర్కొంది. అలాగే వ్యవసాయ పరిశోధనను 'ఆధునీకరించడానికి' ప్రకటించిన పథకంలో కేంద్ర ప్రభుత్వ స్వేచ్ఛా మార్కెట్ ప్రవృత్తి స్పష్టంగా కనిపిస్తోంది. నయా ఉదారవాద నూతన విద్యా విధానం (ఎన్ఈపీ) కు అనుగుణంగా వుండేలా వ్యవసాయ రంగ పరిశోధనను ఆధునీకరిస్తున్నామని పేర్కొంది. అంటే దీనివల్ల ప్రభుత్వ పెట్టుబడులు వ్యవసాయ రంగంలో మరింత తగ్గిపోతాయి. భారతీయ వ్యవసాయ పరిశోధనా ఎజెండాకు రూపమివ్వడంలో డిజిటల్, వ్యవసాయ కార్పొరేషన్ల ప్రభావం ఎక్కువవుతుందని ఏఐకేఎస్ పేర్కొంది. బేయర్, సింజెటా, అమెజాన్ సహా బహుళ జాతి కార్పొరేషన్లు భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్)తో ఒప్పందాలపై సంతకాలు చేయడం ద్వారా పెద్ద ఎత్తున దేశ వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో వీటిని చూడాల్సి వుంటుంది. 2024-25 బడ్జెట్‌లో ప్రైవేట్ పరిశోధనకు ప్రభుత్వ నిధులు ఇస్తామని కూడా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరించడానికి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పాల్పడుతున్న నీచపుటెత్తుగడల పట్ల జాగ్రత్తగా వుండాల్సిందిగా రైతులను ఏఐకేఎస్ హెచ్చరించింది. దేశవ్యాప్తంగా రైతులందరూ ఐక్యతతో కార్మికులను, ఇతర ప్రజలను కలుపుకుని ఈ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చింది. కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెంచాలని ఎఐకెఎస్ డిమాండ్ చేసింది. సేకరణకు హామీ కల్పిస్తూ సిటు ప్లస్ 50శాతంతో కనీస మద్దతు ధర ఇవ్వాలని, వ్యవసాయ ఉపకరణాలన్నింటిపై జీఎస్టీని ఉపసంహరించడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని, రైతుల రుణ భారాన్ని రద్దు చేయాలని ఏఐకేఎస్ డిమాండ్ చేసింది.

బీసీ వ్యవసాయ డిగ్రీ కాలేజీలో లెక్చరల్ పోస్టులు

• ఈనెల 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి • సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వనపర్తి, కరీంనగర్ జిల్లాల్లో ఉన్న బీసీ గురుకుల మహిళా వ్యవసాయ కళాశాలల (బీఎస్సీ, అగ్రికల్చర్)లో తాత్కాలిక ప్రాతిపదికన విధులు నిర్వహించేందుకు అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 13లోగా దరఖాస్తు చేసుకోవాలని మహాత్మా జోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి బడుగు సైదులు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్, వనపర్తి గురుకుల వ్యవసాయ కళాశాలలలో (ఒక్కొక్కటి చొప్పున) అగ్రానమీ (2), లైవ్ స్టాక్, ఎనిమల్ హజ్‌బెండరీ(2), జెనెటిక్స్, ప్లాంట్ బ్రీడింగ్(2), ఎంటోమోలజీ (2), అగ్రికల్చరల్ ఎకనామిక్స్(2), ప్లాంట్ పాథాలజీ (2), అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ (2) పోస్టులకుగాను దరఖాస్తులు కోరుతున్నట్టు తెలిపారు. అభ్యర్థులు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ లేదా ఎంఎస్సీ (అగ్రికల్చర్) చేసి ఉండాలని తెలిపారు. లైవ్ స్టాక్, ఎనిమల్ హజ్‌బెండరీ పోస్టుకు గాను సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ లేదా ఎంవీఎస్సీ ఉండాలని పేర్కొన్నారు. వీరికి తగిన విధంగా గౌరవ వేతనం ఇవ్వనున్నట్టు తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు పూర్తి వివరాలను **(CV/Resume. Academic profile) mjpkr-nagbsc2022@gmail.com** కి మెయిల్ చేయాలనీ, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు డెమో/ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఇంటర్వ్యూ తేదీలు త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు. వివరాల కోసం 76809 41504 సంప్రదించాలని ఆయన సూచించారు.

త్వరలోనే బోడుప్పల్ -చెంగిచెర్ల రోడ్డు వెడల్పు

ఆక్రమణల తొలగింపు

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ చెంగిచెర్ల రోడ్డు వెడల్పు పనులను త్వరలోనే చేపడుతామని కమిషనర్ జి.రామలింగం తెలిపారు. అందులో భాగంగా గురువారం బోడుప్పల్ కార్పొరేషన్ బంగారు మైసమ్మ ఆలయం నుంచి చెంగిచెర్ల వెళ్లే మార్గంలో మాస్టర్ ప్లాన్‌కు మించి చేపట్టిన నిర్మాణాలను అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గతంలోనే హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌లో బోడుప్పల్ -చెంగిచెర్ల రోడ్డు ప్లాన్ ఇచ్చారని.. కానీ కొందరు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. త్వరలోనే రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించనున్నారని, అందుకే ఆక్రమణలను తొలగించినట్టు తెలిపారు.

సీఎం ప్రాధాన్యతలో విద్య లేకపోవడం శోచనీయం: మాజీమంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం రేవంత్ ప్రాధాన్యతలో విద్య లేక పోవటం శోచనీయమని మాజీ మంత్రి టి హరీశ్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన గురుపూజోత్సవానికి హాజరయ్యే తీరిక లేకపోవటమేంటని ప్రశ్నించారు.తొమ్మిది నెల్లలో విద్యా వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైందని తెలిపారు. టీచర్లు లేక పాఠశాలలు మూసేస్తున్నారని పేర్కొన్నారు. పురుగులన్నం, గొడ్డుకారం తినలేక విద్యార్థులు ఏడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజన్, పాము కాట్లు, కుక్క కాట్లు, ఎలుక కాట్లతో రోదిస్తున్నారని తెలిపారు. ఈ విధంగా గురుకులాల ఖ్యాతిని రోజు రోజుకి దిగజార్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠాలు చెప్పే ఉపాధ్యాయులను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్నారని పేర్కొన్నారు. తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డెక్కి నిరసనలు చేపడుతున్నారని వాపోయారు.

POST OFFER ADVERTISEMENT UNDER REGULATION 18 (12) OF SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AND AMENDMENTS THERETO ("SEBI (SAST) REGULATIONS, 2011") FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF

OXYGENTA PHARMACEUTICAL LIMITED

(CIN: L24110TG1990PLC012038)
Registered Office: Survey No. 252/1, Aroor Village, Sadasivapet Mandal, Medak, Telangana-502 291.
Tel. No.: +91 84552 50080 | Email ID: cs@oxygentapharma.com | Website: www.oxygentapharma.com

Open Offer for acquisition up to 96,16,000 fully paid-up equity shares having face value of ₹10 each representing 26.00% of the Emerging Voting Share Capital of Oxygenta Pharmaceutical Limited ("OPL"/"Target Company") at a price of ₹16.00 per equity share from the eligible equity shareholders of the Target Company by Mr. M V S Prasad Reddy (alias Mr. Mallu Venkata Siva Prasad Reddy) ("Acquirer") pursuant to and in compliance with Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and amendments thereto ("SEBI (SAST) Regulations, 2011").

This Post Offer Advertisement is issued by Mark Corporate Advisors Private Limited ("**Manager to the Offer**"), in respect of the Open Offer, on behalf of the Acquirer pursuant to and in compliance with Regulation 18 (12) of SEBI (SAST) Regulations, 2011. The Detailed Public Statement with respect to the aforementioned offer was made on Thursday, April 18, 2024 in the following newspapers:

Sr. No.	Newspaper	Language	Edition(s)
1)	Business Standard	English	All Editions
2)	Business Standard	Hindi	All Editions
3)	Navshakti	Marathi	Mumbai Edition
4)	Nava Telangana	Telugu	Hyderabad Edition

1)	Name of the Target Company	:	Oxygenta Pharmaceutical Limited
2)	Name of the Acquirers	:	Mr. M V S Prasad Reddy (alias Mr. Mallu Venkata Siva Prasad Reddy) : Acquirer
3)	Name of the Manager to the Offer	:	Mark Corporate Advisors Private Limited
4)	Name of the Registrar to the Offer	:	Venture Capital and Corporate Investments Private Limited
5)	**Offer Details**:		
	a) Date of Opening of the Offer	:	Thursday, August 08, 2024
	b) Date of Closure of the Offer	:	Thursday, August 22, 2024
6)	Date of Completion of Payment of Consideration and communication of Rejection/Acceptance	:	Friday, August 30, 2024

7) Details of Acquisition by the Acquirer:

Sr. No.	Particulars	Proposed in the Letter of Offer(1)		Actuals(1)	
7.1	Offer Price (in ₹)	₹16.00 per Equity Share		₹16.00 per Equity Share	
7.2	Aggregate number of Shares tendered	Up to 96,16,000 Equity Shares(2)		302 Equity Shares	
7.3	Aggregate number of Shares accepted	Up to 96,16,000 Equity Shares(2)		302 Equity Shares	
7.4	Size of the Offer (Number of Equity Shares multiplied by Offer Price per Equity Share)	₹15,38,56,000(3)		₹4,832(3)	
7.5	Shareholding of the Acquirer before Public Announcement • Number • % of Emerging Voting Share Capital	Nil Not Applicable		Nil Not Applicable	
7.6	Shares acquired by way of Share Purchase Agreement, Memorandum of Understanding and Preferential Allotment • Number • % of Emerging Voting Share Capital	94,52,600(4) 25.56%		94,52,600(4) 25.56%	
7.7	Shares Acquired by way of Open Offer • Number • % of Emerging Voting Share Capital	96,16,000(2) 26.00%		302 Negligible%	
7.8	Shares acquired after Detailed Public Statement ("DPS") • Number • % of Emerging Voting Share Capital • Price of the Shares acquired	Nil Not Applicable Not Applicable		Nil Not Applicable Not Applicable	
7.9	Post Offer Shareholding of the Acquirer • Number • % of Emerging Voting Share Capital	1,90,68,600(5) 51.56%		94,52,902(5) 25.56%	
7.10	Pre & Post offer Shareholding of the Public:	**Pre-Offer**	**Post Offer**	**Pre-Offer**	**Post Offer**
	• Number	**1,80,77,600**	84,61,600(2)	1,80,77,600	1,80,77,298
	• % of Emerging Voting Share Capital	**48.88%**	22.88%	48.88%	48.88%

(1) *Percentages disclosed in the table above are computed on the basis of Emerging Voting Capital.*

(2) *Assuming full acceptance in the Open Offer.*

(3) *Excludes Brokerage and other charges.*

(4) *8,00,000 equity shares to be acquired by the Acquirer from the Promoter Seller of the Target Company pursuant to Share Purchase Agreement entered on April 08, 2024, 69,52,600 equity shares to be acquired by the Acquirer from the Non-Promoter Seller of the Target Company pursuant to an Memorandum of Understanding and 17,00,000 Equity Shares allotted to the Acquirer pursuant to the Board Meeting of the Target Company held on April 08, 2024 and shareholders' approval received on May 09, 2024. Further, it excludes 2,00,000 equity shares allotted to Amigos Molecular Solutions Private Limited and 1,00,000 equity shares allotted to Mrs. Rachamallu Apama (Deemed PACs to the Acquirer).*

(5) *Excluding (i) 3,00,000 equity shares representing 0.81% of the Emerging Voting Share Capital (2,00,000 equity shares to Amigos Molecular Solutions Private Limited and 1,00,000 equity shares to Mrs. Rachamallu Aparna) allotted to Deemed PACs to the Acquirer pursuant to Preferential Issue for which the Board Meeting was held on April 08, 2024 and shareholders' approval was received on May 09, 2024; and (ii) 91,53,300 equity shares held by the existing Promoter/Promoter Group of the Target Company representing 24.75% of the Emerging Voting Share Capital.*

8) The Acquirer accepts full responsibility for the information contained in this Post Offer Advertisement and also for the obligations under SEBI (SAST) Regulations, 2011.

9) A copy of this Post Offer Advertisement will be available on the websites of SEBI and BSE Limited and will be dispatched to the registered office of the Target Company.

Capitalized terms used in this advertisement, but not defined herein, shall have the same meanings assigned to such terms in the Letter of Offer dated July 27, 2024.

Issued by Manager to the Offer:

MARK

MARK CORPORATE ADVISORS PRIVATE LIMITED
CIN: U67190MH2008PTC181996
404/1, The Summit Business Bay, Sant Janabai Road (Service Lane), Off W. E. Highway, Vile Parle (East), Mumbai-400 057
Tel. No.: +91 22 2612 3207/08
Contact Person: Mr. Manish Gaur
E-Mail: openoffer@markcorporateadvisors.com
Investor Grievance Email ID: investorgrievance@markcorporateadvisors.com
SEBI Regn No.: INM000012128

For and on behalf of the Acquirer:
Sd/-

M V S Prasad Reddy
("Acquirer")

Date : September 06, 2024
Place : Tirupati

కొణతం దిలీప్ అరెస్టు అక్రమం : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్ అరెస్టు అక్రమమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నించటాన్ని తట్టుకోలేకనే రేవంత్ ప్రభుత్వం ఆయన్ను అరెస్టు చేసిందని పేర్కొన్నారు. గతంలో దిలీప్‌పై తప్పుడు కేసులు పెట్టాలని ప్రయత్నిస్తే..హైకోర్టు చీవాట్లు పెట్టిందని గుర్తు చేశారు. ఇప్పుడు కనీస సమాచారం కూడా ఇవ్వకుండా ఆయన్ను అరెస్టు చేశారని తెలిపారు. ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కటమేనా ప్రజాపాలన అంటే? అని ప్రశ్నించారు. వెంటనే ఆయన్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

SURANA TELECOM AND POWER LIMITED

SURANA GROUP
(CIN: L23209TG1989PLC010336)
Regd. Off: Plot no.214, 215/A, Phase-II, IDA,Cherlapally, Hyderabad-051
Tel: 040-27845119, 27841198, Website: www.suranatele.com

వాటాదారులకు 35వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు మరియు ఇ-ఓటింగ్‌కు సంబంధించి సమాచారం ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క 35వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ('ఏజీఎం') 30,సెప్టెంబర్,2024 సోమవారం, మధ్యాహ్నం గం. 12-00నిమిషాలకు సభ్యుల భౌతిక హాజరు లేకుండా, సారూప్య వేదిక లేకుండా వీడియో కాన్ఫరెన్స్ (విసి)/ దృశ్య శ్రవణ మాధ్యమాల (ఓఎవిఎం) ద్వారా నిర్వహించబడును. ఏజీఎం నోటీసులో పేర్కొన్నట్లు వ్యాపార నిర్వహణకు సంబంధించి కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించు నియమాలు మరియు దానిలో పేర్కొన్న రూల్స్ కాంప్లియన్స్‌తో పాటు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఎ)ద్వారా జారీ చేయబడిన ఎంసిఎ సర్క్యులర్ తేది 5 మే, 2020, 8ఏప్రిల్, 2020 ,13, జనవరి,2020, 13,జనవరి,2021, డిసెంబర్8, 2021, 14,డిసెంబర్,2021, డిసెంబర్5, 2022 మరియు 28,డిసెంబర్,2022 (వీటన్నింటిని కలిపి కంపెనీ సర్క్యులర్స్‌గా పిలుస్తారు) వీటితో పాటుగా చదవదగిన సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రూల్స్,2015 మరియు సెబి సర్క్యులర్ తేది:12,మే,2020, 15,జనవరి,2021, మే13,2022 మరియు 5,జనవరి,2023 ('సెబి సర్క్యులర్స్') ప్రకారం వాణిజ్య నిర్వహణలో భాగంగా 35వ ఏజీఎం నిర్వహించబడును.

ఎంసిఎ సర్క్యులర్స్ మరియు సెబీ సర్క్యులర్‌లను శిరసావహిస్తూ 35వ ఏజీఎంకు సంబంధించిన పత్రాలు మరియు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివరాలను సంబంధిత సభ్యులందరికీ ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా 5,సెప్టెంబర్,2024 తేదీన కంపెనీ వద్ద లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్ వద్ద అందుబాటులో ఉన్న రిజిస్టర్డ్ ఇ-మెయిల్స్‌కు 30,ఆగస్టు,2024 తేదీన పంపడం జరిగింది. 35వ ఏజీఎం మరియు వార్షిక నివేదికకు సంబంధించిన వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.suranatele.com లో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com లో, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.nseindia.com లో వద్ద అందుబాటులో ఉన్నది.

కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 91 ప్రకారం, కంపెనీ యొక్క సభ్యుల యొక్క రిజిస్టర్ మరియు బదిలీ పుస్తకాలు 24,సెప్టెంబర్,2024 తేదీ నుండి 30,సెప్టెంబర్,2024 తేదీ వరకు (రెండు రోజులు కలుపుకొని) 35వ ఏజీఎం నిర్వహణ నిమిత్తం మూసివేయబడి ఉంటాయి.

కంపెనీల చట్టం ,2013లోని సెక్షన్108తో పాటు చదవదగిన కంపెనీల(మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 రూల్20, ఎప్పటికప్పుడు సవరించబడిన సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ నెంబర్44 మరియు సెబి సర్క్యులర్ తేది:9,డిసెంబర్,2020 ప్రకారం కంపెనీ వారు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా తమ సభ్యులందరికీ ఏజీఎం నోటీసులో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా ఓటింగ్ నమోదు చేసే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇ-ఓటింగ్ ద్వారా 35వ ఏజీఎంకు సంబంధించి ఓటు నమోదు చేసేందుకు అనుసరించాల్సిన పద్ధతి ఏజీఎంలో ఇవ్వబడింది. కంపెనీ వారు కెఫిన్ టెక్నాలజీస్ వారిని (కెఫిన్‌టెక్) ఇ-ఓటింగ్ ద్వారా ఓటింగ్ నమోదు చేసేందుకు ఏర్పాట్లను చేయుటకు 35వ ఏజీఎం ప్రకారం సూచనలు ఇవ్వడం జరిగింది.

సభ్యుల యొక్క రిజిస్టర్‌లో పేరు నమోదై ఉన్నవారు లేదా డిపాజిటరీల ద్వారా నిర్వహించే కటాఫ్ తేదీ సోమవారం, 23,సెప్టెంబర్,2024 నాటికి లబ్ధిదారులైన యజమానుల జాబితాలో పేర్లు నమోదై ఉన్నవారంతా ఏజీఎంలో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా విసి/ఓఎవిఎం ద్వారా 35వ ఏజీఎంకు సంబంధించి ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఓటు నమోదు చేసేందుకు అర్హులు.

రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు నమోదు చేసిన వారు కూడా సమావేశానికి హాజరు కావొచ్చును కానీ మరోసారి ఓటు నమోదు చేసేందుకు అనుమతించబడదు. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం గురువారం, 26, సెప్టెంబర్, 2024న ఉదయం 9గంటలకు (ఐఎస్‌టి) ప్రారంభమై ఆదివారం, 29,సెప్టెంబర్, 2024న సాయంత్రం 5గంటలకు(ఐఎస్‌టి) ముగిస్తుంది. రిమోట్ ఇ-ఓటింగ్ విధానాన్ని కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అఫ్ ట్రాన్స్‌ఫర్ ఏజంట్ కెఫిన్ టెక్నాలజీస్ నిలిపివేస్తుంది. 35వ ఏజీఎంకు హాజరయ్యేందుకు ఉపయోగించాల్సిన యూజర్ ఐడీ మరియు పాస్ వర్డ్‌ను మరియు కంపెనీ ద్వారా నిర్వహించే ఏజీఎంకు అనుసరించాల్సిన పద్ధతులు నోటీసుతో పాటుగా కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అఫ్ ట్రాన్స్‌ఫర్ ఏజంట్ కెఫిన్‌టెక్ వారు సమకూర్చుతారు.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం దయచేసి కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, కెఫిన్‌టెక్, టవర్-బి, ప్లాట్ నెం.31&32, సెలీనియం బిల్డింగ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, టెలిఫోన్ నెంబర్: 040-67162222/ 040-79611000, ఇ-మెయిల్: nageswara.raop@kfintech.com

బోర్డు వారి ఆదేశాల మేరకు
For SURANA TELECOM AND POWER LIMITED
సం/-
నరేందర్ సురానా
మేనేజింగ్ డైరెక్టర్

తేది:05-09-2024
ప్రదేశం: హైదరాబాద్

Premier Explosives Ltd

Regd. Office: PREMIER HOUSE, 11 Ishaq Colony, Near AOC Centre, Secunderabad, Telangana – 500015. **Phone:** +91-40-66146801 to 05
Fax: +91-40-27843431 **Email:** investors@pelgel.com
Website: www.pelgel.com **CIN:** L24110TG1980PLC002633

44వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ లిమిటెడ్ (కంపెనీ) యొక్క **44**వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) శుక్రవారం, 27,సెప్టెంబర్,2024 తేదీన ఉ.గం. 11-30కు (ఐఎస్‌టి) వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి)/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఎవిఎం) ద్వారా ఏజీఎం నోటీసులో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడును. కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా మరియు సమ్మతిగా మరియు దీనికి సంబంధించిన సర్క్యులర్స్ ప్రకారం జనరల్ సర్క్యులర్ నెం.09/2023, తేది:25,సెప్టెంబర్,2023 కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారి ద్వారా (ఎంసిఎ) జారీచేయబడిన సర్క్యులర్స్ మరియు సెబి/హెచ్ఓ/డిడిహెచ్ఎస్/పి/సిఐఆర్/2023/0164, తేది:06,అక్టోబర్,2023 ప్రకారం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబి)వారి ద్వారా జారీ చేయబడిన వర్తింపదగిన సర్క్యులర్స్ ప్రకారం (ఇప్పటి నుంచి వీటిని "ద సర్క్యులర్స్"గా పేర్కొనాలి") ఏజీఎం నిర్వహించబడును. విసి/ఓఎవిఎం ద్వారా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 103 ప్రకారం ఏజీఎంకు హాజరయ్యే సభ్యులంతా కోరమ్ నిమిత్తం రెకన్ చేయబడతారు.

సంబంధిత సర్క్యులర్లను అనుసరించి, 44వ ఏజీఎం నోటీసు మరియు ఆ.సంవత్సరం 2023-24 కొరకు వార్షిక రిపోర్టును కంపెనీ/ఆర్టీఏ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్స్ (డిపి)తో నమోదుచేసిన ఇమెయిల్ అడ్రస్‌లుగల సభ్యులకు 4 సెప్టెంబర్, 2024న ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే పంపబడినవి. సభ్యులు గమనించాల్సిందేమనగా నోటీసు మరియు వార్షిక రిపోర్టు అనునవి కంపెనీ వెబ్‌సైట్: www.pelgel.comపై, స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్స్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com పై మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్: www.nseindia.com పై మరియు రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్: కెఫిన్ టెక్నాలొజీస్ లిమిటెడ్ (కెఫిన్‌టెక్) యొక్క వెబ్‌సైట్: https://evoting.kfintech.com పై కూడా అందుబాటులో ఉంటాయి. ఏదేమైనప్పటికీ, 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదిక యొక్క భౌతిక కాపీలను సభ్యుల యొక్క ప్రత్యేక అభ్యర్థనపై ఇవ్వబడును.

కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ , 2015 యొక్క రెగ్యులేషన్ 44తో చదవగల చట్టంలోని సెక్షన్ 108 నియమాలను అనుసరించి, ఏజీఎం వద్ద నిర్వహించబడు వ్యాపారానికి సంబంధించి రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు వసతి కెఫిన్‌టెక్ ద్వారా కంపెనీ ద్వారా కల్పించబడుతున్నది.

ఇందుమూలంగా అందరు సభ్యులకు తెలియజేయునది ఏమనగా:

- **రిమోట్ ఇ-ఓటింగ్ సోమవారం, 23 సెప్టెంబర్, 2024న ఉ.09.00గం.లు (ఐఎస్టీకి)** ప్రారంభమగును మరియు **గురువారం, 26 సెప్టెంబర్, 2024న సా.5.00గం.లకు (ఐఎస్టీకి) ముగియును. ఆ తరువాత కెఫిన్‌టెక్‌చే ఇ-ఓటింగ్ పోర్టల్ డిసబుల్ చేయబడును.**
- కటాఫ్ తేది అనగా శుక్రవారం, 20 సెప్టెంబర్, 2024 నాటికి డిపాజిటరీచే నిర్వహించబడిన సభ్యుల రిజిస్టర్/ బెనిఫిషియల్ ఓనర్స్ లిస్ట్‌లో పేరు రికార్డు కాబడిన వ్యక్తి మాత్రమే ఏజీఎం వద్ద ఇ-ఓటింగ్ మరియు ఏజీఎం వద్ద పాల్గొనుటకు లేదా రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని పొందుటకు అధికారం ఉంటుంది. సభ్యుల ఓటింగ్ హక్కులు అనునవి కటాఫ్ తేదినాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటామూలధనంలోని వారిచే నిర్వహించిన ఈక్విటీ వాటాల నిష్పత్తిలో ఉంటాయి.
- ఏజీఎంకు ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓటును వినియోగించిన సభ్యులు వీసి/ ఓఏవిఎం ద్వారా ఏజీఎంలో పాల్గొనవచ్చు/ హాజరు కావచ్చుకాని మళ్లీ ఓటును వినియోగించుటకు అనుమతి ఉండదు.
- ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ కొరకు వసతి ఏజీఎం వద్ద కూడా కల్పించబడును. అట్టి సభ్యులు, వీసి/ఓఏవిఎం ద్వారా ఏజీఎంకు హాజరు అవుతున్న మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానాలపై వారి ఓటును వినియోగించని వారు మరియు లేదా అలా చేయుట నుండి నిషేధించబడినవారు, ఏజీఎం సమయంలో ఇ-ఓటింగ్ ద్వారా ఓటును పొందుటకు అర్హులు.
- సభ్యులు ఇంకా వారి ఇ-మెయిల్ అడ్రస్‌లను నమోదుచేయని వారిని కోరడమేమనగా డిమెటీరియలైజ్డ్ రూపంలో వారు నిర్వహించిన వాటాల విషయంలో వారి డిపిలతో మరియు భౌతిక రూపంలో వారు నిర్వహించిన వాటాల విషయంలో కంపెనీ/ఆర్‌టిఏతో వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేసుకోవాలి.దీని కోసం ఐఎస్ఆర్-1 ఫామ్‌ను ఒకవేళ వాటాలు భౌతికరూపంలో ఉన్నట్లయితే సమర్పించాలి.

కటాఫ్ తేదినాటికి వాటాలను కలిగియున్న మరియు ఏజీఎం నోటీసు డిస్పాచ్ తరువాత కంపెనీ యొక్క వాటాలను కలిగియున్న ఎవరైన వ్యక్తి వారి ఫొలియో నెం./డిపిఐడి మరియు క్లయింట్ ఐడి నెంబరును పేర్కొంటూ, evoting@kfintech.com వద్ద అభ్యర్థనను పంపించుటచే లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.

ఏజీఎం ప్రారంభం యొక్క షెడ్యూలు సమయానికి 15 నిమిషాలకు ముందుగా వీసి/ఓఏవిఎం ద్వారా ఏజీఎంలో సభ్యులు పాల్గొనవచ్చును మరియు ఏజీఎం సమయంలో https://emeetings.kfintech.com వద్ద కెఫిన్‌టెక్‌చే కల్పించిన వసతి ద్వారా ఏజీఎం సమయంలో పాల్గొనవచ్చు.

వీసి/ఓఏవిఎం ద్వారా ఏజీఎంలో పాల్గొనుటకు మరియు ఇ-ఓటింగ్ కొరకు ఏజీఎం నోటీసులో ఇవ్వబడిన వివరణాత్మక విధానం సభ్యులు దయచేసి రిఫర్ చేయగలరు.

ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవేని విచారణల విషయంలో, సభ్యులు దయచేసి https://evoting.kfintech.com వద్ద లభించు తరచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూలు) రిఫర్ చేయవచ్చును లేదా einward.ris@kfintech.comకు వ్రాయవచ్చును. రిమోట్ ఇ-ఓటింగ్ సవతికి సంబంధించి ఏదేని సాధకబాధకల విషయంలో దయచేసి సంప్రదించండి శ్రీ వీదా రఘునాథ్, మేనేజర్-కార్పొరేట్ రిజిస్ట్రీ, కెఫిన్ టెక్నాలొజీస్ లిమిటెడ్, సెలెనియం టవర్ బి, ప్లాట్ నెం.31& 32, ఫైనాన్షియల్ జిల్లా, నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్-500032, ఇండియా, ఫోన్: 040-67161606, టోల్ ఫ్రీ నెంబరు: 1800-309-4001, ఇమెయిల్: raghu.veedha@kfintech.com

సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 42 మరియు అందులో పేర్కొన్న రూల్స్‌తో చదవగల చట్టంలోని సెక్షన్ 91 నియమాలను అనుసరించి ఏజీఎం మరియు డివిడెండ్ నిమిత్తం సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు శనివారం, 21 సెప్టెంబర్, 2024 నుండి శుక్రవారం, 27 సెప్టెంబర్, 2024 వరకు (రెండు రోజులతోసహా) మూసియుండును.

for **Premier Explosives Limited**
సం/-
టి.వి. చౌదరి
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00054220

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 05,సెప్టెంబర్,2024

KAPSTON SERVICES LIMITED

KAPSTON SERVICES LIMITED
Corporate Identity Number (CIN): L15400TG2009PLC062658
Registered Office: Plot No.287, MIG-2, IX Phase, KPHB, Kukatpally, Hyderabad, Telangana -500072.
Corporate Office: Plot No 75, Kavuri Hills, Madhapur, Hyderabad, Telangana-500034. Website: www.kapstonservices.com,
Email: cs@kapstonservices.com, Contact Details: +91 96 4050 4050

16వ వార్షిక సర్వసభ్య సమావేశం ప్రకటన & రిమోట్ ఇ-ఓటింగ్ వివరాలు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా,

1) కంపెనీ యొక్క సభ్యుల యొక్క 16వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజియం) కంపెనీ యొక్క కార్పొరేట్ ఆఫీసు: ప్లాట్ నెం. 75, కావూరి హిల్స్, మదాపూర్, హైదరాబాద్, తెలంగాణ -500034 వద్ద శుక్రవారం, 27 సెప్టెంబర్, 2024న సా.04.00గం.లకు నిర్వహించబడును.

2) ఏజియం నోటీసు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలు మరియు ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వార్షిక రిపోర్టును కంపెనీ/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో ఎవరి ఇమెయిల్ ఐడిలైతే నమోదుచేయబడినవో అట్టి సభ్యులందరికి ఇమెయిల్ పంపబడినవి. ఈ పత్రాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.kapstonservices.com పై కూడా లభించును. ఏజియం నోటీసు పంపించుట 05, సెప్టెంబర్, 2024న పూర్తి అయినది. కంపెనీ సెక్రటరీ (cs@kapstonservices.com) వారికి మెయిల్ చేయుటచే వార్షిక రిపోర్టు యొక్క హార్డు కాపీని కూడా మీరు కోరవచ్చును.

3) తేది. 20, సెప్టెంబర్, 2024 (అనగా ఇ-ఓటింగ్ కొరకు కటాఫ్ తేది)న వాటాలను కలిగియున్న సభ్యులు, ఏజియం (రిమోట్ ఇ-ఓటింగ్) వేదికకు ఇతరత్రా ప్రదేశం నుండిసెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్ఎల్) యొక్క ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఏజియం నోటీసులో ఇచ్చిన అన్ని తీర్మానాలన్నింటిపై ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వారి ఓటును వినియోగించవచ్చును. సభ్యులందరికీ తెలియచేయునది:

ఎ) ఏజీఎం నోటీసులో పేర్కొన్న వ్యాపార నిర్వహణను ఎలక్ట్రానిక్ విధానంచే ఓటింగ్ ద్వారా జరుగును.

ఇ-ఓటింగ్ వివరాలు	
ప్రారంభం	ముగింపు
24 సెప్టెంబర్, 2024 (ఉ.09.00గం.లు ఐఎస్‌టి)	26 సెప్టెంబర్, 2023 (సా.5.00గం.ల ఐఎస్‌టి)

బి) ఏజీఎం వద్ద లేదా ఎలక్ట్రానిక్ విధానంచే ఓటుకు అర్హతను నిర్ణయించుటకు కటాఫ్ తేది: 20 సెప్టెంబర్, 2024

సి) ఎలక్ట్రానిక్ విధానంచే ఇ-ఓటింగ్‌కు 26 సెప్టెంబర్, 2024న సా.5.00గం.లకు ఐఎస్‌టి తరువాత అనుమతి ఉండదు.

డి. కంపెనీ యొక్క వాటా కలిగియున్న ఎవరైనా వ్యక్తి మరియు ఏజియం నోటీసు పంపబడిన తరువాత కంపెనీ యొక్క సభ్యుడైన వ్యక్తి మరియు కటాఫ్ తేది అనగా 20 సెప్టెంబర్, 2024 నాటికి వాటాలను కలిగియున్న వ్యక్తి, ivote@bigshareonline.com/ bsshyd@bishareonline.com వద్ద అభ్యర్థన పంపుట ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.

4. సభ్యులు గమనించాల్సినవి:

(1) బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ 26 సెప్టెంబర్, 2024న సా.5.00గం.ల తరువాత నిలిపివేయబడును మరియు సభ్యుడు ఒక్కసారి తీర్మానంపై ఓటును వినియోగిస్తే, సభ్యుడు ఆ తరువాత మార్చుటకు అనుమతి ఉండదు;

(2) బ్యాలెట్/ పోల్ ద్వారా ఓటింగ్ కొరకు సదుపాయం ఏజియం వద్ద అందుబాటులో ఉంటుంది.

(3) ఏజియంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటును వినియోగించిన సభ్యులు ఏజియంనకు హాజరు కావచ్చును కాని తిరిగి వారి ఓటును వినియోగించుకోలేరు; మరియు

(4) కటాఫ్ తేదీనాటికి సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీస్ ద్వారా నిర్వహించబడుచున్న బెనిఫిషియల్ ఓనర్స్ యొక్క రిజిస్టర్‌లో పేరు రికార్డు చేయబడిన వ్యక్తి మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ అదేవిధంగా బ్యాలెట్/ పోల్ ద్వారా ఏజియం వద్ద ఓటింగ్ సదుపాయం పొందవచ్చును.

5. ఏజియం నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.kapstonservices.com పై మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎన్ఎస్ఇ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్ నుండి కూడా అందుబాటులో ఉంటుంది;

6. రిమోట్ ఇ-ఓటింగ్‌తో సంబంధించిన ఏవేని విచారణ/ సమస్యల విషయంలో, దయచేసి తరుచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూలు)ను పరిశీలించవచ్చును మరియు ivote@bigshareonline.com యొక్క ఐటీ ఇ-ఓటింగ్ మాడ్యుల్ యొక్క డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద లభించు వాటాదారుల కొరకు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను పరిశీలించవచ్చును. ఆర్‌టిఏ/కంపెనీ సెక్రటరీ:bsshyd1@bigshareonline.com/cs@kapstonservices.com వద్ద కూడా వాటాదారులు సంప్రదించవచ్చు.

For Kapston Services Limited
సం/- త్రివేణి బందా
కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్

తేది: 05-09-2024
ప్రదేశం: హైదరాబాద్

ALPHA GEO (INDIA) LIMITED

CIN: L74210TG1987PLC007580)
Regd. Office: 802, BABUKHAN ESTATE, BASHEERBAGH, Hyderabad - 500 001 INDIA, Tel: +91-40 2355 0502/503
Website: www.alphageoindia.com, Email: cs@alphageoindia.com

వాటాదారులకు 37వ ఏజీఎం, ఇ-ఓటింగ్ & ఇతర సమాచారపు ప్రకటన

ఇందుమూలంగా సభ్యులకు తెలియజేయునది ఏమనగా ఏజీఎం నోటీసులో పేర్కొన్న వ్యాపార నిర్వహణకు వీడియో కాన్ఫరెన్స్ ('వీసి')/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ ('ఓఎవిఎం') ద్వారా **శుక్రవారం, 27 సెప్టెంబర్, 2024న ఉ.11.00గం.లకు (ఐఎస్‌టి)** అల్ఫాజియో (ఇండియా) లిమిటెడ్ (ది కంపెనీ) యొక్క సభ్యుల 37 వార్షిక సర్వసభ్య సమావేశం ('ఏజీఎం') నిర్వహించబడును. కంపెనీల చట్టం, 2013లోని నిబంధనలకు అనుగుణంగా మరియు ఈ విషయంలోకార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) మరియు సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ('సెబి') ద్వారా జారీచేసిన సర్క్యులర్లతోపాటుగా చదవబడు సెబీ (లిస్టింగ్ రెగ్యులేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) ఎప్పటికప్పుడు సవరించబడిన నిబంధనలను అనుసరించి నిర్వహించబడును.

వీసి/ఓఏవిఎం ద్వారా ఏజీఎంకు హాజరయ్యే సభ్యులంతా లైవ్ వెబ్‌కాస్ట్‌ను http://emeetings.kfintech.com లింక్ వద్ద క్లిక్ చేసి పొందవచ్చును. సభ్యులంతా విసి/ఓఏవిఎం ద్వారా ఏజీఎంకు హాజరయ్యే వారంతా కంపెనీ చట్టం, 2013లోని సెక్షన్ 103 ప్రకారం కోరమ్ నిమిత్తం లెక్కలోకి తీసుకోబడును.

పైన పేర్కొన్న ఎంసిఏ సర్క్యులర్లు మరియు సెబీ సర్క్యులర్లను అనుసరించి, ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వార్షిక రిపోర్టుతోపాటుగా 37వ ఏజీఎం నోటీసుతో పాటుగా వార్షిక నివేదికను కంపెనీ/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో ఇమెయిల్ ఐడిలు నమోదుచేసిన సభ్యులందరికీ ఎలక్ట్రానిక్ విధానం ద్వారా కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ వద్ద అనగా కంపెనీ యొక్క ఆర్టీఏ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద నమోదై ఉన్న వారికి బుధవారం, 4 సెప్టెంబర్, 2024 తేదీన ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా పంపడం జరిగింది. 37వ ఏజీఎం నోటీసుతో పాటుగా 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదికను కంపెనీ యొక్క వెబ్‌సైట్ http://www.alphageoindia.com/Annual%20Report.htm వద్ద మరియుస్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ అనగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్: www.nseindia.com మరియు బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com మరియు కంపెనీ యొక్క ఆర్టీఏ, కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ http://evoting.kfintech.com పై కూడా అందుబాటులో ఉంటుంది.

రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఏజీఎం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ కొరకు సూచనలు:

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108కు సమ్మతిగా ('ది యాక్ట్') మరియు దీనితో పాటు చదవదగిన కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20 మరియు ఎప్పటికప్పుడు సవరించబడిన నిబంధనలు, జనరల్ మీటింగ్స్‌పై సెక్రెటేరియల్ స్టాండర్డ్స్ ('ఎస్ఎస్-2') ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రెటరీస్ ఆఫ్ ఇండియా జారీ చేసిన నిబంధనలు మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్44 ప్రకారం కంపెనీ తమ సభ్యులందరికీ ఏజీఎం కంటే ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా (ఇన్‌స్టా పోల్) ఏజీఎంలో వాణిజ్య నిర్వహణలో భాగంగా కంపెనీ కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("కెఫిన్‌టెక్") ద్వారా నిర్వహించబడును.

సభ్యులందరికీ యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్ వివరాలకు సంబంధించి ఇ-మెయిల్ ద్వారా పంపడం జరిగింది. వీసి/ఓఏవిఎం ద్వారా ఏజీఎంకు హాజరయ్యేందుకు అవే లాగిన్ క్రెడెన్షియల్స్‌ను ఉపయోగించవచ్చును.

రిమోట్ ఇ-ఓటింగ్ విధానం మరియు ఇన్‌స్టా పోల్ ద్వారా ఓటింగ్ నమోదు చేసేందుకు వీలుగా డీమెటీరియలైజ్డ్ రూపంలో, భౌతిక రూ పంలో మరియు ఎవరైతే ఇ-మెయిల్ అడ్రస్‌లను రిజిస్టర్ చేసుకోలేదో వారంతా ఏజీఎం నోటీసులో పొందుపర్చిన వివరాలను పొందేందుకు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.alphageoindia.com వద్ద మరియు ఆర్టీఏ యొక్క వెబ్‌సైట్ (కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్): http://evoting.kfintech.com వద్ద కూడా పొందవచ్చును.

దిగువ పేర్కొన్న కాలవ్యవధిలో రిమోట్ ఇ-ఓటింగ్ అందుబాటులో ఉంటుంది.

రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభం	సోమవారం, 23 సెప్టెంబర్, 2024(ఉ: 9.00గం.లు ఐఎస్‌టి)
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు	గురువారం, 26 సెప్టెంబర్, 2024 (సా: 5.00గం.లు ఐఎస్‌టి)

పైన పేర్కొన్న తేదీ మరియు సమయం తర్వాత రిమోట్ ఇ-ఓటింగ్ విధానాన్ని కెఫిన్‌టెక్ వారు నిలిపివేస్తారు. సభ్యుల యొక్క రిజిస్టర్‌లో పేరు నమోదై ఉన్నవారు/ కటాఫ్ తేదీ అనగా శుక్రవారం, 20 సెప్టెంబర్, 2024 నాటికి లబ్ధిదారులైన యజమానుల జాబితాలో నమోదై ఉన్నవారంతా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా మరియు ఏజీఎం కొనసాగుతున్న సమయంలో ఇన్‌స్టా పోల్ ద్వారా ఇ-ఓటింగ్ ద్వారా ఓటు నమోదు చేసేందుకు అర్హులు.

ఇ-మెయిల్ అడ్రస్‌లను రిజిస్టర్ చేసుకునేందుకు/ అప్డేట్ చేసుకునేందుకు అనుసరించాల్సిన పద్ధతులు:

ఎ) భౌతిక రూపంలో వాటాలను కలిగివున్న సభ్యులంతా వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్ మరియు మొబైల్ నెంబర్‌ను రిజిస్టర్ చేసుకోవాలి/అప్డేట్ చేసుకోవడానికి కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్(ఆర్టీఏ), కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు పాన్ కార్డు యొక్క స్వీయ ధ్రువీకరణతో పాటుగా ఫోలియో నెంబర్‌ను einward.ris@kfintech.com వద్ద పొందుపర్చాలి.

బి) డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కల్గివున్న వారంతా దయచేసి వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్‌లను సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద రిజిస్టర్ చేసుకోవాలి/ అప్డేట్ చేసుకోవాలి.

సి) పరిశీలన జరిగిన తర్వాత, ఆర్టీఏ ద్వారా కంపెనీ యొక్క సభ్యులందరికీ లాగిన్ రావాల్సిన లాగిన్ క్రెడెన్షియల్స్‌ను రిజిస్టర్డ్ ఇ-మెయిల్ అడ్రస్‌లకు పంపించబడును.

కంపెనీ యొక్క వాటాలను పొందిన సభ్యులు మరియు నోటీసు పొందిన అనంతరం సభ్యులుగా మారినవారంతా మరియు కటాఫ్ తేదీ నాటికి వాటాలను కల్గివున్న వారంతా, ఏజీఎం నోటీసులో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును మరియు కంపెనీ యొక్క ఏజీఎంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా వారి యొక్క ఓటింగ్ హక్కులను వినియోగించుకోవచ్చును.

ఏజీఎం కంటే ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు నమోదు చేసినవారంతా కూడా ఏజీఎంలో పాల్గొనవచ్చును కానీ మరోసారి ఏజీఎం కొనసాగుతున్న సమయంలో ఓటింగ్ నమోదు చేసేందుకు అనుమతించబడరు.

పుస్తక ముగింపు:

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91 ప్రకారం మరియు సంబంధిత రూల్స్ అనుసరించి, మరియు ఎప్పటికప్పుడు సవరించబడిన నిబంధనల ప్రకారం, సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్)లోని రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 42 ప్రకారం, సభ్యుల యొక్క రిజిస్టర్ మరియు కంపెనీ యొక్క వాటాల బదిలీ పుస్తకాలు ఏజీఎం నిర్వహణ నిమిత్తం మరియు అర్హతగల సభ్యుల పేర్లను నిర్ణయించుటకు **శనివారం, 21 సెప్టెంబర్, 2024 నుండి శుక్రవారం, 27 సెప్టెంబర్, 2024 వరకు (రెండు రోజులతోసహా)** మూసియుంటుంది. ఒకవేళ డివిడెండ్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే సిఫారసు చేసినట్లుగా 37వ ఏజీఎంలో ఆమోదిస్తే, దీన్ని పరిగణనలో తీసుకొని ఏజీఎం సమావేశం అనంతరం చెల్లించుటకు లోబడి ఉంటుంది.

కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లంతా మెసర్స్ డి.హనుమంత రాజు & కంపెనీ, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రెటరీస్, హైదరాబాద్ వారిని రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇన్‌స్టా పోల్ ద్వారా ఇ-ఓటింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు వీలుగా మరియు స్క్రూటినీ చేసేందుకు నియమించారు.

ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఒకవేళ సభ్యుల్లో ఉత్పన్నమయ్యే సందేహాలు/ఫిర్యాదుల పరిష్కారం కోసం తరుచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూ) మరియు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను పొందేందుకు కెఫిన్‌టెక్ యొక్క వెబ్‌సైట్‌ను http://evoting.kfintech.com వద్ద సందర్శించి పొందవచ్చును. సభ్యులంతా దయచేసి కెఫిన్‌టెక్ యొక్క టోల్‌ఫ్రీ నెం: 1-800-309-4001లో సంప్రదించవచ్చును లేదా einward.ris@kfintech.com వద్ద సంప్రదించవచ్చును. సభ్యులంతా దిగువ పేర్కొన్నవారిని కూడా సంప్రదించవచ్చును.

కంపెనీ కోసం	రిజిస్ట్రార్ &షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ కొరకు
కంపెనీ సెక్రెటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్ **అల్ఫాజియో (ఇండియా) లిమిటెడ్** ప్లాట్ నెం.77&78, 2వ అంతస్తు, ఫేజ్-3, కమలాపురి కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్-500073, తెలంగాణ. E-Mail: cs@alphageoindia.com	శ్రీ వీదా రఘునాథ్ **కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్** **యూనిట్: అల్ఫాజియో (ఇండియా) లిమిటెడ్** సెలీనియం టవర్ బి, ప్లాట్ నెం.31 &32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి మండలం,హైదరాబాద్-500032, తెలంగాణ. E-mail : raghu.veedha@kfintech.com

For Alphageo India Limited
సం/-
సాక్షి మాథుర్
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 05 సెప్టెంబర్, 2024

సీఎం రేవంత్ రెడ్డి అనాలోచిత, అసమర్థ నిర్ణయాలు : బీఆర్ఎస్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి అనాలోచిత, అసమర్థ నిర్ణయాలతో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటున్నదని బీఆర్ఎస్ ఆందోళన వ్యక్తం చేసింది. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద, బీఆర్ఎస్ వి అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వివేకానంద మాట్లాడుతూ 51 గ్రామ పంచాయతీలను శివారు మున్సిపాల్టీల్లో విలీనం చేస్తూ ప్రభు త్వం ఆర్డినెన్స్ తేవడం తొందరపాటు చర్య అని విమర్శించారు. అఖిలపక్ష సమావేశం లేకుండా, గ్రామ సభల నిర్ణయం తీసుకోకుండా ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. టోక్యో లాంటి నగరాల్లో కూడా 22 మున్సిపాల్టీలున్నాయని గుర్తు చేశారు. మున్సిపాల్టీల్లో గ్రామాల విలీనాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. దీనిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వెంటనే ఆర్డినెన్స్ రద్దు చేయకపోతే బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రికి తీరిక లేకుంటే మున్సిపల్ శాఖ వేరే మంత్రికి అప్పగించాలని సూచించారు.

లైంగిదాడి నిందితులను కఠినంగా శిక్షించాలి

- ఆస్పత్రిలో బాధితురాలిని పరామర్శించిన ఏలేటి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జైనూర్ లైంగికదాడి బాధితురాలిని గురువారం గాంధీ ఆస్పత్రిలో బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి పరామర్శించారు. అనంతరం తనను కలిసి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ లైంగికదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వెంటనే అతన్ని ఉరి తీయాలని కోరారు. బాధితురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంవో, డాక్టర్లతో మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన పరీక్షలు చేసి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఏజెన్సీ ప్రాంతంలో అమాయక ఆదివాసీ మహిళలు, యువకులపై ఓ వర్గం దాడులకు దిగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దాడి జరిగిన ఐదు రోజులు అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం దోషులను రక్షించే ప్రయత్నం చేస్తున్నదని ఆయన ఆరోపించారు.

దక్షిణ మధ్య రైల్వే ఏజీఎం నీరజ్ అగ్రవాల్ బాధ్యతలు స్వీకరణ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ (ఏజీఎం)గా నీరజ్ అగ్రవాల్ గురువారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇండియన్ రైల్వేస్ సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్ (ఐఆర్ఎస్ఈ) 1987 బ్యాచ్‌కి చెందిన అధికారి. ప్రస్తుత నియామకానికి ముందు ఆయన దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ విభాగంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పని చేశారు.

ఆర్పీఎస్ 2013 బాండ్ల బకాయిలు కండక్టర్లకు విడుదల

- ఎస్‌డబ్ల్యూఎఫ్ హర్షం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆర్పీఎస్ 2013 బాండ్ల బకాయిలు కండక్టర్లకు విడుదల పట్ల టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం ఫెడరేషన్ అధ్యక్షులు వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు ఒక ప్రకటన విడుదల చేశారు. మిగిలిన వారికి కూడా వెంటనే చెల్లించాలని కోరారు. ఆర్పీఎస్ 2013 వేతన సవరణకు సంబంధించిన బాండ్స్ బకాయిలను చెల్లించడం పట్ల వారు ధన్యవాదాలు తెలిపారు. వినాయక చవితి పండుగ ముందు ఈ డబ్బులు చెల్లించడం కార్మికులకు సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. ఇంకా మెకానిక్‌లు, సూపర్‌వైజర్లు, ఆఫీస్ సిబ్బంది మాత్రమే మిగులుతారనీ, వీరి సంఖ్య స్వల్పంగానే ఉంటుందనీ, అందువల్ల వినాయక చవితిలోగా మిగిలిన సిబ్బందికి కూడా 2013 బాండ్స్ డబ్బులు విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఎన్ఎంయూ హర్షం

ఆర్టీసీలో కండక్టర్లందరికీ 2013కు సంబంధించిన ఏరియర్స్ డబ్బులు ఇవ్వడం పట్ల నేషనల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు కమల్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు మర్రి నరేందర్ హర్షం ప్రకటించారు. కానీ ఆర్టీసీలో ఎప్పుడూ లేని విధంగా విభజించు.. పాలించు అనే విధానాన్ని మానుకోవాలనీ మిగతా ఉద్యోగులందరికీ కూడా వెంటనే ఏరియర్స్ డబ్బులు చెల్లించాలని కోరారు.

స్వాగతిస్తున్నాం :ఆర్టీసీ టీఎంయూ

కండక్టర్లకు ఆర్పీఎస్-13 బాండ్ డబ్బులు ఇచ్చేందుకు ఆర్టీసీ యాజమాన్యం చేసిన ప్రకటనను ఆర్టీసీ టీఎంయూ స్వాగతించింది. ఈ మేరకు గురువారం యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం హామీ ఇచ్చినట్టుగా మిగిలిన సిబ్బంది అందరికీ ఆర్పీఎస్ బాండ్ డబ్బులు చెల్లించకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆదాయం పెరిగినా ఆ ఆదాయం దేని కొరకు మళ్లించారో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పలు రకాల బకాయిలను చెల్లించకుండా తాత్సారం చేయడం తగదని హితవు పలికారు. కేవలం కండక్టర్లకు మాత్రమే చెల్లించాలని ఆదేశాలివ్వడం కార్మికులను విభజించి పాలించడం తప్ప మరొకటి కాదని విమర్శించారు. పరిస్థితులను సమీక్షించి సముచిత నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎస్‌డబ్ల్యూయూ హర్షం

ఆర్పీఎస్ బాండ్ల బకాయిలను కండక్టర్లకు విడుదల చేయడం పట్ల టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. మిగిలిన వారికి కూడా తక్షణమే చెల్లించాలని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి రాజిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు.

విభజించడం తగదు : టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ

బాండ్ల బకాయిల విషయంలో కార్మికులను విభజించి ఇచ్చే విధానాన్ని టీజీఎస్ఆర్టీసీ జేఏసీ తీవ్రంగా ఖండించింది. కండక్టర్లకు విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామని జేఏసీ చైర్మెన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మెన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ మహ్మద్ మౌలానా, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన సిబ్బందికి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

బోర్డు జీతాలకు డబ్బుల్లేవ్

- నిధులు విడుదల చేయండి : మంత్రి ఉత్తమ్‌ను కోరిన కేఆర్ఎంబీ చైర్మెన్ అతుల్ జైన్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)లో పని చేస్తున్న అధికారులు, ఇంజినీర్లు, ఇతర సిబ్బందికి జీతాలిచ్చేం దుకు వెంటనే నిధులు విడుదల చేయా ల ని ఆ బోర్డు చైర్మెన్ అతుల్‌జైన్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కోరారు. గురువారం జలసౌధలో మంత్రితో కేఆర్ఎంబీ చైర్మెన్ అతుల్ జైన్, సభ్యకార్యదర్శి డీఎం రాయ్‌పురే మర్యాదపూర్వకంగా భేటీ అయ్యా రు. తెలంగాణ, ఏపీ రెండు రాష్ట్రాలు సమానంగా బోర్డు నిర్వహణకు నిధులు ఇవ్వాల్సి ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. కొన్నాళ్లుగా నిధులు విడుదల చేయ కపోవడంతో బోర్డు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం కేఆర్ఎంబీకి రూ.12 కోట్లు ఇవ్వాల్సి ఉందనీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బకాయిలు రూ.7 కోట్లు ఉన్నాయని వివరించారు. కనీసం ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నిధులైనా ఇస్తే కొన్నాళ్ల పాటు ఇబ్బం దులు తప్పుతాయని వివరించారు. నిధుల విడుదలపై కేఆర్ఎంబీ సభ్యు డు, తెలంగాణ ఇరిగేషన్ ముఖ్యకార్యదర్శికి పలుమార్లు లేఖలు రాశామనీ, బోర్డు సమావేశాల్లోనూ ఈ అంశం లేవనెత్తామని గుర్తుచేశారు. కేఆర్ ఎంబీలో పని చేయడానికి తెలంగాణ నుంచి ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ)ను డెప్యూటేషన్‌పై పంపాలని కోరారు. వెంటనే ఈఈని కేటాయిస్తే బోర్డు సాంకేతిక నిర్వహణలో సమస్య లు అధిగమించగలదని తెలిపారు. బోర్డు చైర్మెన్ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసు కుంటామనీ, ఆర్థిక శాఖతో సంప్రదించి మొదట కొంతమేరకు నిధులు బోర్డు కు ఇచ్చేలా కషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సహా టెక్నికల్, నాన్ టెక్నికల్ పోస్టులు ఏమైనా తెలంగాణ నుంచి డెప్యూటేషన్‌పై భర్తీ చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేస్తామన్నారు. మంత్రి ఆదేశాలతో ఈ ఎన్సీ అనిల్‌కుమార్ సర్క్యులర్ జారీ చేశారు.

బిజినెస్

ఒక్క నెలలో 27వేల మంది టెకీలపై వేటు

- ఏడాదిలో 1.36 లక్షల మందికి ఉద్వాసన
- ఐటి ఉద్యోగుల్లో గుబులు



న్యూఢిల్లీ : టెక్ రంగంలో కొత్త ఉద్యోగాల సృష్టి ఏమో కానీ.. ఉన్న ఉద్యోగులకు అసలు భద్రత లేకుండా పోయింది. గడిచిన ఒక్క ఆగస్టు నెలలోనే ప్రపంచ వ్యాప్తంగా 27వేల మంది ఐటి ఉద్యోగులు రోడ్డున పడ్డారు. కృత్రిమ మేధా (ఎఐ)పై దృష్టి కేంద్రీకరించడం సహా వ్యయాలను తగ్గించుకోవాలనే లక్ష్యంతో అనేక టెక్ కంపెనీలు తమ ఉద్యోగులపై వేటు వేశాయి. ఒక్క నెలలోనే సుమారు 40 కంపెనీలు 27 వేల మంది సిబ్బందిని తొలగించాయి. ఇందులో ఇంటెల్, ఐబిఎం, సిస్కో వంటి దిగ్గజ సంస్థలు సహా పలు స్టార్టప్ కంపెనీలూ ఉన్నాయి. మరికొన్ని కంపెనీలు ఉద్యోగులపై వేటు వేసే పనిలో ఉన్నాయి.

కరోనా తర్వాత అనేక కంపెనీలు భారీగా ఉద్వాసనలు చేపట్టాయి. మళ్లీ ఈ ఏడాది ప్రారంభంలో తొలగింపులకు పాల్పడ్డాయి. అమెజాన్, ట్విట్టర్, మెటా, మైక్రోసాఫ్ట్, గూగుల్ తదితర ఎన్నో దిగ్గజ కంపెనీలు ఉద్యోగుల్ని తొలగించాయి. భారత్‌కు చెందిన ప్రముఖ ఐటి సంస్థలూ ఉద్యోగుల సంఖ్యను భారీగా తగ్గించుకున్నాయి. తాజాగా గడిచిన నెలలో మళ్లీ ఉద్వాసనలకు పాల్పడటం ఈ రంగంలోని వారిని తీవ్రంగా కలిచివేస్తోంది. ఈ ఏడాది ఇప్పటి వరకూ దాదాపు 422 కంపెనీలు సుమారుగా 1,36,000 కంటే ఎక్కువ మందికే ఉద్వాసన పలికాయని అంచనా.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన క్యాంపెయిన్

- 29న పింక్ పవర్ రన్
- ఎంఇఐఎల్, సుధా రెడ్డి ఫౌండేషన్ నిర్వహణ



నవతెలంగాణ - హైదరాబాద్ : దేశంలో నానాటికి పెరుగుతున్న రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడానికి ఎంఇఐఎల్, సుధా రెడ్డి ఫౌండేషన్ ముందుకు వచ్చాయి. ఈ రెండు సంస్థలు సంయుక్తంగా బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన తెచ్చేందుకు పింక్ పవర్ రన్ 2024ను నిర్వహించాలని నిర్ణయించాయి. దీనికి సంబంధించిన జెర్సీ, మెడల్స్‌ను గురువారం హైదరాబాద్‌లో ప్రముఖ దాతృత్వవేత్త, యునిసెఫ్ అంతర్జాతీయ మండలి సభ్యురాలు సుధా రెడ్డి, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పింక్ పవర్ రన్‌ను సెప్టెంబర్ 29న నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఇది ప్రతి ఒక్కరూ మమేకమై క్యాన్సర్‌పై పోరాటం చేసే ఒక ఐక్యతా చిహ్నంగా నిలవనుందన్నారు. వయస్సు, శరీర దారుఢ్యాలకి అనుగుణంగా, విభిన్నమైన వ్యక్తులను ఏకతాటిపై తీసుకొచ్చి, ఈ గొప్ప సంకల్పంలో పాల్గొనేలా చేయడానికి మూడు రకాల మారథాన్‌లను రూపొందించామన్నారు. 3 కిమీ, 5 కిమీ, 10 కిమీ పరుగు రేసులను ఏర్పాటు చేయనున్నామన్నారు. పక్షి రూపంలో భారీ మానవ హారాన్ని సృష్టించడం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డును నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు."బ్రెస్ట్ క్యాన్సర్ గురించి అవగాహన పెంచడానికి, క్యాన్సర్ భారిన పడిన వారికి ఒక ఆశను అందించడానికి, ఒక్కో అడుగు వేస్తూ, క్యాన్సర్ లేని ప్రపంచం వైపు ప్రయాణం మొదలు పెట్టడానికి నిర్వహిస్తున్న ఈ మహత్కార్యంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరిని సాదరంగా ఆహ్వానిస్తున్నాం." అని సుధా రెడ్డి కోరారు. "సుధారెడ్డి సామాజిక సేవలు ఎనలేనివి, సమాజం లో విస్తతంగా బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కల్పించాలి. నేను కూడా ఈ మారథాన్‌లో పాల్గొంటాను. ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి." అని పివి సింధు అన్నారు.

పండుగ సీజన్‌లో
8.5 లక్షల ఉద్యోగావకాశాలు : మీషో

హైదరాబాద్ : ప్రస్తుత పండుగ సీజన్‌లో 8.5 లక్షల సీజనల్ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్లు ఇ-కామర్స్ సంస్థ మీషో తెలిపింది. గతేడాదితో పోల్చితే ఈ దఫా 70 అదనమని పేర్కొంది. విక్రేతల నెట్‌వర్క్ ద్వారా 5 లక్షలు, లాజిస్టిక్స్ రంగంలో 3.5 లక్షల ఉద్యోగాలు సృష్టించబడనున్నాయని వెల్లడించింది. టైర్ 3, టైర్ 4 ప్రాంతాల్లో ఎక్కువ అవకాశాలు ఉండనున్నాయని మీషో సహ వ్యవస్థాపకుడు అభిషేక్ బన్సాల్ తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వంతో మెటా భాగస్వామ్యం

నవతెలంగాణ - హైదరాబాద్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) రంగంలో ఆవిష్కరణలను పెంపొందించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు టెక్ దిగ్గజం మెటా వెల్లడించింది. రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖతో రెండు సంవత్సరాల కోసం ఒప్పందం చేసుకున్నట్లు గురువారం ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా ఇ-గవర్నెన్స్, పౌర సేవలను మెరుగుపరచడానికి ఎఐ వంటి తాజాగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో ప్రభుత్వ అధికారులు, పౌరులకు సాధికారత కల్పించనున్నట్లు మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ శివనాథ్ తుక్రాల్ తెలిపారు. రాష్ట్రంలో సామాజిక మరియు ఆర్థిక అవకాశాలను పెంపొందించడానికి ఎఐ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడం లక్ష్యంగా చేసుకుని, ప్రత్యేకమైన స్థానిక అవసరాలను తీర్చడం, సంచలనాత్మక పరిష్కారాలకు మార్గం సుగమం చేయడమే ఒప్పంద లక్ష్యమన్నారు.

రాపిడోకు రూ.1680 కోట్ల నిధులు

హైదరాబాద్ : ప్రముఖ క్యాబ్ బుకింగ్ సేవల సంస్థ ర్యాపిడో తాజాగా వెస్ట్ బ్రిడ్జ్ క్యాపిటల్ నేతృత్వంలో నిర్వహించిన ఇ-ఫండింగ్ రౌండ్‌లో 200మిలియన్ డాలర్ల (రూ.1680 కోట్లు) నిధుల్ని సమకూర్చుకుంది. దీంతో కంపెనీ విలువ 1.1 బిలియన్ డాలర్లకు చేరడంతో యనికార్న్ క్లబ్‌లో చేరింది. తాజా ఫండింగ్ రౌండ్‌లో థింక్ ఇన్వెస్ట్‌మెంట్, ఇన్వస్ ఆపర్చునిటీస్, నెక్సస్ వెంచర్‌తో పాటు అనేక సంస్థలు పాల్గొన్నాయి. సేకరించిన నిధులను కంపెనీ కార్యకలాపాలకు, ప్లాట్‌ఫామ్‌లో సాంకేతికను అప్‌గ్రేడ్ చేసేందుకు, డెలివరీ సేవల్ని మెరుగుపరిచేందుకు ఉపయోగించనున్నట్లు ర్యాపిడో తెలిపింది. 2015లో పవన్ గుంటుపల్లి, అరవింద్ శంక, రిషికేష్ ఈ సంస్థను ఏర్పాటు చేశారు. మొత్తం 100కు పైగా నగరాల్లో క్యాబ్ బుకింగ్ సేవల్ని అందిస్తున్నారు.

పన్ను ఎగవేతను నిరోధించడంపై దృష్టి

- మంత్రి సీతారామన్

చెన్నయ్ : వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) ఆదాయం పెంచడానికి తీసుకోవాల్సిన అంశాలపై దృష్టి పెడుతున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. చెన్నయ్‌లో గురువారం రెవెన్యూ బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. ఆదాయ కల్పనను పెంచుకోవాలంటే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్ను ఎగవేతను ఎలా నిరోధించాలి, ఈ సమస్యను ఎలా పరిష్కరించాలనే దానిపై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. పన్ను హేతుబద్ధీకరణ, పన్ను ఆదాయం పెంపు, సరళీకరణ తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యాలని మంత్రి పేర్కొన్నారు.

మెడికల్ అడ్మిషన్లలో స్థానికత చెల్లుతుంది

- హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, డెంటల్ సీట్లల్లో తెలంగాణ ప్రభుత్వం తాజాగా తెచ్చిన సవరణ నిబంధనను హైకోర్టు ఆమోదించింది. మెడికల్, డెంటల్ కాలేజీల్లో అడ్మిషన్ల నిబంధన 3(ఎ) చట్ట నిబంధనలకు లోబడే ఉందని తేల్చింది. ఆ రూల్ ప్రకారం వరసగా నాలుగు సంవత్సరాలు తెలంగాణలో చదవి ఉండాలని తెలిపింది. ఈ నిబంధనను జులైలో ప్రభుత్వం తెచ్చింది. ఇది అన్యాయమంటూ దాఖలైన పలు పిటిషన్లను కొట్టివేస్తూ చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావులతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం తీర్పు చెప్పింది. ఈ సవరణ నిబంధన తెలంగాణ విద్యార్థులకు మేలు జరుగుతుందని స్పష్టం చేసింది. సవరణ నిబంధన 3(ఎ) వల్ల రాష్ట్రంలో శాశ్వత నివాసితులకు మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లలో సీట్లు కల్పించడానికి వీలౌతుందని తెలిపింది. రాష్ట్రానికి చెందిన వ్యక్తి నీట్ వంటి అర్హత పరీక్షలో ఇక్కడ ఉత్తీర్ణత సాధించలేదన్న కారణంగా అడ్మిషన్ నిరాకరించడం సబబేనని వెల్లడించింది. ఈ నిబంధన వల్ల వేరే రాష్ట్రాల విద్యార్థులు ఇక్కడి సీట్లను పొందేందుకు వీలుండదని చెప్పింది. తెలంగాణాలో శాశ్వత నివాసం ఉన్న వాళ్లకు అమలు కాదని తెలిపింది. అయితే, స్థానికత నిర్ధారణకు ప్రభుత్వం మార్గదర్శకాలను తయారు చేయలేదనీ, వెంటనే వాటిని తయారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. మార్గదర్శకాల తయారీ తర్వాత కాళోజీ మెడికల్ వర్సిటీ వాటిని తెలంగాణ లోకల్ విద్యార్థులకు అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. మెడికల్ అడ్మిషన్ల రూల్స్‌లో సవరణ నిబంధన 3(ఎ)ను రద్దు వీలు కాదని తెలిపింది. రద్దు చేస్తే తెలంగాణ స్థానిక విద్యార్థులకు నష్టమని తెలిపింది. ఈ నిబంధన కింద తెలంగాణాలో శాశ్వత నివాసం ఉన్నవారు స్థానిక కోటా కింద మెడికల్ అడ్మిషన్లు పొందడానికి అర్హులని చెప్పింది. వరసగా నాలుగేండ్లు (ఇంటర్మీడియట్ అంతకు ముందు రెండేండ్లు) తెలంగాణలో చదవి ఉండాలన్న కొత్త నిబంధన వల్ల తెలంగాణ వాళ్లకు నష్టమని పిటిషనర్లు చేసిన వాదనను తోసిపుచ్చింది. తెలంగాణ ఏర్పాటు జరిగి పదేండ్లు అయినందున మెడికల్ అడ్మిషన్ల రూల్స్‌లో సవరణ చేయాలన్న ప్రభుత్వ వాదన చట్టబద్ధమేనని తీర్పు చెప్పింది.



ఇంజనీరింగ్ కాలేజీల సీట్లపై మధ్యంతర ఉత్వర్వులు ఇవ్వలేం

ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలల అనుమతులకు సంబంధించిన సెక్షన్ 20ను సవాలు చేయడంతోపాటు పలు కోర్సుల్లో సీట్ల పెంపు, కుదింపు, కొత్త కోర్సుల ప్రారంభించే అంశంపై ప్రభుత్వం అనుమతుల నిరాకరణను సవాల్ చేస్తూ పలు ఇంజినీరింగ్ కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లల్లో మధ్యంతర ఉత్తర్వులు జారీకి హైకోర్టు నిరాకరించింది. కొత్త కోర్సుల ప్రారంభం, సీట్ల పెంపు, కుదింపు, కోర్సుల విలీనం, రద్దుకు ప్రభుత్వం అనుమతి నిరాకరిస్తూ ఆగస్టు 24న జారీ చేసిన మెమోతోపాటు రాష్ట్ర ప్రభుత్వ అనుమతులకు సంబంధించిన సాంకేతిక విద్యాచట్టంలోని సెక్షన్ 20ని సవాలు చేస్తూ పదికిపైగా పిటిషన్లను జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి విచారించారు. అడ్మిషన్ల కౌన్సెలింగ్ మొదలైన కారణంగా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని చెప్పారు.తుది తీర్పునకు లోబడి గ్రూప్-4 పోస్టుల నియామకాలు

ట్రాన్స్ జెండర్ల రిజర్వేషన్ల కేసులో హైకోర్టు

గ్రూప్-4 పోస్టుల భర్తీ చేసేప్పుడు ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించలేదంటూ దాఖలైన పిటిషన్‌లో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నియామకాలు తాము వెలువరించే తుది తీర్పునకు లోబడి ఉండాలని చెప్పింది. ఇప్పటికే నియామకాలు మొదలైనందున నియామకాలను నిలుపుదల చేయబోమని, అయితే ఆ నియామకాలు తాము వెలువరించే తుది తీర్పుకు లోబడి ఉంటాని వెల్లడించింది. ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక రిజర్వేషన్ల కల్పనపై 10 రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావులతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం 2022 డిసెంబరులో నోటిఫికేషన్ వెలువరించింది. అందులో ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించలేదంటూ సూర్యాపేట జిల్లాకు చెందిన దేవత్ శ్రీను దేవత్ తనుశ్రీతోపాటు మరో ముగ్గురు దాఖలు చేసిన వ్యాజ్యం తరఫున సీనియర్ న్యాయవాది ఎల్.రవిచందర్ వాదించారు. ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ న్యాయసేవాధికార సంస్థ వర్సెస్ కేంద్రం కేసులో సుప్రీంకోర్టు 2014లోనే తీర్పు చెప్పిందని గుర్తు చేశారు. ఇదే హైకోర్టు ట్రాన్స్ జెండర్లకు హారిజాంటల్ రిజర్వేషన్లు కల్పించాలని ఉత్తర్వులు ఇచ్చిందని కూడా తెలిపారు. ఎంపిక ప్రక్రియ మొదలైన కారణంగా గ్రూప్-4 పోస్టుల నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉండేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. దీనిపై ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ మహ్మద్ ఇమ్రాన్ ఖాన్ వాదిస్తూ, పది రోజుల గడువు ఇస్తే పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేస్తామన్నారు.

న్యాయం జరిగేవరకూ నాతో ఉండండి

- నేరం చేసినవారినీ, ఆధారాలు దాచే ప్రయత్నం చేసినవారిని కూడా శిక్షించాలి : కోల్‌కతాలోని నిరసనల్లో 'అభయ' తల్లి వేడుకోలు
- ఘటన తర్వాత తొలిసారి బయటకు
- రాష్ట్రవ్యాప్తంగానూ పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు



కోల్‌కతా : కోల్‌కతాలోని ఆర్.జి కర్ ఆస్పత్రి జూనియర్ వైద్యురాలు 'అభయ' హత్యలైంగికదాడి ఘటనకు వ్యతిరేకంగా కోల్‌కతా దద్దరిల్లింది. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లోనూ నిరసనలు వెల్లువెత్తాయి. కాగా, వైద్యురాలిపై దారుణ ఘటన జరిగిన నెల తర్వాత బాధితురాలి తల్లి తొలిసారిగా బయటకు వచ్చారు. కోల్‌కతాలో నిరసనలో పాల్గొన్నారు. తన కూతురుకు న్యాయం జరిగే వరకు తనతో, తన వైపే ఉండాలని నిరసనకారులను కోరారు.

కోల్‌కతా దారుణ ఘటనపై బుధవారం అర్ధరాత్రి కోల్‌కతా వీధులతో పాటు బెంగాల్‌లోని ఇతర ప్రాంతాల్లో వేలాది మంది ప్రజలు బయటకు వచ్చారు. కోల్‌కతాలోని శ్యాంబజార్ ఫైవ్ పాయింట్ క్రాసింగ్ వద్ద భారీ ఎత్తున నిరసన ప్రదర్శన జరిగింది. మహిళలు, పురుషులు, చిన్నారులు కూడా ఈ నిరసనల్లో పాల్గొన్నారు. బాధితురాలికి న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు వినిపించారు. 'రీక్లెయిమ్ ది నైట్' రెండో దశ నిరసనల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఒక బహిరంగ వేదికపై బాధితురాలి తల్లిదండ్రులు మాట్లాడారు. ఆర్.జి కార్ పెద్ద మెడికల్ కాలేజీ అనీ, అయితే తన కూతురుని మెడికల్‌కాలేజీకి పంపకపోతే, ఆమె ఇప్పుడు నాతోనే ఉండేదేమోనని 'అభయ' తల్లి వాపోయారు. " నా కూతరు ఇక లేదు. కానీ, నేను మిమ్మల్ని పొందాను. ఇది నిజం. నా కూతురికి న్యాయం జరిగే వరకు, దయచేసి నాతో ఉండండి.. నా వైపే నిలబడండి. నేరం చేసినవారు, ఆధారాలను దాచిపెట్టే ప్రయత్నం చేసినవారిని కూడా శిక్షించాలి" అని ఆమె అన్నారు.

బుధవారం జరిగిన నిరసనలు కోల్‌కతా, బెంగాల్‌లోని ఇతర ప్రాంతాల్లో ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించింది. నిరసనల్లో భాగంగా పలు ప్రాంతాల్లో ప్రజలు తమ ఇండ్లలో లైట్లను ఆర్పేశారు. కొవ్వొత్తులు, దీపాలను వెలిగించారు. శ్యామ్‌బజార్ ఫైవ్ పాయింట్ క్రాసింగ్‌తో పాటు న్యూటౌన్‌లోని విశ్వ బంగ్లా గేట్, జాదవ్‌పూర్ క్రాసింగ్, సింతిర్ మోరె క్రాసింగ్, బెహల శేఖర్ బజార్, ఇతర ప్రాంతాల్లో జరిగిన నిరసనలకు ప్రజలు హాజరయ్యారు.

మతహింసకు వ్యతిరేకంగా సమైక్యం కావాలి

పోప్, ఇండోనేషియా ఇమామ్ పిలుపు



జకార్తా : మతపరమైన హింసకు వ్యతిరేకంగా ప్రపంచ దేశాలన్నీ ఐక్యం కావాలని పోప్ ఫ్రాన్సిస్, ఇండోనేషియా ఇమామ్ నజరుద్దీన్ ఉమర్ పిలుపునిచ్చారు. దక్షిణాసియాలోనే అతిపెద్దదైన జకార్తాలోని ఇస్తిఖ్‌లాల్ మసీదులో గురువారం నజరుద్దీన్ ఉమర్‌తో పోప్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా "మానవాళి కోసం మత సామరస్యత'కై వారు పిలుపునిచ్చారు. మతపరమైన హింసకు వ్యతిరేకంగానూ, పర్యావరణ పరిరక్షణకు చేతులు కలపాల్సిందిగా వారు కోరారు. భూగోళం పరిరక్షణకు సమైక్య కార్యాచరణ చేపట్టాలని, సర్వ మతాల మధ్య స్నేహ బంధం కోసం కృషి చేయాలని కోరుతూ ఉమ్మడి డిక్లరేషన్‌పై వారు సంతకాలు చేశారు. ఈ సమావేశానికి పలువురు మతపెద్దలు హాజరయ్యారు. ఈ డిక్లరేషన్ రెండు సందేశాలపై దృష్టి పెట్టిందని నజరుద్దీన్ పేర్కొన్నారు.

వాటిలో మొదటి సందేశం 'మానవత్వం ఒకటే. దానికి ప్రత్యామ్నాయం లేదు' అని, 'పర్యావరణాన్ని ఎలా పరిరక్షించుకోవాలి' అన్నది రెండవ సందేశమని తెలిపారు. "మతాల సారం ఒక్కటే. సునిశితంగా పరిశీలించినట్లైతే, మనల్ని ఏదైతే వేరుచేస్తోందో దానికి మించి భగవంతుడిని చేరుకునే క్రమంలో మనందరం యాత్రికులం. మనమంతా సోదరులం.' అని పోప్ పేర్కొన్నారు. ఘర్షణలను, యుద్ధాలను రేకెత్తించడానికి మతాన్ని ఆయుధంగా వినియోగించవద్దని హెచ్చరించారు. పర్యావరణ సంక్షోభం మానవ నాగరికత అస్థిత్వానికి ముప్పుగా మారుతోందని అన్నారు.

యుద్ధాలు, సంఘర్షణలు వంటి మానవాళి భవిష్యత్తును నాశనం చేసే సంక్షోభాలను ఎదుర్కొనే, వాటిని పరిష్కరించే బాధ్యతను తాము తీసుకుంటామని తెలిపారు. ఆసియా పసిఫిక్ దేశాల్లో రెండు వారాల పర్యటనలో భాగంగా మంగళవారం పోప్ ఇండోనేషియా చేరుకున్నారు. అనంతరం పపువా న్యూగినియా, తూర్పు తైమూర్, సింగపూర్‌లలో కూడా పర్యటించనున్నారు.

భారత్‌లో పలు సింగపూర్‌లను సృష్టిస్తాం

- సింగపూర్ పర్యటనలో ప్రధాని మోడీ
- సెమీకండక్టర్లపై సహా పలు అవగాహనా ఒప్పందాలపై సంతకాలు

సింగపూర్ సిటీ : భారత్ అనుసరించే ప్రాచ్య దేశాల (యాక్ట్ ఈస్ట్) విధానంలో సింగపూర్ చాలా కీలకమైనదని, భారత్ గడ్డపై అనేక సింగపూర్ తరహా విజయ కథనాలు సృష్టించాలని భారత్ ఆకాంక్షిస్తోందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. మోడీ గురువారం సింగపూర్‌లో పర్యటించారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో భేటీలో పలు కీలకాంశాలపై చర్చలు జరిపారు. సెమీ కండక్టర్లపై ఒప్పందంతో సహా పలు అవగాహనా ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. వచ్చే ఏడాదికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పడి 60ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా సింగపూర్‌లో వచ్చే ఏడాది తిరువల్లువూర్ కల్చరల్ సెంటర్ ఆఫ్ ఇండియాను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. "సింగపూర్ అన్ని వర్ధమాన దేశాలకు ఒక స్ఫూర్తిదాయకం. అటువంటి సింగపూర్‌లను అనేకంగా భారత్‌లో సృష్టించానుకుంటున్నాం" అని మోడీ వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య విలువలు రెండు దేశాలను దగ్గర చేస్తాయని పేర్కొన్నారు. అంతకుముందు బ్రూనైలో పర్యటించి బుధవారం సింగపూర్ చేరుకున్న మోడీకి పార్లమెంట్ హౌస్ వద్ద ఘనమైన స్వాగతం లభించింది. రక్షణ, భద్రత, సముద్ర జలాలు, విద్య, ఎఐ, ఫిన్‌టెక్, కొత్త సాంకేతికతలు, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి రంగాల్లో ప్రస్తుతమున్న సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై, మయన్మార్‌లో హింసపై ఇరువురు నేతలు చర్చించారు. ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమల నుండి వస్తున్న డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు గానూ సెమీ కండక్టర్ రంగంలో కలిసి పనిచేయడానికి ఇరు దేశాల నిబద్ధతకు తాజా ఒప్పందం దోహదం చేస్తుందని సింగపూర్ వాణిజ్య పరిశ్రమల మంత్రి గాన్ కిమ్ యాంగ్ వ్యాఖ్యానించారు. సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రముఖ సింగపూర్ కంపెనీ ఎఇఎం ఫ్యాక్టరీని మోడీ సందర్శించారు. సైబర్ సెక్యూరిటీకి సాయపడే డిజిటల్ లింకేజెస్, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో కూడా ఒప్పందాలు కుదిరాయి.

లొంగిపోండి

- ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది : మావోయిస్టులకు డీజీపీ పిలుపు
- మోతెలో జరిగింది ఎదురు కాల్పులే :జితేందర్ స్పష్టీకరణ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

ప్రజాస్వామ్యంలో హింసకు స్థానం లేదనీ, ఆ బాటను వీడి మావోయిస్టులు లొంగిపోవాలనీ, వారికి ప్రభుత్వం అన్ని విధాలా చేయూతనిస్తుందని రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కర్కగూడెం మండలం మోతె గ్రామం వద్ద జరిగింది పూర్తిగా ఎదురుకాల్పుల ఘటనేనని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాసమస్యలపై పోరాటం చేసి, సమస్యలను పరిష్కరించుకునే హక్కు దేశంలో అన్ని వర్గాలకూ ఉన్నదనీ, మావోయిస్టులు సైతం ప్రజాస్వామ్య పంథాను ఎన్నుకొని ప్రజలకు అవసరమైన సేవలను చేయొచ్చని ఆయన హితవు పలికారు. మోతె గ్రామం వద్ద ఉదయం కూంబింగ్ ఆపరేషన్ జరుపుతున్న సాయుధ పోలీసులకు మావోయిస్టులు తారసపడగా ఒక్కసారిగా ఎదురు కాల్పుల ఘటన జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఘటనలో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలతో కూడిన మావోయిస్టు దళ సభ్యులు మరణించారనీ, మరో ఇద్దరు సాయుధ పోలీసులకు తీవ్రంగా బుల్లెట్ గాయాలు తగిలాయని డీజీపీ చెప్పారు. మరణించిన మావోయిస్టులు ఎవరన్నది గుర్తించే ప్రయత్నం జరుగుతున్నదని అన్నారు. వారి వద్ద నుంచి రెండు ఏకే-47 ఆయుధాలు, రెండు ఎస్ఎల్ఆర్‌లు, ఒక పిస్టల్, ఒక 303 రైఫిల్, లైవ్ బుల్లెట్‌లు, వాకీటాకీ హ్యాండ్‌సెట్స్ గల కిట్‌బ్యాగ్‌లు లభించాయని ఆయన తెలిపారు. గత కొంత కాలంగా కర్కగూడెం మండలంలోని మోతె ప్రాంతంలో ఈ దళం కార్యకలాపాలు విస్తృతంగా సాగుతున్నాయని చెప్పారు. భవిష్యత్తు లేని అజ్ఞాత ఉద్యమ పంథా నుంచి మావోయిస్టులు వెలుపలికి వస్తే.. వారికి తగిన ప్రోత్సాహాన్నిచ్చి నూతన జీవితాన్ని ప్రారంభించటానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందనీ, అందుకు తగిన స్కీంలను ఇప్పటికే అమలు చేస్తున్నదని డీజీపీ తెలిపారు.దెబ్బ మీద దెబ్బ పడటంతో మావోయిస్టులు విలవిలలాడుతున్నారు. తాజాగా ఆరుగురు మావోయిస్టులు మరణించగా, ఇటీవలనే సరిహద్దులోని ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత జగన్ అలియాస్ రణదేవ్ బాబాతో సహా తొమ్మిది మంది మావోయిస్టులో మృతి చెందారు.

తెలంగాణ నుంచి ముగ్గురికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు



డాక్టర్ నందవరం మృదుల | పి. ప్రభాకర్ రెడ్డి | టి. సంపత్ కుమార్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు, ఏపీ నుంచి ఇద్దరు ఉపాధ్యాయులకు 'జాతీయ ఉపాధ్యాయ అవార్డు -2024' లు దక్కాయి. తెలంగాణకు చెందిన పి. ప్రభాకర్ రెడ్డి (తిరుమాలయపాలెం, జెడ్పీహెచ్ఎస్), టి. సంపత్ కుమార్ (దమ్మన్నపేట్, జెడ్పీహెచ్ఎస్), హైయ్యర్ ఎడ్యుకేషన్‌లో డాక్టర్ నందవరం మృదుల ఈ అవార్డులను అందుకున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం ఊరందూరుకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కూనాటి సురేష్, కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన ఫిజిక్స్ ఉపాధ్యాయులు మిద్దె శ్రీనివాసరావుకు ఈ అవార్డులు దక్కాయి. గురువారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డులను ప్రదానం చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా సెప్టెంబర్ 5న కేంద్ర విద్యాశాఖ ఈ అవార్డులను ప్రకటిస్తోంది. ఈ సారి దేశ వ్యాప్తంగా మొత్తం 82 మంది ఉత్తమ ఉపాధ్యాయులను నేషనల్ టీచర్స్ అవార్డులకు ఎంపిక చేసింది. ఇందులో 50 మంది డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ, 16 మంది హయ్యర్ ఎడ్యుకేషన్, 16 మంది మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ నుంచి ఎంపికయ్యారు. అవార్డులకు ప్రశంసాపత్రంతో పాటు రూ.50 వేల నగదు బహుమతిని రాష్ట్రపతి అందజేశారు.

నెమలిపురి ఎస్సీ గురుకుల విద్యార్థుల అవస్థలు

- వర్షం కారణంగా విద్యుత్, నీటి సరఫరా బంద్
- కిలోమీటర్ దూరం వెళ్లి కాలకృత్యాలు



నవతెలంగాణ- కోదాడరూరల్

సూర్యాపేట జిల్లా, కోదాడ మండలంలోని ద్వారకుంట గ్రామ పరిధిలోని నెమలిపురి సోషల్ వెల్ఫేర్ ఎస్సీ గురుకుల పాఠశాల వసతి గృహ విద్యార్థులు తాగడానికి, కడుక్కోవడానికి నీళ్లు లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. బుధవారం రాత్రి నుంచి వర్షం కారణంగా కరెంటు లేకపోవడంతో కాలనీ సమీపంలోని కాలువ వద్దకు వెళ్లి కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. తిన్న ప్లేట్లను కడుక్కునేందుకు కిలోమీటర్ దూరం వెళ్లి ఇద్దరు విద్యార్థులు కలిసి బకెట్ నీళ్లు తెచ్చుకుంటున్నారు. ఈ గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు మొత్తం 532 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ.. వర్షం వచ్చిన రోజు కరెంటు పోతుందన్నారు. ఆ రోజంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

చిట్యాలలో ల్యాండైన ఆర్మీ హెలికాప్టర్

- సాంకేతిక లోపాన్ని గుర్తించిన అధికారులు



నవతెలంగాణ-చిట్యాల

సాంకేతిక లోపంతో ఆర్మీ హెలికాప్టర్ అత్యవసరంగా గురువారం నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో ల్యాండ్ అయింది. వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లిన ఈ హెలికాప్టర్ తిరుగు ప్రయాణంలో హకీంపేటకు వెళుతుండగా సాంకేతిక సమస్య తలెత్తినట్టు తెలిసింది. ఆ సమయంలో అందులో ముగ్గురు ఉన్నట్టు సమాచారం. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఈ హెలికాప్టర్ పొలాల్లో ల్యాండ్ కాగా దగ్గరలోని వ్యవసాయ కూలీలు, గ్రామస్తులు అక్కడి చేరుకొని ఫొటోలు దిగారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మరో హెలికాప్టర్‌లో నిపుణులు వచ్చి సాంకేతిక సమస్యను తొలగించగా తిరిగి హకీంపేటకు బయల్దేరింది.

భవిష్యత్‌కు దిక్సూచి ఏఐ

(మొదటిపేజీ తరువాయి)

వినియోగించుకుంటామని చెప్పారు. రాబోయే సంవత్సరాల్లో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సాంకేతికత పక్కదారి పట్టకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి వెల్లడించారు. డీప్ ఫేక్ లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఐని మానవీయ కోణంలో ఉపయోగించుకుంటామని తెలిపారు. ఇందుకోసం ప్రపంచస్థాయి వర్సిటీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని వివరించారు.

21 కంపెనీలతో ఎంవోయూ

రాష్ట్రాన్ని ఏఐ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న సర్కార్.... గ్లోబల్ సమ్మిట్‌లో యొట్టా, సీడాక్, పాత్, నజారా టెక్నాలజీస్, అమెజాన్ వెబ్ సర్వీసెస్, జెపాల్ మొదలగు 21 ఏఐ కంపెనీలతో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రతి ఒక్కరికీ కృత్రిమ మేథస్సును అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ప్రపంచం నలుమూలల నుంచి ఈ రంగంలో పేరొందిన ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు దాదాపు 2వేల మంది హాజరయ్యారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సమాజానికి ఎలా ప్రయోజనం చేకూరుస్తుందో, ఎలా సాధికారత కల్పిస్తుందో అన్వేషించటమే లక్ష్యంగా మొదటి రోజు మేథోమధనం జరిగింది. సమాజంపై ఏఐ ప్రభావం నియంత్రణ, సవాళ్లపై సదస్సులో చర్చించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టే పరిశోధనలు, స్టార్టప్ డెమోలు, అభివృద్ధి దశలో ఉన్న వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీలో 200 ఎకరాల్లో ఏర్పాటు చేసే ఏఐ సిటీ లోగోతో పాటు రోడ్‌మ్యాప్‌ను సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, నాస్కామ్ చైర్మెన్ మోహన్‌రెడ్డితో పాటు ఏఐ నిపుణులు, సంస్థలు తదితరులు పాల్గొన్నారు.

పలువురు ఏఐ నిపుణులతో సీఎం భేటీ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు కంపెనీల ప్రముఖులతో భేటీ అయ్యారు. తెలంగాణను ఏఐ హబ్‌గా మార్చేందుకు గల అవకాశాలు, ఎదురయ్యే సవాళ్ల గురించి వారితో చర్చించారు. మొదటి రోజు సదస్సు ప్రారంభిన అనంతరం ముఖ్యమంత్రి జెపాల్ గ్లోబల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇక్బాల్ సింగ్ దలివాల్‌తో చర్చలు జరిపారు. ఏఐ రంగం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు అభిప్రాయాలను పంచుకున్నారు. ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ డానియల్ కాంబ్, యొట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్ ఎల్ఎల్‌పీ సీఈవో సునీల్ గుప్తాతో సీఎం భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంపై వారితో చర్చించారు.

నర్సింహున్ని దర్శించుకున్న కోదండరామ్

నవతెలంగాణ- యాదగిరిగుట్ట



యాదాద్రిభువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నర్సింహ్మా స్వామిని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరామ్ దంపతులు గురువారం దర్శించుకున్నారు. వారికి కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేద పండితులచే వేదాశీర్వచనం నిర్వహించారు.

23న చలో హైదరాబాద్

- భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐడబ్ల్యూఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్టు సీఐడబ్ల్యూఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ భవన, ఇతర నిర్మాణరంగ కార్మికుల ఫెడరేషన్ సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. అందులో ఈ నెల 8 నుంచి 15 వరకు కార్మికులతో సంతకాల సేకరణ, 16న జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నాలు, 23న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డు నుండి అమలు చేస్తున్న ప్రమాద, సహజ మరణం, శాశ్వత అంగవైకల్యం, పాక్షిక అంగవైకల్యం, ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీల టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకోవాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు అడ్వయిజరీ కమిటీని నియమించాలనీ, 55 ఏండ్లకుపైబడిన కార్మికులకు పెన్షన్, కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్స్, గృహ వసతి, అడ్డాల్లో మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు నిధులను దారి మళ్లించి, ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం వల్ల కంపెనీలకు లాభం తప్ప కార్మికులకు కాదని చెప్పారు. వెల్ఫేర్ బోర్డు నిధులను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకూడదని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు, కార్మికుల, శ్రమజీవుల జీవితాలను మార్కెట్‌కు అనుసంధానం చేసి, దోపిడీని పెంచి పోషించి వెల్ఫేర్ బోర్డు నిధులను కాజేయాలని చూస్తుందని విమర్శించారు. ఈ ప్రభుత్వం అందుకే భవన నిర్మాణ కార్మికుల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలనీ, వెల్ఫేర్ బోర్డ్ రక్షణ కోసం, సంక్షేమ పథకాలను నేరుగా ప్రభుత్వమే కార్మికులకు అందించాలని, ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించవద్దని, కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా దశల వారీ ఆందోళన, పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రత్నాకరం కోటంరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికులకు మోటార్ సైకిళ్ళు ఇస్తానని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిందని, కార్మికుల ఆగ్రహానికి ప్రభుత్వం గురైందని విమర్శించారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చే ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు, సంక్షేమ పథకాలు, వెల్ఫేర్ బోర్డు ద్వారా అందించే విధంగా ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సివిల్ సప్లయ్ శాఖ రూ.1,005 కోట్లు, బీసి సబ్ ప్లాన్‌కు రూ.500 కోట్లు, ఐటిఐ పేరుతో రూ.325 కోట్లు, సిఎస్‌సి పేరుతో రూ.300 కోట్లు, ఐసాత్ భరత్‌కు రూ.92 కోట్లు మొత్తం సుమారు 2,500 కోట్లు దుబారా చేశారని విమర్శించారు. ఇతర శాఖలకు దారి మళ్ళించిన నిధులను వెంటనే బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగూరు రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. లక్ష్మయ్య, రమణ, జంగయ్య, జె. వెంకన్న, రాజు, రాష్ట్ర కార్యదర్శులు ఉప్పలయ్య, రవి, సాయిలు, ఎ. నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

జైనూర్ ఘటనపై సంయమనం పాటించాలి

- అదనపు డీజీ మహేష్ భగవత్
- ఇరు గ్రూపుల పెద్దలతో వేర్వేరుగా సమావేశాలు
- రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దని కలెక్టర్ సూచన
- నిందితులపై కఠిన చర్యలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండలంలో జరిగిన ఘటనపై సంయమనం పాటించాలని అదనపు డీజీ (లాఅండ్ఆర్డర్) మహేష్ భగవత్ ప్రజలకు సూచించారు. గురువారం ఐజీ చంద్రశేఖర్, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జగిత్యాల, సిరిసిల్ల, ఆదిలాబాద్ జిల్లాల ఎస్పీలు అశోక్ కుమార్, అఖిల్ మహాజన్, గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్‌తో కలిసి జైనూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో, ఉట్నూర్‌లోని కుమురంభీం కాంప్లెక్స్‌లో వేర్వేరుగా ఇరు గ్రూపుల మత పెద్దలు, ఆదివాసీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ భగవత్ మాట్లాడుతూ.. ఆదివాసీ మహిళపై దాడి జరగడం బాధాకరమని, ఇరు గ్రూపులు ఈ ఘటనపై సమయమనం పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలిగించకూడదని సూచించారు. బాధిత మహిళకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని, వైద్య చికిత్స ఖర్చులు ప్రభుత్వమే భరిస్తోందని, కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ ఘటనలో జరిగిన ఆస్తి నష్టంపై పూర్తిస్థాయి నివేదిక అందించేందుకు కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్‌ను ప్రత్యేక అధికారిగా నియమించినట్టు చెప్పారు. ఆదివాసులు, ముస్లీం సోదరులు కలిసిమెలిసి ఉండాలని అన్నారు. శాంతియుతంగా ఉండాలన్నారు.

కలెక్టర్ వెంకటేష్ ధోత్రే మాట్లాడుతూ.. బాధిత మహిళపై లైంగిక వేధింపులు, హత్యాయత్నం ఘటన నేపథ్యంలో తుడుం దెబ్బ సహా ఆదివాసీ సంస్థలు బంద్ పిలుపునివ్వగా.. రెండు వర్గాలతో చర్చించామన్నారు. కానీ, పరిస్థితి ఉద్రిక్తంగా మారి పరస్పరం ఆస్తులపై దాడులు జరిగాయని విచారం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ తన బృందంతో కలిసి పొరుగున ఉన్న ఆదిలాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలు, టీజీఎస్పీ ప్లాటూన్‌ల నుంచి అదనపు బలగాలతో శాంతి నెలకొల్పేందుకు శాయశక్తులా ప్రయత్నించారని చెప్పారు. పొరుగు జిల్లాల్లోనూ పరిస్థితిని అదుపు చేయడంలో తమ సహకారం అందించారని తెలిపారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు మొత్తం 1000 మందికిపైగా పోలీసులను మోహరించారని, ఆర్ఎఎఫ్ మోహరింపబడుతోందని నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కర్ఫ్యూ ఆదేశాలు, 144, సిఆర్‌పిసి 163 బీఎన్ఎస్ఎస్ జిల్లా యంత్రాంగం జారీ చేసిందని, నిషేధాజ్ఞలను ఉల్లంఘించొద్దని తెలిపారు. పుకార్లు, తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యగా ఆయా ప్రాంతాల్లో ఇంటర్నెట్‌పై నిషేధాన్ని అమలు చేస్తామని, ప్రభావిత ప్రాంతంలో నిషేధాజ్ఞల ప్రకటనతో పాటు ఫ్లాగ్ మార్చ్ చేస్తున్నారని అన్నారు. దహనం, హింసాత్మక ఘటనలపై దర్యాప్తు ప్రారంభించి నిందితులను గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హత్యాయత్నం, లైంగిక వేధింపుల కేసులో ఇప్పటికే నిందితులను జైనూర్ పోలీసులు అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారని అన్నారు. గాంధీ ఆస్పత్రిలో బాధితురాలికి వైద్య చికిత్స కొనసాగుతోందని, అన్ని చికిత్స ఖర్చులనూ ప్రభుత్వమే భరిస్తోందని, బాధితురాలికి ఇప్పటికే రూ.లక్ష పరిహారం అందించినట్టు తెలిపారు. వదంతులను నమ్మొద్దని, రెచ్చగొట్టే సోషల్ మీడియా పోస్ట్‌లను ప్రసారం చేస్తే శిక్షార్హమైన చర్య తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి కోసం ప్రజలు డయల్ 100ని సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశాల్లో అధికారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, మత పెద్దలు పాల్గొన్నారు.



చెక్ డ్యాంపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి

- సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(న్యూ డెమోక్రసీ)అధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-గార్ల

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం రాంపురం పాకాల చెక్‌డ్యాంపై హై-లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని వామపక్ష పార్టీల నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, జడ సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక పాకాల ఏటిపై హై-లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ చెక్ డ్యామ్ వరదనీటిలో గురువారం సీపీఐ, సీపీఐ(ఎం), న్యూడెమోక్రసీ అధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా గ్రామాలకు రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా చెక్ డ్యామ్‌పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీలు ఇవ్వడమే కానీ ప్రభుత్వాలు మారిన సమస్యలు మాత్రం తీరడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో మంది ప్రాణాలు పోతున్నా, ఎన్నిసార్లు ఆందోళనలు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు రైల్వే బ్రిడ్జి మీద నుంచి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాకపోకలు సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.సక్రు, జె.వెంకన్న, ఎ.వీరాస్వామి, ఐ.రవి, జి.వీరభద్రం, పి.నరసింహారావు, రాంబాబు, సర్వయ్య, బిక్షం తదితరులు ఉన్నారు.

మహిళలందరికీ సమానత్వం, గౌరవం, భద్రత కల్పించాలి

- వారిపై జరుగుతున్న హింసకు ముగింపు పలకాలి : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహిళలందరికీ సమానత్వం, గౌరవం, భద్రత కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మహిళలపై జరుగుతున్న హింసకు ముగింపు పలికేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో మహిళలపై పెరుగుతున్న హింస, వేధింపులకు వ్యతిరేకంగా పని ప్రదేశాల్లో విస్తృత క్యాంపెయిన్, సంతకాల సేకరణ చేసి ప్రధాన మంత్రికి వినతి పత్రం అందజేయాలన్న సీఐటీయూ పిలుపు మేరకు గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఐకేపీ వీఓఏల శిక్షణా తరగతుల్లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మహిళలపైనా, పిల్లలపైనా పెరుగుతున్న క్రూరమైన హింస, పనిప్రదేశాల్లో మహిళలపై వివక్ష ఆందోళన కరంగా ఉందని వాపోయారు. మహిళలపై అన్ని రకాల వివక్ష, హింసను అంతం చేయడానికి, పనిప్రదేశాల్లో భద్రత కల్పించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొల్‌కతా ఆర్‌జి కార్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ట్రైనీ డాక్టర్‌పై, మహారాష్ట్రలోని బద్లాపూర్, థానేలో నాలుగేండ్ల చిన్నారులపై, యూపీలో నర్సుపై, అస్సాంలో యువతిపై, డెహ్రాడూన్‌లో బస్సులో మహిళపై జరిగిన లైంగికదాడులు, హత్యల గురించి ప్రస్తావిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. పని ప్రదేశాలలో మహిళల భద్రత గురించి ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతున్నాయనీ, చట్టపరమైన, పరిపాలనా వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపుతున్నాయని తెలిపారు. పాలకవర్గ పార్టీలు ఆధిపత్య కుల, సంపన్నులైన నేరస్తులకు బహిరంగంగానే మద్దతునిస్తున్నాయని అర్థమవుతోందని, మహిళల పట్ల పాతుకుపోయిన వివక్షకు, చిన్నచూపుకు ఇది ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పారు. ఐకేపీ వీఓఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ.రమ మాట్లాడుతూ.. అసమాన వేతనాలు, అవకాశాలు మొదలుకుని లైంగిక వేధింపుల వరకు కార్యాలయాల్లో మహిళలు వివిధ రకాల వివక్షలు, వేధింపులు ఎదుర్కొంటు న్నారనీ, ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రస్తుతం ఉనికిలో ఉన్న చట్టపరమైన, పరిపాలనా వ్యవస్థలు సరిపోవని, అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన రెజ్లర్లు లైంగిక హింసకు వ్యతిరేకంగా నెలల తరబడి వీధుల్లో పోరాడవలసి వచ్చిందని, అయినా నేటివరకు వారికీ న్యాయం జరగలేద న్నారు. మణిపూర్‌తో సహా అటువంటి అన్ని సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వం మౌనం వహించటం నేరస్తులను ప్రోత్సహిస్తుంచడం తప్ప మరొకటి కాదని విమర్శించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఎం.నగేష్, కోశాధికారి టి. సుమలత, ఉపాధ్యక్షులు వసియా బేగం, అంజి, రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల కోసం

హైకోర్టు మెట్లు ఎక్కా

- మాజీమంత్రి హరీశ్ రావు
- గట్టి బందోబస్తు మధ్య పంపిణీ



నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వం చేస్తున్న ఇబ్బందుల కారణంగా మొదటిసారి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కోసం హైకోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేటలోని విపంచి కళా నిలయంలో 500 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను హరీశ్‌రావు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చినా.. నేటికీ ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ మాయమవుతున్నాయన్నారు. పేదలు తమ ఆడబిడ్డల పెండ్లిండ్లు చేయలేక పడుతున్న ఇబ్బందులను కేసీఆర్ చూసి వారిని ఆదుకోవడం కోసం మొదట రూ.50 వేలతో ఈ పథకం ప్రారంభించారని, అనంతరం కేసీఆర్ లక్ష రూపాయలు చేశారని తెలిపారు.

గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

విపంచి కళా నిలయం వద్ద కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే హరీశ్ రావు పంపిణీ చేస్తున్నందున, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ్వేల్, సిద్దిపేట ఏసీపీ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం ఇస్తానన్న మాట గురించి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య గొడవలు జరిగే అవకాశాలు ఉన్నాయని గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్టు తెలుస్తుంది. చెక్కుల కోసం లోపలికి వెళ్లే వారిని ఆధారాలు చూసిన తర్వాతనే పోలీసులు అనుమతించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో పల్లెలు..

- ఖమ్మం జిల్లాలో విద్యుత్ శాఖకు రూ.7.6 కోట్ల నష్టం
- మహబూబాబాద్ జిల్లాలో రూ.5.80 కోట్ల నష్టం
- యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్న పనులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

భారీ వర్షాలకు పల్లెలు అంధకారంలోకి వెళ్లాయి. భారీ వర్షాలు, వరదలతో చాలా గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు వరద ముంపునకు గురై పనికిరాకుండా పోయాయి. చాలా ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోయి నేలమట్టం కావడంతో కండక్టర్ తెగిపోయి పనికిరాకుండా పోయాయి. దాంతో చాలా గ్రామాల్లో విద్యుత్ లేక చీకటిలో ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. వర్షాలతో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లింది. ఖమ్మం జిల్లాలో రూ.7.6 కోట్లు, మహబూబాబాద్‌లో రూ.5.80 కోట్లు నష్టం వాటిల్లినట్టు విద్యుత్‌శాఖ నివేదిక తయారుచేసింది. మహబూబాబాద్ జిల్లాలో 1,898 విద్యుత్ స్తంభాలు ధ్వంసమయ్యాయి. ఈ నేపథ్యంలో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో ఎన్పీడీసీఎల్ సీఎండీ కె. వరుణ్‌రెడ్డి పర్యటించి నష్టాలను పరిశీలించారు. సత్వరమే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న మెటీరియల్‌తో మరమ్మతులను పూర్తి చేసే దిశగా అధికారులు, సిబ్బంది పనులు చేపట్టారు.

భారీ వర్షాలతో ఖమ్మం జిల్లా అతులాకుతలమయ్యింది. జిల్లాలో 3,661 విద్యుత్ స్తంభాలు ధ్వంసమయ్యాయి. 8 మీటర్ల స్తంభాలు 2,865, 9.1 మీటర్ల స్తంభాలు 781, 11 మీటర్ల విద్యుత్ స్తంభాలు 15 ధ్వంసమయ్యాయి. హెచ్‌టీ మీటర్లు 4, సీటీ మీటర్లు 6, 3 ఫేజ్ మీటర్లు 2, సింగిల్ ఫేజ్ మీటర్లు 48 దెబ్బతిన్నాయి. 473.74 కిలోమీటర్ల కండక్టర్ తెగిపోయి పనికిరాకుండా పోయాయి. 354 డిస్ట్రిబ్యూటర్లు కాలిపోయాయి. దాంతో ఖమ్మం జిల్లా మొత్తంగా విద్యుత్ శాఖకు సుమారు రూ.7.6 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్టు అధికారులు చెబుతున్నారు.

మహబూబాబాద్ సర్కిల్‌లో విద్యుత్ స్తంభాలు విరిగిపోయి, నేలమట్టం కాగా, ట్రాన్స్‌ఫార్మర్లు వరద ముంపునకు గురి కావడంతో గ్రామాలు అంధకారంగా మారాయి. ముఖ్యంగా మహబూబాబాద్, తొర్రూరు డివిజన్‌లో విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లింది. మహబూబాబాద్ డివిజన్‌లో 982 విద్యుత్ స్తంభాలు దెబ్బతినగా.. ఇప్పటికే 94 విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించారు. 33 కేవీ విద్యుత్ స్తంభాలు 14, 11 కేవీ స్తంభాలు 172, ఎల్‌టీ స్తంభాలు 796, మొత్తం 982 విద్యుత్ స్తంభాలు భారీ వర్షాలకు ధ్వంసమయ్యాయి.



తొర్రూరు డివిజన్‌లో 994 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. చిన్నగూడూరు మండలంలో 238, మరిపెడలో 470, నర్సింహులపేటలో 67, ఎల్లంపేటలో 51, దంతాలపల్లిలో 30, మునగలవీడులో 83, నెల్లికుదురులో 28, చిన్నవంగరలో 6, పెద్దవంగరలో 7, తొర్రూరు టౌన్‌లో 14 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. అలాగే, అయోధ్యపురంలో 11 కేవీ స్తంభాలు 3, ఎల్‌టీ స్తంభాలు 3, ఇనుగుర్తిలో 11 కేవీ 8, ఎల్‌టీ 17, కేసముద్రంలో 11 కేవీ 8, ఎల్‌టీ 20, మహబూబాబాద్ రూరల్‌లో 33 కేవీ 9, 11 కేవీ 28, డోర్నకల్‌లో 33 కేవీ 5, 11 కేవీ 51, ఎల్‌టీ 366, గార్లలో 11 కేవీ 21, ఎల్‌టీ 93, కురవిలో 11 కేవీ 10, ఎల్‌టీ 31, కొత్తపూటలో 11 కేవీ 30, ఎల్‌టీ 110, సీరోల్‌లో 11కేవీ 6, ఎల్‌టీ 70, గూడూరులో 11కేవీ 7, ఎల్‌టీ 16 స్తంభాలు ధ్వంసమయ్యాయి. కొన్ని గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను పునరుద్ధరించినా నేటికీ 176 ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చాల్సి వుంది. ట్రాన్స్‌ఫార్మర్లు పెద్ద సంఖ్యలో వరద ముంపునకు గురై దెబ్బతిన్నాయి. వీటి స్థానంలో ట్రాన్స్‌ఫార్మర్లను తిరిగి అమర్చి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాల్సి ఉంది.

సర్పంచుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సుర్వి యాదయ్య వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ సర్పంచుల సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ విన్నవించారు. గురువారం హైదరాబాద్‌లో ఈ మేరకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆయన వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో తాజా మాజీ సర్పంచులు అప్పులు తెచ్చి మరీ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. మాజీ సర్పంచులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచులు అప్పుల బాధలు తట్టుకోలేక సూసైడ్ చేసుకున్న పరిస్థితిలో ఉన్నారని వాపోయారు. సర్పంచుల పెండింగ్ బిల్లులిచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

స్మశాన వాటికలో గదుల నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల అభివృద్ధికి తాము పూర్తిగా సహకరిస్తూ ముం దుకు వెళ్తున్నామని పెద్ద అంబర్‌పేట కౌన్సిలర్లు అన్నా రు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ పసుమాములు రోడ్డులో గల స్మశాన వాటికలో స్నానపు గదులు ఇతర అభి వృద్ధి కార్యక్రమాల నిమిత్తం 49 లక్షలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పరిధిలో గల వార్డులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అంచలంచెలుగా ముందుకు వెళ్తున్నామని, రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సిద్ధంకి కృష్ణారెడ్డి, దండం కృష్ణారెడ్డి, పసుల రాజేందర్, నాయకులు వడ్డేపల్లి విజయేందర్ రెడ్డి, బోర్ర సురేష్, స్థానికులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను ప్రతిష్టించండి : ఉప్పల శ్రీనివాస్



నవతెలంగాణ- నాగోల్

మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. గురువారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మెన్ భావన శ్రీనివాస్ ఆధ్వర్యంలో చింతల రజినీకాంత్ గుప్త, ఐవీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సౌజన్యంతో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భరత్ కుమార్, లోకేష్ గుప్తా, కిరణ్, అభిషేక్, భరత్ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫలక్ నూమా

ఆర్.ఓ.బీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



- కమిషనర్ ఆమ్రపాలి కాట

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫలక్ నూమా ఆర్.ఓ.బీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ ఆమ్రపాలి చార్మినార్ జోన్ లో పర్యటించి చేపట్టనున్న ప్రతిపాదిత అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బండ్లగూడ ఫ్లైఓవర్ జంక్షన్ పనులను పరిశీలించారు. బండ్లగూడ నుండి ఎర్రకుంట వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ, తులసీ నగర్ నుండి గౌస్ నగర్ వయా మైలార్ దేవల పల్లి కాటేదాన్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు, ట్రిబ్యునల్ నుండి టిప్పు ఖాన్ మజీద్ వరకు, ఇంజన్ బౌలి, బాబా బజార్ నుండి భవాని నగర్ వరకు షేక్ ఫైజ్ కమాన్ నుండి డబీర్ పుర ఫ్లైఓవర్ వరకు ప్రతిపాదిత రోడ్డు విస్తరణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఫలక్ నూమాలో చేపట్టనున్న ఆర్.ఓ.బీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాజక్టు సీఈ దేవానంద్, ఎస్ఈ దత్తు పంత్, చార్మినార్ జోన్ సిటీ ప్లానర్ మాజిద్, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీర తెలంగాణ పోరాటయోధులను స్మరించుకోవాలి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి



నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వాస్తవ చరిత్రను ప్రచారం చేస్తూ ఈ నెల 7న రావినారాయణ రెడ్డి జయంతి నుంచి 17వ తేదీ వరకు వీర తెలంగాణ యోధులను స్మరించుకోవాలనే సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం భూ పోరాట కేంద్రం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 3లో గురువారం వీర తెలంగాణ ప్రజా పోరాట చరిత్ర పుస్తకాన్ని నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని కొన్ని రాజకీయ మతతత్వ పార్టీలు హిందూ, ముస్లిం పోరాటంగా చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రజా పోరాటంగా, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూమి కోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అన్ని వర్గాల ప్రజలు నడిపిన మహా ప్రజా పోరాటంగా ఎందరో బుద్ధి జీవులు తమ మాన ప్రాణాలను పణంగా పెట్టి, త్యాగాలు చేసిన ఉద్యమంగా చరిత్రలో లిఖించబడిందని, అంతటి గొప్ప ఉద్యమాన్ని వక్రీకరిస్తే కమ్యూనిస్టు పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. తెలంగాణ సాయిధ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చిన సెప్టెంబర్ 11 తారీకు ప్రత్యేకత ఉందనే విషయాన్ని ప్రజాస్వామిక వాదులు, పార్టీలు తెలుసుకోవాలని, వీర తెలంగాణ యోధుల చరిత్రను త్యాగాలను స్మరించుకుంటూ నేటి సీపీఐ శ్రేణులు, నాయకులు భూ పోరాటాలు నిర్వహించాలని కోరార. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహ, వంశీ వర్ధన్, తైలి మధు, మండల నాయకులు పొన్నాల యాదగిరి, దాసరి ప్రసాద్, నారాయణరెడ్డి, నారాయణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ చెరువును సందర్శించిన మేయర్ విజయలక్ష్మి



నవతెలంగాణ - నాగోల్

గణేష్ ఉత్సవాల సందర్భంగా విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి గురువారం కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్, జీహెచ్ఎంసీ పోలీస్ అధికారులతో కలిసి నాగోలు చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాబోయే గణేష్ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని గణేష్ నిమజ్జనం వేడుకలు సజావుగా, ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. మట్టి వినాయకులను వినియోగించి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్, జీహెచ్ఎంసీ వివిధ విభాగ అధికారులు, పోలీస్ అధికారులు, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేంద్రనాథ్ యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని వినతి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత నాయకులు గడ్డం వెంకటేష్, తిమ్మని గిరీష్, బొర్ర రవి కుమార్ మాదిగలు గురువారం రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 75/1లోని 2200 గజాలు కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన కొందరు రాజకీయ నాయకులు కబ్జా చేస్తున్నారని, ఆ స్థలాన్ని ప్లాట్లుగా చేసి అక్రమంగా అమ్ముకోవడం జరిగిందని ఆరోపించారు. ఈ విషయాన్ని గతంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్‌కు, బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలను అందజేసినట్టు తెలిపారు. అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భూ కబ్జాదారులపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ దళిత నాయకులు నేరేడు శ్రీరాములు, పగడాల ఉమేష్ పాల్గొన్నారు.

వర్షాకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీ



నవతెలంగాణ - చంపాపేట్

ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీ అన్నారు. ఈ మేరకు ఆమె గురువారం విలేకర్లతో మాట్లాడుతూ.. భారీ వర్షాల కారణంగా అధికారులు ప్రజలకు సమ స్యలు తలెత్తకుండా అప్రమంతంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా డ్రయి నేజీ, మ్యాన్ హెూల్స్ వ్యవస్థను పరిశీలించి.. సమ్యలు ఉన్న చోట వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే విద్యుత్ స్తంభాల సమీపంలో చెట్లు, గడ్డి పెరగకుండా చూడాలని, తుప్పు పట్టిన స్తంభాలను గుర్తించి వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు కాలనీల్లో ఎప్పటికప్పుడు చెత్త, చెదారం లేకుండా చూడాలని సూచించారు. వర్షపు నీరు నిల్వ ఉన్న చోట ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఒకవేళ సరూర్‌నగర్ చెరువు నిండితే శంకే శ్వర్ బజార్, సింగరేణి కాలనీ ప్రజలకు సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వారిని సింగరేణి కాలనీ కమిటీ హాల్, శంకేశ్వర్ బజార్ లోని ప్రభుత్వ పాఠశాలలకు తరలించేలా చూడాలన్నారు. హుస్సేన్ సాగర్, గండిపేట చెరువు గేటు ఎత్తితే శాలివాహన నగర్, తీగలగూడ పరిధిలోని పలు వార్డ్ ఆఫీ సును, అఫ్జల్ హాల్ ను ప్రజలకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వ కార్యాలయాన్ని వినియోగించుకోవాలన్నారు. పాత ఇల్లు గోడలు, చెట్లు కూలేవిధంగా ఉంటే వెంటనే ఈ నెంబర్ 9063423994కి సమాచారం అందించాలని కోరారు.

తుర్కయంజాల్‌లో

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుంచేందుకు పాలకవర్గం కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 8, 9, 10, 11, 12, 21, 22, 18, 19 వార్డుల్లో రూ.8.96కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, స్థానిక కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జోరుగా



కొనసాగుతున్నాయన్నారు. అన్ని వార్డులకు విరివిగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పాలకవర్గం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులకు కార్యరూపం ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, రేవల్లె హరితాయాదగిరి, మేతరి అనురాధ దర్శన్, గుండా భాగ్యమ్మ ధన్ రాజ్, పుల్లగుర్రం కీర్తనా విజయానంద్‌రెడ్డి, సీనియర్ నాయకులు సామ భీమ్ రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, డా. రాగ్యా నాయక్, పన్నాల మధుసూదన్‌రెడ్డి, కొత్తకుర్మ కుమార్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, డీఈ సత్యనారాయణ, ఏఈ బిక్షపతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తమ ప్లాట్లను

కబ్జా చేస్తున్నారని బాధితుల ఆందోళన





నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్

గ్రామపంచాయతీ లేఔట్‌లో తాము కొనుగోలు చేసిన ప్లాట్స్‌లోకి కొంతమంది కబ్జాదారులు రానివ్వడం లేదని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరుకు చెందిన బద్దం భూపాల్ రెడ్డి, గ్యారాల హరిబాబు ఆరోపించారు. కుంట్లూరులో గురువారం తమ ప్లాట్ల వద్దకెళ్లి కబ్జాదారులు చేస్తున్న వ్యవహారాన్ని వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల క్రితం కొన్న తమ ప్లాట్ల పరిధిలోకి తాము వెళ్తుంటే పక్కనున్న ఇతర ప్లాట్ల యజమానులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సర్వేనంబర్ 201లో చేసిన లే అవుట్ వెంచర్లో 541, 542 నంబర్ గల ప్లాట్లు తాము గతంలో కొనుగోలు చేశామన్నారు. తమ ప్లాట్ల పరిధిలోకి తమను వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గ్రామపంచాయతీ అనుమతులతో ఉన్న ఈ వెంచర్‌లో ఇతర వ్యక్తులు ప్రహరీ నిర్మించి రోడ్లను కబ్జాలు చేస్తూ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. అడ్డుకునేందుకు వెళ్తున్న తమను దూషిస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. తమ ప్లాటులో సైతం గుంతలు తవ్వుతూ ప్లాట్లు పనికిరాకుండా చేస్తున్నారని, ఇదేంటి అని ప్రశ్నిస్తే ఈ ప్లాట్లు తమవి కావని అంటూ బెదిరిస్తున్నారని అన్నారు. పైగా తమ ప్లాట్లను వారికి విక్రయించాలని ఒత్తిడి తెస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. చుట్టూ నిర్మించిన ప్రహరిని కూల్చివేయాలని గతంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డికి ఫిర్యాదు చేయగా పాక్షికంగా కూల్చివేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. రోడ్లు కబ్జా అవుతున్న కూడా అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. తమ ప్లాట్లను తమకు కాకుండా చేస్తున్న వారిపై ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే రాచకొండ కమిషనర్‌ను సైతం కలిసి తమ ఆవేదన వివరిస్తామని అన్నారు. నిజ నిజాలు పరిశీలించి అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి..త్వరగా పూర్తి చేయాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌లో గణేష్ చౌక్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జరిగిన చర్చ మేరకు వారి ఆదేశానుసారం జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్ లతో కలిసి పరిశీలించారు. ఈ



సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాలాపూర్ గ్రామం నుండి చాంద్రాయణగుట్ట వరకు గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు అనంతరం గణేష్ శోభాయాత్ర కోసం రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, డీఈఈ జ్యోతి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రఘునందన చారి, కార్పొరేటర్ ఎర్ర మహేశ్వరి జైహింద్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి, నాయకులు వంగేటి కొండల్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, వంగేటి రాఘవ రెడ్డి, సంరెడ్డి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల

విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ప్రభుత్వం

- గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల విద్యా వ్యవస్థను అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ మంత్రిని ఏర్పాటు చేయకుండా విద్యా



వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తుందని, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల సమస్యలను పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కనీస సౌకర్యాలను కల్పించకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగడానికి మంచినీరు లేక నాణ్యమైన ఆహారం అందించలేక పేద విద్యార్థుల భవిష్యత్తుతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతూ నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాదర్‌గుల్ రైతు సేవ సహకార సంఘం బ్యాంకు చైర్మెన్ మర్రి నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, నాయకులు ఎల్చల సుదర్శన్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, కే.జంగయ్య, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్పెక్ట్రా రియల్ ఎస్టేట్

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ



నవతెలంగాణ-ఎల్బీనగర్

స్పెక్ట్రా రియల్ ఎస్టేట్ యాజమాన్యంపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం విలేకరులతో వారు మాట్లాడుతూ ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ చౌరస్తాలో ఉన్నటువంటి స్పెక్ట్రా రియల్ ఎస్టేట్ కార్యాలయం భారీ మోసం చేశారని ఆరోపించారు. ఆందోళన చేస్తున్న బాధితులను బెదిరిస్తున్నారన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అండగా ఉంటుందని తెలిపారు. ఎవరైతే పేద మధ్యతరగతి ప్రజల దగ్గర నుండి ప్లాట్ల పేరుతో మోసం చేసి తీసుకున్న రూపాయలను తిరిగి ఇచ్చేవరకు వారికి అండగా ఉంటామని అన్నారు. వెంచర్ల పేరుతో లెక్కలేనన్ని రియల్ ఎస్టేట్ సంస్థలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయని, వివిధ ప్రాంతాల నుండి గ్రామాల నుండి అమాయక ప్రజల నుండి పేద మధ్యతరగతి వారి నుండి డబ్బులు వసూలు చేసి లక్షల రూపాయలు తీసుకోని పాట్లు ఇవ్వకుండా డబ్బులు తిరిగి ఇవ్వడం లేదు అన్నారు. డబ్బులు ఇవ్వలేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. డబ్బులు తీసుకోవడమే కాకుండా వారి పేరు మీద రిజిస్ట్రేషన్ కూడా చేయకుండా ఎన్నో రోజులుగా కార్యాలయం చుట్టూ తిరిగి నానా ఇబ్బందులు పడుతున్నటువంటి బాధితులు వందల సంఖ్యలో ఉంటారని పేర్కొన్నారు. బాధితులు ఆఫీస్‌కు వచ్చిన సందర్భంలో ప్రయివేట్ సెక్యూరిటీతో వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి స్పెక్ట్రా రియల్ ఎస్టేట్ యజమాన్యంపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మన్సూరాబాద్‌లో పర్యటించిన మేయర్



నవతెలంగాణ-హయత్‌నగర్

మన్సూరాబాద్ కార్పొరేటర్ విజ్ఞప్తి మేరకు నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మి మన్సూరాబాద్‌లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్‌కు సంబంధించిన కాలనీలల్లో 3.68 లక్షల రూపాయలతో సీసీ, బీటీ రోడ్ల అభివృద్ధి పనుల ప్రతిపాదనలను మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మేయర్ మాట్లాడుతూ నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెద్ద చెరువు సంరక్షణకు, సుందరీకరణ అభివృద్ధి, హకీమాబాద్ కాలనీ నుండి బాక్స్ నాలా నిర్మాణం బీరప్ప గుడి వరకు కొనసాగింపు పనులు తదితర విషయాల పై ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. వినాయకుల నిమజ్జనాల కొలనుల కనెక్టింగ్ సీసీ, బీటీ రోడ్లను గుంతలు లేకుండా మరమ్మత్తులు, రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లకొమ్మలను ట్రిమ్మింగ్ కరెంట్ స్తంభాల వైర్లు ప్రమాదకరంగా ఉండకుండా తగు చర్యలు చేపడతామని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, నిర్వాహకుల సలహాలు సూచనల మేరకు కావాల్సిన సౌకర్యాలు పలు శాఖల అధికారులు సమన్వయం చేస్తూ ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ డీసీపీ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, వనస్థలిపురం ఏసీపీ కాశి రెడ్డి, వాటర్ వర్క్స్ అధికారులు, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు వివిధ కాలనీల సంక్షేమ సభ్యులు పాల్గొన్నారు.

బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు ప్రత్యేక నిఘా

- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

నవతెలంగాణ - బడంగ్‌పేట్

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. బాలాపూర్ గణనాథుడి వద్ద ఏర్పాట్లను మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, మహేశ్వరం జోన్ ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డిలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సీసీ కెమెరాలు, భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ డీసీపీ తెలిపారు. బాలాపూర్ సీఐ భూపతి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







ఘనంగా టీచర్స్ డే..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్
కాక్లియర్ ఇంప్లాంట్ టీచర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఆడియాల జిస్ట్ డాక్టర్ వీణ, విద్యార్థులు తదితరులు. ఈ సందర్భంగా వివిధ వేషాదారులు ధరించిన విద్యార్థులు.

విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే కీలకం

- అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే కీలకమని అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే కీలకమని కొనియాడారు. ఉపాధ్యాయుల వృత్తికి సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన సేవలు వెలకట్టలేమన్నారు.

జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులకు ట్రై సైకిళ్ల పంపిణీ



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ ఎస్ఆర్‌టీ జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ట్రై సైకిల్ పంపిణీ చేశారు. అనంతరం వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ , బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహా, జీహెచ్‌ఎంసీ డీఎంసి ఖాదర్, ఏఎంహెచ్ఓ ప్రవీణ, ముషీరా బాద్ నియోజకవర్గ డివిజన్ ప్రెసిడెంట్లు రాకేష్ కుమార్, శ్రీధర్ రెడ్డి, వల్లాల శ్యామ్ యాదవ్ , మీడియా ఇన్‌చార్జి మచ్చకుర్తి ప్రభాకర్, కార్యదర్శిలు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజిద్దాం..

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను పూజించాలని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ డాక్టర్ హేమలత, కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి, నాయకులు మోర శ్రీరాములు ముదిరాజు, డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, మిరియాల రవీందర్, రమేష్ నాయక్, మిరియాల శ్రీనివాస్, బాలరాజ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నాలా పరీవాహక ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

నాలా పరీవాహక ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారులు ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాలాలలో చెత్తాచెదారం లేకుండా వర్షం నీరు వెళ్లిపోయే విధంగా అధికారులు దృష్టి సారించాలని అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం మూసీ, నాలా ప్రాంతాలలో పర్యటించి స్థానిక బస్తీవాసులతో అధికారులతో చర్చించి నాలాలలో చెత్తచెదారం వేయకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికారులు నాలా ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జీహెచ్‌ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయ భాస్కర్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం



నవతెలంగాణ-ధూల్‌పేట్

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్ స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) కు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ట్రాన్స్‌పోర్టు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి రోహిణి గురువారం ప్రదానం చేశారు. భారతరత్న డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా స్థాయిలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్. ఎస్. విజయ భాస్కర్ విద్యా రంగంలో సాహిత్య, సాంస్కృతిక , సామాజిక, పత్రిక రంగాలలో చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డును ఇచ్చినట్లు ఆమె తెలిపారు. డాక్టర్.ఎస్. విజయ భాస్కర్ కవిగా, రచయితగా, పరిశోధకుడిగా ప్రతిరోజు వివిధ పత్రికల్లో కవితలు, వ్యాసాలు ప్రచురితమవుతాయని ఆమె చెప్పారు. ఈ అవార్డు కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ ఏ.వి.ఎస్.రెడ్డి., హైదరాబాద్, సికింద్రాబాద్ లోని డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్ అధికారులు, హెడ్ మాస్టర్‌లు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. శాలిబండ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి నారాయణ విజయ భాస్కర్ కు శాలువతో సన్మానించి వచ్చే సంవత్సరం రాష్ట్ర స్థాయి లో తర్వాత జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు విజయ భాస్కర్ అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనురుద్, మధుసూదనరావు, అంజలి, మంజుల, ప్రమీల, నవనీత, జూనియర్ అసిస్టెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు.



ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ అడిక్‌మెట్ డివిజన్ మేడి బాయ్ బస్తీలోని అంగన్వాడి కార్యాలయంలో ఉపాధ్యాయులను సన్మానించారు.

నవతెలంగాణ-ముషీరాబాద్



మార్వాడి కమ్యూనిటీ సంఘం ఏర్పాటు చేసిన దత్త భగవాన్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్, బాబ్జి తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

సర్కారు బడుల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

- మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలి
- ప్రభుత్వ స్కూళ్లలో నమోదు సంఖ్య పెంచి మంచి ఫలితాలు సాధించాలి
- 25 వేల పాఠశాలల్లో రూ.1100 కోట్లతో మౌలిక వసతుల కల్పన
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- జిల్లాలో 99 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక
- ఘనంగా సన్మానం.. మెమోంటోల అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి వాటిని బలోపేతం చేయడమే సర్కారు లక్ష్యమని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కింగ్‌కోఠిలోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీఈవో ఆర్.రోహిణితో కలిసి భారత మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి.. జ్యోతి ప్రజల్వన చేశారు. అంతకుముందు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కాలడేరా, జీహెచ్ఎస్ మలక్‌పేట్ పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. జిల్లాలో తమదైన ప్రత్యేక బోధనా పద్ధతులను వినియోగించి విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించిన 99 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించింది. వారికి జ్ఞాపిక, శాలువాతో పాటు ధ్రువీకరణ పత్రాలను అందజేసింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమాజానికి మార్గదర్శకత్వంగా దిక్సూచిగా సన్మానం చేసుకుంటున్నమంటే వారు ఈ సమాజానికి బాధ్యతగా మరింత మెరుగైన విధంగా రిజనరేట్ కావాలన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని మాతృదేవోభవ, పితృదేవోభవ ఆచార్య దేవోభవగా గురువులు గౌరవింపబడతారన్నారు. ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంటుంటే ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో కలిసి పనిచేస్తే సమాజం ముందుకు పోతుందన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత ముందుకు ఎలా వెళ్తున్నమో విద్యా శాఖలోనూ అన్ని పరీక్షల్లో ముందు ఉండాలన్నారు. జిల్లాలో 80 వేల మంది విద్యార్థులు, ఆరు వేల మంది ఉపాధ్యాయులు, 629కు పైగా పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. విద్యా వ్యవస్థ మరింత పటిష్టం చేయాలనేదే తమ ప్రభుత్వం ఆలోచన అన్నారు. భవిష్యత్ భారతదేశ ఆషాకిరణాలను తీర్చిదిద్దే మిమ్మల్ని మీ సంఘాల నాయకుల తో సమన్వయం చేసుకొని 19 వేల ప్రమోషన్లు ,30 వేలకు పైగా బదిలీలు ప్రభుత్వం పూర్తి చేసిందన్నా రు. 25 వేల పాఠశాలల్లో రూ.1100 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా వాటిల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి మంచి ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థికి, ఉపాధ్యాయుడి బంధం పెరగాలన్నారు. హుస్నాబాద్‌లో మాదిరిగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులను పిలిచి పాఠశాలల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఒక ఎజెండా తయారు చేయాలన్నారు. విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లి స్తుందని, తాగు నీటి వసతులతో పాటు శానిటేషన్ సిబ్బం దికి రెమ్యూనరేషన్ ఇస్తుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని పరీక్షల్లో హైదరాబాద్ ముందుండేలా కలెక్టర్‌తో కలిసి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. తనతో పాటు ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, రామకృష్ణ, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి లాంటి వారు ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనన్నారు. తెలంగాణ భవిష్యత్ ను నిర్దేశించే విధంగా విద్యార్థులను తయారు చేయాలని ఉపాధ్యాయులను మంత్రి కోరారు. అవార్డు తీసుకుంటున్న ఉపాధ్యాయులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్య వెల కట్టలేనిదని, చదువును మించిన ఆస్తి లేదని విద్య ఆర్జించడంలో తల్లిదండ్రులు, గురువుల పాత్ర ఎంతో ఉందని, వారి కృషివల్లే తాను ఈ స్థాయికి చేరుకోగలిగానన్నారు. ప్రతి విద్యార్థి తాను సైంటిస్ట్, డాక్టర్, ఇంజనీర్, అడ్వకేట్ అవుతానని ప్రతిన బూనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా 384 పాఠశాలల్లో మౌలిక వసతులు, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ, శానిటేషన్, రిపేర్లు చేపట్టగా ఇప్పటివరకు 320 పాఠశాలల్లో పనులు పూర్తయి పెయింటింగ్ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సురేఖ, ఆర్డీవో మహిపాల్, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, డిప్యూటీ ఈవోలు చిరంజీవి, వెంకటేశ్వర్లు, శ్యామూల్ రాజ్, విజయలక్ష్మి, బాలు నాయక్, నెహ్రు బాబు, రాధాకృష్ణ, కె.యాదయ్య, శ్రీధర్, పొమియా నాయక్, అధిత్య వర్ధన్, డిప్యూటీ ఐవోఎస్‌లు, కమిటీ సభ్యురాలు రాణి, ఇతర సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉన్నత గురుశిష్య సంబంధాలతో విద్యావ్యవస్థ పటిష్టత

- సిటీ కళాశాలలో విద్యార్థి సదస్సు విద్యార్థులు



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఉన్నత గురుశిష్య సంబంధాలతో విద్యావ్యవస్థ పటిష్టత నెలకొంటుందని సిటీ కళాశాల విద్యార్థులు అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాలలో విద్యార్థులు అత్యంత విలక్షణమైన విశిష్టమైన కార్యక్రమాన్ని నిర్వహించి గురువుల మన్ననలు అందుకున్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సిటీ కళాశాల విద్యార్థులే వక్తలుగా అధ్యాపకులు శ్రోతలుగా సదస్సు నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం, సావిత్రీ బాయి సంఘసంస్కరణ కృషి, ప్రాచీన కాలంలో గురువు పాత్ర, సమాజంలో గురుశిష్య సంబంధాలు, డిజిటల్ ఎడ్యుకేషన్ తదితర అంశాలపై విద్యార్థులు విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. ప్రపంచీకరణ సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న నేటి సందర్భంలో గురువు శిష్యుల నడుమ పరస్పర మర్యాదలు, అనుబంధం ఉండాలని, గూగుల్ కన్నా గురువే గొప్ప అన్నారు. డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రపంచంలోనే ఉపాధ్యాయ వృత్తికి అత్యంత గౌరవం తీసుకువచ్చారని, భారతదేశంలో మహిళా విద్యకు బంగారు బాటలు వేసిన మానవతా మూర్తి సావిత్రి బాయి పూలే అన్నారు. ఈ సదస్సులో విద్యార్థులు కె.హర్షిత, జి.నాగరాజు, సమీస్ బేగం, స్వాతి, అబ్దుల్, ఖయ్యాం, చిక్కొంద్ర రవి, ప్రకాష్, లావణ్య, కృష్ణవేణి తమకు గొప్ప అవకాశం దొరికిందని, ఇలాంటి కార్యక్రమాల వల్ల నిర్వహణ సామర్థ్యాలను పెంచుకోగలమని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు. డాక్టర్.కోయి కోటేశ్వర రావు, డాక్టర్.కాకునూరు సూర్యనారాయణ మూర్తి, డాక్టర్.జె.నీరజ, డాక్టర్.ఝాన్సీ, డాక్టర్. సుజాత అజ్మీర తదితర అధ్యాపకులు కార్యక్రమ నిర్వహణను సమీక్షించారు.

మట్టి గణపతులను ప్రతిష్టించండి.. పర్యావరణాన్ని కాపాడండి



- సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి

నవతెలంగాణ-ముషీరాబాద్

వినాయక చవితి పండుగ సందర్భంగా అందరూ మట్టి గణపతులను ప్రతిష్టించాలని, పర్యావరణాన్ని కాపాడాలని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి పిలుపునిచ్చారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్, హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాశం యాదగిరి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలు, నాలాలు, బావుల గురించి వివరిస్తూ, ఇప్పుడు అవి లేని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. పర్యావరణ నిపుణుల లెక్కల ప్రకారం నిమజ్జన సమయంలో ఒక్క రోజులోనే హుస్సేన్ సాగర్‌లో 7000 టన్నులకు పైగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కొన్ని టన్నుల ప్లాస్టిక్, పాదరసం, సీసం, నిహాల్, టర్పెంటైన్, రెడ్ ఆక్సైడ్, సిలికాన్, వార్నిష్, క్రోమియం, నాఫ్తలిన్ వంటి విష రసాయనాలు ఉంటున్నాయన్నారు. విగ్రహాల నిమజ్జనం ఫలితంగా కాలుష్యం మరింత పెరిగి, పరిసర కాలనీల ప్రజల ఆరోగ్యాలపై తీవ్రప్రభావం చూపిస్తున్నాయన్నారు. భవిష్యత్తులో మరింత పర్యావరణ పరిరక్షణ కోసం, పెద్ద ఎత్తున ఉద్యమం చేద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ.. గత 9 సంవత్సరాలుగా హెచ్ఎండిఏ సహకారంతో మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం కూడా హెచ్ఎండిఏ సహకారంతో సుమారు 40 కాలనీలు, బస్తీలలో మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుంద రయ్య పార్కు వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, వాకర్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ మురళీకృష్ణ, మాజీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, కిషన్ రావు, శైలజ, దామోదర్ రెడ్డి . వాకర్స్ క్లబ్ నాయకులు రవి, రాజశేఖర్, స్టైలాబ్, శాస్త్రి, సుజాత, పద్మ కల్పన, శ్రీనివాస్ హైదరాబాద్ జిందాబాద్ నాయకులు శ్రీనివాసరావు, నాగేశ్వర్ రావు, సంగీత, నగేష్, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'రాజం మహిపాల్ గౌడ్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి'

- వెలిమెల గ్రామ రైతుల డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

సంగారెడ్డి జిల్లా, రామచంద్రాపురం మండలం, వెలిమెల గ్రామంలోని రాయిని కుంట చెరువును దౌర్జన్యం గా కబ్జా చేసి, గ్రామ రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఆ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు రాజం మహిపాల్ గౌడ్‌పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు కానాపురం శేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎల్లారెడ్డిలు రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి, డీజీపీలకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ భూముల ధరలకు రెక్కలు రావడంతో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, ఆక్రమణదారులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. వెలిమెల గ్రామంలో సర్వే నెంబర్లు 421,15లో గల రాయిని చెరువుకు సంబంధించిన సుమారు 50 ఎకరాల భూమిని రాజం మహిపాల్ గౌడ్ కబ్జా చేసి, చెరువు తూమును తొలగించి, రైతులకు దారి లేకుండా చేశారని ఆరోపించారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, తహశీల్దార్ తదితర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వెంటనే రైతులకు దారి కల్పించి, కబ్జాకు గురైన చెరువు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు.ఈ విషయంలో వెంటనే రాజం మహిపాల్ గౌడ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దేశ ప్రగతి రథసారథి అధ్యాపకుడు..



నవతెలంగాణ-ధూల్‌పేట్

విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంత విస్తరించినా గురువుకు ప్రత్యామ్నాయం లేదని ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్ అన్నారు. కళాశాల ఐక్యూఎసీ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. గురువు పాత్ర లేకుండా ఈ-లెర్నింగ్ కు అర్థమే లేదని దేశ ప్రగతి రథ సారథి అధ్యాపకుడే అని అన్నారు. వివిధ సబ్జెక్టులలో గత మూడు దశాబ్దాలుగా విశిష్ట సేవలందిస్తున్న అధ్యాపకులు డాక్టర్.ఐజాజ్ సుల్తానా, డి.లతా రాణి డాక్టర్.అనంత లక్ష్మి, డాక్టర్.రమాదేవి, టి.వేదవతి, ప్రసాద్ బాబులను ఆయన సన్మానించారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను సాధిద్దాం

మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్





నవతెలంగాణ-అంబర్‌పేట

బహుజనుల వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ ఆశయాల కోసం పాటు పడుదామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం అంబర్‌పేట గౌడ సంఘంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మూడువందల ఏండ్ల క్రితమే బలహీనవర్గాలకు రాజ్యాధికారం కావాలని పోరాడి న గొప్పనేత సర్వాయి పాపన్న అని గౌడుల ఐక్యతతో రాష్ట్రంలో రాజకీయాలలో ప్రధాన పాత్ర పోషించాలని బడుగు, బలహీనవర్గాలకు సంపూర్ణ అధికారం రాజ్యాధికారం కోసం ఆయన ఆశయాలకు అనుగుణంగా నిరంతర కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబర్‌పేట నియోజక వర్గంలో గౌడ సంఘం హాస్టల్ నిర్మాణానికి రూ. 10 లక్షలు డాక్టర్ రోహిన్ రెడ్డి అందజేస్తారని సంఘాల అభివృద్ధికి ఐక్యంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, హ్యాండ్లూమ్స్ కార్పొరేషన్ చైర్మెన్ సత్యనారాయణ గౌడ్, కార్పొరేటర్లు పద్మా వెంకట్ రెడ్డి, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్ , టీపీసీసీ కార్యదర్శి శంబుల శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్, అంబర్‌పేట గౌడ సంఘం చైర్మెన్ మాజీ కార్పొరేటర్ జ్ఞానేశ్వర్ గౌడ్, అధ్యక్షులు బింది రాజు గౌడ్, రంగ ప్రదీప్ గౌడ్, ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ రంగనాథ్ గౌడ్ పృథ్వి గౌడ్ నగేష్ గౌడ్. తదితర నాయకులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- సోషలిస్ట్ ఆఫ్ ఇండియా యునైటెడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రమోని పురుషోత్తం



నవతెలంగాణ-ముషీరాబాద్

స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రమోని పురుషోత్తం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర సెంటర్ ఆఫీసు చిక్కడపల్లి ఆఫీసు భద్రమోని బాబయ్య భవన్‌లో సుజాత అధ్యక్షత రాష్ట్ర కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పురుషోత్తం హాజరై మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం ప్రకారం 93 కులాలు ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న ప్రచార వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా గణేష్ ఉత్సవాలకు పెట్టే ఖర్చు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే ఎంతో మేలు అన్నారు. అక్టోబర్ 17, 18 తేదీల్లో సోషల్‌లిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ ప్రథమ ఆవిర్భావ దినోత్సవాన్ని 500 మందితో పార్టీ రాష్ట్ర సెంటర్ చిక్కడపల్లి నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్ బస్సు భవన్ ఆర్టీసీ కళ్యాణ మండపం సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు ర్యాలీగా వెళ్లి ఈ సభ నిర్వహించడం జరుగుతుందని పార్టీ సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకుల సహకరించాలని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐడబ్ల్యూటీయు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. ఝాన్సీ, బి.భాను ప్రసాద్, సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర కమిటీ సెంటర్ ఆఫీస్ ఆఫీస్ బేరర్ పి.జ్యోతి ,సురేష్, పాల్గొన్నారు.

పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగిలించిన ముఠా అరెస్ట్

- నిందితుల వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, రూ.85 వేల నగదు స్వాధీనం



నవతెలంగాణ-ముషీరాబాద్

జల్సాలకు అలవాటు పడి పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగిలించి ముక్కలు ముక్కలుగా చేసి అమ్ముతున్న ఇద్దరు దొంగలు, స్క్రాప్ వ్యాపారులను ముషీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ముషీ రాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు వివరాలను వెల్లడించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని బోలక్ పూర్ డివిజన్‌కు చెందిన ఎండి కాజా హుస్సేన్ (31), మహమ్మద్ యూసుఫ్ పాషా (42), మహమ్మద్ సద్దాం హుస్సేన్ (31), మహమ్మద్ రహమత్ హుస్సేన్ (39) ఎండి గుల్మ దస్తగిరి (30) అనే ఐదుగురు నిందితులు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రద్దీగా ఉన్న ప్రాంతాలలో ఇంటి ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనాలను తమ వద్ద ఉన్న తాళం చేతుల సహాయంతో చాకచక్యంగా వాహనాలను దొంగలిస్తూ బోలక్ పూర్ లో స్క్రాప్ వ్యాపారం నిర్వహిస్తున్న మహమ్మద్ సద్దాం హుస్సేన్, మహమ్మద్ రహమత్ హుస్సేన్ అనే స్క్రాప్ వ్యాపారి వద్ద తాము దొంగలించిన వాహనాలను అమ్ముతూ వచ్చిన సొమ్ముతో విచ్చలవిడిగా సంచరిస్తూ జల్సాలకు పాల్పడుతున్నారు. ఇట్టి నిందితులను ముషీరాబాద్ పోలీసులు నిఘా నేత్రాల సహాయంతో అతి చాకచక్యంగా అరెస్టు చేసి వాహనాలను దొంగలించిన ఇద్దరు నిందితులను వాహనాలను కొనుగోలు చేసిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, స్క్రాప్ వస్తువులను, రూ.85వేలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై గతంలో ఇతర పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు అయినట్టు తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో అసాంఘిక కార్యకలాపాలకు నేరాలకు పాల్పడుతున్న నిందితులను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని తమ చుట్టు పరిసరాల్లో ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు చలపతి రెడ్డి, ప్రేమ్, ఇతర పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

13

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్

శుక్రవారం | సెప్టెంబర్ 06, 2024 | www.navatelangana.com

ఘనంగా టీచర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో
బొల్లారంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గురువారం ఘనంగా టీచర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక పాల్గొని విద్యార్థులకు భవిష్యత్ గురించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.



మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న నాచారం ఎంపీయూపిఎస్ స్కూల్ హెచ్ఎం .. నవతెలంగాణ-సిటీబ్యూరో

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్
మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అత్యంత గౌరవం పొందే వ్యక్తి గురువు అని, అలాంటి వృత్తిలో ఉన్న ప్రతి ఉపాధ్యాయూ లకి అభినందనలు తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ ఏ.మొహన్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయు లు తమ వృతినే ప్రవృత్తిగా ఎంచుకుంటారని అందులోనే తమ ఎదుగుదలని చూసుకుంటారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. లోకనాథం మాట్లాడుతూ సర్వేపల్లి రాధా కృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని మనం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందకరమని పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లో ఉపాధ్యాయులుగా మంచి మార్గాన్ని ఎంచుకుని భావి తరాలకు ఆదర్శప్రాయం అవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక్కో విభాగానికి సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందచేశారు. ఎల్లప్పుడూ పాఠాలు చెప్పే ఉపాధ్యాయులకు ఆట విడుపుగా పలు పోటీలు నిర్వహించి, అందులో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందచేశారు. కళాశాల చైర్మెన్ జె నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా. ఏ మోహన్ బాబు, ప్రిన్సిపాల్ డా.ఆర్. లోకనాథం, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డా.వెంకట్రావు, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా వ్యవహరించాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో
ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను విద్యార్థులకే కాకుండా, అందరికీ తెలియాలనే ఉద్దేశ్యంతోనే గురు పూజోత్సవాన్ని జరుపుకుంటారని, విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండేలా ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి, డా.సర్వేపల్లిరాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచి వారికి నచ్చిన ఉపాధ్యాయులను రోల్ మోడల్‌గా భావించి వారి భాష, ఆహార్యాన్ని, నడవడికను అనుసరిస్తూ ఉంటారని, అందుకే ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండేలా వ్యవహరించాలి అన్నారు. ఉపాధ్యాయ వృత్తి మీద సమాజం ఆధారపడి ఉంటుందని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దితేనే సమాజం బాగుంటుందని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయుల ద్వారా లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, మీరు ఇచ్చే ఫలితాలు, ర్యాంకులతోనే మార్కులతోనో కాకుండా వారి జీవితాలను మౌల్డ్ చేసేలా ఉండాలని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు అందించే అవార్డులు కొలమానం కాదని, టీచర్లందరు ఉత్సాహంగా విధులు నిర్వహిస్తూ పిల్లలను ఇన్ స్పైర్ చేయాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ ది ప్రధాన మైన పాత్ర ఉంటుందన్నారు. అత్యంత గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అభిప్రాయపడ్డారు. జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి జిల్లా కలెక్టర్‌కు, అదనపు కలెక్టరుకు జ్ఞాపికను అందజేసారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను మెమోంటోతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,130 డివిజన్ సుభాష్ నగర్‌లోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస గౌడ్ గురుపూజోత్సవం వేడుకలను ప్రారంభించారు. అధ్యాపకులందరికీ విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యావేత్త, మాజీ రాష్ట్రపతి 'భారతరత్న' సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ, సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల బాధ్యత చాలా గొప్పదని పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో ఉపాధ్యాయులు, సమాజంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరెస్పాండెంట్ మండవ సునీత, వైస్ ప్రిన్సిపల్ లత, ఇన్‌చార్జి పల్లవి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



సూరారంలోని దీక్ష పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మెన్ పి శివయ్య విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మాజీ రాష్ట్రపతి, భారతరత్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై బోధించిన తీరును ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ శివయ్య మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి తనకన్నా ఉన్నతమైన స్థానంలో ఉండాలని, సమాజంలో గౌరవాన్ని దక్కించుకుంటే అదే తమకు గర్వకారణంగా భావిస్తామని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి పిల్లలను మంచి వ్యక్తులుగా భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువులదే కీలకపాత్ర 'గు' అంటే చీకటి . 'రు 'అంటే తొలగించు అని అర్థం... అజ్ఞానమనే చీకటిని తొలగిస్తాడు కాబట్టే గురువు అని పేరు వచ్చిందన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన నార్త్ సిటీ ప్రిన్సిపాల్ కె.రమాదేవి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకిషన్ జయంతిని పురస్కరించుకొని రంగారెడ్డి మల్కాజ్గిరి విద్యాశాఖ గురుపూజోత్సవ వేడుకలను సెప్టెంబర్ 5న ఘనంగా నిర్వహించింది. గురుపూజోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందించింది.విద్యా బోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సూరారం నార్త్ సిటీ హై స్కూల్ ప్రిన్సిపల్ కే.రమాదేవి ఉత్తమ టీచర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నార్త్ సిటీ స్కూల్ ప్రిన్సిపల్ కే.రమాదేవి మాట్లాడుతూ... విద్యార్థులలో క్రమశిక్షణను, జ్ఞానాన్ని పెంపొందించి లక్ష్యం పట్ల అవగాహనను కలిగించి వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. సమాజంలో అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి గొప్పదన్నారు.

గడువులోగా లక్ష్యాలను సాధించాలి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో
ఇందిరా మహిళ శక్తిలో పథకాలను నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను సాధించి లబ్దిదారులకు లబ్ది చేకూరేలా చర్యలు తీసుకవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారులను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. గురువారం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న 12 అంశాల పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా మహిళా సంఘాల సభ్యులు, సాధారణ పెట్టుబడి సమూహాలు, సూక్ష్మ సంస్థలు ద్వారా 7 కొత్తయూనిట్లైన బ్యూటిషియన్, మైక్ అండ్ లైటింగ్, డెకరేషన్, ఫుడ్ క్యాంటీన్, ఫోటో గ్రఫి, ఈవెంట్ మేనేజ్మెంట్, కన్స్ట్రక్షన్ యూనిట్ల టార్గట్ ల గ్రౌండింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఈ యూనిట్లను కలిపిగ్రూపులుగా ఏర్పాటు చేసి గ్రూప్ టార్గెట్లను పూర్తి చేయాలన్నారు. వీటిలో ఫుడ్ క్యాంటీన్లకు స్థలం సమస్య ఉంటే మొబైల్ ఫుడ్ కోర్టులను తీసుకోవాలన్నారు. ఈ పనులన్నింటిని నవంబరు చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. డిఆర్డిఓ అధికారి సాంబశివ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో గురువుల కృషి ఎనలేనిది



- రాజధాని పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ యాద నరేంద్ర గుప్తా

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
సమాజంలో అక్షరజ్ఞాని, గురువు కృషి ఎనలేనిదని రాజధాని పాఠశాల చైర్మెన్ కరస్పాండెంట్ యాద నరేంద్ర గుప్తా అన్నారు.గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని జగద్గిరిగుట్ట పరిధి, పాపిరెడ్డి నగర్‌లో గల రాజధాని హై స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఆచార్య దేవోభవ అన్నానుడిని సార్థకత చేసేందుకు నిత్యం పాటుపడే గొప్ప వ్యక్తులు ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థుల భవితకు మార్గదర్శకులుగా ఉంటూ సన్మార్గంలో నడిపిస్తూ ఉత్తములుగా తీర్చిదిద్దేది అధ్యాపకులేనన్నారు. అంతకు ముందు విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలతో పాటు, తరగతి గదుల్లో పాఠ్యాంశాలు ఉపాధ్యాయుల వలె అనుకరణతో బోధిస్తూ అందరిని ఉత్తేజపరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యజమాన్యం బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్లు యాద రేణుక, యాద కార్తీక్ గుప్త, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వరద నీటి కాలువ పనులు పూర్తి చేయాలి



- ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉష ముళ్ళపూడి రోడ్డులోని ఇండియన్ బ్యాంక్ నుంచి ఎల్లమ్మ చెరువు అలుగు వరకు, రూ. 2 కోట్ల నిధులు అంచనావ్యయంతో చేపడుతున్న వరద నీటి కాల్వ నిర్మాణం పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జీహెచ్ఎంసీ ఇంజనీ రింగ్ విభాగం, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుం డా, త్వరితగతిన వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేయాలని తెలిపారు. వర్షాకాలంను దృష్టిలో పెటుకొని, పనులు వేగవంతం చేయాలని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని పేర్కొన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడ దని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతలు, నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా సన్నద్ధం కావాలన్నారు. అదేవిధంగా జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు సమన్వయంతో పని చేసి పనులలో పురోగతి సాధించా లని తెలియచేసారు. వరద నీటి కాల్వ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఈ.ఈగోవర్ధన్ గౌడ్, ఏ.ఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, జలమండలి అధికారులు డీజీఎం నాగప్రియ, మేనేజర్ ప్రశాంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే..

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు నుండి తులసి వనం వరకు రూ.30 లక్షల అంచనా వ్యయంతో, జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పై మంజీర పైప్ లైన్ వాల్వ్‌లు అడ్డంకిగా మారడం వలన, రోడ్డు విస్తరణకు అడ్డంకిగా మారిందన్నారు. జలమండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, వాల్వ్‌ను రోడ్డు పక్కకు జరిపేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలియచేసారు. ఎన్నో ఏండ్ల ట్రాఫిక్ సమస్య నేటితో తీరుతుందన్నారు. ప్రజల సౌకర్యార్థం, ప్రజావసరాల దృష్ట్యా, మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. రోడ్డు విస్తరణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని ఎమ్మెల్యే అధికారులకు తెలియచేసారు. రోడ్డు విస్తరణ వలన ట్రాఫిక్ తగ్గి, సమయం, వాహనాల ఇంధనం తగ్గునని, ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని పేర్కొన్నారు. రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక ఫ్లై ఓవర్‌లు, రోడ్లు, లింక్ రోడ్లు పూర్తి చేశామని తెలియ చేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తులా కృషి చేస్తానని, శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానాని ఎమ్మెల్యే తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో అధికారులు ఈ.ఈ గోవర్ధన్ గౌడ్, ఏ.ఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, జలమండలి అధికారులు డీజీఎం నాగప్రియ, మేనేజర్ ప్రశాంతి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్,శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, రాజిరెడ్డి, విష్ణు, అర్జున్, ఇంతియాజ్, ధనుంజయ్, మదన్ కుమార్, శ్రీకాంత్, లక్ష్మణ్ కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఆదినారాయణకు సన్మానం

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక
- కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, డీఈఓలతో సన్మానం, సర్టిఫికెట్ అందజేత



నవతెలంగాణ-దుండిగల్
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో "ఉపాధ్యాయుల దినం"పురస్కరించుకొని .ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రయివేటు పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక చేశారు. ప్రయివేటు పాఠశాలలో 4గురులో ఒకరైనా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్‌కు చెందిన శ్రీ విద్యా భారతి హైస్కూల్ కరస్పాండెంట్ యు ఆదినారాయణ ఎంఏ, బిఈడి ఎంపిక కావడం జరిగింది. ఈ మేరకు గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఐఏఎస్, చేతులమీదుగా డిప్యూటీ కలెక్టర్ విజయేందర్, డిఈఓ విజయ రాణిలతో కలిసి ఆదినారాయణను సన్మానించి, సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సంఘం నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కాలడేరా పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వెంకటరెడ్డి సార్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ పాఠశాలను పూర్తి అభివృద్ధి స్థాయికి తీసుకోవచ్చారని వారి సేవలను గుర్తు చేశారు. పాఠశాలకు తను చేసిన ఈ సహాయ సహకారాన్ని ఎన్నడూ మరువలేనిదని, పాఠశాలకు తాను చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు అంజనేశ్వర్ రావు, బాల్ భవన్ సూపరిటెండెంట్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు నిర్మల, సుజాత, అమరావతి, సమత, పిల్లలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా భారతీయ విద్యాభవన్ పాఠశాలలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీత కార్యక్రమంలో జీపీఎస్ కాలడేరా పాఠశాల విద్యార్థులు స్వాగతం, బంజారా(లంబాడి) అనే పాటలకు సాంస్కృతిక కళను ప్రదర్శించారు. దీనిని ఉన్నత విద్యాధికారులు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఈవోలు రాధాకృష్ణ, విజయలక్ష్మి, డిప్యూటీ ఐవోఎస్ వరప్రసాద్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజనేశ్వరరావు, బాల్ భవన్ సూపరిటెండెంట్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు నిర్మల, సుజాత, అమరావతి, సమత పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

సర్వేపల్లి ఆశయాలను ఆదర్శంగా తీసుకోండి

- ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

సర్వేపల్లి రాధాకష్ణ ఆశయాలను ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. గురువారం ట్రైబల్ బోయన్‌పల్లిలోన గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు, ఉత్తమ విద్యార్థులకు సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక టీచర్ నుండి దేశ రాష్ట్రపతి వరకు వెళ్లారంటే ఎంతో కృషి పట్టుదలతో పనిచేశారో గుర్తుచేసుకోవాలి అన్నారు. ఒక టీచర్ గా చదువు చెబుతూ సమాజాన్ని మంచి దారి వైపు నడిపించారన్నారు, అలాగే ఆయనకు అత్యునత పురస్కారాలు వద్దని తన పుట్టినరోజుని ఉపాధ్యాయుల దినోత్సవంగా పెట్టాలని ఒక రాష్ట్రపతిగా ఉంటూ కూడా ఒక ఉపాధ్యాయుడిగా మాత్రమే ఆలోచించిన గొప్ప వారని చెప్పారు. కాగా కార్యక్రమంలో విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కోటాజి, అడిషనల్ డైరెక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, చందన, బానోతులాల్, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

62 వేల మంది నుంచి రూ. 510 కోట్లు వసూలు

- మల్టీలెవల్ తరహాలో మోసం
- దర్యాప్తు వేగవంతం
- బాధితులు ఇంకా పెరిగే అవకాశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో మరో మల్టీలెవల్ మోసం బయటపడింది కొద్ది రోజుల క్రితం మాదాపూర్‌లో జరిగిన భారీ స్కామ్ సంచలనం రేపిన విషయం తెలిసిందే. తాజాగా హైదరాబాద్‌లో 62వేల మంది నుంచి రూ. 510 కోట్లు వసూలు చేసిన సంఘటన వెలుగు చూసింది. బాధితులు మాదాపూర్‌తోపాటు సీసీఎల్‌లో ఫిర్యాదు చేశారు. మాదాపూర్‌లో సమృద్ధి వశ్యం మూడో అంతస్తులో డీకేజెడ్ టెక్నాలజీస్ సంస్థను మహ్మద్ ఇక్బాల్, రాహిల్ నిర్వహిస్తుండగా ఇందులో బిలాల్, రమేష్, భాగ్యశ్రీలు వివిధ విభాగాల ప్రతినిధులుగా వ్యవహారించారు. తమ సంస్థకు డికోజో సొల్యూషన్స్ ప్రయివేటు లిమిటెడ్ అనే సంస్థకు అనుబంధమని ప్రచారం చేసుకున్నారు. ఆహార ధాన్యాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహోపకరణాలు తదితర వస్తువులు విక్రయిస్తున్నట్టు ప్రత్యేక వెబ్‌సైట్, యాప్‌ను రూపొందించారు. తమ వద్ద డిపాజిట్ చేస్తే వ్యాపారంలో పెట్టుబడి పెడుతామని, రెట్టింపు వస్తుందని నమ్మించారు. దాంతోపాటు ప్రతి నెలా 8 నుంచి 10 శాతం వడ్డీ ఇస్తామని నమ్మించారు. అంతేకాకుండా తమ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వస్తువులు కొనుగోలు చేసే వారికి సైతం 10 నుంచి 15 శాతం రాయితీ లభిస్తుందంటూ చెప్పడంతో భారీ సంఖ్యలో ఇందులో పెట్టుబడులు పెట్టారు. సుమారు 62 వేల మంది నుంచి రూ. 510 కోట్ల వరకు వసూళ్లు చేసిన నిందితులు పత్తాలేకుండా పోయారు. ఆందోళనకు గురైన బాధితులు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు విచారణను వేగవంతం చేశారు. నిందితుల కోసం గాలిస్తున్నారు. బాధితులు మరింత పెరిగే అవకాశముందని తెలుస్తోంది.

తిరుమలగిరిలో హైడ్రా కమిషనర్ పర్యటన



నవతెలంగాణ-కంటోన్మెంట్

చెరువుల పరిశీలనలో భాగంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పాత బోయిన్‌పల్లిలోని బోయిన్ చెరువును గురువారం పరిశీలించారు చెరువుకు ఆనుకుని ఉన్న కట్టడాలను కూడా ఆరా తీశారు. అంతేకాకుండా తిరుమలగిరిలో ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌ను కూడా ఆయన పరిశీలించారు ఫంక్షన్ హాల్ యజమానిని కలిసి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు అయితే ఇప్పటికే ఆ ఫంక్షన్ హాల్ బోయిన్ చెరువుకు అనుకుని ఉందని ఫిర్యాదు రావడంతో నివత్తి చేసుకునేందుకుగాను ఆయన సందర్శించారు అంతేకాకుండా సమీపంలో ఉన్న మురికి కాలువలను కూడా కమిషనర్ పరిశీలించారు. కాగా బోయిన్ చెరువులో ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన కట్టడాలను పరిశీలించారు. అలాగే హీరాని వారు నిర్మించుకున్న ఓ కమ్యూనిటీ హాల్‌ను కూడా సందర్శించి ఆ కట్టడం కూడా చెరువులో కబ్జా చేసి నిర్మాణం చేపట్టినట్టు గుర్తించారు. అలాగే సమీపంలో నిర్మితమైన మానస సరోవర్ అపార్ట్మెంట్లను గురించి కూడా ఆరా తీశారు. అది కూడా బోయిన్ చెరువు ఎఫ్‌టీఎల్ స్థలంలో కొంత నిర్మించినట్టు అధికారులు గుర్తించారు. హైడ్రా కమిషనర్‌తో పాటు బాలనగర్ ఎమ్మార్వో, తిరుమలగిరి ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.





భర్తతో గొడవ.. ముగ్గురు పిల్లలతో మహిళ అదృశ్యం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

భర్తతో గొడవపడి ముగ్గురు ఆడపిల్లలను తీసుకొని భార్య ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఎక్స్ ఆర్మీ ఉద్యోగి ఎస్. ఎన్. మూర్తి, సనత్‌నగర్ ఈఎస్ఐ హాస్పిటల్ లో సెక్యూరిటీ గార్డ్ గా పని చేస్తూ, తన భార్య కే జ్యోతి , ముగ్గురు ఆడపిల్లలు 11 ఏండ్ల మౌనిక, 10 ఏండ్ల నందిని, ఆరేండ్ల యాశస్వినితో కలిసి కార్మిక నగర్ లో నివసిస్తున్నాడు. ఈ నెల నాలుగో తారీఖున అతను ఉదయం ఐదున్నర గంటలకు సెక్యూరిటీ గార్డు డ్యూటీకి వెళ్లాడు. తిరిగి మూడున్నరకు ఇంటికి చేరుకున్నాడు. ఆ సమయంలో ఇంటికి తాళం వేసి ఉండగా చుట్టుపక్కల వారిని విచారించాడు. ఎలాంటి ఆచూకీ దొరకలేదు. మూడో తారీఖున రాత్రి భార్యతో చిన్నపాటి గొడవ జరిగిందని దాని వలన మనస్తాపం చెంది తన భార్య పిల్లలను తీసుకుని ఎక్కడికో వెళ్లిపోయి ఉంటుందని అనుమానిస్తూ మూర్తి మధుర నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తల్లి జ్యోతి ముగ్గురు ఆడపిల్లలు తెలుగు ,హిందీ, ఇంగ్లీష్ మాట్లాడతారని, ఎవరికైనా ఆచూకీ తెలిసిన యెడల ఎక్కడైనా వారిని గుర్తించిన యెడల వెంటనే మధురానగర్ ఇన్‌స్పెక్టర్ ఫోన్ నెంబర్ 8712661591కు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సబ్ ఇన్‌స్పెక్టర్ 8712661593కు లేదా మధుర నగర్ పోలీస్ స్టేషన్ నంబర్ 8712665188 కు కాల్ చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను ప్రతిష్టించాలి

- ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



నవతెలంగాణ-ఓయూ

పర్యావరణ పరిరక్షణకు ప్రాముఖ్యతను కల్పించాల్సి ఉందని, ప్రకతిని పరిరక్షిస్తేనే మానవాళి మనుగడ సాధ్యమని గుర్తించాలని ఎమ్మెల్యే మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో చేపట్టిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గురువారం సీతాఫలమండీలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మట్టి వినాయకులను బల్దియా అధికార యంత్రాంగం తయారు చేయించి ఉచితంగా అందించడం సంతోషకరమన్నారు. సికింద్రాబాద్ పరిధిలోని అన్ని మున్సిపల్ డివిజన్‌ల వార్డు కార్యాలయాల్లో మట్టి వినాయక ప్రతిమలను అందుబాటులో ఉంచి అందిందాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా వినాయక చవితి వేడుకలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. కార్పొరేటర్ సామల హేమ, అధికారులు, యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్, సమన్వయకర్త రాజా సుందర్, నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీడ్ గణేష్ ఆవిష్కరణ

తెనాలి డబల్ హార్స్ మినుప గుండ్ల సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన సీడ్ గణేష్ పర్యావరణ అనుకూల వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ గురువారం ప్రారంభించారు. కార్పొరేటర్ సామల హేమ, బీ.ఆర్. ఎస్. సీనియర్ నేత గుండవేని రాజేష్ గౌడ్, సంస్థ తెలంగాణా రాష్ట్ర మార్కెటింగ్ అధికారి జి.ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

మహా గణపతికి 75 అడుగుల కండువా

- పట్టు వస్త్రాలు, జంధ్యం, గరిక మాలను సమర్పించనున్న పద్మశాలి సంఘం..



నవతెలంగాణ - బంజారా హిల్స్...

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఖైరతాబాద్ మహాగణపతికి ఖైరతాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను సమర్పించనున్నట్టు సంఘం అధ్యక్షులు కడారి శ్రీధర్ తెలిపారు. గురువారం ఖైరతాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాగణపతికి సమర్పించనున్న పట్టు వస్త్రాలు, 75 అడుగుల కండువా, జంధ్యం, గరిక మాలను సంఘం ప్రధాన కార్యదర్శి ఏలే స్వామి, గౌరవ అధ్యక్షులు గుర్రం కొండయ్య లతో కలిసి ప్రదర్శించారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది నైపుణ్యవంతులైన చేనేత కళాకారులు పట్టు వస్త్రాలతో పాటు ఏకదంతునికి కండువా, జంజం, గరిక మాలను రూపొందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన ఉదయం రాజ్ దూత్ చౌరస్తా నుంచి సాంప్రదాయ కళాలనుత్యాలైన ఒగ్గు డోలు గుస్సాడీ నత్యం కోలాటాల నడుమ గుర్రపు బగ్గిలో ఊరేగింపుగా గణపతి చెంతకు తీసుకువస్తామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి, విశ్రాంత ఐఏఎస్ అధికారులు చిరంజీవులు, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కే. సురేంద్రమోహన్, ఐఏఎస్ అధికారి వెంకటేష్, హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వ ప్రసాద్, హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ రావిరాల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. విశిష్ట అతిథులుగా కొండా లక్ష్మణ్ ఉద్యానవన విశ్వవిద్యాలయ వీసీ నీరజా ప్రభాకర్, భాషా సాంఘిక శాఖ డైరెక్టర్ మామిడి హరికష్ణ, నిఖిల్ చక్రవర్తి, సంతోష్, శ్రీధర్ శంకరయ్య లక్ష్మీనారాయణ, రాజేశం, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ ఐ అండ్ పీ ఆర్ మాజీ డైరెక్టర్ రాజమౌళి పాల్గొంటారని చెప్పారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

బీసీ నేత జాజుల లింగం గౌడ్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథిని ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి, ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కావున కులగణన నిర్వహించి 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలని అన్నారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నా కులగణన గురించి మాట్లాడడం లేదని చెప్పారు. పేరుకే అసెంబ్లీలో కులగణన చేస్తామని ప్రకటించి జీ వో 26 తీసుకువచ్చి 150 కోట్ల రూపాయల బడ్జెట్ కేటయించారని.. కానీ కులగణన దిశగా అడుగులు పడడం లేదన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మంజుల



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఘట్‌కేసర్ మండలం ఎంపీపీఎస్ మైసమ్మ గుట్ట పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పసుల మంజుల(ఎస్జీటీ) గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రో, డీఈవో విజయ కుమారి చేతుల మీదుగా అందుకున్నారు. బోధనలో ఆదర్శవంతమైన ప్రతిభ కనబర్చినందుకుగాను అందుకున్నారు.



సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ కొల్లాపూర్ లక్ష్మణ్ ఇటీవల అనారోగ్య సమస్యతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర యువ నాయకులు మర్రి పురురవ రెడ్డి గురువారం బేగంపేట్ డివిజన్‌లోని పాటిగడ్డలో ఉన్న వారి ఇంటికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ కొంత ఆర్థిక సహాయం అందజేశారు. నవతెలంగాణ-బేగంపేట్

ట్యాంక్ బండ్ మీద చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- జనగామ జిల్లాకు ఐలమ్మ పేరు ప్రకటించాలి
- తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం డిమాండ్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అదేవిధంగా జనగామ జిల్లాకు ఐలమ్మ పేరు ప్రకటించాలని రజక వృత్తిదారుల సంఘం అమీర్‌పేట్ డివిజన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బి కే గూడ పార్కులో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న హైదరా బాద్ జిల్లా నాయకులు కే యాదగిరి, రాపర్తి అశోక్ మాటా ్లడుతూ రజకులకు రక్షణ చట్టం చేయాలని కోరారు. ఈనెల పది నుంచి 26 వరకు ఐలమ్మ వర్ధంతి, జయంతి ఉత్సవాలు జరుపుకోవాలని తెలంగాణ రజక సంఘం తెలిపిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రజకులను ఓట్ల కోసం ఎలక్షన్లకు తిప్పుకోవడానికి తప్పితే తమ సమస్యల పరిష్కారం కోసం పనిచేయడం లేదని, కావున రజకుల హక్కుల కోసం రజక వత్తిదారులందరు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం అమీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు సింహాచలం, కార్యదర్శి శ్రీనివాస్, వెంకన్న ,రాంబాబు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలి

- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. యూసుఫ్ గూడా డివిజన్‌లోని లేబర్ అడ్డా వద్ద మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇండ్లల్లో చిన్న మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజించాలని, ఇంట్లోనే నిమజ్జనం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక మంలో యూసఫ్ గూడా డివిజన్ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, జీహెచ్ఎంసీ ఏఎంసీ కమల్, డివిజన్ అధ్యక్షుడు సంతోష ముదిరాజ్,డివిజన్ ప్రధాన కార్యదర్శి అయిలపాక నర్సింగ్ దాస్, డివిజన్ నాయకులు ఖైసర్ జాన్, గీతా గౌడ్, అమ్మాజీ, నిర్మల, రమాదేవి,రజిని, సి హెచ్ సాయి లక్ష్మి ప్రసన్న, విమల, వేణుగోపాల్, సంతోష్, శరత్, హాజర్, ఫయీం, ధర్మారావు, తేజ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించిన
ఎస్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వివిధ మండలాల నుంచి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న టీచర్లు సునీత(జీహెచ్ఎస్ మోండా మార్కెట్), ఇందిరా(జీపీఎస్ నెహ్రూ మెమోరియల్), శ్రీనివాస్(నాంపల్లి), రహీం(సైదాబాద్), ఈషా (బహదుర్‌పూర), విజయరాణి(జీపీఎస్ పాటిగడ్డ), విజయలక్ష్మి (జీహెచ్ఎస్, కళాసిగూడ), షఫీయుద్దీన్ జాఫర్, జీబీహెచ్ఎస్ 2వ లాన్సర్), మహమ్మద్ అబ్దుల్ రహీమ్ (జీపీఎస్ మురబ్ మొహల్లా), ఆసియా రేష్మా(జీహెచ్ఎస్ నాంపల్లి గాంధీ భవన్), అస్మా నాయబ్(జీహెచ్ఎస్ జీబీ గోషామహల్), అక్సా ఇమ్రానా(జీపీఎస్ నాంపల్లి నం-2), అర్షియా నహీద్(జీజీపీఎస్ 1వ లాన్సర్)లను ఎస్టీయూ టీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎండీ ఇష్తకారుద్దీన్, ప్రధాన కార్యదర్శి పి.రామ సుబ్బారావు అభినందించారు.



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చిలకలగూడ దూద్‌బావిలో విద్యార్థులు స్వయం పాలనలో ఉపాధ్యాయులుగా చేశారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులుగా చేసిన విద్యార్థులు వారి అనుభవాన్ని చెప్పారు. సభ ప్రారంభానికి ముందు ఉపాధ్యాయులు విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులుగా చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

మట్టి గణపతిని పూజించాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి పిలుపునిచ్చారు. తార్నాక డివిజన్ లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం లో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి వారు మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకోవడానికి మట్టి గణపతిని ప్రతిష్టించడమే ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతుల వాడకంతో పర్యావరణానికి నష్టం జరుగుతుందని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుభాష్, అధికారులు, పలువురు ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ : వినాయక చవితి సందర్భంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో బోరబండ బస్ స్టాండ్ వద్ద మట్టి వినాయకులను బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటి మేయర్ మొహమ్మద్ బాబా ఫసియుద్దిన్ సతిమణి హబీబా సుల్తాన పంపిణీ చేశారు. వార్డ్ ఆఫీసర్ విశ్వపతి, ఎస్ఎఫ్ఏలు, స్థానిక నాయకులు, నరసింహ, కవిత, దేవేందర్, లఖన్ నాయక్, మల్లేశ్, లక్ష్మమ్మ, లక్ష్మి, వైజయంతి, యాదమ్మ నర్స, రాము, తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట్ : మట్టి విగ్రహాలను పూజించాలని మహంకాళి ఏసీపీ సర్దార్ సింగ్ పిలుపునిచ్చారు. గురువారం రాంగోపాల్ పేట్ డివిజన్ సోమసుందరం వీధి లో మొక్కల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయకులను భక్తులకు అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపీ మాట్లాడుతూ.... పూర్వం మట్టి విగ్రహాలనే పూజించేవారని, ఆ సాంప్రదాయాన్ని కొనసాగించే విధంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన మక్తాల ఫౌండేషన్ వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మక్తాల జలంధర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రకతి పరిరక్షణ కోసం మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 సంవత్సరాల నుంచి ఉచిత మట్టి గణపతుల పంపిణీ చేస్తున్నామని, పీఓపీ ద్వారా తయారు చేసే విగ్రహాల వల్ల నీటి కాలుష్యం ఏర్పడడమే గాక జలాశయాలలో ఉండే జలచరులకు కూడా చేటు చేస్తుందని, ఆ జలచరులను తిన్న మనుషులకు కూడా ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. మట్టి వినాయకులను పూజిస్తూ పర్యావరణాన్ని రక్షించడం మన మానవాళి బాధ్యతగా మక్తాల ఫౌండేషన్ వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురాం, మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు గోపాలపురం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కర్ చారి, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ మాజీ ధర్మకర్త సదానంద్, వెంకటేశ్వర పెరుమాళ్ దేవస్థానం మాజీ ధర్మకర్త తేజ్ పాల్, ఫౌండేషన్ సభ్యులు సుబ్రహ్మణ్యం, శివ కుమార్ చారీ, శివరతన్, వెంకటేష్, పూర్ణ చందర్, రాజశేఖర్, ప్రకాష్, శ్రవణ్, వాణిశ్రీ, ప్రభు పాల్గొన్నారు.





రాచకొండ కమిషనరేట్‌లో భారీగా ఫోన్ల రికవరీ

- రూ.2కోట్ల విలువైన 591 ఫోన్లు బాధితులకు అందజేత
- ఈ ఏడాది 3213 సెల్‌ఫోన్లను రికవరీ చేశాం
- రాచకొండ సీపీ సుధీర్‌బాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రూ. 2కోట్ల విలువైన 591 ఖరీదైన సెల్‌ఫోన్లను రికవరీ చేశారు. నేరేడ్ మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ సుధీర్‌బాబు బాధితులకు సెల్‌ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. రోజురోజుకు అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో సెల్‌ఫోన్ల వినియోగం పెరిగిపోతోందని సీపీ తెలిపారు. కొందరు సులువుగా డబ్బులు సంపాదించాలని సెల్‌ఫోన్లను చోరీ చేస్తుండడంతోపాటు మరికొందరు బాధితుల చేతిలోనుంచి ఫోన్లను లాక్కెళ్లడం జరుగుతుందని వివరించారు. ఇంకొన్ని సందర్భాల్లో వినియోగదారులు సెల్‌ఫోన్లు పోగొట్టుకుంటే వాటిని ఇతరులు ఉపయోగిస్తున్నారని తెలిపారు. కొందరు స్నాచర్లు పోలీసులకు పట్టుబడకుండా ఐఎంఈఐ నెంబర్లను మార్చి విక్రయిస్తున్నారన్నారు. సెల్‌ఫోన్ల చోరీ చేస్తున్న ముఠాలపై ప్రత్యేక నిఘా వేశామని సీపీ తెలిపారు. సీసీఎస్, ఐటీ సెల్ విభాగం నేతృత్వంలో 'సీఇఐఆర్' పోర్టల్‌ను ఉపయోగించి 25 రోజుల్లోనే రూ.2కోట్ల విలువైన 591 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామన్నారు. సెల్‌ఫోన్లు బాధితులు ఫిర్యాదు రావడంతో ప్రత్యేక బృందాలను సైతం రంగంలోకి దించామన్నారు. ఎల్‌బీనగర్‌లో జోన్‌లో 339 సెల్‌ఫోన్లను రికవరీ చేయగా, భోనగిరిలో 103, మల్కాజ్‌గిరిలో 149 మొత్తం 591 సెల్‌ఫోన్లను రికవరీ చేశామని తెలిపారు. ఈ ఏడాది 3213 సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. ఎవరైనా సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నా, చోరీకి గురైనా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీపీ వీ.అరవింద్ బాబు, అదనపు డీసీపీ ఎం.శ్రీనివాసులు, ఎస్‌వోటీ, సీసీఎస్, ఎల్బీనగర్, మల్కాజ్‌గిరి, భోనగిరి జోన్ల పోలీసులు, ఐటీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

'ఆటో కార్మికుల సమస్యలపై రవాణా శాఖ మంత్రికి వినతి'



- దళిత జన సమితి కార్మిక విభాగం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల 50 వేలకు పైగా ఆటో కార్మికులు ఉన్నారని, కావున రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని తాము స్వాగతిస్తున్నామని, కానీ ఆ పథకంతో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తూ ఉపాధి పొందే ఎంతో మందికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపకపోవడం బాధాకరమని దళిత జన సమితి (డీజేఎస్) రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్, దళిత జన కార్మిక విభాగం (డీజేకేవీ) రాష్ట్ర ఇంచార్జ్ బొజ్జ రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం దళిత జన కార్మిక విభాగం నేతలు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం మంత్రిని శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేటు సంస్థలైన ఓలా, ఉబర్, రాపిడోలు వచ్చిన తర్వాత ఆటో కార్మికులకు గిరాకీలు సరిగ్గా లేక ఆటో ఈఎంఐలు, ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఆటో కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఆటో కార్మికుల ఉపాధి కోసం ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాలో నేరుగా రూ.10 వేలు జమ చేయాలని, కార్మికులకు ఉచిత వైద్యం, వారి పిల్లలకు ఉచిత విద్యతో పాటు వైద్యం అందజేయాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని, ఆటో మీటర్ చార్జీలను పెంచి ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందజేయాలని, రోడ్డు టాక్స్, ఆర్టీఏ పోలీస్ అధికారుల జరిమానాలు, వేధింపులు భరించలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఆటో కార్మికులకు వాటి నుండి ఉపశమనం కలిగించాలని కోరారు. ప్రైవేట్ ఫైనాన్సియర్ల ఆగడాలు అరికట్టాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ ధరలు తగ్గించాలని, వయస్సు పైబడ్డ ఆటో కార్మికులకు ప్రతి నెల రూ.5 వేల పెన్షన్ సదుపాయం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జన సమితి ఉప్పల్ నియోజక వర్గ మైనార్టీ సెల్ ఇంచార్జ్ సయ్యద్ మాజీద్, నాయకులు ఇప్పల కుమార్, పులి శ్రీకాంత్, సంజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి



- ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జీ. రామేశ్వర్‌రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గురు బ్రహ్మ.. గురు విష్ణు గురు దేవోమహేశ్వర.. అన్నారు పెద్దలు. మనకు విద్యాబుద్ధులు, చదువు సంస్కారం నేర్పించిన గురువు త్రిమూర్తులతో సమానం అన్నారని ఇంజనీరింగ్ సాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జీ. రామేశ్వర రావు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం కాలేజ్ సెమినార్ హాల్‌లో ఆయన మాట్లాడుతూ సృష్టిలో తలిదండ్రుల తరువాత గురువుకు మాత్రమే స్థానముందన్నారు. ఒక విత్తనం మహా వృక్షంగా ఎదిగినట్టు ఈ రోజు ఉన్నతస్థానాల్లో వున్న ప్రతిఒక్కరు కూడా చిన్ననాడు క్లాస్ రూమ్ దశనుండి కాలేజ్ చదువుల వరకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు మాత్రమే కారణమన్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు, లాయర్లు అందరూ కూడా ఉపాధ్యాయుల బోధనల వల్లనే ఎదిగారని గుర్తు చేశారు. ఉపాధ్యాయ వృత్తి హిమ శిఖరం కన్నా ఎత్తయినదని, ప్రపంచ అభివృద్ధిలో వారి పాత్ర గణనీయమైనదన్నారు. ఉపాధ్యాయుల త్యాగనిరతిని ప్రతి దేశం గౌరవిస్తుందని అందుకే చాలా ప్రపంచ దేశాలు తప్పనిసరిగా ఎదో ఒక రోజున ఉపాధ్యాయ దినోత్సవాలు జరుపుకుంటారన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినోత్సవం సందర్భంగా భారతదేశం మొత్తంలో జరిగే ఈ ఉపాధ్యాయ దినోత్సవం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాలో ప్రతి ఏటా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. సుమారు 40 ఏండ్ల కింద ప్రారంభించిన ఈ కాలేజ్‌లో లక్షలాది మంది అభ్యర్థులకు వివిధ విశ్వ విద్యాలయాలలో పనిచేస్తున్న ప్రొఫెసర్స్, డాక్టర్లతో పాటుగా కాలేజిలోని ఫ్యాకల్టీ ద్వారా కూడా ఎన్నో విషయాలకు సంబంధించిన శిక్షణ ఇస్తుంద న్నారు. ఈ సమావేశానికి ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్ర పటానికి ఆయన నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. జగన్ మోహన్ రెడ్డి, కాలేజీ చీఫ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డి.శ్రీధర్ బాబు, కాలేజి చీఫ్ పరిపాలనఅధికారి అమర్ నాథ్ మాట్లాడారు. ఉపాధ్యాయుడు మన చేతులు పట్టుకుని, మన తప్పులను సరిదిద్ది, మనల్ని మంచి పౌరులుగా మార్చే తత్వవేత్త, మార్గదర్శకుడు అంటారన్నారు. ఈ సమావేశంలో ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ కృష్ణ ప్రసాద్‌రావు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ చంద్రకళ, విద్యాసాగర్, రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, సాయి కిషోర్, అనితా అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

ఈషు పాన్ షాప్ నిర్వాహకుడిపై దాడికి దిగిన నిందితులు అరెస్ట్

నవతెలంగాణ-ముషీరాబాద్

ఇటీవల ముషీరాబాద్ నియోజకవర్గం బాగ్‌లింగంపల్లి లోని మూన్ కేఫ్ వద్దగల ఈషు పాన్‌షాప్ నిర్వాహకుడిపై తన బాకీ చెల్లించాలని అడిగినందుకు దాడికి పాల్పడిన నిందితులను చిక్కడపల్లి పోలీస్‌లు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్‌లింగంపల్లిలోని మూన్ కేఫ్ పక్కన అభిలాష్ అనే వ్యక్తి ఈషు పాన్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల ఒకటో తేదీన రాత్రి సమయంలో తన టీ మాస్టర్ మహమ్మద్ రఫిక్‌తో కలిసి తన షాప్ లో ఉండగా బాగ్‌లింగంపల్లిలో నివాసం ఉండే జి.నరేష్ అనే రెగ్యులర్ కస్టమర్ పాన్ షాప్ కి వచ్చి డబ్బులు ఇవ్వకుండా సిగరెట్ ప్యాక్ ఇవ్వమని అభిలాష్‌ని అడిగాడు. బదులుగా అతను తనకు చెల్లించాల్సిన రూ.8000ల బాకీని కట్టమని చెప్పటంతో నరేష్ ఇంకోసారి డబ్బులు అడిగితే చంపేస్తానని జులుం ప్రదర్శించి భయభ్రాంతులకు గురి చేయడంతో అభిలాష్ సిగరెట్ ప్యాక్ ఇచ్చాడు. ఇది జరిగిన కొద్దిసేపటి తర్వాత ఈ విషయం మనసులో పెట్టుకొని ఉద్దేశపూర్వకంగా సదరు నరేష్ అతని తమ్ముడైన జి.నవీన్ నాయుడు (చోటు) మరికొంతమంది స్నేహితులతో మద్యం సేవించి మరలా పాన్ షాప్ కి వచ్చి అసభ్యంగా బూతులు తిడుతూ టీ మాస్టర్ గా పనిచేస్తున్న మహమ్మద్ రఫిక్ నెల క్రితం నవీన్ నాయుడు (చోటు) దగ్గర రూ.2000లు అప్పుగా తీసుకొని ఇవ్వట్లేదని సాకుతో చోటు బండరాయిని తీసుకొని రఫిక్ తల పైన కొట్టి పాన్ షాప్ లోపలికి బలవంతంగా ఈడ్చుకెళ్లి చేతులతో ఇష్టం వచ్చినట్లు కొడుతూ తలతో కొడుతుండగా అడ్డుకోబోయిన అభిలాష్ పై కూడా దాడికి పాల్పడ్డారు. అలాగే షాప్‌లో ఉన్న ఇతర కస్టమర్స్ ని కూడా బెదిరించి కొట్టి పంపించారు. ఈ గొడవలో అభిలాష్ రఫిక్ ఇద్దరికీ గాయాలవడంతో వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి గురు వారం నిందితులను రిమాండ్ కు తరలించారు.



ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వివిధ మండలాల నుంచి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న టీచర్లు ఏ. సుధాకర్(జీహెచ్ఎస్ మాదన్నపేట), షేక్ నఫీసా(జీపీఎస్ ఎల్లారెడ్డి గూడ), వి.డి సత్యనారాయణ రెడ్డి (జీహెచ్ఎస్ అడ్డగుట్ట), కె.అఖిల దేవి (జీహెచ్ఎస్, బీకే గూడ), తుమ్మ ప్రమీల(సెయింట్ పౌయిస్ స్కూల్), బీరం సునీల్ కుమార్(జీజీహెచ్ఎస్ కాచిగూడ)లను టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జి.రాజారావు, ప్రధాన కార్యదర్శి ఏ.శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులు ఈ.నాగరాజు, జిల్లా కార్యదర్శి భాషా, కమిటీ సభ్యులు హేమలత, లావణ్య తదితరులు పాల్గొని అభినందించారు.



ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించిన పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వివిధ మండలాల నుంచి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న టీచర్లు దేవేందర్ రెడ్డి(జీహెచ్ఎస్ లాలా పేట), సురేందర్ గౌడ్(జీహెచ్ఎస్ రాజ్‌భవన్), అశోక్ కుమార్ (జీహెచ్ఎస్ బండి మేట్), శ్రీనివాస్(జీహెచ్ఎస్ ముషీరాబాద్), రేణుక(జీపీఎస్ శ్రీరాంనగర్)లను పీఆర్‌టీ యూటీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బి. మధు సూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.తిరుపతి రెడ్డి అభినందించారు.

నవతెలంగాణ

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

16

శుక్రవారం | సెప్టెంబర్ 06, 2024 | www.navatelangana.com



వినాయక చవితి నిమజ్జన ఏర్పాట్ల కోసం కాప్రా, చర్లపల్లి చెరువులను మేయర్ గద్వాల విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , జెడ్‌సీ హేమంత్ పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని, ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆయన తెలిపారు. చెరువుల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డీసీ జగన్, ఉప్పల్ డీసీ అంజనేయులు , ఏసీపీ, సీఐ , కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



విజయ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సాంప్రదాయ గురు వందన కార్యక్రమం ద్వారా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె. రాజేశ్వర్, డైరెక్టర్ కె. వీణ, ప్రిన్సిపాల్ డి. వెంగబాబు హాజరై వేడుకల నిర్వహణలో, పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గౌరవం, అభిమానానికి ప్రతీకగా ప్రార్థనలు చేసి, గురు వందనం చేస్తూ తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు అంకితం చేసిన నత్యంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమంతో కార్యక్రమం ముగిసింది.

నవతెలంగాణ-కాప్రా

అక్కడ అనుమతులవసరం లేదంట..!

- ప్లాటో చోటా...పట్టా మరోచోటా
- టౌన్ ప్లానింగ్ ఉన్నా లేనట్టే
- టీఎస్ బీ పాస్ కొత్త భాష్యం నేర్పుతున్న బోడుప్పల్ కార్పొరేషన్ అధికారులు

నవతెలంగాణ-బోడుప్పల్

2019 నూతన పురపాలక చట్టం ప్రకారం కార్పోరేషన్ అనుమతులు లేకుండా ఎక్కడా నిర్మాణాలు చేపట్టినా నిర్మాణాలపై కఠిన చర్యలు ఉంటాయి. ఎవరైనా తమ స్థలంలో నిర్మాణం చేపడితే అది ఎంత స్థలమైన ఉదాహరణకు 70 గజాల లోపు స్థలంలో నిర్మాణం చేపట్టాలంటే దానికి కేవలం రూపాయి మాత్రమే చెల్లించి అనుమతులు పొందే వెసులుబాటు కల్పించింది. అనుమతులు కావాలనుకునే వారు సదరు స్థలానికి సంబంధించిన దస్తావేజులు సంబంధిత కార్యాలయంలో సమర్పించి అనుమతులు పొందాలనేది అ చట్టం సారాంశం కానీ బోడుప్పల్ కార్పొరేషన్‌లో మాత్రం సదరు చట్టానికి కొత్త భాష్యం నేర్పుతున్నారు అధికారులు.



పట్టా ఓచోటా ప్లాట్ మరోచోటా..

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న వారికి గత సర్కారు జీవో 58,59 ప్రకారం క్రమబద్ధీకరణ చేసి తెలంగాణ పట్టాలు అందజేసింది. అంత వరకు బాగానే ఉంది ఇక్కడే కొందరు భూ కబ్జాదారులు తెలంగాణ ఇంటి పట్టాలను దుర్వినియోగం చేస్తూ ఒక చోటా వచ్చిన పట్టాను మరో చోట చేపట్టే నిర్మాణాలను చూపిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు.ఒక వేళ తెలంగాణ పట్టా ఉన్నా చేపట్టబోవు నిర్మాణానికి తప్పనిసరిగా టీబీపాస్ ప్రకారం నిర్మాణం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ బోడుప్పల్ కార్పొరేషన్ లో అలా జరగడం లేదు. పాత ఇండ్ల స్థానంలో కొత్త ఇండ్ల నిర్మాణం చేస్తున్నామని భూకాయించడం, అధికారులను మేనేజ్ చేయడం లాంటి కార్యక్రమలతో అసలు అనుమతులు తీసుకోవాలనే విషయాన్నే మరిచిపోవడంతో ఇక్కడ కబ్జాదారులకు కలిసి వస్తుంది.

టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఏం చేస్తున్నారు మరీ..

నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ శాఖలో అధికారులతో పాటు పదుల సంఖ్యలో ఉన్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది పర్యవేక్షణ లోపం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేపట్టిన నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా లేవా అనేది ఎక్కడ పర్యవేక్షించడం లేదు కదా.. 60 గజాల లోపే కదా దానికి అనుమతి అవసరం లేదంటూ ఎదురు సమాధానాలు చెప్పడం పరిపాటిగా మారింది. అసలు అనుమతులు ఎందుకు తీసుకోవాలో అనుమతి లేని నిర్మాణాల వల్ల జరిగే నష్టాలను వివరించి ప్రజలను చైతన్యవంతం చేయాల్సింది పోయి వారే తమకేం తెల్వదు అనే రీతిలో ఉంది టౌన్ ప్లానింగ్ సిబ్బంది పని తీరు...

టీఎస్ బీపాస్ ప్రకారం అనుమతులు ఉండాల్సిందే...

ఎన్ని గజాల స్థలమైన సదరు నిర్మాణానికి టీఎస్ బీపాస్ ప్రకారం నిర్మాణపు అనుమతులు పొందాల్సిందే.కార్పోరేషన్ పరిధిలో 70 గజాల లోపు చేపట్టే నిర్మాణాలను రూపాయి నామమాత్రపు ఫీజు చెల్లించి అనుమతులు పొందాలి. పట్టా ఒక చోటా ఉండి ప్లాట్ మరో చోట నిర్మాణం చేపడితే ఖచ్చితంగా చర్యలు ఉంటాయి. అదే విధంగా పాత ఇంటి స్థానంలో కొత్తగా చేపట్టే నిర్మాణాలకు తప్పనిసరిగా అనుమతులు పొందాలి. లేని పక్షంలో వాటిపై దర్యాప్తు జరిపి తగు చర్యలు తీసుకుంటాం.

-జీ.రామలింగం, కమిషనర్ బోడుప్పల్ నగర పాలక సంస్థ.

గురువుల కృషి వెలకట్టలేనిది



- డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్
- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జవహర్ నగర్

సమాజంలోని విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల కృషి వెలకట్టలేనిదని డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఆయన పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు... శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే, గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు అన్నారు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారని గుర్తు చేశారు. పాఠశాలలోని ప్రతి విద్యార్థిని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని చెప్పారు. విద్యార్థుల్లో భయాలను పోగొట్టి, ఆత్మ విశ్వాసాన్ని నింపి సమాజంలో నిలబెట్టాలని.. జ్ఞానాన్నే కాదు విలువలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగ శ్రీమన్నారాయణ, ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ అజామొయినుద్దీన్, ఉపాధ్యాయులు రాజేందర్, ఉషరాణి, మల్లికార్జున్ రావు, కొండయ్య, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చెయ్యాలి



- మేయర్ విజయలక్ష్మి

నవతెలంగాణ-ఉప్పల్

గణేష్ ఉత్సవాలను, పురస్కరించుకొని, గణేష్ ఉత్సవాలు ప్రజలందరూ దిగ్విజయవంతంగా విజయవంతంగా, జరుపుకోవాలని, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎప్పటికప్పుడు సహాయ సహకార అందించాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. గురువారం ఉప్పల్‌లోని నల్ల చెరువు సమీపంలోని గణేష్ నిమజ్జన కొలనును డిప్యూటీ మేయర్ శ్రీలత, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు.

ఉప్పల్ మేయర్ పర్యటనలో స్వల్ప వాగ్వాదం..

ఉప్పల్‌లో నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మి, నల్ల చెరువు సందర్శనలో భాగంగా అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. మేయర్ వెంటనే కల్పించుకొని ఇరువర్గాలను సముదాయించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఈఈ నాగేందర్ పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపల్ చైర్మెన్ ప్రాథమిక పాఠశాల, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ మాతృదేవో భవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, తల్లి దండ్రుల తర్వాత అంతటి ప్రేమను రాగాలు పంచి విద్యా బోధనలను నేర్పేవారు కేవలం గురువులు అన్నారు. అటువంటి వారిని ఈరోజు సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ , కౌన్సిలర్ బిజినెస్ శ్రీనివాస్ గౌడ్ ఆర్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

నాగారం సెరినిటీలో ఉపాధ్యాయ దినోత్సవం..

మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దిటంలో గురువు కృషి వెలకట్టలేనిదని, అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం జరుపు కోవడం అదృష్టం అని నాగారం సెరినిటి పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత పేర్కొన్నారు. పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ ఆదియుగం నుంచి ఆధునిక యుగం వరకు ఆయనే రుషి.. జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు...సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు... ఆయనెవరో కాదు మనందరికీ విద్యాబుద్ధులు నేర్పే గురువు అన్నారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.....గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు.ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు అన్నారు. గురువులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ ఆల్వాల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..

ఆల్వాల్ : లయన్స్ క్లబ్ ఆఫ్ అల్వాల్ ఆధ్వర్యంలో అల్వాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ ఆల్వాల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన జీహెచ్ఎం డీఆర్ జ్యోతి రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆమెతోపాటు లక్ష్మమ్మ లక్ష్మణ్, వెంకటయ్య, రమాదేవి రామకృష్ణ, కామేశ్వరి, సంగీత ,మెహర్ వాణి, గోదావరిలను సత్కరించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ అల్వాల్ నుంచి లయన్ జయంతి ,లయన్ సత్యనారాయణ లయన్ రవీంద్రన్, లయన్ అనిల్ రాజు, లయన్ కిష్టయ్య, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్రైస్తవ పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన గ్రంథాలయ చైర్మెన్





నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఏఎస్ రావు నగర్ సాయినాధపురంలోని ప్రశాంత్ గార్డెన్ లో గురువారం బ్యూటిఫుల్ బుక్స్ చెన్నై వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రైస్తవ పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర లైబ్రరీస్ చైర్మెన్ డాక్టర్ మహమ్మద్ రియాజ్ హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభకు అతిథులుగా రిటైర్డ్ అడిషనల్ డీజీపీ డాక్టర్ కూచిపూడి బాబురావు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ బి ఎక్సకీల్‌లు పాల్గొనగా, రాష్ట్ర పాస్టర్ ఎల్ఈఎఫ్) బ్రదర్ అబ్రహం ప్రార్థన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్స్ టీ జేఏసీ చైర్మెన్(మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) డాక్టర్ కే.బి. నాగమయ్య, రెవ డాక్టర్ జీచారయ్య మాట్లాడుతూ పుస్తకాలఉపయోగాలు, పిల్లలకు పుస్తకాలు చదవడం అలవాటు చేయాలని, పుస్తకాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. పుస్తక ప్రదర్శనలో బైబిల్స్, కామెంటరీస్, చిన్నపిల్లల బైబిల్స్ కదల పుస్తకాలు, భక్తుల జీవిత చరిత్రలు, అనేక రకాలైన డెకరేటింగ్స్ ఐటమ్స్ ఉంటాయని, ఈ పుస్తక ప్రదర్శనను సెప్టెంబర్ 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవ జాసన్ డేవిడ్, రెవ డాక్టర్ నవీన్ చిత్తయి పాల్గొన్నారు.

మోతులకుంట చెరువుకు మరమ్మతులు చేపట్టాలి

- పూడూరు గ్రామస్తులు

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండలం పూడూరు గ్రామంలోని మోతులకుంట చెరువుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు మార్కంటి నాగరాజు, నీరుడి శ్రీరామ్, మేకల కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ గతంలో సైతం ఇరిగేషన్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఇర్షద్ దృష్టికి తీసుకెళ్లగా తూతూ మంత్రంగా వచ్చి పరిశీలించి వెళ్లిపోయారని విమర్శించారు. చెరువు తూము లీకేజీ అయ్యి దిగువన ఉన్న తమ పంట పొలాలు దెబ్బతింటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మోతులకుంట చెరువు అలుగును కొంతమంది ప్రయవేటు వ్యక్తులు కబ్జా చేయడం వలనే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపిసున్నారు. ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తూము లీకేజీ అయినా, అలుగు కబ్జా చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. తూము లీకేజ్ అవడం వల్ల చెరువులో వదిలిన చేప పిల్లలు చనిపోతున్నా యని పలువురు మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేశారన్నారు. ఇప్పటికైనా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇరిగేషన్ ఏఈ నిఖిత స్పందించి చెరువు అలుగు కబ్జాలపై,తూము లీకేజీలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



మట్టి గణపతులను పెడదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం...



మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్



డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా

- కాలనీకి ఒక్క గణపతి మండపాన్నే ఏర్పాటు చేసుకోండి
- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్

నవతెలంగాణ-జవహర్ నగర్

మట్టి గణపతులను పెట్టి, పర్యావరణాన్ని కాపాడుదామని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ వీలైనంతవరకు కాలనీకి ఒక్క మండపాన్ని ఏర్పాటు చేసుకోని పూజలు నిర్వహించుకోవాలని కోరారు. పర్యావరణానికి అనుకూల మైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకుని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలతో నీటి కాలుష్యం పెరుగుతుందని గుర్తు చేశారు. పండుగలు చాలా ఉత్సాహంగా సంప్రదాయ సంగీత వాయిద్యాలు, దుస్తులు, మన వైభవాన్ని చాటి చెప్పే తలపాగా వంటి వాటిని ధరించి, పెద్ద ఎత్తున జరుపుకోవాలన్నారు. అప్పుడే మన సనాతన సంస్కృతి నిలబడుతుందన్నారు.

మండపాల దగ్గర సినిమా పాటలు, డీజేలకు బదులుగా హిందూ భక్తి పాటలు, సంగీతం, శ్లోకాలు పెట్టి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాలన్నారు. అనవసరపు హంగు ఆర్భాటాలకు దూరంగా ఉండాలన్నారు. కనీసం ఇప్పటి నుంచైనా నవరాత్రులు, మొదలైన పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకొని, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకొని ఇతరులకు మార్గదర్శకంగా ఉండాలని కోరారు.

ప్రతి ఒక్కరూ మట్టి గణేష్‌లనే పూజించాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలని ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య, ఆదిలీల ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీవాణి చందేల్ అన్నారు. శ్రీవాణి చందేల్ ఆధ్వర్యంలో గురువారం ఘట్కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో 100 మందికి ఉచితంగా మట్టి వినాయకులను చైర్ పర్సన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య, స్థానిక కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మైపాల్ గౌడ్, కౌన్సిలర్ సల్లూరి నాగ జ్యోతిలు ముఖ్య అతిథులుగా మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులు వాడి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలన్నారు. మట్టి వినాయకులనే మాత్రమే పూజించాలన్న నినాదాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ్, ఎన్ఎఫ్‌సి నగర్ వార్డు నెంబర్ 2 అధ్యక్షులు యాదగిరి రావు, ఎస్ ఎఫ్‌సీ నగర్ మహిళా నాయకురాలు మమతా శర్మ, ఆదిలీల ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి నల్ల నాగేంద్ర రావు, భబితారాణి, గజానంద్, బాల్రెడ్డి, నల్ల శివ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది : భీమిడీ జైపాల్ రెడ్డి



నవతెలంగాణ-శామీర్ పేట

సమాజంలోఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడీ జైపాల్ రెడ్డి అన్నారు. గురువారం తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వజ్జల శశాంత్ (బన్నీ)యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి బాలేశ్, ఉపాధ్యాయులు ఎన్ హరికృష్ణ రెడ్డి, యమ్ తిరుమల ప్రసాద్, యన్ ప్రశాంత్ నాయక్, యస్ రమేష్ చంద్ర, యమ్ శశి రేఖ, పావని సింధు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది



- కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని పీర్జాదిగూడ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం పునస్కరించుకొని పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 25వ డివిజన్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో డా,, సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రైమరీ, హైస్కూల్ ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎం కృష్ణయ్య, మంజులలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం పాఠశాలలోని విద్యా వాలంటరీలకు కార్పొరేటర్ తాను స్వంతంగా ఇస్తున్న వేతనాలను ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి,కాలనీవాసులు రవీందర్ చారి, మధు,రవీందర్ యాదవ్, భాను ప్రకాష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

విటమిన్ డీతో మానసిక ఆరోగ్యం

మానసిక ఆరోగ్యాన్ని ఎన్నో అంశాలు ప్రభావితం చేస్తాయి. అందులో విటమిన్ డీ కూడా ఒకటని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా విటమిన్ డీ అనగానే మనం ఎముకల ఆరోగ్యం గురించే ఆలోచిస్తాం. విటమిన్ డీతో. ఎముకలు గుల్లబారకుండా ఉంటాయనీ, శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిసిందే. అయితే ఇది మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరుస్తుం దని నిపుణులు చెబుతున్నారు. మెదడు ఆరోగ్యాన్ని కాపాడటంలో విటమిన్ డీ కీలక పాత్ర పోషిస్తుంది. మెదడు సక్రమంగా పనిచేయడానికి పలు రకాల న్యూరోస్టిరాయిడ్లను వాడకుంటుంది. వీటిలో విటమిన్‌డీ కూడా ఒకటి. మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడంలో డాపమైన్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే డోపమైన్ ఉత్పత్తయ్యే సబ్‌స్టాన్షియా నైగ్రాతో పాటు మెదడులోని కీలక భాగాల్లోనూ విటమిన్ డి గ్రాహకాలు ఉన్నట్లు పరిశోధనల్లో తేలింది. మానసిక సమస్యలను దూరం చేయడంలో ఈ విటమిన్‌కు ప్రత్యక్ష సంబంధం ఉంటుందని అనడానికి ఇదే నిదర్శన మని నిపుణులు చెబుతున్నారు. అందుకే కచ్చితంగా ఉదయం కాసేపుఎండలోఉండాలని నిపుణులు చెబుతున్నారు. ఎండలో ఉంటే మానసిక స్థితిని ప్రభావితం చేసే సెరటోనిన్ అనే హార్మోన్ కూడా ఉత్పత్తి అవుతుందని అంటున్నారు. దీనివల్ల కుంగు బాటు వంటి లక్షణాలు దూరమవు తాయి. కేవలం సూర్యరశ్మితో మాత్రమే కాకుండా తీసుకునే ఆహారం ద్వారా కూడా శరీరానికి కావాల్సిన విట మిన్‌డీ అందుతుంది. ముఖ్యంగా పాలు, పుట్టగొడు గులు, చేపలను ఆహారంలో భాగం చేసుకోవాలంటున్నారు.

ఇండియా ముద్దుబిడ్డ ప్రీతిపాల్





చిన్నతనం నుండే మెదడు పక్షవాతంతో బాధపడుతోంది. మెరుగైన వైద్యం కోసం తండ్రి చేయని ప్రయత్నం లేదు. అయినా ఫలితం లేదు. ఇక నా జీవితం ఇంతే అంటూ కుంగిపోలేదు. తానేంటో నిరూపించుకోవాలనుకుంది. ఆరోగ్యం సహకరించకపోయినా తన సత్తా చాటాలనుకొని అహర్నిశలూ శ్రమించింది. ఆమే 23 ఏండ్ల ప్రీతీ పాల్. ఇప్పుడు ఇండియాకు ముద్దుబిడ్డగా మారింది. దేశానికి పతకం అందించాలని కలలు కన్నది. తన కలను సాకారం చేసుకుని కేవలం 48 గంటల్లోనే రెండుసార్లు పారిస్ పారాలింపిక్స్‌లో భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసింది. 200 మీటర్ల రేసులో కాంస్యం గెలుచుకుంది, దీనితో పారాలింపిక్ గేమ్స్‌లో ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్‌లో భారతదేశం నుంచి రెండు పతకాలు సాధించిన మొదటి మహిళగా చరిత్ర సృష్టించిన ఆమె పరిచయం...



పారిస్ పారాలింపిక్స్‌లో చరిత్ర సృష్టించిన ప్రీతీ పాల్ విజయగాథ ఎందరికో ఆదర్శం. అయితే ఆమె ఈ ప్రయాణం అంత సులభం ఏమీ కాదు. ప్రీతి యూపీలోని ముజఫర్‌నగర్ జిల్లా హషంపూర్ గ్రామంలో 2000, సెప్టెంబరు 22న పుట్టింది. చిన్నప్పటి నుంచి సెరిబ్రల్ పాల్సీ(మెదడు పక్షవాతం) అనే వ్యాధితో బాధపడుతోంది. ప్రీతి తండ్రి అనిల్ కుమార్ పాల్ పాలు అమ్ముతూ కుటుంబాన్ని పోషించేవాడు. తన నలుగురు తోబుట్టువులలో ప్రీతి రెండవది.

అద్భుతాలు చేస్తున్న ప్రీతి

మీరట్‌లో ప్రీతికి మెరుగైన వైద్యం అందలేదు. దాంతో అనిల్ కుమార్ ఎలాగైనా తన కూతురు ఆరోగ్యం మెరుగుపడాలనే తపనతో మీరట్ నుంచి ఢిల్లీకి తీసుకుని వెళ్లి మరీ చికిత్స చేయించారు. అయినా పెద్దగా ప్రయోజనం కనిపించలేదు. ఇక చిన్నతనం నుండి తండ్రి కష్టాలు చూస్తూ పెరిగిన ప్రీతి జీవితంలో ఏదైనా సాధించాలని భావించింది. తన శారీక అభివృద్ధిలో ఎలాంటి మార్పూ రాదని ఆమె గ్రహించింది. తనని తాను మానసికంగా సిద్ధం చేసుకుంది. తనకు వచ్చిన దానినే శక్తిగా ఉపయోగించుకోవాలని నిర్ణయించుకుంది. ఈ నిర్ణయం తీసుకుని తన ప్రయాణం మొదలుపెట్టింది. కోచ్ గజేంద్ర సింగ్ వద్ద శిక్షణ తీసుకుంటూ నెమ్మదిగా జీవితంలో పురోగతి నిచ్చెనలను అధిరోహించడం ప్రారంభించింది.

పారిస్ కంటే ముందు

ప్రీతి టి35 విభాగంలో మహిళల 100 మీటర్లు, 200 మీటర్ల ఈవెంట్లలో పోటీ చేస్తుంది. 2024 వేసవి పారాలింపిక్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడానికి అర్హత సాధించింది. పారిస్ పారాలింపిక్స్‌లో భారత జెండాను ఎగురవేయడానికి ముందు ప్రీతి ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో కూడా తన పేరును లిఖించుకుంది. 2024లో జపాన్‌లో జరిగిన ఆ పోటీలో కాంస్య పతకాన్ని కూడా గెలుచుకుంది. ఇప్పుడు పారిస్ పారాలింపిక్స్‌లో ఒకదాని తర్వాత ఒకటి రెండు పతకాలు సాధించడం ద్వారా త్రివర్ణ పతకాన్ని రెండు సార్లు ఎగురవేసే అవకాశం లభించింది.

మానసిక ధైర్యంతో

మే 2024లో జపాన్‌లోని కోబేలో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లోనూ ఆమె కాంస్యం గెలుచుకుంది. మహిళల టి35 200 మీ. ఈవెంట్లో 30.49 సెకన్లలో సాధించి ఆమె ఒలింపిక్ కోటాను గెలుచుకుంది. అయితే చైనాలోని హాంగ్జౌలో జరిగిన 2022 ఆసియా పారా గేమ్స్‌లో రెండుసార్లు పతకాన్ని కోల్పోయింది. మార్చి 2024లో బెంగళూరులో జరిగిన దేశీయ 6వ ఇండియన్ ఓపెన్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో రెండు స్వర్ణాలు గెలుచుకుంది. ఇలా అనారోగ్యం ఆమెకు సహకరించకపోయినా మానసిక ధైర్యంతో విజయపథంలో ముందుకు సాగుతోంది. దేశానికి పతకాల వర్షం కురిపిస్తూ ఇండియాకు ముద్దుబిడ్డగా మారింది.

పెండ్లికి సమస్యలు వస్తాయన్నవారే...

ఓ చిన్న గ్రామంలో పాలు అమ్మే వ్యక్తి కూతురు ఇప్పుడు ఇండియాకే గర్వకారణంగా మారింది. తన కూతురు వికలాంగురాలు కనుక పెండ్లికి సమస్యలు వస్తాయని చాలా మంది తనతో బాధపడుతూ చెప్పేవారని ప్రీతి తండ్రి అనిల్ కుమార్ గుర్తు చేసుకున్నారు. అప్పుడు అలా మాట్లాడిన వారే పారిస్ ఒలింపిక్స్‌లో విజయం సాధించిన తర్వాత 'మీ అమ్మాయి చాలా బాగా ఆడింది' అంటూ తనకు చెబుతున్నారని పంచుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ట తన కూతురు మరింత పెంచేలా చేసింది అంటూ ఆయన ఎంతో గర్వంగా చెబుతున్నారు.

జనవరి 6న ఓటర్ల తుది జాబితా



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో తుది ఓటర్ల జాబితాను జనవరి 6, 2025న విడుదల చేస్తామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈఓ) సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఓటర్ల జాబితాలో తప్పుల సవరణ, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, తదితరాలను సరిచేయడానికి ఆయా పార్టీలకు చెందిన బూత్‌లెవల్ ఏజెంట్లతో కలిసి బీఎల్‌ఓ ఆగస్టు 20 నుంచి ఇంటింటి సర్వేను ప్రారంభించారని తెలిపారు. అందులో 35,356 మంది బూత్‌లెవల్ ఆఫీసర్లు పనిచేస్తున్నారని చెప్పారు. అనర్హుల ఓటర్లను, డూప్లికేషన్ ఓట్లను వారు గుర్తించి నియోజకవర్గ స్థాయి ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్తారన్నారు. కొత్త ఓటర్ల నమోదు, పేర్లలో తప్పుల సవరణ, ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ఓటర్‌గా మార్పు, తదితర సవరణలకు డిసెంబర్ 24 వరకు అవకాశం కల్పించినట్టు చెప్పారు. అక్టోబర్ 29న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని చెప్పారు. రాజకీయ పార్టీల నేతల నుంచి అభిప్రాయాలు తీసుకుని మార్పులు, చేర్పులు చేసి6 జనవరి, 2025న తుది జాబితాను విడుదల చేస్తామని ప్రకటించారు. 18 ఏండ్లు దాటిన ప్రతిఒక్కరూ తమ పేర్లను ఓటర్‌గా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఆయా పార్టీల ఏజెంట్లు కూడా గరిష్టం 30 కొత్త ఓటర్ల దరఖాస్తు ఫారాలను అందజేసేందుకు అవకాశం ఇచ్చామని తెలిపారు.

వార్డుల వారీగా ఓటర్ల జాబితాను తయారు చేయాలి

రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ఎన్నికల సంఘం తాజాగా ప్రచురించిన అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా వార్డుల వారీగా గ్రామ పంచాయతీ ఫొటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించారు. ఈ మేరకు గురువారం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాలు ఈ నెల తొమ్మిదిన, తుది ఓటర్ల జాబాతాను 21న ప్రచురించనున్నట్టు తెలిపారు.సవరించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13న గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితాను తయారు చేసి, వార్డుల విభజన సూచిస్తూ గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించాలని సూచించారు.18న జిలా ఎన్నికల అధికారులు జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించాలని తెలిపారు.19న మండల స్థాయిలో సంబంధిత ఎంపీడీవోల ద్వారా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించాలని సూచించారు. 14నుంచి 21 వరకు రూరల్ అసెంబ్లీ ఓటర్లను వార్డు, గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాలకు పునర్వ్యవస్థీకరణ కోసం అభ్యంతరాలు స్వీకరించాలని సూచించారు. 26న డీపీఓలు అభ్యంతరాలను పరిష్కరించాలన్నారు. 28న జిల్లా పంచాయతీ అధికారి ద్వారా వార్డు విభజనను సక్రమంగా సూచించే గ్రామ పంచాయతీల ఫొటో ఓటర్ల తుది జాబితాను ప్రకటించాలని తెలిపారు.ఫొటో ఓటర్ల జాబితా ప్రచురణకోసం కలెక్టర్లు, జిల్లా ఎన్నికల యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశించారు.

రోడ్డెక్కిన గురుకుల విద్యార్థులు

నవతెలంగాణ-గండిపేట్

తమకు పాత సిబ్బందే కావాలని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించొద్దని గురుకుల విద్యార్థులు రోడ్డెక్కి ఆందోళన చేశారు. గురుకులాల్లో ఉపాధ్యాయులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయ దినోత్సవం రోజున విద్యార్థులు నిరసన చేపట్టి సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా గౌలిదొడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలుర, బాలికలు వేరువేరుగా తమ కాలేజీల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థులు చదువుకునే గురుకులాల్లో సిబ్బందిని తొలగించి, పేదలకు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లితండ్రులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 6,500 మంది ఉపాధ్యాయులను తొలగించడం సరికాదన్నారు. వారిని తొలగించడంతో గురుకులాల్లో విద్య అస్తవ్యస్తంగా మారే ప్రమాదం ఉందన్నారు. ఐఐటీ, నీట్.. లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్న సిబ్బందిని తొలగించడం వల్ల పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత ఫ్యాకల్టీని తొలగించి, ఎలాంటి అనుభవం లేని వారిని కేటాయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే పాత ఫ్యాకల్టీని నియమించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



గౌలిదొడ్డి గురుకులంలోని బాలురు, బాలికల విద్యార్థులు, నార్సింగి గురుకులాల్లో విద్యార్థులు మొత్తం దాదాపు 600 మంది వరకు విద్యార్థులు చదువుకుంటున్నట్టు తెలిపారు. దాదాపు మూడు నెలల నుంచి ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించకుండా.. ఉన్న పళంగా వారిని తొలగించడం దారుణమన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులకు ఎలాంటి అనుభవం లేదని విద్యార్థులు ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది పేద విద్యార్థులు రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను తొలగించిన గురుకులాల రాష్ట్ర కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని, వెంటనే ఆ జీఓను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త వారిని తొలగించి, వారి స్థానంలో పాత వారినే కొనసాగించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

ఎస్సీ గురుకులాల కాంట్రాక్ట్ సిబ్బందిని తిరిగి నియమించాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకులాల్లో తొలగించిన టీచింగ్, ఇతర కాంట్రాక్ట్ సిబ్బందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల 2,260 మందిని పర్మినెంట్ సిబ్బందిని నియమించామని చెప్పి పాతవారిని తొలగించడం దారుణమని పేర్కొన్నారు. ఏండ్ల తరబడి అక్కడ పనిచేసిన కాంట్రాక్ట్ సిబ్బంది కుటుంబాలు నేడు రోడ్డున పడ్డాయని తెలిపారు. తక్కువ జీతభత్యాలతో, సకాలంలో జీతాలు ఇవ్వకపోయినా విధులు నిర్వహించిన వారిని తొలగించడం దారుణమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేలాది మందికి ఉద్యోగాలు ఇప్పించామని చెబుతూ మరోపక్క కాంట్రాక్ట్ వారిని తొలగించడం అన్యాయమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని తొలగించిన సాంఘిక సంక్షేమ గురుకులాల్లోని సిబ్బందిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.

గోసంరక్షణ పేరుతో చంపేస్తారా ?

(మొదటిపేజీ తరువాయి)

హామీ ఇచ్చారు.

నిస్సహాయ ఆవేదనలో ఆర్యన్ కుటుంబం

పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ ఎదుట ఆర్యన్ తండ్రి సియానంద్ మిశ్రా నిస్సహాయ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సీపీఐ(ఎం) బందంతో కలిసి బృందాకరత్ ఆర్యన్ ఇంటికి చేరుకున్నారు. గోడపై దండలు వేసిన ఆర్యన్ చిత్రం కింద కూర్చొని, తాము ఎదుర్కొన్న విషాదాన్ని బృందాకరత్‌కు మొదట మృతుడి సోదరుడు ఆదర్శ్ వివరించాడు. కుమారుడిని కోల్పోయిన తల్లి ఉమ ఇంకా కన్నీళు పెట్టుకుంటూనే ఉంది. ఆమెను బృందా ప్రేమపూర్వకంగా కౌగిలించుకోగా ఉమ ఏడుస్తూనే ఉన్నారు. ఆదర్శ్ మీడియాకు దూరంగా ఉండటంతో, ఆయన తండ్రి భావోద్వేగాలను ఆపుకోలేకపోయాడు. తన కుమారుడికి న్యాయం చేయాలని బృందాకరత్‌ను వేడుకున్నారు. "హర్యానా ప్రభుత్వం తమ కుమారుడికి న్యాయం చేస్తుందన్న ఆశ లేదు. సమాజం కూడా నిందితుడి వెంటే ఉంది. మేము ఒంటరిగా ఉన్నాం" అని బందాకు తెలిపారు.



ముస్లిం అనుకొని హత్య చేశారు. : తండ్రి సియానంద్

"ఆవు పేరుతో హిందూ-ముస్లిం విద్వేషాలు ఎందుకు పెంచుతున్నారు. ఆర్యన్ హిందువు. ఆయన అయోధ్యకు నడిచాడు. ఢిల్లీ జామా మసీదులో జరిగిన ఈద్ విందులో తన ముస్లిం స్నేహితులతో కలిసి భోజనం చేశాడు. వాళ్లిచ్చిన ఖర్జూరాలు, జీడిపప్పు ఇంటికి తెచ్చేవాడు. ముస్లిం వేడుకల్లో కూడా సంతోషంగా పాల్గొన్నాడు. ఆవు పేరుతో మనిషిని చంపే క్రూరత్వం అంతం కావాలి. గోరక్షకులకు మనుషులను చంపే స్వేచ్ఛ ఇచ్చింది ఎవరు? ప్రధాన నిందితుడు అనిల్ కౌశిక్ ఆర్యన్ ముస్లిం అని అనుకుంటున్నానని, అతను బ్రాహ్మణుడని తనకు తెలియదని చెప్పాడు. అంటే ముస్లింలను చంపడమేనా?" అని ఆయన ప్రశ్నించారు. నిందితుడు మంచివాడని, తప్పు చేశాడని పోలీసులు తనతో చెప్పారని సియానంద్ బృందాకు వెల్లడించాడు. పోలీసులు మౌనంగా ఉండమని చెప్పారు. కారు వెనుక సీటులో ఉన్న తన కుమారుడిని మాత్రమే రెండుసార్లు ఎలా కాల్చారని ప్రశ్నించగా, ఎవరి వద్దా సమాధానం లేదన్నారు. బృందా పర్యటన నుంచి తిరిగి వస్తుండగా సియానంద్ కుప్పకూలిపోయాడు. ఆయనను వెంటనే ఆస్పత్రిలో చేర్చారు. చాలా రోజులుగా తన తండ్రి భోజనం చేయడం లేదని ఆదర్శ్ చెప్పారు.

కేజ్రీవాల్ బెయిల్ పై తీర్పు రిజర్వ్

(మొదటిపేజీ తరువాయి)

విచారించింది. కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఇటీవల కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ సీఎం సమాజానికి ప్రమాదకరమేమి కాదని సుప్రీంకోర్టు పేర్కొందని, బెయిల్‌పై విడుదల చేయాలని రెండుసార్లు సుప్రీంకోర్టు, ఒకసారి ట్రయల్ కోర్టు ఆదేశించాయని ధర్మాసనానికి తెలిపారు. ఒకసారి ఎన్నికల ప్రచారం కోసం సుప్రీంకోర్టు ఆయనను బెయిల్‌పై విడుదల చేసిందని, మరోసారి ఈడీ కేసులో బెయిల్ లభించిందని చెప్పారు. కేజ్రీవాల్ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారని అన్నారు. రెండేండ్లుగా సీబీఐ ఆయనను అరెస్టు చేయలేదని, అయితే, జూన్ 26న మాత్రమే అరెస్టు చేసిందని ఆరోపించారు. కేజ్రీవాల్ అరెస్ట్ ఒకరకంగా ఇన్సురెన్స్ అరెస్ట్ అని ఆరోపించారు. సీబీఐ తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు వాదనలు వినిపించారు. కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. బెయిల్ కోసం మొదట ట్రయల్ కోర్టుకు వెళ్లాలని, నేరుగా సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడంపై అభ్యంతరం తెలిపారు. సీఎం ప్రత్యేకమైన వ్యక్తి అని, అందుకు భిన్నమైన పద్ధతిని అవలంబిస్తోన్నట్టు కనిపిస్తోందని పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. సీబీఐ అరెస్టును సవాల్ చేయడంతో పాటు రెండో పిటిషన్‌లో బెయిల్ కోసం అప్పీల్ చేశారు. ఇంతకు ముందు ఆగస్టు 5న ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది.

సెబీ చీఫ్‌పై ధిక్కార స్వరం

ముంబయి : అదానీ విదేశీ పెట్టుబడి సంస్థలతో అంటకాగుతున్నారనే తీవ్ర ఆరోపణలతో సతమతమవుతోన్న సెబీ చైర్‌పర్సన్ మాధబి పూరి బచ్‌కు.. తాజాగా సొంత ఉద్యోగుల నుంచే తీవ్ర వ్యతిరేకత వస్తోంది. మాధబి రాజీనామాను డిమాండ్ చేస్తూ 200 మందికి పైగా ఉద్యోగులు నిరసనకు దిగారు. సెబీలో విధి నిర్వహణ పరిస్థితులపై ఆమె పట్ల ఉద్యోగులు ఆర్థిక శాఖకు చేసిన ఫిర్యాదుపై సెబీ ఖండిస్తూ ప్రకటన చేసిన మరుసటి రోజే ఉద్యోగుల నుంచి మరింత ధిక్కారస్వరం రావడం విశేషం. గురువారం ముంబయిలోని సెబీ ప్రధాన కార్యాలయం ముందు దాదాపు రెండు గంటల పాటు నిరసన కొనసాగింది. నిరసన తర్వాత ఉద్యోగులు తిరిగి విధుల్లోకి వెళ్లారు.మాధబి నాయకత్వంలో పని సంస్కృతి పూర్తిగా దెబ్బతిందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఇటీవల ఆర్థిక మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. సమావేశాల్లో అరవడం, తిట్టడం, బహిరంగంగా అవమానించడం ఆనవాయితీగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ సభ్యులపై అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అవాస్తవ లక్ష్యాలను విధించడంతో తమ మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఉద్యోగులు ఆర్థిక శాఖకు రాసిన లేఖలో పేర్కొన్నారు. సెబీలో దాదాపు 1,000 మంది గ్రేడ్ ఎ, అంతకంటే ఎక్కువ (అసిస్టెంట్ మేనేజర్, అంతకంటే ఎక్కువ) అధికారులు ఉన్నారు. వారిలో సగం మంది అంటే దాదాపు 500 మంది ఆగస్టు 5న ఆర్థిక మంత్రిత్వ శాఖకు పంపిన లేఖపై సంతకం చేశారు.కాగా.. తమ ఫిర్యాదుపై ఉన్నతస్థాయి అధికారులు చేస్తున్న వక్రీకరణకు వ్యతిరేకంగా, తమ ఐక్యతను ప్రదర్శించడమే లక్ష్యంగా ఈ నిరసన చేపట్టినట్టు ఉద్యోగులు స్పష్టం చేశారు. సెబీ ఉద్యోగులపై అసత్యాలు ప్రచారం చేస్తూ విడుదల చేసిన పత్రికా ప్రకటనను ఉపసంహరించుకోవాలని.. సెబీ చైర్‌పర్సన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. సెబీ చరిత్రలోనే ఈ తరహాలో తమ బాస్‌పై అధికారులు లేఖ రాయడం తొలిసారి కాగా.. పైగా ప్రధాన కార్యాలయం ముందు నిరసనకు దిగడంతో పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

మరో రెండ్రోజులు వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

అనుబంధ ఆవర్తనం సగటు, సముద్ర మట్టం నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించింది. దీని ప్రభావంతో కొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులతో ఈదురుగాలులు వీచే అవకాశముందని హెచ్చరించింది.

కామ్రేడ్ ఆర్ఎస్ కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆర్ఎస్ మరణవార్త వినగానే... పలువురు ఉమ్మడి పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లా నేతలు, కార్యకర్తలు చించినాడకు బయలుదేరారు. ఆర్ఎస్ పార్థీవ దేహానికి శుక్రవారం ఉదయం 9 గంటలకు చించినాడలో అంత్యక్రియలు జరగనున్నాయి.

ఆర్ఎస్ మరణం తీరని లోటు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, పశ్చిమ గోదావరి జిల్లా పార్టీ ఉద్యమ నిర్మాత, మాజీ శాసనసభ్యులు ఆర్ సత్యనారాయణరాజు (97) మరణించడం బాధాకరమని ఆ పార్టీ తెలంగాణ కమిటీ తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని తెలిపింది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్ఎస్‌గా పేరుగాంచిన రుద్రరాజు సత్యనారాయణ విద్యార్థి ఉద్యమాల ద్వారా రాజకీయాల్లో ప్రవేశించారని తెలిపారు. సీపీఐ(ఎం)లో ఉమ్మడి రాష్ట్ర కమిటీ సభ్యునిగా పనిచేశారని గుర్తు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పార్టీ కార్యదర్శిగా, రైతు, వ్యవసాయ, కార్మిక ఉద్యమనేతగా నిత్యం ప్రజా సమస్యల మీద పనిచేశారని వివరించారు. అనేక భూపోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులుగా పనిచేశారని తెలిపారు. పలు ఉద్యమాలు, అనేక పోరాటాల్లో పాల్గొన్ని జైలు, అజ్ఞాత జీవితాన్ని అనుభవించిన నాయకుడు ఆర్ఎస్ అని పేర్కొన్నారు. ఉద్యమ జీవితంలోనూ, కుటుంబ జీవితంలోనూ అత్యంత ఆదర్శంగా గడిపారని వివరించారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటని తెలిపారు.



స్వైటెక్‌కు షాక్

- జెస్సికా చేతిలో పరాజయం
- సెమీస్‌లో జానిక్ సినర్, జాక్

యు.ఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

యు.ఎస్ ఓపెన్‌లో టైటిల్ ఫేవరేట్ల పరాజయం పరంపర కొనసాగుతుంది. మెన్స్ సింగిల్స్‌లో నొవాక్ జకోవిచ్, కార్లోస్ అల్కరాస్ క్వార్టర్స్‌కు ముందే ఇంటిముఖం పట్టగా.. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్ ఇగా స్వైటెక్ క్వార్టర్‌ఫైనల్లో బోల్తా పడింది. వరల్డ్ నం.6 జెస్సికా పెగులా చేతిలో వరుస సెట్లలో పరాజయం చవిచూసింది. రష్యా స్టార్ మెద్వదేవ్‌పై విజయంతో జానిక్ సినర్ సెమీఫైనల్లో ప్రవేశించాడు.

న్యూయార్క్ (అమెరికా)

వరల్డ్ నం.1, టాప్ సీడ్ ఇగా స్వైటెక్‌కు చుక్కెదురైంది. టైటిల్ వేటలో ఎదురు లేదు అనుకున్న తరుణంలో వరల్డ్ నం.6 జెస్సికా పెగులా నుంచి ఊహించిన షాక్ తగిలింది. మెన్స్ సింగిల్స్‌లో అమెరికా ఆటగాళ్లు అదరగొడుతుండగా.. అదే ట్రెండ్ మహిళల సింగిల్స్‌లో చూపించింది జెస్సికా. టాప్ సీడ్ స్వైటెక్‌పై 6-2, 6-4తో వరుస సెట్లలో విజయం సాధించింది. స్వైటెక్ టైటిల్ వేటకు గంటన్నర తెరదించిన జెస్సికా.. తన తొలి సర్వ్‌లోనే 77 శాతం పాయింట్లతో గెలుపు దిశగా నడిచింది. బ్రేక్ పాయింట్లను సొమ్ము చేసుకోవటంలోనూ స్వైటెక్ తడబడింది. జెస్సికా నాలుగు సార్లు స్వైటెక్ సర్వ్‌ను బ్రేక్ చేసి గేమ్ పాయింట్లు ఖాతాలో వేసుకోగా.. స్వైటెక్ ఆ పని ఒక్క సారి మాత్రమే చేయగలిగింది. స్వైటెక్‌తో పాటు సమానంగా జెస్సికా 12 విన్నర్లు కొట్టినా.. స్వైటెక్ 41 అనవసర తప్పిదాలు చేయగా, జెస్సికా 22 అనవసర తప్పిదాలతో సరిపెట్టింది. పాయింట్ల పరంగా 65-41తో స్వైటెక్‌పై జెస్సికా తిరుగులేని ఆధిపత్యం చూపించింది. స్వైటెక్‌పై విజయంతో జెస్సికా మహిళల సింగిల్స్ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. 13వ సీడ్ ఎమ్మా నవారో, జెస్సికా పెగులా యు.ఎస్ ఓపెన్ టైటిల్ రేసులో నిలిచిన అమెరికన్ అమ్మాయిలు. సెమీఫైనల్లో రెండో సీడ్ సబలెంకతో ఎమ్మా.. కరోలినా ముచోవాతో జెస్సికా ఢీకొట్టనున్నారు. అంతకుముందు జరిగిన మరో క్వార్టర్‌ఫైనల్లో బ్రెజిల్ భామ హదాద్‌పై కరోలినా ముచోవా గెలుపొందింది. 6-1, 6-4తో బ్రెజిల్ అమ్మాయిని ముచోవా చిత్తు చేసింది. రెండు ఏస్‌లు, నాలుగు బ్రేక్ పాయింట్లతో అదరగొట్టింది. పాయింట్ల పరంగా 59-43తో పైచేయి సాధించింది.



సెమీస్‌లో సినర్

పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్, ఇటలీ ఆటగాడు జానిక్ సినర్ సెమీఫైనల్లో అడుగుపెట్టాడు. ఐదో సీడ్, రష్యా స్టార్ డానిల్ మెద్వదేవ్‌పై సినర్ నాలుగు సెట్ల సమరంలో పైచేయి సాధించాడు. సుమారు మూడు గంటల పాటు సాగిన క్వార్టర్‌ఫైనల్లో 6-2, 1-6, 6-1, 6-4తో సినర్ గెలుపొందాడు. అన్నింటా మెద్వదేవ్‌పై పైచేయి సాధించిన సినర్ యు.ఎస్ ఓపెన్ సెమీస్‌కు చేరిన ఏకైక గ్రాండ్‌స్లామ్ విజేతగా నిలిచాడు. జాక్ డ్రాపర్, టేలర్ ఫ్రిట్జ్, ఫ్రాన్సెస్ టియఫెలు కెరీర్ తొలి గ్రాండ్‌స్లామ్ రేసులో నిలువగా.. ఆస్ట్రేలియా ఓపెన్ డిఫెండింగ్ చాంపియన్ సినర్ సూపర్ ఫామ్‌తో దూసుకొస్తున్నాడు. పాయింట్ల పరంగా 115-91తో మెద్వదేవ్‌పై పైచేయి సాధించిన సినర్.. విన్నర్ల పరంగా 31-30తో మెరుగైన ప్రదర్శన చేశాడు. మెద్వదేవ్ రెండు బ్రేక్ పాయింట్లు సాధించగా.. సినర్ ఐదు బ్రేక్ పాయింట్లతో మెరిశాడు. అంతకుముందు జరిగిన మరో క్వార్టర్‌ఫైనల్లో జాక్ డ్రాపర్ (బ్రిటన్) 6-3, 7-5, 6-2తో ఆసీస్ ఆటగాడు అలెక్స్‌పై వరుస సెట్లలో విజయం సాధించాడు. మెన్స్ సింగిల్స్ సెమీఫైనల్లో జానిక్ సినర్‌తో జాక్ డ్రాపర్.. టేలర్ ఫ్రిట్జ్‌తో ఫ్రాన్సెస్‌లు పోటీపడనున్నారు.

ఫైనల్లో హైదరాబాద్

బుచ్చిబాబు ఇన్విటేషనల్ టోర్నీ



చెన్నై : ఆల్ ఇండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ ఫైనల్‌కు చేరుకుంది. తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ (టిఎన్‌సీఏ) ప్రెసిడెంట్ ఎలెవన్‌పై హైదరాబాద్ 64 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 313/10 పరుగులు చేయగా టిఎన్‌సీఏ ప్రెసిడెంట్ ఎలెవన్ 327/10 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 273//9 పరుగులకు ఇన్నింగ్స్ డిక్లరేషన్ ప్రకటించింది. ఛేదనలో టిఎన్‌సీఏ ప్రెసిడెంట్ ఎలెవన్ చతికిల పడింది. 68.2 ఓవర్లలో 195 పరుగులకే కుప్పకూలింది. స్పిన్నర్లు తనయ్ త్యాగరాజన్ (5/62), అనికెత్ రెడ్డి (4/59) మాయజాలం ప్రదర్శించారు. మ్యాచ్‌లో 12 వికెట్ల మ్యాజిక్‌తో మెరిసిన హైదరాబాద్ స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. మరో సెమీఫైనల్లో టిఎన్‌సీఏ ఎలెవన్‌పై చత్తీస్‌గఢ్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం తేడాతో విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. టైటిల్ పోరులో హైదరాబాద్, చత్తీస్‌గఢ్ తలపడనున్నాయి.

జగన్ అభినందనలు : ఆల్ ఇండియా బుచ్చిబాబు టోర్నీలో ఫైనల్‌కు చేరుకుని 2024-25 క్రికెట్ సీజన్‌ను ఘనంగా మొదలెట్టిన హైదరాబాద్ జట్టును హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్‌రావు అభినందించారు. సుమారు రెండు దశాబ్దాల తర్వాత బుచ్చిబాబు టోర్నమెంట్‌లో హైదరాబాద్ టైటిల్ పోరుకు చేరటం హర్షనీయమని జగన్ తెలిపారు. హైదరాబాద్ క్రికెటర్లు, సహాయక సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడిన జగన్ వారికి అభినందనలు తెలిపారు.

ముషీర్ శతకం

ఇండియా-బి 202/7

అనంతపురం : యువ బ్యాటర్ ముషీర్ ఖాన్ (105 బ్యాటింగ్, 227 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లు) అద్భుత సెంచరీ సాధించాడు. అనంతపురంలోని ఆర్‌డీసీ స్పోర్ట్స్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న దులీప్ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్‌లో ఇండియా-ఏ బౌలర్ల దెబ్బకు ఇండియా-బి విలవిల్లాడింది. తొలి ఇన్నింగ్స్‌లో 94 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. ఈ సమయంలో టెయిలెండర్ నవదీప్ సైని (29 బ్యాటింగ్, 74 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి శతక భాగస్వామ్యం నమోదు చేసిన ముషీర్ ఖాన్ ఇండియా-బిను మెరుగైన స్కోరు దిశగా నడిపిస్తున్నాడు. యశస్వి జైస్వాల్ (30), అభిమన్యు ఈశ్వరన్ (13), సర్ఫరాజ్ ఖాన్ (9), రిషబ్ పంత్ (7), నితీశ్ కుమార్ రెడ్డి (0), వాషింగ్టన్ సుందర్ (0) నిరాశపరిచారు. ఇండియా-ఏ బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/39), ఆకాశ్ దీప్ (2/28), అవేశ్ ఖాన్ (2/42) రెండేసి వికెట్లు పడగొట్టారు.

మరో మ్యాచ్‌లో అక్షర్ పటేల్ ఆల్‌రౌండర్ ప్రదర్శన కనబరిచారు. ఇండియా-సి బౌలర్ల దెబ్బకు తొలుత ఇండియా-డి తొలి ఇన్నింగ్స్‌లో 164 పరుగులకే కుప్పకూలింది. అక్షర్ పటేల్ (86, 118 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్లు) అర్ధ సెంచరీతో ఇండియా-డిని ఆదుకున్నాడు. అతర్వ (4), యశ్ దూబె (10), శ్రేయస్ అయ్యర్ (9), దేవదత్ పడిక్కల్ (0), రికీ భుయ్ (4), శ్రీకర్ భరత్ (13) విఫలమయ్యారు. ఇండియా-సి బౌలర్లలో అన్షుల్ (2/47), విజయ్‌కుమార్ (3/19), హిమాన్షు (2/22) రాణించారు. ఇండియా-సి తొలి ఇన్నింగ్స్‌లో 91/4తో ఎదురీదుతోంది. అక్షర్ పటేల్ (2/16), హర్షిత్ రానా (2/13) టాప్ ఆర్డర్ కథ ముగించారు. రుతురాజ్ గైక్వాడ్ (5), సాయి సుదర్శన్ (7), ఆర్యన్ (12), రజత్ పాటిదార్ (13) అంచనాలను అందుకోలేకపోయారు.



రాయల్స్ కోచ్‌గా ద్రవిడ్!

త్వరలోనే అధికారిక ప్రకటన



బెంగళూర్ : భారత జట్టు మాజీ చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ మళ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లోకి అడుగుపెట్టనున్నాడు. మూడేండ్లు భారత చీఫ్ కోచ్‌గా పనిచేసిన రాహుల్ ద్రవిడ్.. జాతీయ జట్టు 11 ఏండ్ల ఐసీసీ టైటిల్ దాహం తీర్చిన సంగతి తెలిసిందే. 2025 ఐపీఎల్ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు రాహుల్ ద్రవిడ్ చీఫ్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. ఈ మేరకు రాజస్థాన్ రాయల్స్‌తో రాహుల్ ద్రవిడ్ ఒప్పందం కుదుర్చుకున్నట్టు సమాచారం. 2012, 2013 ఐపీఎల్ సీజన్లలో రాజస్థాన్ రాయల్స్‌కు కెప్టెన్సీ వహించిన రాహుల్ ద్రవిడ్.. 2014, 2015 సీజన్లకు ఆ జట్టుకు చీఫ్ కోచ్, మెంటార్‌గా సైతం వ్యవహరించాడు. రాజస్థాన్ రాయల్స్‌తో సుదీర్ఘ అనుబంధం, ఆ జట్టు కెప్టెన్ సంజు శాంసన్‌తో సత్సంబంధాలు ద్రవిడ్ పనిని తేలిక చేయనున్నాయి. ఇప్పటికే ఆటగాళ్ల రిటెన్షన్‌పై రాయల్స్ యాజమాన్యంతో ద్రవిడ్ చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. త్వరలోనే రాజస్థాన్ రాయల్స్ నుంచి చీఫ్ కోచ్ పదవిపై అధికారిక ప్రకటన వెలువడనుంది.



నాని

అర్జున్ సర్కార్‌గా నాని

రీసెంట్‌గా 'సరిపోదా శనివారం'తో హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్‌ని అందుకున్న హీరో నాని తన 32వ సినిమాతో మరో మైల్ స్టోన్ జర్నీ ప్రారంభించబోతున్నారు. నాని క్యారెక్టర్ పై స్నీక్ పీక్ అందిస్తూ, గ్రిప్పింగ్ గ్లింప్స్ ద్వారా ఈరోజు 'హిట్ : ది థర్డ్ కేస్' మూవీని అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని వాల్ పోస్టర్ సినిమా, యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు.
హంటర్స్ కమాండ్ గ్లింప్స్ హిట్ ఆఫీసర్ మంచు పర్వతాలలో కారు నడుపుతూ, అతనిని వెంబడిస్తున్న ఇద్దరు పోలీసు ఆఫీసర్స్‌తో ఇంట్రెస్టింగ్ నోట్‌తో ప్రారంభమైంది.
హిట్ ఆఫీసర్ డేంజర్‌లో ఉన్నారని ఒక అధికారి మరొకరు హెచ్చరించడంతో టెన్షన్ బిల్డ్ అయింది. అయితే తను దేజంర్‌లో లేడని, తనే డేంజర్ అని పోలీస్ ఆఫీసర్ చెప్పిన తర్వాత అర్జున్ సర్కార్‌గా నాని కనిపించడం టెర్రిఫిక్‌గా ఉంది. నాని సిగార్ తాగుతూ, కారు నడుపుతూ రక్తపు చేతులు, గొడ్డలితో స్టైలిష్ అండ్ ఫెరోషియస్‌గా కనిపించారు. అర్జున్ సర్కార్ క్యారెక్టర్‌లో ఆదరగొట్టారు. అర్జున్ సర్కార్ క్యారెక్టర్ చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతోంది.
హిట్ ఫ్రాంచైజీలో మోస్ట్ సక్సెస్ ఫుల్ మూవీస్‌ని అందించిన డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మరింత ప్రతిష్టాత్మకంగా ఉండనుంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది వేసవి కానుకగా మే 1న విడుదల చేయబోతున్నారు.

అంతకుమించి నవ్వుకుంటారు



ఫరియా అబ్దుల్లా

బ్లాక్ బస్టర్ 'మత్తు వదలరా'కు సీక్వెల్‌గా 'మత్తువదలారా2' ప్రేక్షకులని అలరించడానికి రెడీ అయ్యింది. శ్రీ సింహ కోడూరి లీడ్ రోల్‌లో నటించిన ఈ చిత్రానికి రితేష్ రానా దర్శకత్వం వహించారు.
ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈనెల 13న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ ఫరియా అబ్దుల్లా మీడియతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.
'ఇదొక మంచి థ్రిల్లర్. యాక్టర్స్ ట్రాజెడీ నుంచి కామెడీ జనరేట్ అవుతుంది. 'మత్తువదలారా' పార్ట్ 1 బిగ్ హిట్. సెకండ్ పార్ట్, ఫస్ట్ పార్ట్‌కి డిఫరెంట్‌గా ఉంటుంది. శ్రీసింహ, సత్య క్యారెక్టర్స్ డెలివరీ బాయ్స్ నుంచి స్పెషల్ ఏజెంట్స్‌గా కనిపిస్తారు. ఇందులో నా క్యారెక్టర్ పేరు సన్నిధి. తను కూడా ఒక స్పెషల్ ఏజెంట్. యాక్షన్ కూడా చేశా. మాచో రోల్. అది నాకు చాలా బాగా నచ్చింది. గన్స్‌తో యాక్షన్ ప్లే చేయడాన్ని చాలా ఎంజాయ్ చేశా. ఈ సినిమాలో లిరిక్స్ రాయడంతో పాటు సాంగ్ పాడాను. అలాగే నా టీంతో సాంగ్ కొరియోగ్రఫీ కూడా చేశాను. డైరెక్టర్ రితేష్ రానా చాలా క్లారిటీ ఉన్న డైరెక్టర్. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. ఇందులో కాలభైరవ మ్యూజిక్ సర్ ప్రైజింగ్‌గా ఉంటుంది. నా సాంగ్‌ని నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లారు. తిరువీర్‌తో ఓ లవ్ స్టోరీ, అలాగే ఓ తమిళ మూవీ స్టార్ట్ కాబోతోంది'.




థ్రిల్ చేసే సినిమా

సహస్ర ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ పై నిశాంత్, ఎంఎస్‌ఓపీ సమర్పణలో దర్శకుడు బసిరెడ్డి రానా దర్శకత్వంలో నిర్మాత నరేంద్ర బుచ్చిరెడ్డిగారి నిర్మిస్తున్న చిత్రం 'హైడ్ అండ్ సిక్'. ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ వేడుక తిరుపతి ఎస్ఐటీ కాలేజీలో ఘనంగా జరిగింది. కాలేజీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చిత్రం చిత్ర బృందంతోపాటు కాలేజీ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత నరేంద్ర బుచ్చిరెడ్డిగారి మాట్లాడుతూ,' ఇంత మంచి అవకాశం ఇచ్చిన కాలేజీ యాజమాన్యానికి ధన్యవాదాలు. ఈ చిత్రం అందరిని అలరించే ఓ సస్పెన్స్ థ్రిల్లర్ అవుతుంది. అందరూ కచ్చితంగా ఈనెల 13న థియేటర్లలో చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాం' అని అన్నారు.
'థియేటర్‌లో చూసే ప్రేక్షకులను ఆద్యంతం కట్టి పడేసే అద్భుతమైన కథతో ఈ చిత్రం రూపొందింది. సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టే ఎన్నో సన్నివేశాలు ఈ చిత్రంలో ఉన్నాయి' అని డైరెక్టర్ బసి రెడ్డి రానా తెలిపారు. హీరో విశ్వంత్ మాట్లాడుతూ,'ఈ చిత్రం పట్ల చాలా పాజిటివ్ రెస్పాన్స్ రావడం మాకు మరింత నమ్మకాన్ని పెంచింది' అని అన్నారు.

నవచిత్రం

దిగ్విజయంగా 15 వసంతాల ప్రయాణం



నాగ చైతన్య

అక్కినేని కుటుంబ వారసుడిగా నాగ చైతన్య 2009లో 'జోష్'తో సినిమాతో వెండితెరకు పరిచయం అయ్యారు. అక్కడ్నుంచి నటనలో తనకంటూ ఓ ప్రత్యేకతను చూపిస్తూ అందర్నీ అలరిస్తున్నారు. 100% లవ్, ఏ మాయ చేశావే, వెంకీ మామ, మజిలి, లవ్‌స్టోరీ వంటి తదితర చిత్రాలతో అటు ప్రేక్షకులను, ఇటు ఆయన అభిమానులను మెస్మరైజ్ చేశారు. అంతేకాదు అక్కినేని నట వారసత్వాన్ని నిలబెట్టారు. 'ధూత' వంటి వెబ్ సిరీస్‌తో ఓటీటీ రంగంలోకి కూడా అడుగు పెట్టారు. సినిమాలతో పాటు బ్లాక్ బర్డ్స్ రేసింగ్ ఫ్రాంచైజ్ తీసుకుని తన క్రీడాభిమానాన్ని చాటుకుంటున్నారు.
విలక్షణమైన పాత్రలలో అనేక సూపర్ హిట్‌లను అందించిన నాగ చైతన్య తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా నాగ చైతన్య మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'తండేల్' మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ను విడుదల చేశారు.
చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు ఈ సినిమాని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. నిజ జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. హైదరాబాద్‌లో శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమాలో నాగ చైతన్య సరసన సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సమర్పణ అల్లు అరవింద్, నిర్మాత: బన్నీ వాస్, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, డీవోపీ: షామ్‌దత్, ఎడిటర్: నవీన్ నూలి, ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగాల.



వరద బాధితులకు అండగా తెలుగు చిత్ర పరిశ్రమ

దేశవ్యాప్తంగా ఎలాంటి ప్రకృతి విపత్తులు సంభవించినా బాధితులను ఆదుకునేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ఎప్పుడూ ముందుంటుంది. తాజాగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వచ్చిన వరదల వల్ల ఎంతోమంది నిరాశ్రయులయ్యారు. దీంతో బాధితులను ఆదుకోవడానికి సినీ పరిశ్రమ ముందుకొచ్చింది. చిత్ర పరిశ్రమలోని అన్ని విభాగాలు కలిసి సాయం చేసేందుకు నడుం బిగించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ ఛాంబర్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సినీ పరిశ్రమ చేయబోతున్న యాక్షన్ ప్లాన్ గురించి వివరించారు.
ఈ సందర్భంగా ఛాంబర్ గౌరవ కార్యదర్శి దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ,"విజయవాడ, ఖమ్మంలో వరదలు రావడం వల్ల చాలా మంది బాధ పడుతున్నారు. వీరికి సహాయం చేసేందుకు ఫిల్మ్ ఛాంబర్ తరపున ఏపీకి రూ.25 లక్షలు, తెలంగాణకు రూ.25 లక్షలు, అలాగే తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ తరపున ఏపీకి 10 లక్షలు, తెలంగాణకు 10 లక్షలు, అలాగే ఫెడరేషన్ తరపున చెరో 5 లక్షలు విరాళంగా ప్రకటిస్తున్నాం. రెండు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు సంబంధించి అకౌంట్ నెంబర్స్ అలాగే, ఛాంబర్ నుంచి ఒక అకౌంట్ నెంబర్ ఇస్తున్నాం. సహాయం చేయాలనుకున్న వాళ్ళు ఈ అకౌంట్స్‌కు డబ్బులు పంపించవచ్చు' అని తెలిపారు.
'వరద బాధితులకు డబ్బు రూపంలోనే కాకుండా నిత్యావసరాలను కూడా అందించే ప్రయత్నం చేస్తాం. మా కుటుంబం నుంచి కోటి రూపాయలు అందిస్తున్నాం' అని నిర్మాత సురేష్ బాబు చెప్పారు. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ,'మమ్మలి ఆదరించిన ప్రజలు కష్టాల్లో ఉన్నారు. ఇలాంటి సమయంలో మనం వాళ్లను ఆదుకోవాలి. అలాగే మాకు ఎప్పుడూ అండగా ఉండే ప్రభుత్వాలకు మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది' అని అన్నారు.
'మా నిర్మాణ సంస్థ నుంచి రెండు రాష్ట్రాలకు చెరో పాతిక లక్షలు ఇస్తున్నాం' అని నిర్మాత దిల్ రాజు చెప్పారు. అన్ని యూనియన్లతో సమావేశమై, ఒకరోజు వేతనం ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నాం అని ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ తెలిపారు. నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ,'వరద బాధితులను ఆదుకోవడం కోసం ఇండస్ట్రీ నుంచి ఒక కమిటీ ఏర్పాటు చేశాం. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎవరెవరికి ఏమేం ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకుని కమిటీ వాటిని తీర్చేలా ముందుకు వెళ్తుంది' అని చెప్పారు.

గజానన పాటలో వరలక్ష్మీ శరత్‌కుమార్ విశ్వరూపం

సుదర్శన్ పరుచూరి హీరోగా 'మిస్టర్ సెలెబ్రిటీ' సినిమా తెరకెక్కుతోంది. ఈ మూవీలో వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు తదితరులు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'గజానన' పాటను రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఇప్పుడు ఎక్కడ చూసినా వినాయకుడి నామ స్మరణే వినిపిస్తోంది. వినాయక చవితి స్పెషల్‌గా ఈ సినిమా నుంచి ఈ హుషారైన దైవ భక్తి పాటను రిలీజ్ చేశారు.
'గజానన' అంటూ సాగే ఈ పాటను మంగ్లీ ఆలపించారు. గణేష్ రాసిన ఈ పాటకు వినోద్ ఇచ్చిన బాణీ ఎంతో హుషారుగా అనిపించింది. ఇక ఈ వినాయక చవితి నవరాత్రుల్లో ఈ పాట మార్మోమోగేలా కనిపిస్తోంది. ఈ పాటలో వరలక్ష్మీ శరత్ కుమార్ వేసిన స్టెప్పులు అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. చాలా రోజుల తరువాత వరలక్ష్మీ శరత్ కుమార్ ఇంత ఎనర్జీగా డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ఈ వీడియో సాంగ్‌ని చూస్తుంటే నిజంగానే ఉత్సవం జరిగినట్టు అనిపిస్తోంది. తెరపై ఈ పాట కచ్చితంగా ఓ పండుగలా ఉండటం ఖాయం. ఈ చిత్రాన్ని ఎన్.పాండు రంగారావు, చిన్నరెడ్డయ్య సంయుక్తంగా ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద నిర్మిస్తున్నారు. చందిన రవి కిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన టీజర్ అందరినీ ఆకట్టుకుంటోంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్లు ప్రకటించనున్నారు.



వరలక్ష్మీ శరత్‌కుమార్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

దశాబ్దాల బుడమేరు గాథ!

- కమిటీలు, నిపుణుల నివేదికలకు బూజు
- పాపం ఏలికలదే
- రైతులు, ప్రజలే సమిధలు



అమరావతి : తిలా పాపం తలా పిడికెడు అన్న సామెత బుడమేరు ముంపు విషాదానికి సరిగ్గా సరిపోతుంది. బుడమేరు సమస్య రాత్రికి రాత్రి పుట్టుకొచ్చింది కాదు. దశాబ్దాలుగా మథనంలో ఉన్నదే. ఎప్పుడో 1903 నుంచి బుడమేరు వరదల ప్రస్థానం రికార్డుల్లో నిక్షేపంగా దొరుకుతుంది. మిత్రా, శ్రీరామకృష్ణయ్య కమిటీ, ఇతర నిష్ణాత నిపుణుల అధ్యయన నివేదికలు, సిఫారసులు కాలక్రమంలో అటకెక్కాయి. బుడమేరు ఉప్పొంగిన ఏ పొద్దుకా పొద్దు మాట్లాడుకోవడం తదుపరి మర్చిపోవడం ఏలికలకు ఆనవాయితీగా మారింది. మూలన పడేసిన బుడమేరు పాత రికార్డుల బూజు దులపాల్సిన అగత్యం ఏర్పడింది. ప్రస్తుతం ఎన్నడూ లేని ముంపును బెజవాడ చవిచూసింది. రాష్ట్ర రాజధాని ప్రాంతంలో భాగమైన విజయవాడ నగర, పరిసర ప్రాంత వాసుల బతుకులను కకావికలం చేసిన, వేలాది ఎకరాల్లో పంటలను సర్వనాశనం కావించిన, కోట్లాది రూపాయల విలువగల ఆస్తి నష్టానికి, పదుల సంఖ్యలో ప్రాణ నష్టానికి కారణమైన బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని యుద్ధప్రాతిపదికన ఆచరణలో పెట్టడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత.

మొదలెక్కడ?

బుడమేరు... కొల్లేరులో పడే నదుల్లో అతి పెద్దది. నది మొత్తం పొడవు 113 కిలోమీటర్లు. పరీవాహక ప్రాంతం 1,880 చదరపు కిలోమీటర్లు. సముద్ర మట్టానికి 564 మీటర్ల ఎత్తులో విజయవాడకు ఉత్తరాన సుమారు 60 కిమీ దూరంలో తెలంగాణాలో ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రస్తుత ఎన్‌టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలంలోని జమ్ములవోలు కొండలలో ప్రారంభమై మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో ప్రవహించి విజయవాడ సింగ్‌నగర్ ప్రాంతానికి చేరుతుంది. మధ్యలో కొండవాగు, కోతులవాగు, పులివాగు, బీమ్‌వాగు, లోయవాగు, దొర్లింతలవాగు, ఇంకా అనేక వాగుల ప్రవాహాలను తనలో కలుపుకుంటుంది. ప్రారంభం నుంచి దక్షిణదిశగా 47 కిమీ ప్రవహించి అక్కడి నుంచి 10 కిమీ కృష్ణా నదికి సమాంతరంగా ప్రవహించి ఎనికేపాడు అండర్ టన్నెల్ ద్వారా ఏలూరు కాల్వను దాటుకొని అక్కడి నుంచి ఈశాన్యాన 55 కిమీ ప్రవహించి కొల్లేరులో కలుస్తుంది. ఏలూరు కాల్వ, రైవస్ కాల్వ మధ్య అనేక మలుపులు తిరుగుతుంది. పరీవాహక ప్రాంతంలో 1,335 చ.కి. పర్వత, ఎత్తయిన ప్రాంతం కాగా మిగతాది డెల్టా ప్రాంతం. వర్షాకాలంలోనే బుడమేరు కనిపిస్తుంది. మామూలు రోజుల్లో ఎండిపోయి ఉంటుంది.

నూటపాతికేళ్ల ప్రస్థానం

బుడమేరు వరదల రికార్డులు 1903 నుంచీ ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక 1960లో వెలగలేరు వద్ద వరద నియంత్రణకు 11 అడుగుల ఎత్తులో 11 గేట్లతో రెగ్యులేటర్‌ను ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి వరద విజయవాడ, కొల్లేరు వైపు పోకుండా కృష్ణానదిలోకి మళ్లింపు కాల్వ తొవ్వారు. ఆ కాల్వ ప్రవాహ సామర్థ్యం 7,500 క్యూసెక్కులు. బుడమేరుకు వరదలొచ్చిన ప్రతిసారీ వెలగలేరు వద్ద 40 వేల క్యూసెక్కులకు పైన నీటి ప్రవాహం ఉంటుంది. అందువలన డైవర్షన్ చానల్ సామర్థ్యం సరిపోక బెజవాడను తరచు ముంచుతోంది. 1991లో వరద నియంత్రణ ప్రాజెక్టులో భాగంగా డైవర్షన్ చానల్ సామర్థ్యాన్ని 15 వేల క్యూసెక్కులకు పెంచారు. 2006లో వరదలు రావడం వలన, పోలవరం కుడి కాల్వను ఇక్కడే అనుసంధానం చేసి గోదావరి జలాలను కృష్ణాలో కలపడం కోసం 2006లో కాల్వ సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచేందుకు ప్రతిపాదనలు రూపొందాయి. ఆ పనులు ఇంకా పూర్తి కాలేదు. 1970లలో ఎన్‌టిపిఎస్ వచ్చింది. ఎన్‌టిపిఎస్ అభ్యంతరాల వలన కాల్వ సామర్థ్యం పెంచలేదన్న అభిప్రాయాలు ఉన్నాయి. దాంతో పాటు 2000లలో కాల్వపై 1.2 మెగావాట్ల పవర్ ప్రాజెక్టు కట్టినందున కూడా కాల్వ విశాలం చేయలేదని చెబుతారు. కాల్వ ప్రవాహానికి అడ్డుగా ఉందని సదరు పవర్ ప్రాజెక్టును నిలిపేసినా నిర్మాణాలు అలాగే ఉన్నాయి. పట్టిసీమ నుంచి గోదావరి జలాలు పవిత్ర సంగమానికి ఆ కాల్వ నుంచే వెళుతున్నాయి.

మిత్రా కమిటీ

1964లో బుడమేరుకు రికార్డు స్థాయిలో వరదలొచ్చి బెజవాడ మునిగింది. దాంతో కేంద్ర జలసంఘం ఎసి మిత్రా నేతృత్వంలో నిపుణుల కమిటీని వేసింది. సదరు కమిటీ పలు సిఫారసులు చేసింది. బుడమేరు వరద నియంత్రణకు, మెట్ట ప్రాంతంలో సాగునీటి అసవరాలు తీర్చేందుకు గౌరారం, బాడవ, చంద్రగూడెం, రెడ్డిగూడెం, తోలుకోడు, నందిగామ, మాధవరం, పులివాగు, లోయవాగు, వెల్లటూరు, వీరపనేనిగూడెం వద్ద రిజర్వాయర్లు నిర్మించాలని సూచించింది. నది ప్రవాహంలో మలుపులు సరి చేయాలని, కరకట్టలను పటిష్టం చేయాలని, బ్రహ్మయ్యలింగం చెరువు నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని తెలిపింది. ఆర్థిక, రాజకీయ, జమిందార్ల, మోతుబరుల అభ్యంతరాలు, తదితర కారణాల వలన ఇవేమీ ఆచరణ రూపం దాల్చలేదు. 1989లో శ్రీరామకృష్ణయ్య కమిటీ చేసిన సూచనలనూ ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయి.

పరిష్కారాలివీ..

ప్రస్తుత పరిస్థితుల్లో గత కమిటీల సిఫారసులు అంతగా ఉపయోగపడవని ఇంజనీర్లు చెబుతున్నారు. వెలగలేరు డైవర్షన్ చానల్ సామర్థ్యం ప్రతిపాదిత 35 వేల క్యూసెక్కులకు పెంచేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని అభిప్రాయపడుతున్నారు. పోలవరం పూర్తయితే కచ్చితంగా అంతటి సామర్థ్యం ఉండాల్సిందే. వరదలొచ్చినప్పుడు వెలగలేరు రెగ్యులేటర్ వద్ద 40 వేల క్యూసెక్కులకు పైన ప్రవాహం ఉంటుంది. కృష్ణానదిలో వరద ఉంటే డైవర్షన్ కాల్వ నీరు వెనక్కి ఎగతంతుంది.

అలాంటి సమయాల్లో తప్పనిసరిగా వెలగలేరు రెగ్యులేటర్ గేట్లు ఎత్తాలి. నీరు విజయవాడకే వెళుతుంది. నది, ఉపనదుల కరకట్టల ఎత్తు పెంపు, సమర్థ నిర్వహణ, పటిష్టత, అవసరమైన చోట రక్షణ గోడల నిర్మాణం చేపట్టాలి. నది వంపులను సరిచేసి విశాలం చేయాలి. నది ప్రవాహానికి అడ్డుగా ఉన్న వంతెనల ఎత్తు పెంచాలి. సొరంగాలు, ఇతర ప్రాంతాల్లో, డ్రైనేజీల్లో పూడిక తీయాలి. కాల్వ సామర్థ్యం పెంపుపై ఎన్‌టిపిఎస్‌కు అభ్యంతరాలుంటే ప్రత్యామ్నాయం చూసుకోమనాలి.

బుడమేరు కాల్వ ప్రక్షాళన

- ముంపు ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన




బుడమేరు కాల్వ ప్రక్షాళన చేపడతామని, గతంలోనే ఈ కాల్వ ఆధునీకరణకు నిధులు కూడా కేటాయించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గురువారం విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు వద్ద ఏలూరు కాల్వ, బుడమేరు ముంపు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. బల్లకట్టుపై బుడమేరు దాటి ముంపు బాధితులను పరామర్శించారు. గండ్లు పడిన ప్రాంతాల్లో జరుగుతున్న పనులపై అధికారులతో చర్చించారు. దెబ్బతిన్న పంటల వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. గన్నవరం మండలం కేసరపల్లి వద్ద బుడమేరు కాల్వపై వరద ఉధృతిని పరిశీలించారు. బుడమేరులో వరద తగ్గినందున అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. విజయవాడ మధురానగర్ రైల్వే బ్రిడ్జి వద్ద బుడమేరు వరదను పరిశీలించారు.

చంద్రబాబుకు తృటిలో తప్పిన ప్రమాదం

విజయవాడ పరిధిలోని మధురానగర్‌లో బుడమేరు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. వరదను పరిశీలించేందుకు గురువారం మధ్యాహ్నం మధురానగర్ వద్ద ఉన్న రైలు వంతెనపైకి ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు. రైలు బ్రిడ్జిపై నడిచి బుడమేరు ఉధృతిని పరిశీలించారు. రైలు వంతెనపై ఆయన నడుస్తుండగానే రైలు ఎదురుగా రావడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. రైలు తగలకుండా సిఎం ఓ పక్కకు నిలబడ్డారు. చంద్రబాబుకు అతి సమీపంగా రైలు వెళ్లింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. రైలు వెళ్లిపోయాక అధికారులు, భద్రతా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

దిశ ఎన్‌కౌంటర్ కేసు దర్యాప్తు నిష్పక్షపాతంగా ఉండాలి

హైకోర్టులో వాదనలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దిశ నిందితుల ఎన్‌కౌంటర్ ఘటనపై నమోదైన కేసు దర్యాప్తు నిజాయితీగా, నిష్పక్షపాతంగా జరగాలని, బూటకపు ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులపై హత్యానేరం కింద ఐపీసీ సెక్షన్ 302 సెక్షన్ కేసు నమోదు చేయాలని హైకోర్టులో బుధవారం వాదనలు కొనసాగాయి. ఎన్‌కౌంటర్‌లో మరణించిన వాళ్లపై పోలీసుల కేసు నమోదు అయ్యామన్నారు. దిశ నిందితుల ఎన్ కౌంటర్ కేసును సీబీఐకి బదిలీ చేయాలని, పోలీసులపై 302 సెక్షన్ కింద కేసు నమోదుకు ఉత్తర్వులు ఇవ్వాలంటూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యం, ఇతర పిటిషన్లను చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె. శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్ ఎదుట వాదనలు కొనసాగాయి. పిల్ తరపున సీనియర్ న్యాయవాది బందా గోవర్ వాదిస్తూ, సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ సిర్పూర్కర్ కమిషన్ నివేదికను పరిశీలిస్తే ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులు తప్పు చేశారని నిర్ధారణ అయ్యిందన్నారు. పోలీసులపై ఐపీసీ సెక్షన్ 302 కింద కేసు నమోదు చేయాలన్నారు. నిందితులు మహమ్మద్ ఆరిఫ్, జొల్లు శివ, జొల్లు నవీన్ కుమార్, చింతకుంట చెన్నకేశవుల్లో ముగ్గురు మైనర్లని, మైనర్లను జువనైల్ హోంకు పంపాలని, జైలుకు కాదని చెప్పారు. నిందితుల కుటుంబాల తరపు న్యాయవాది వాదిస్తూ, బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం చెల్లించలేదని, పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిరాకరించడం అన్యాయమని అన్నారు. ఒక్కో కుటుంబానికి రూ కోటి చొప్పున పరిహారం చెల్లించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ వాదనలు వినిపించేందుకు వారం రోజులు గడువు కావాలని ప్రభుత్వ ప్లీడర్ కోరడంపై హైకోర్టు మండిపడింది. మంగళవారం విచారణ ప్రారంభమైన వెంటనే వాయిదా కోరకుండా ఇప్పుడు వాయిదా కోరడం ఏమిటని విచారణను ఈనెల 9వ తేదీకి వాయిదా వేసింది.

సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌లో అక్రమాలపై పిల్

తెలంగాణ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీ సీఎస్సీఎల్)లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని వివరిస్తూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, ఆ సంస్థ మాజీ చైర్మెన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి వేసిన పిల్‌పై శుక్రవారం హైకోర్టు విచారణ చేయనుంది. రాష్ట్ర ఖజానాకు రూ.1100 కోట్ల మేర నష్టం కలిగించేలా అక్రమాలు జరుగుతున్నాయనే పిల్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే బెంచ్ విచారించనుంది. తక్కువ ధరకు వడ్లను బిడ్డర్లకు విక్రయించడం, తిరిగి అత్యధిక ధరకు అదే బిడ్డర్ల నుంచి బియ్యం కొనుగోలు చేయడం ద్వారా పెద్ద మొత్తంలో అవినీతి జరుగుతోందని పిల్‌లో పేర్కొన్నారు. పౌరసరఫరాలశాఖ ముఖ్యకార్యదర్శి, పౌరసరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మెన్-ఎండీ, కమిషనర్ ఇతరులను ప్రతివాదులుగా పేర్కొన్నారు. 'నిబంధనలను ఇష్టానుసారంగా ఉల్లంఘించి అక్రమాలకు తెర తీశారని ఆరోపించారు. ప్రభుత్వం వద్ద ఉన్న వడ్లనే మిల్లర్ల వద్ద బియ్యంగా పట్టిస్తే సరిపోయేదనీ, అయితే, బాగా తక్కువ ధరకు వడ్లను బిడ్డర్లకు విక్రయించడం, తిరిగి అత్యధిక ధరకు అదే బిడ్డర్ల నుంచి బియ్యం కొనుగోలు చేయడం ద్వారా పెద్ద మొత్తంలో అవినీతి జరుగుతోందని తెలిపారు. మెట్రిక్ టన్నుకు రూ.32,799 మేర ప్రభుత్వానికి నష్టం జరుగుతోంది. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలనీ, అక్రమాలను కట్టడి చేయాలని ప్రభుత్వానికి, కార్పొరేషన్‌కు విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోయింది. అందుకే హైకోర్టుకు రావాల్సివచ్చింది. ఈ అక్రమాలను కట్టడి చేస్తూ తుది ఉత్తర్వులు ఇవ్వాలి. ఈలోగా ఆ ప్రక్రియను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలి. ప్రభుత్వ పెద్దల అండతో కార్పొరేషన్ అధికారులు నిబంధనలకు తిలోదకాలిచ్చారు. ఇప్పటికే భారీగా ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లింది. ఇకపై ఆర్థిక నష్టం పెరగకుండా తక్షణమే హైకోర్టు స్పందించాలి. అందుకే పిల్ దాఖలు చేయాల్సివచ్చింది. ప్రొక్యూర్‌మెంట్, అమ్మకాల టెండర్లు రెండింటినీ ఒకే అధికారి ఖరారు చేశారు. మార్కెట్ ధరను పట్టించుకోకుండా మెట్రిక్ టన్నుకు రూ.20,040 అత్యంత తక్కువ ధరకు వడ్లు అమ్మకాలకు టెండర్లు ఆహ్వానించారు. కార్పొరేషన్ నిర్ణయించిన ధర ప్రకారం మెట్రిక్ విలువ రూ.22,300గా ధర ఉంది. ఇంత పెద్ద మొత్తంలో ధర పలుకుతున్నప్పటికీ తక్కువ ధరకు టెండర్లు పిలిచింది. పాతిక శాతం అమ్మకాలు జరిగినందున ఇప్పటికే రూ.188 కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. ఇదే విధంగా కొనసాగితే ఆ నష్టం రూ.750 కోట్లను దాటిపోవచ్చు. తక్షణమే ప్రభుత్వ ఖజానాకు నష్టం పెరగకుండా ఉత్తర్వులు జారీ చేయాలి. సన్నరకం వడ్లు రూ. మెట్రిక్ టన్నుకు 24,071 చొప్పున విక్రయానికి టెండర్లు పిలిచింది. కొద్ది రోజులకే సన్నరకం బియ్యం మెట్రిక్ టన్నుకు రూ.56,799 చొప్పున కొనుగోలు చేసేందుకు ప్రొక్యూర్మెంట్ టెండర్ పిలిచింది. ఒకే అధికారి రెండు టెండర్లను పిలవడం వల్ల బిడ్డర్లకు మేలు జరుగుతుంది. ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుంది.అందుకే మార్కెట్ ధర కంటే బాగా తక్కువ ధరకు వడ్లను అమ్ముతూ మార్కెట్ రేటు కంటే అధిక ధరకు సన్న బియ్యం కొనుగోలు చేస్తున్నారు. ఈ బాగోతం వెనుక సంస్థ అధికారులు, ప్రభుత్వ పెద్దలు ఉన్నారు. నలుగురు బిడ్డర్లలో ముగ్గురు బిడ్డర్లు కార్పొరేషన్ జారీచేసిన ప్యాడీ అమ్మకం, బియ్యం కొనుగోళ్ల రెండు టెండర్లను వశం చేసుకున్నారు. ఇది వరలో మిల్లర్లు బియ్యం ఇవ్వలేకపోతే గన్నీ బ్యాగులు, రవాణా, వడ్డీ సహా ప్రభుత్వానికి అయిన ఇతర ఖర్చులు కలిపి నిర్ణీత మొత్తాన్ని నేరుగా ప్రభుత్వానికి చెల్లింపులకు వీలుండేది. థర్డ్ పార్టీ బిడ్డర్ల ప్రమేయం లేకుండా ఉండేది. ప్రభుత్వానికి నష్టం లేకుండా ప్రక్రియ కొనసాగేంది. ఇప్పుడు బిడ్డర్లకు మేలు చేకూరేలా ప్రభుత్వానికి నష్టం చేకూరేలా ఉన్న చర్యలను అడ్డుకోవాలి.. అని పిల్‌లో పేర్కొన్నారు.

ఫోన్‌ట్యాపింగ్‌పై బీజేపీ నేత చింతల పిటిషన్

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక మంది ప్రముఖులకు చెందిన ఫోన్‌ల ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలంటూ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిని జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారించారు. ఇదే అంశంపై ఇతర పిటిషన్లను చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారణ చేస్తున్నదనీ, ఈ పిటిషన్‌ను కూడా అదే బెంచ్‌కి నివేదించాలని హైకోర్టు రిజిస్ట్రీకి ఆదేశాలిచ్చారు.

ఐఎంజీ భారత్‌కు భూసంతర్పణపై తీర్పు వాయిదా

క్రీడల అభివృద్ధి పేరుతో ఐఎంజీ అకాడెమీస్ భారత ప్రయివేట్ లిమిటెడ్(ఐఎంజీబీపీఎల్)కి అక్రమంగా భూముల కేటాయింపుపై దాఖలైన పిల్స్‌పై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. ఇరుపక్షాల వాదనలు గురువారం పూర్తయ్యాయి. తీర్పును రిజర్వు చేస్తున్నట్టు ప్రకటించింది. భూదందాపై సీబీఐ దర్యాప్తునకు ఉత్తర్వులు ఇవ్వాలంటూ సీనియర్ జర్నలిస్ట్ ఏబీకే ప్రసాద్, అడ్వొకేట్ శ్రీరంగారావు హైకోర్టులో 2012లో పిల్స్ వేశారు. వీటిని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు ధర్మాసనం విచారణను పూర్తి చేసింది. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ హైకోర్టుకు తెలియజేసింది. హైకోర్టు ఆదేశాలను జారీ చేస్తే ఉమ్మడి ఏపీ సీఎం హెూదాలో నారా చంద్రబాబునాయుడు హైదరాబాద్‌లోని కోట్లాది రూపాయల విలువైన 850 ఎకరాల భూములను కేటాయించడంపై విచారణకు సిద్ధమని వెల్లడించింది. మౌలిక వసతుల లేమి కారణంగా ప్రాథమిక విచారణ సీఐడీతో చేయించి వివరాలు ఇవ్వాలని కోరామేగానీ దర్యాప్తునకు ఏనాడూ వెనుకడుగు వేయలేదని చెప్పింది.హైదరాబాద్ పరిధిలో రూ.వేల కోట్ల విలువైన (తాజా విలువ ప్రకారం రూ.లక్ష కోట్లు) 850 ఎకరాల ప్రభుత్వ భూములను నామమాత్రపు ధరకు అంతర్జాతీయ క్రీడా సంస్థ ఐఎంజీ తో సంబంధం లేని ఐఎంజీ భరత అనే బోగస్ సంస్థకు చంద్రబాబు సర్కార్ భూ కేటాయింపు చేసింది. పలు రాయితీలు ఇవ్వడమే కాకుండా హైదరాబాద్‌లోని పలు స్టేడియాలు కూడా అప్పగించింది. క్రీడాభివృద్ధి పేరిట ఐఎంజీ భారతకు మామిడిపల్లి, శేరిలింగంపల్లి, తదితర ప్రదేశాల్లోని 855 ఎకరాలను చంద్రబాబు ప్రభుత్వం 2003లో భూకేటాయింపులు చేసింది. రిజిస్ట్రేషన్ చార్జీల రాయితీలు కూడా ఇచ్చింది. హైదరాబాద్‌లోని పలు స్టేడియాలను ఆ సంస్థకే అప్పగించింది. వీటి నిర్వహణకు కూడా రాయితీలు ఇచ్చింది. ఇవన్నీ చంద్రబాబు బినామీలకు కట్టబెట్టారు.. అని పిల్స్‌లో పేర్కొన్నారు. సీబీఐ తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్(ఏఎస్‌జీ) నరసింహాశర్మ వాదిస్తూ హైకోర్టు ఆదేశిస్తే సీబీఐ దర్యాప్తునకు సిద్ధంగా ఉందన్నారు. భారీ కుంభకోణమని, ఐఎంజీ భారత్ భూ కేటాయింపుల వెనుక ఎవరున్నారో తేల్చేందుకు సిద్ధమని చెప్పారు. చంద్రబాబు క్యాబినెట్‌లోని క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా చేసిన పి.రాములు తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదిస్తూ, ఇది ప్రజాహిత వ్యాజ్యం కాదని, 2003లో చంద్రబాబు ప్రభుత్వం ఐఎంజీ భరతకు 855 ఎకరాలను కేటాయింపు ఉత్తర్వులను తర్వాత వచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఈ చర్యను సవాల్ చేస్తూ ఐఎంజీ భారత్ తరపున బిల్లీరావు వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిందని, వైఎస్ ప్రభుత్వం జారీ చేసిన భూముల రద్దు జీవోను సమర్థించిందని, ఈ నేపథ్యంలో పిల్‌పై విచారణ అవసరం లేదని చెప్పారు. విచారణ వాయిదా పడింది.

జూబ్లీహిల్స్ కొండలు పేల్చడంపై ప్రభుత్వానికి నోటీసులు

కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశం

స్థానిక జూబ్లీహిల్స్ ప్రాంతంలోని కొండలను రాళ్లుగా కొట్టేందుకు రేయింబవళ్లు పేలుడు పదార్థాలను ఎందుకు వినియోగిస్తున్నారో వివరిస్తూ కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రతివాదులైన రాష్ట్ర భూగర్భ గనుల శాఖ, పర్యావరణ మంత్రిత్వశాఖ, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శులు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, గనుల శాఖ డైరెక్టర్, హైదరాబాద్ కలెక్టర్, జీహెచ్ఎంసీలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె. శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. జూబ్లీహిల్స్‌లోని కొండల్ని కొట్టేందుకు రాత్రింబవళ్లు పేలుడు పదార్థాలను వినియోగిస్తుండటంపై పత్రికల్లో వచ్చిన కథనాలను హైకోర్టు సుమోటో పిల్‌గా పరిగణించి బుధవారం విచారణ చేపట్టింది. కొండ రాళ్లను పగులగొట్టేందుకు పేలుడు పదార్థాలను వినియోగిస్తుండంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారంటూ పత్రికల్లో వచ్చిన వార్తను న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేష్ చదివి ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. దీనిని పరిశీలించిన న్యాయమూర్తుల కమిటీ పిల్‌గా స్వీకరించి విచారణ చేపట్టింది. ఒక రోజులో కనీసం పదిసార్లు పేలుళ్లు నిర్వహిస్తున్నారు. రాళ్లను రాత్రివేళ లారీల ద్వారా రవాణా చేస్తున్నారు. ఈ చర్యల వల్ల న్యాయవిహార్, భరణి లేఔట్, రామానాయుడు స్టూడియో తదితర ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా రాత్రిళ్లు నిద్రాభంగం కూడా అవుతోంది.. అని పత్రికల్లో వచ్చిన సమస్యలపై ప్రతివాదులు కౌంటర్ పిటిషన్‌లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

మంగోలియాలో పుతిన్ అరెస్ట్ కోసం ....



అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇటీవలి రెండు రోజుల మంగోలియా పర్యటన అంతర్జాతీయ దృష్టిని కూడా ఆకర్షించింది. ఒక సంవత్సరం క్రితం రష్యా అధ్యక్షుడికి అరెస్ట్ వారెంట్ జారీ చేసిన అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ (ఐసీసీ) శాసన పరిధిని ఆమోదించిన దేశాలలో మంగోలియా ఒకటి. అప్పటి నుంచి, పుతిన్ ఐసీసీకి బాధ్యతలు కలిగి ఉన్న ఏ దేశాలను సందర్శించలేదు. కొంతమంది ఐరోపా రాజకీయ నాయకులు దౌత్యవేత్తలు అని పిలవబడే వారు ఉలాన్‌బాతర్ ఐసీసీ ఆదేశాన్ని పాటిస్తారని తీవ్రంగా ఆశించారు. కానీ అది జరగలేదు. మంగోలియా తన సార్వభౌమత్వాన్ని పునరుద్ఘాటించింది. అంతర్జాతీయ సంస్థల నిర్ణయాల కంటే దానికిప్రాధాన్యతనిచ్చింది. ఆశ్చర్యకరంగా, యూరప్ మంగోలియాను విమర్శించింది. ఆంక్షలతో బెదిరించింది. ఉక్రెయిన్ కూడా ఉలాన్‌బాతర్ చర్యలను అందరికీ దెబ్బగా ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉక్రేనియన్ అధికారులు మంగోలియాకు రెండుసార్లు పంపబడిన స్పష్టమైన సిగ్నల్ పట్టించుకోలేదని తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

యాదృచ్ఛికంగా ఉక్రెయిన్ తాజా హిస్టీరియా యొక్క ఒక రోజు తర్వాత, ఉక్రేనియన్ విదేశాంగ మంత్రి డిమిత్రి కులేబా రాజీనామా చేశాడు. మంగోలియాని బెదిరించినా బెదరలేదు. ముఖ్యంగా ఐసీసీ మంగోలియాపై జరిమానా విధించదు లేదా ఏ విధంగానూ ప్రభావితం చేయలేదని ప్రధాన న్యాయ నిపుణులందరూ అంగీకరించారు. అంతేకాదు మంగోలియాను ఐసీసీ నుంచి బహిష్కరిస్తారని భావించడం కూడా ఊహించలేని విషయం. అమెరికా కూడా ఈ అంశంపై మౌనంగా ఉంది. ఎందుకంటే మాస్కో వలె వాషింగ్టన్ కూడా ఐసీసీ తీర్పులను గుర్తించదు. దానిపై తగిన అధికార పరిధిని కలిగి లేదు. అంతేకాకుండా ఐసీసీపై ఒత్తిడి తీసుకురావడానికి అమెరికా బహిరంగంగా అనేక వ్యూహాలను ఉపయోగి స్తుంది. అంతర్జాతీయ ట్రిబ్యునల్ అని పిలవబడే ఈ అంతర్జాతీయ ట్రిబ్యునల్‌తో అనుబంధించబడిన కొంతమంది న్యాయమూర్తులు, ప్రాసిక్యూటర్‌లు ప్రత్యేకంగా నియమించబడిన జాతీయులు, బ్లాక్ చేయబడిన వ్యక్తులలో జాబితా చేయబడ్డారు.

వారు అమెరికా లేదా వారిని అమెరికాకి రప్పించగల దేశాల్లోకి ప్రవేశిస్తే నేరారోప ణలు ఎదుర్కొవచ్చు. మంగోలియా ఐసీసీ ద్వారా ఒత్తిడికి లోనయ్యే ఇతర దేశాలకు ఒక నమూనాగా పనిచేస్తుంది. దాని ప్రవర్తన ద్వారా, ఉలాన్‌బాతర్ జాతీయ ప్రయోజనాలను, అన్నింటికంటే సార్వభౌమత్వాన్ని గౌరవిస్తుందని స్పష్టంగా చూపిస్తుంది. ఏదేమైనా, పుతిన్ పర్యటన ముఖ్యమైనది ఎందుకంటే ఇది ప్రపంచ వేదికపై ఐసీసీ క్షీణిస్తున్న పాత్రను హైలైట్ చేస్తుంది. మారుతున్న భౌగోళిక రాజకీయ డైనమిక్స్, పెరుగుతున్న ఆసియా ప్రభావం మధ్య రష్యన్-మంగోలియన్ సంబంధాల వ్యూహాత్మక ప్రాముఖ్యతను కూడా ఇది నొక్కి చెబుతుంది. రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలతో సహా మాస్కో, ఉలాన్‌బాతర్ మధ్య సంబంధాలను సమగ్రంగా బలోపేతం చేయడం ఈ పర్యటన ప్రాథమిక లక్ష్యాలలో ఒకటి.

ఇంధనం, మౌలిక సదుపాయాలు, వ్యవసాయ రంగాల్లో సహకారంతో సహా పలు అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. వాణిజ్యం, ఆర్థిక పరస్పర చర్యలను మెరుగుపరచడానికి, ఉమ్మడి ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి ఒప్పందాలు సంతకం చేయబడ్డాయి. నిస్సందేహంగా, రష్యా, చైనా మధ్య మంగోలియా యొక్క వ్యూహాత్మక స్థానం ఆసియాలో మాస్కోకు పెరుగుతున్న ముఖ్యమైన భాగస్వామిగా చేస్తుంది. మంగోలియాలో పుతిన్ సందర్శన ఐదు సంవత్సరాలలో మొదటిది - అతని చివరి పర్యటన 2019. అప్పటి నుంచి, భౌగోళిక రాజకీయ దశ్యం నాటకీయంగా మారిపోయింది.

కరోనా మహమ్మారి, ఉక్రెయిన్‌పై రష్యా, అమెరికాల మధ్య ఉద్రిక్తతలు పెరగడం, తూర్పు, పశ్చిమాల మధ్య తీవ్ర పోరాటం, పాశ్చాత్య ఆధిపత్యం క్రమంగా క్షీణించడం వంటి విషయాలు రాజకీయాలను తీవ్రస్థాయిలో ప్రభావితం చేశాయి. మంగోలియన్ అధ్యక్షుడు రష్యా అధినేత తన పర్యటనకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఇంధనం, రవాణా, పర్యావరణ సమస్యలు, సంస్కృతి, విద్య, ఆరోగ్య సంరక్షణ, మానవతా ప్రయత్నాలలో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి ఇది చాలా ముఖ్యమైనదని పేర్కొన్నారు.ప్రతి స్పందనగా, మంగోలియాతో సంబంధాలు ఆసియాలో రష్యా విదేశాంగ విధాన ప్రాధాన్యతలలో ఒకటి. ఇవి సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నత స్థాయికిచేరుకున్నాయి అని పుతిన్ నొక్కిచెప్పాడు.

మోడీ ఎందుకు క్షమాపణ చెప్పారు?

- సాంగ్లీ బహిరంగ సభలో రాహుల్



సాంగ్లీ : మహారాష్ట్రలో శివాజీ మహారాజ్ విగ్రహం కూలిపోయిన ఘటనకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎందుకు క్షమాపణ చెప్పారని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. మహారాష్ట్రలోని సాంగ్లీలో మాజీ మంత్రి, భారతి విద్యాపీఠ్ వ్యవస్థాపకులు పతంగరావు కదమ్ విగ్రహాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'తప్పు జరగకపోతే, క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదు. మోడీ క్షమాపణలు చెప్పడానికి మూడు కారణాలు ఉండొచ్చు. మొదటిది ఈ కాంట్రాక్ట్‌ను ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థకు ఇవ్వడం, రెండోది నిర్మాణ సమయంలో అవినీతి, మూడో కారణం విగ్రహాన్ని నిర్మించినా అది నిలబడి ఉండేలా చేయడంలో విఫలం కావడం' అని అన్నారు. కేవలం శివాజీ మహారాజ్‌కు మాత్రమే కాకుండా, మహారాష్ట్రలో ప్రతి ఒక్కరికీ మోడీ క్షమాపణలు చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ఎన్‌సిపి అధ్యక్షులు శరద్‌పవార్ తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనా అనుకూల ర్యాలీలో గ్రేటా థన్‌బర్గ్ అరెస్టు



డెన్మార్క్ రాజధాని కోపెన్‌హాగన్‌లో బుధవారం జరిగిన పాలస్తీనియన్ అనుకూల ర్యాలీలో స్వీడిష్ వాతావరణ కార్యకర్త గ్రెటా థన్‌బర్గ్‌ను అదుపులోకి తీసుకున్నట్టు నిరసన నిర్వాహకులను ఉటంకిస్తూ స్థానిక మీడియా రాసింది. 21 ఏ ండ్ల థన్‌బెర్గ్‌కు ఇప్పటికే అనేక దేశాలలో అనేక నిరసన ప్రదర్శనలలో పాల్గొన్న చరిత్ర ఉంది. స్టూడెంట్స్ ఎగైనెస్ట్ ది ఆక్యుపేషన్ గ్రూప్ నుంచి నిరసనకారులు ఇజ్రాయిల్‌విశ్వవిద్యాలయాలను అకడమిక్ బహిష్కరణకు పిలుపునిచ్చారు. నిరసన చర్యకు ముందు ఇన్‌స్టాగ్రామ్‌లో ఇచ్చిన ఒక ప్రకటనలో పాలస్తీనాలో పరిస్థితి మరింత దిగజారుతున్నప్పుడు, కోపెన్‌హాగన్ విశ్వవిద్యాలయం ఇజ్రాయిల్‌లోని విద్యా సంస్థలతో సహకారాన్ని కొనసాగిస్తోంది అని స్టూడెంట్స్ ఎగైనెస్ట్ ది ఆక్యుపేషన్ గ్రూప్ పేర్కొంది.

నిరసనకారులలో మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్టు పోలీసు ప్రతినిధి ఏఎఫ్‌పీకి తెలిపాడు. అరెస్టు చేసిన వారిని గుర్తించడానికి అతను నిరాకరించాడు. అయితే విద్యార్థి సమూహం యొక్క ప్రతినిధి ఒకరు థన్‌బెర్గ్ వారిలో ఉన్నదని చెప్పాడు. ఆమెను అరెస్టు చేయడానికి ముందు చివరిగా పోలీసులు అసాల్ట్ రైఫిల్స్ ధరించిన రామ్‌తో భవనంలోకి హింసాత్మకంగా ప్రవేశించారు. అనేక మంది విద్యార్థులను అరెస్టు చేశారు. అనేక మంది వెబ్ దర్శకులు ఎక్స్ (గతంలో ట్విట్టర్)లో థన్‌బెర్గ్ అరెస్టును చూపుతున్నట్టు చిత్రీకరించిన చిత్రాలు, వీడియోలను పోస్ట్ చేశారు.

అరబిక్ సంప్రదాయ శిరోభూషణమైన నలుపు-తెలుపు కెఫియా శాలువా ధరించిన కార్యకర్త చేతికి సంకెళ్లు వేసినట్టు కనిపించే పోలీసు వ్యాన్‌కు తీసుకెళ్లడాన్ని వారు చిత్రీకరించారు. థన్‌బెర్గ్‌ని విచారణ కోసం పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారని, అయితే తర్వాత విడుదల చేశారని డానిష్ వార్తా సంస్థ ఎక్స్‌ట్రా బ్లేడెట్ నివేదిక పేర్కొంది. మరో ఐదుగురు విద్యార్థులతో కలిసి ఆమె అక్రమంగా ప్రవేశించినట్టు ఆరోపణలు వచ్చాయి. గత వసంతకాలం నుండి ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్యాంపస్‌లలో పాలస్తీనియన్ అనుకూల నిరసనలు చెలరేగుతున్నాయి. ఇజ్రాయిల్‌తో ఎలాంటి వ్యాపార లావాదేవీలకైనా స్వస్తి పలకాలని, గాజాలో దాని యుద్ధ ప్రయత్నాలకు మద్దతు ఇచ్చే ఏ కంపెనీలనైనా బహిష్కరించాలని నిరసనకారులు పిలుపునిచ్చారు.సాధారణంగా వాతావరణ పరిరక్షణకు దోహదపడే థన్‌బెర్గ్ గాజా యుద్ధంపై ఆసక్తి చూపడం మొదటిసారి కాదు.

గత ఏడాది అక్టోబర్‌లో శత్రుత్వం ప్రారంభమైన కొద్దిసేపటికే ఆమె పాలస్తీనియన్లకు మద్దతు సందేశాన్ని పంపింది. ఆ సందేశాన్ని ఇజ్రాయిల్ ఖండించింది. ఇజ్రాయెల్ సైన్యం ప్రతినిధి ఆర్యే షారుజ్ షాలికర్ థన్‌బెర్గ్ ను ఉగ్రవాద మద్దతుదారు అని నిందించాడు. డిసెంబరులో ప్రచురించబడిన ఒక అభిప్రాయంలో థన్‌బెర్గ్ ఇజ్రాయిల్ యుద్ధ నేరాలకు, మారణహోమానికి పాల్పడుతోందని ఆరోపించింది. ఆ తరువాత మేలో స్వీడన్‌లోని మాల్మోలో జరిగిన కిట్ష్-ఫెస్ట్ లో పాలస్తీనా అనుకూల, ఇజ్రాయిల్ వ్యతిరేక నిరసనలు అన్నిచోట్లా ఉండాలి అని ఆమె తన వైఖరిని పునరుద్ఘాటించింది.



దక్షిణ గాజాలో రెండో విడత పోలియో వ్యాక్సినేషన్

గాజా : గాజాలో పోలియో క్యాంపెయిన్ రెండో దశ గురువారం నుండి ప్రారంభమైంది. ఇప్పటివరకు మొదటి దశలో 1,87,000 మంది చిన్నారులకు టీకాలు వేసినట్లు యుఎన్ పాలస్తీనియన్ రెఫ్యూజీ ఏజన్సీ (యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ) ఓ ప్రకటనలో తెలిపింది. దక్షిణ గాజాలోని రఫా, ఖాన్ యూనిస్ నగరాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమైందని పేర్కొంది. ఇజ్రాయిల్ దాడితో ఈ రెండు నగరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని, వేలాది మంది ఇతర ప్రాంతాలకు పారిపోయారని తెలిపింది. ఇజ్రాయిల్ దళాలు కాల్పులకు స్వల్ప విరామం ప్రకటించడంతో కార్యక్రమం విజయవంతమైనప్పటికీ, గాజాలో ఆసుపత్రి సహా పలు ప్రాంతాల్లో దాడులు కొనసాగిస్తూనే ఉందని పేర్కొంది. ఇజ్రాయిల్ దాడుల్లో పలువురు మరణించినట్లు గాజా వైద్య అధికారులు వెల్లడించారని శరణార్థుల సంస్థ తెలిపింది. ఈ క్లిష్ట సమయంలో, కుటుంబాలను, మానవతావాద కార్యకర్తలను కాపాడేందుకు ఈ విరామాన్ని గౌరవించాలని పేర్కొంది.